

సంధ్యా వైభవము

చిత్రకారుడు :
కే. రామమూర్తి.

ప్రమాది భారతి సంపుటము-16
మార్గశీర్షము - డిసెంబరు-1939 సంచిక-12



౧౬. సంపుటం. ప్రమాది, మార్గశీర్షమాసము (1939) డిసంబరు సంఖ్య. ౧౨

ఖా తా

శ్రీ వేలూరి శివరామశాస్త్రి

సంగంబున్ విడనాడిపోయిన జరత్సన్న్యాసి యొక్కండు తా
గంగాతీరమునం గుశాసనమునుం గల్పించి రుద్రాక్షమా
లం గొంచుం బదివేలమాఱు లవలీలన్ నామపారాయణం
బుం గావించుచుఁ దృప్తుఁడై ప్రతిదినంబుం బోవు భిక్షం గొనన్.

ఈగతి నిన్ని కోట్లు జపియించితి నంచును లెక్కవేసి సం
ఖ్యాగణనాతిగర్వమునఁ గ్రాలెడివాఁ డొకనాఁడు చూచె గం
గాగతమైన నీరమును గైకొని, గంగకుఁ దాము మాఱుగా
వాగమృతంబు నిచ్చి చనువారి నవోఢల నొక్కయిర్వురన్.

“చెలియల! నీ పెనిమాఱులు
కలిసితివే యింతవఱకుఁ గాంతునితోడం
గల చూపు సెప్పు” మని యొక
వెలఁదుక యయ్యెడ మఱొక్క వెలఁదుక నడిగెన్.

"ఖాతాపొత్త మొకండు కట్టి యిది లెక్కల్ వ్రాయ బేహారమా ?
చేతోనాథునిపేరు నామనసులోఁ జేకొన్నయల్లంత నే
నాతల్లీ! విను! నన్ను నేన మఱతున్, నా కెట్లు సిద్ధించు నా
ఖాతా వ్రాయఁగ" నంచు వేశ్యాలతె వక్కాణించె సంభ్రాంతయై.

సాంగోపాంగముగాఁగ నల్ల వనితాసంభాషణల్ వింటుఁ గే
లం గీలించుచుఁ ద్రిప్పుచున్న జపమాలం దీసి సన్న్యాసి తా
గంగాగర్భమునందు వైచుచును "నింకన్ నేను సన్న్యాసినా ?
శృంగారాంగులు నాకు నొజ్జ" లనుచున్ జేమోడ్చె నవ్వారికిన్.



మేఘ సందేశము మహా కావ్యమట

శ్రీ ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి

ఒకసారి మేఘసందేశము చదువుతూ వుండగా మొదటిశ్లోకం కింద వున్న సంజీవనీవ్యాఖ్యానపు పంక్తులు కొన్ని చిత్రంగా కనిపించాయి.

వ్యాఖ్యాత శ్రీ మల్లినాథసూరి 'వాణీం కాణభుజీ మజీగణత్' వగైరా మహాపండితుడు, — పరమప్రామాణికుడు —

అతని వ్యాఖ్యానములనుబట్టి చూడగా —అతని సాహిత్యసంస్కారం అమేయ మని కూడా ఎన్నిక చెయ్యవలసివుంది. కాని—

తాను ౧౪-వ శతాబ్దపు ప్రసిద్ధవిద్వాంసుడై వుండికూడా, తననాటివరకూ వికసించి వచ్చిన సాహిత్యధోరణులను పరిశీలించి ఉపాదేయములైన నవ్య సాహిత్యాంశములను పరిగ్రహించక ప్రాథమికాచార్యులనే ప్రమాణముగా ఎంచి వ్యాఖ్యానాలు చెయ్యడంమాత్రం చింత్యమైన విషయం.

మల్లినాథుని మతంలో మేఘసందేశం మహాకావ్యం. ఆయన ఆ కావ్యపు మొదటి శ్లోకానికి వ్రాసిన వ్యాఖ్యానంలోని పంక్తులివి —"అత్ర లేశత స్తత్ర తత్రాద్రి నగర నదీసముద్రాదివర్ణన సంభవా న్మహాకావ్యత్వమ్."

రఘువంశం — కిరాతార్జునీయం — శిశుపాలవధం — మొదలైనవి సుప్రసిద్ధ సంస్కృత మహాకావ్యాలు.—వీటితో మేఘసందేశాన్ని పోల్చి చూచినప్పుడు బ్రహ్మాండమైన విభేదం కనబడుతుంది.

విచిత్రజీవితసంఘటనములకూ — విభిన్నరస సన్నివేశములకూ — విహారభూమియైన మహాకావ్యమునూ, మెరపుతీగెలా ఒక్క రసవద్ఘటనతో మెరసి ఊరకొనే లఘుకావ్యమునూ, ఒకే కావ్యశ్రేణిలో చేర్చడం సాహితీపరిచితులకు వింతగా కనపడక మానదు.

కానైతే విచక్షణుడైన మల్లినాథుడు ఈలఘుకావ్యమును ఏకావ్యకక్ష్యలో చేర్చవలెనా - అని శంకించియే 'లేశతః అక్కడక్కడ పర్వత, పట్టణ, నదీ, సముద్రాదివర్ణనము లిందులో వుండుటవల్ల దీనికి మహాకావ్యత్వము' సిద్ధించునని కథంచిత్ప్రాచీన మతానురోధంగా సమన్వయపరచినాడు. కాని — అక్కడక్కడ పర్వతపట్టణాదులను వర్ణించినంతమాత్రాన మహాకావ్యత్వం సిద్ధించితే, లోకంలో వున్న చాలారచనలు మహాకావ్యములు — చాలామంది మహాకవులు కావలసివుంది.

మేఘదూతానికి ఇంకొకరు వ్రాసిన విద్యుల్లతావ్యాఖ్యానంలో గూడా దీనిని మహాకావ్యమనే తలచినట్టు కనపడుతుంది.

"అథ సకల విబుధమహితయశాః కవికులపరమేశ్వరో మేఘసందేశసంజ్ఞితం రసికజనరసాయనం ప్రబంధ మారభమాణః—"

—విద్యుల్లతావతరణిక.

ఈ విద్యుల్లతావ్యాఖ్యాత, మల్లినాథసూరికంటె నవీనుడైనా నవ్యాలంకారిక నిర్వచనాలను గమనించినట్టుగాని, గౌరవించినట్టుగాని కనపడదు.

విద్యుల్లతానంకలిత మేఘదూతమునకు భూమిక వ్రాసిన అభినవభట్టబాణ శ్రీ కృష్ణమాచార్యులుగారుమాత్రం మేఘదూత కావ్యకక్ష్యను గూర్చి కొంచెం తరచిచూచి ఈ మాటలు వ్రాశారు.

"ఇదంచ ఖండకావ్య మితి దర్పణకృదాదయః, దండిమతానుసారిణస్తు మహాకావ్యమేవ మన్యన్తే."

కృష్ణమాచార్యులుగారు ఈవిషయాన్ని చక్కగా గుర్తించి రెండు ఆలంకారికమతాలను సూచించినారు. ఒకటి (దండినగైరా) ప్రాచీనమతం. ఇంకొకటి (సాహిత్యదర్పణాది) నవీనమతం. ఈరెండుమతాల కావ్యప్రమేయమును సమీక్ష చేస్తే ఒక నిర్ణయానికి చేరవచ్చు.

* నవ్యసాహిత్యపరులు కవితను Epic (మహాకావ్యం), Lyric క్షత్తరసభావకావ్యం), Dramatic (నాటకము) అని విభాగించినట్లే సంస్కృత సాహిత్యాచార్యులు గూడ కొంచెం హెచ్చు తగ్గుగా ఈ విభాగములనే చేసినారు.

భామహుడు (గద్యవిభాగం అట్లా వుంచితే) కావ్యమును సర్గబంధ, అభినేయార్థ, అనిబద్ధము లని మూడు రకములుగా విభజించినాడు.

సర్గబంధ మనగా వివిధరసభావ కథానిరంతర విపులరచన యగు మహాకావ్యం.

అభినేయార్థ మనగా అభినయించి చూపదగిన దృశ్యకావ్యం.

అనిబద్ధ మనగా అనుస్యూత కథాది సంబంధము లేక హృదయ తీవ్రతతో కూడిన ముక్తకాది చాటురచన.

దండి తన పద్యకావ్యవిభాగమునందు సర్గబంధ, కులక, కోశ, సంఘాతాది విభేదములను పేర్కొన్నాడు.

వామనాచార్యుడు, సూ॥ పద్య మనేకభేదం - ౨౬, తదనిబద్ధం నిబద్ధంచ - ౨౭ అన్నాడు. "అనిబద్ధం ముక్తకం, నిబద్ధం ప్రబంధరూప మితిప్రసిద్ధిః" అని వ్యాఖ్యానం.

కావ్యానుశాసనకర్త హేమచంద్రుడు, శ్రవ్యకావ్యప్రభేదములను చెప్పుతూ మహాకావ్య, అనిబద్ధములను స్మరించినాడు.

మమ్మటుని కావ్యప్రకాశములో ఈ కావ్య నిర్వచన ప్రసక్తియే కనపడలేదు.

ఇంతవరకూ చెప్పిన ప్రాచీనాలంకారిక ధోరణిని బట్టి చూడగా (శ్రవ్య) కావ్యము రెండు విధములుగా ఏర్పడింది: (౧) నిబద్ధము, (౨) అనిబద్ధము.

ప్రాచీనదృష్టిలో విశాలవస్తు వర్ణనాలంకార క్షేత్రమైన నిబద్ధకావ్యాని కున్నంత

---

* పి. వి. కాణేగారి History of Alankara literature అనుసరించి —

విలువ అనిబద్ధకావ్యాని కున్నట్టు తోచదు. కనుకనే వామనుడు 'నా౽నిబద్ధంచ కాస్త్యేక తేజః పరమాణువత్ -౧ అధి-3 అధ్యా-౨౭ సూ॥ అని అనిబద్ధరచన అంత ప్రశస్తం కాదన్నాడు.

ఆనందవర్ధనాచార్యుడు మాత్రం ముక్తకప్రస్తావంలో— 'తత్ర ముక్తకేషురస బంధాభినివేశినః కవే స్తదాశ్రయ మౌచిత్యమ్ ...ముక్తకేషు హి ప్రబంధేష్వివ రస బంధాభినివేశినః కవయో దృశ్యన్తే, యథా హ్యమరుకస్య కవే ర్ముక్తకాః శృంగార రస స్యందినః ప్రబంధాయమానాః ప్రసిద్ధా ఏవ' అని ముక్తకప్రశస్తిని ఉగ్గడించినాడు.

మల్లినాథసూరి ప్రాచీనాలంకారిక మతానుయాయి. అతడు తరచు కావ్యాదర్శ, దశరూపక, అలంకార సర్వస్వాది గ్రంథములనే తనవ్యాఖ్యానములకు ప్రమాణముగా ఎంచినట్టు కనపడుతుంది.

ప్రాథమికాచార్య నిర్వచనములనే అతడు మానదండములుగా తీసికొన్నప్పుడు —రఘువంశమున్ను మేఘసందేశమున్ను ఒకేస్థాయిలో ఒకేలక్షణాలతో కనిపించక పోయినా— అతనికి రెండిటినీ ఒక్కకొల తలో ఇరికించక తప్పింది కాదు.

ఆచార్య దండి చెప్పిన మహాకావ్య లక్షణం మేఘసందేశానికి ఎంతమాత్రం సరి పడదు. చూడండి—

"సర్గబంధో మహాకావ్య ముచ్యతే తస్య లక్షణమ్,
ఆశీర్నమస్క్రియా వస్తునిర్దేశో వాపి తన్ముఖమ్.
ఇతిహాసకథోద్భూత మితరద్వా సదాశ్రయమ్,
చతుర్వర్గఫలాయత్తం చతురోదాత్తనాయకమ్.

నగరార్ణవశైలర్తు చంద్రార్కోదయ వర్ణనైః,
ఉద్యానసలిలక్రీడా మధుపానరతోత్సవైః.

విప్రలంభై ర్వివాహైశ్చ కుమారోదయవర్ణనైః,
మంత్రద్యూతప్రయాణాజినాయకాభ్యుదయై రపి.

అలంకృత మసంక్షిప్తం రసభావనిరన్తరమ్,
సర్గై రనతివిస్తీర్ణైః శ్రవ్యవృత్తైః సుసంధిభిః.

సర్వత్ర భిన్నవృత్తాన్తై రుపేతం లోకరఞ్జనమ్,
కావ్యం కల్పాన్తరస్థాయి జాయతే సదలంకృతి.

న్యూనమ ప్యత్ర యైః కైశ్చి దంగైః కావ్యం న దుష్యతి,
యద్యుపాత్తేషు సంపత్తి రారాధయతి తద్విదః.

గుణతః ప్రాగుపన్యస్య నాయకం తేన విద్విషామ్,
నిరాకరణ మిత్యేష మార్గః ప్రకృతిసున్దరః.

వంశవీర్యశ్రుతాదీని వర్ణయిత్వా రిపోరపి,
తజ్జయాన్నాయకోత్కర్షకథనం చ ధినోతి నః"
—కావ్యాదర్శము ౧ పరి.

ఈ మహాకావ్య లక్షణాలకు మించమలె మల్లినాథుడు మేఘసందేశమును మహాకావ్య మనడానికి సాధనములుగా, పర్వత పట్టణ నదీ సముద్రాదివర్ణనమునున్ను, [2]యక్షుని గిరినివాసరూప వస్తునిర్దేశమునున్ను, రెండుసర్గల విభాగమునున్ను గ్రహించినాడని చెప్పవలసివుంది.

ఈయన గ్రహించిన లక్షణాలలో గూడ నదీవర్ణనం మహాకావ్యత్వ ప్రయోజకముగ చెప్పబడనే లేదు. మేఘసందేశంలో వున్న దన్న సముద్రవర్ణనం ఎక్కడా కనపడ లేదు.

2. 'ఆశీర్నమస్క్రియా వస్తునిర్దేశో వాపితన్ముఖ' మితిశాస్త్రా దాశీరాద్యన్యతమస్య ప్రబంధ ముఖలక్షణత్వాత్ కావ్యాదౌ యక్షస్య గిరినివాసరూపం వస్తు నిర్దిశతి- ౧-శ్లో-వ్యా॥

పోతే మిగిలిన రెండు మూడు చిన్న లక్ష
ణాలు దీనిని మహాకావ్యాన్ని చెయ్యలేవు.

పూర్వోక్త లక్షణాలను బట్టి ప్రకృత
కావ్యమును మహాకావ్య మనడానికి బాధక
ములైన అంశములు గూడా వున్నాయి.

నాయకుడు చతురోదాత్తుడుగా వుం
డాలి గాని యక్షునివంటి ఉన్మత్త విరహకా
తరుడు పనికిరాడు.

నగరార్ణవాది వర్ణనలు లేశతః వుంటే
నికిరాదు.

"అలంకృత మసంక్షిప్తం" అని స్పష్ట
ముగ విపులముగా వుండవలె నని వుంది.

కావ్య మంతటా మందాక్రాంతావృత్త
మేగాని సర్గాంతమున భిన్నవృత్తాలు లేవు.
రఘువంశాది మహాకావ్యా లన్నింటిలోను
ప్రతిసర్గాంతమునందున్న భిన్నవృత్తాలు
కనపడతాయి 'సర్వత్ర భిన్నవృత్తాంతై
రుపేతం లోకరంజనమ్' అని శాస్త్రనియమం.

ఇట్లు విరోధములు కనపడుతూఉన్నా
పూర్వాలంకారికలక్షణాలతోనే విశిష్టస్వ
రూపం గల మేఘసందేశమును గూడ, వర్గీ
కరించినందువల్ల ఈ చిక్కులు తటస్థించాయి.

పైని చూపిన కారణకలాపమునుబట్టి
ప్రకృతకావ్యం మహాకావ్యశ్రేణికిగాని చాటు
రచనాప్రాయమైన అనిబద్ధకావ్యజాతికి గాని
కేవలం చెందు ననడానికి వీలులేదు.

ఉత్తరోత్తరసాహిత్యవేత్తలు ఈ సాధక
బాధకములను గుర్తించినారు.

ఋతుసంహారము - మేఘసందేశము-
గీతగోవిందము - సూర్యశతకము మొదలైన
లఘుకావ్యము లెన్నో సంస్కృతసాహిత్య
మునందు నిరూఢములై సహృదయు లందరి
చేత ప్రస్తుతింపబడుతూ విశేషలక్షణములతో
ఒప్పుతూ వున్నా—వీటికి పూర్వసాహిత్య
శాస్త్రములలో ప్రత్యేక స్మరణము లేకుండుట
సమంజసము కాదని తలంచికాబోలు కొం
దరు సాహిత్యాచార్యులు వీనినిగూడ తల
పెట్ట దొడగినారు.

విద్యానాథుడు తన ప్రతాప రుద్రీయం
లో కావ్యాదర్శక్రమంలోనే మహాకావ్య
లక్షణం చెప్పి 'అసర్గబంధ మపి య దుప
కావ్య ముదీర్యతే' —'అసర్గబంధం సూర్య
శతకాది' అని మహాకావ్యంమాత్రమే కాకుం
డా ఇంకొక క్లిష్ట రసవత్కావ్యకక్ష్య ఉండ
వలె నని గమనించి మహాకావ్యేతర ఉప
కావ్యమునుగూడ ఒప్పుకొని నిర్వచించినాడు.
దీనిలో చాటురచనలన్నీ అంతర్భవించవచ్చు.

విశ్వనాథకవిరాజు విపులసాహిత్య గ్రంథ
మగు తన సాహిత్యదర్పణంలో ముక్తక,
మహాకావ్యములను నిర్వచించి ఖండకావ్య
మను ఇంకొక కావ్యభేదమును చెప్పినాడు.

ఈయన 'వాక్యం రసాత్మకం కావ్యమ్'
అనుకొత్తమతమును స్థాపించిన విశిష్టాలంకా
రికుడు. ఖండకావ్యమను ప్రత్యేకకావ్యశా
ఖను సమ్మతిస్తేనేగాని ఈయన సాహితీ
ప్రవచనం పూర్తికాలేదు.

సాహిత్యదర్పణంలో ఖండకావ్యలక్షణం
ఇట్లా చెప్పబడివుంది. 'ఖండకావ్యం భవే
త్కావ్య స్యైకదేశానుసారిచ' 'యథా మేఘ
దూతాదిః' సా, ద. ౬ పరి. మహాకావ్య
ములో ఏకదేశములైన రసవత్సంఘటనము
లనుగాని, నగ రార్ణవ శైలర్తు చంద్రా
ర్కోదయాదులలో నేదైనా ఒకటిగాని

తీసికొని రసభావబంధురములైన రమణీయ రచనలను చెయ్యవచ్చు. అట్టివానికే ఖండ కావ్యము లని పేరు.

దీనినిబట్టి మహాకావ్యప్రతిపాద్యవిషయాలలో ఒకటైన [3]విప్రలంభాన్ని తీసుకుని మహాకవి మేఘసందేశమును ఖండకావ్యంగా చిత్రించినా డనవచ్చు.

ఇంతవరకూ నిబద్ధ, అనిబద్ధ కావ్యశ్రేణిలో ఎందులోనూ సరిగ్గా చేరలేని మేఘసందేశ గీతగోవిందాది కావ్యాలు ఈ కావ్యప్రభేదాంగీకారమువల్ల సురక్షితములైనవి.

ఉదాత్తమైన మహాకావ్యంకంటె ఈ ఖండకావ్యం తత్క్షణ హృదయస్పృక్కు. కవి హృదయజ్వలనములో వెలువడిన రసభావ సంగీతమున కిది తారస్థాయి.

ఆధునిక విమర్శకు లీ కవితాశాఖను అత్యంతామోదంతో అభినందిస్తున్నారు.

"(Lyric poetry)......It is an inspired and passionate outburst of one's own heart-felt experiences. Its function is to interpret, in an artistic way, " the secrets of inner life, its hopes, its fantastic joys, its sorrows, its delirium." The highest literary art is required to pour forth these "strains of personal magic and music" ....The Meghaduta is a towering example of this class." [4]

ఋగ్వేదమునందలి ఉషస్సూక్తములు ఈ రసవత్కావ్యశాఖకు చెందునని ప్రముఖ విమర్శకుల అభిప్రాయం. అప్పటినుంచీ ఈ కావ్యరసాలం అంకురించి శ్రీమద్రామాయణాది మహాకావ్యముల దోహదము వల్ల విజృంభించి, హృదయ తీవ్రతకూ ఉక్తి మాధుర్యమునకూ నిధానములైన ఋతుసంహార, మేఘదూత, గీత గోవిందాదులను ఎన్నో ఫలించింది.

ఇట్టి క్షత్త రసవత్కావ్యశాఖావైశిష్ట్యమును గమనించి విశ్వనాథకవిగారన్నట్లు దీనిని ఖండకావ్య మనడమే ఉచితమని తోస్తున్నది.

ఒకవేళ మల్లినాథుడు విశ్వనాథునిసాహిత్యదర్పణమును చూడనేలేదేమో అని కొందరభిప్రాయపడవచ్చు. కాని కాశ్మీరపండితుడైన మమ్మటాచార్యుని కావ్యప్రకాశమును పరిశీలించిన పండితుడు, వంగదేశ ప్రసిద్ధ సాహిత్యవేత్త సాహిత్యదర్పణమును చూడలేదని చెప్పడంలో సబబు కనబడదు. అదీ కాక మల్లినాథపుత్రుడును ప్రసిద్ధ విద్వాంసుడును అయిన కుమారస్వామిసోమపీథి తన ప్రతాపరుద్రీయ వ్యాఖ్యానమైన రత్నాపణంలో[5] సాహిత్యదర్పణాన్ని స్మరించగా, మల్లినాథసూరికాలంలో దీనికి ప్రచారం లేదని చెప్పడానికి వీలులేదు.

పర్యాలోచించగా మల్లినాథుడు నవీన సాహిత్య గ్రంథములను నిర్లక్ష్యము చేసి ప్రాచీనమతానుసరణముకోసం మేఘసందేశమును మహాకావ్యంగా పరిగణించినాడని చెప్పవలసివుంది.

---

3. 'విప్రలంభై ర్వివాహైశ్చ' — కావ్యాదర్శము.
4. శ్రీ యు. వెంకటకృష్ణరావుగారి **'Sanskrit Lyrics'** అను 'త్రివేణి' వ్యాసమునుండి—
5. ప్రతా॥ రసప్రకరణం— వ్యభిచారీభావ—మదనిరూపణ వ్యాఖ్యాన సందర్భంలో—

అన్వేషణము

'సంపత్'

౧

వచ్చీ పోయే వనితల్లారా !
ఆవుల మేపే గొల్లల్లారా !
    చూచారా మాచిన్నికృష్ణుని
    ఈదారే బడి పోయాడటకద !

మెడలో పచ్చలహారం
కటిలో పీతదుకూలం
రావి రేకా-రతనపుబిల్లా
నెమ్మిపింఛమూ-సొమ్ములు వాడికి.

వచ్చీపోయే వనితల్లారా !
ఆవులమేపే గొల్లల్లారా !
    చూచారా మాచిన్నికృష్ణుని
    ఈదారేబడి పోయాడటగద !

౨

కృష్ణా !
ఓ కృష్ణా !
ఓ కృష్ణయ్యా !
ఎచటికి పోతివిరా !
ఎందని వెదకుదురా !

౩

రారా నందార్భక
రారా వరహాలమూట
రారా నాచిట్టితండ్రి
దండించను లేరా ! వచ్చీ॥

౪

కృష్ణా !
ఓ కృష్ణా !
ఓ కృష్ణయ్యా !
ఎచటికి పోతివిరా ?
ఎందని వెదకుదురా !

౫

కాళిందీ నదికీ !
పోతివిరా కృష్ణా !
నాదుఃఖమె నదిగా ప్రవహించిందో !
నాపాపమె పామై పడగెత్తిందో ! వచ్చీ॥

శంకరకవి - మల్లారెడ్డి

శ్రీ వెంపటి శ్రీనివాసమూర్తి

రసవంతమైన కథావస్తువుతో నొకకవి మొదట నొక కావ్యమును సృష్టించిన మీదట తరువాత నా ఇతివృత్తమునే గొని కొలది మార్పులతో పలువురు కవులు పలు విధములైన కావ్యములను సృష్టించుట తెలుగుకవుల యలవాటు. దీనికి రామాయణ మొక ప్రబలనిదర్శనము. పూర్వకవికృత గ్రంథము లటుండ ఆధునికు లెందరో రామాయణమును రచించుచున్నారు. ఇక ముందు రచింపగలరు. ఈవిధముగా నాంధ్ర కవుల నాకర్షించినవానిలో హరిశ్చంద్రోపాఖ్యాన మొకటి. గౌరనద్విపదకావ్య మాంధ్రదేశములో వ్యాప్త మగుటకు ముద్రణాలయములు లేనికాల మగుటచేత నొకశతాబ్దము పట్టినది. కథ ప్రజానురంజకముగా గన్పట్టినది. ద్విపదకావ్యమును పద్యకావ్యముగా నేల రచింపగూడ దను భావము పలువురు కవుల మనోవీథిలో నొక్కసారి మెరసినది. కొంచె మించుమించుగా నొకే కాలమందున్న (క్రీ.శ.౧౫౫౦-౧౬౦౦) నలుగురు కవులు—శంకరకవి, శరభకవి, మల్లారెడ్డి, రామరాజ భూషణుడు— ఇదేకథను గైకొని స్వీయకావ్యములను సృష్టించినారు. వీ రొకరి కొకరు తెలియకుండుటచే నైనను లేక ఒకరి కొకరు పోటీగానైనను ఇట్లు ఒకే కథను రచించి యుండవచ్చును. వీరిలో మొదటివాడు శంకరకవి.

శంకరకవి :

ఇతడు కౌండిన్యగోత్రజుడు, ఆపస్తంబ సూత్రుడు, దేచనామాత్య కుమారుడు. 'శశాంకమౌళి పద సేవాలబ్ధ సాహిత్య సద్ధనుడ' నని చెప్పుకొనుటచే శివభక్తు డని తెలియుచున్నది. ఇతడు తన హరిశ్చంద్రోపాఖ్యానమును ఈడూరి ఎల్లనామాత్యున కంకిత మొనరించెను. ఈ ఎల్లనామాత్యుడు కుతుబనమలకరాజ్యమున గోదావర్యుపాంత మున నున్న కోర్కొలని (కొర్కొలని) గ్రామమును పాలించుచున్నట్లు ఆశ్వాసాంత పద్యమువలన దెలియుచున్నది.

క. అలఘుప్రతాప కుతుబన
మలకేంద్ర కృపాసమగ్ర మహిమాన్విత కో
ర్కొలని గ్రామనికేతన
జలధిమారకుశైక చాతుర్యనిధీ. (౫ ఆ. ౨౮౩ ప.)

ఆంధ్రకవితరంగిణి చరిత్రములో భోగరాజు నారాయణమూర్తిగారు ఈడూరి ఎల్లన్న కోర్కొలనిగ్రామకరణ మని వ్రాసిరి. దీని కాధార మే మున్నదో తెలియదు. శంకర కవి ఆశ్వాసాంత పద్యములలో 'నృపాల సచివేంద్ర' (౪ ఆ.) అనియు, 'నిరుపమ నృపకార్యధురంధరు' డనియు (౧ ఆ.) సంబోధించియుండుటచేత నీ ఎల్లన్న కుతుబనమలకవద్ద మంత్రిగా నైనను, ఒకపరగణా

కధికారిగా నైనను నుండవచ్చునని తోచుచున్నది.[1]

గోలకొండ రాజ్యాధికారికి 'కుతుబ్ షా' యని పేరుండ తెలుగుకవు లా నామమును 'కుతుబనమల్కు' (కుతుబన మలక) యని వ్యవహరించిరి[2]. శంకరకవి యుదాహరించిన కుతుబనమలక గోలకొండను ౧౫౫౦ మొదలు ౧౫౮౦ వరకు బాలించిన ఇబ్రహీమ్ అనునతడు ఇతనిని తెలుగుకవులు ఇభరామునియు మల్కిభరామునియు గూడ వాడియున్నారు.[3] ఇతడే అద్దంకి గంగాధరకవి రచించిన తపతీసంవరణ మను కావ్యము సంకిత మొందెను. ఈనబాబుయొక్క ఆస్థానములోనే మల్లారెడ్డియు నుండెను. శంకరకవియు ఇబ్రహీంతో సమకాలికు డగుటచే ౧౫౫౦-౧౬౦౦ కాలమధ్యమున నుండవచ్చును.

హరిశ్చంద్రోపాఖ్యానములలో గౌరన కృతితరువాత నితనికావ్యమే రసవత్తమమైనది. ఇతని తరువాత నీకథను రచించినవా రందరు నితని ననుసరించిరి. గౌరనద్విపదను చదువకుండ నితనికావ్యమును జదివినయెడల స్వతంత్రరచనగా గన్పట్టును; ద్విపదతో బోల్చి చూచినయెడల శంకరకవి గౌరనద్విపదను ముందుంచుకొని గొలది మార్పులతో గద్యపద్యాత్మకముగ మార్చినట్లు స్పష్టమగును. గౌరన శంకరకవికంటె నూరు సంవత్సరములు ముందు జీవించియుండుటచేతను, ద్విపదకన్న పద్యకావ్యములో నభివృద్ధి కనబడుటచేతను శంకరకవియే గౌరన ననుసరించినా డనుట నిస్సందేహము. దీనికి కారణము గౌరన కృతియొక్క అనివార్యమైన యశస్సే యైయుండవలెను. మహాకవు లనుసరణీయులు గదా! కథలో రెండింటికిని అక్కడక్కడ కొద్దిమార్పు లగపడుచున్నవి:

(౧) గౌరనకావ్యములో నక్షత్రకుడు లక్షమాడలు లంచము తీసికొని చంద్రమతితో లోహితాస్యునిగూడ కాలకౌశికున కివ్వవలె నని తీర్పు చెప్పెను. ఇందు నక్షత్రకుడు లంచము తీసికొనకుండనే తీర్పు చెప్పెద నని పిలువని పేరంటముగా వచ్చి ముందుగా పుత్రునికి విలువ చెప్పలేదు గనుక తల్లి వెంట పంపవలయు నని చెప్పెను.

(౨) గౌరన ద్విపదలో హరిశ్చంద్రుడు చంద్రమతిని నరుకబోవుచుండ విశ్వామిత్రుడు వచ్చియు వారింపలేక 'బొంకించు నాసల బోవిడి పతాని, పొంకంబు చెడి తల పోయుచునుండె'ను. ఇందు విశ్వామిత్రుడు "హరిశ్చంద్ర నృపేంద్రుని మృషావాదిం జేయుదు నను తలంపు ముద్రించి తపోవనం

1. కై. శే. కందుకూరి వీరేశలింగముగా రేమి వ్రాసిరో చూచుటకు కవులచరిత్రము ౨-వ భాగము నాకు దొరకలేదు.

2. నతుని వర్ధితుని దక్షునివి బట్టను గట్టె కుతుపనమల్కున షోణి నిలిపె...
-(నరపభూపాలీయము ౧ ఆ. ౨౨ ప.)

3. సకల వేదపురాణశాస్త్రపారగు లైన యొంటరి విద్వాంసు లొక్కచోట
చేరి కొల్వ భద్రాసనాసీను డగుచు రమ్యగుణహారి మల్కిభరామశౌరి... —(తపతీ సంవరణము.)

బునకుఁ జనియెను." మరల నితడు శంకరుడు ప్రత్యక్షమైనతరువాత హరిశ్చంద్రునివద్దకు వచ్చెను.

శంకర కవి భావనలోను భాషలోను గౌరన నెట్లనుకరించెనో ఈ క్రిందియుదాహరణములవలన దెలియగలదు.

గౌరన :

'దారి తప్పెనో, కాక ధవళాక్షి కప్పు
డీకిరాతకు నింద్రజాలంబో,
వారప్పితినో, చేతిపడి తప్పి చనెనో
చూలమిా తోయ మిా చోద్య మిాలీల
నసిపోవవచ్చునా యసిపోక యనుచు...'

(గౌరన, ద్వి. అభా. ౨౬౦౮–౧౧)

శంకరకవి :

తే. దారి తప్పెనో గంటె యీతమిస్రకంటి
శిల మెట్టెనో, కాక కౌశికమునీంద్రు
జాలమో, మద్భుజాశక్తి దూలి చనెనో,
పొంగి యిం కొక్కమాటు ప్రేయంగవలయు.

క. అసిపోవగవచ్చునె నా
యసి పోవక యంచు...

(హరి. ౫ఆ. ౧౬౫, ౧౬౯)

గౌరన :

'తలపోయ నొకపాదతల మన నేల
కలయంగ నిఖిలాంగకంబులు నొచ్చె'

(౧భా. ౧౦౯౮–౯౫)

శంకరకవి :

'ఒకపాద మనగ నేటికి
సకలాంగంబులును నొచ్చె...'

(౫ఆ. ౧౪౯స.)

హరిశ్చంద్రుడు వేటకు బోవునప్పుడు శంకరకవి వివిధములైన కుక్కలను, డేగలను, వేటగాండ్రను చిత్రముగా వర్ణించెను. ద్వితీయాశ్వాసమునందు ౧–౩౮ పద్యములవరకును వేటవర్ణనయే. గౌరన యింతవిపులముగా వేటను వర్ణింపలేదు. శంకరకవి రాజాస్థానమున నుండి వేటలను బాగుగా జూచి యుండవచ్చును. వేటలో నుపయోగించు కుక్కలపేర్లను, డేగలపేర్లను నెంత విపులముగా వర్ణించినాడో చూడుడు:

గీ. వేటమాణిక్య మపకారి వెండిగుండు
వాయువేగంబు వెజీపుచ్చుకాయ గరుడఁ
డ డవిపోతులరాజు చిత్రాంగి బొందు
మల్లె యన నొప్పు కుక్కనామములవాని.

(౨ఆ. 3 ప.)

గీ. సాళువము గిద్దు లగుడు వేసడము కురుజు
బాజు జలకట్టె జాలియ వైల యణుజు
నోరనంబును నాదిగా బేరుపడిన
వేటడేగల గిజిగాన విడిచి కడిమి.

(౨ ఆ. ౨౨ ప.)

ఇట్టిపేర్లతో గూడిన పద్యములు మనుచరిత్రాది ప్రబంధములలో గన్పడుచున్నవి. పై పద్యములను వీటితో బోల్చి చూడుడు.

సీ. పులిమల్లె జడవిపోతులరాజు గరుడుండు
గాలి వేగంబు పందేలపసిడి
విష్ణుప్రసాదంబు వెండిగుండు లపరి
పచ్చిమిరియము నెజ్జపుచ్చకాయ...

(శృంగారశాకుంతలము)

చ. పులియడు బూచిగా డసుర
పోతులరా జనుమంతుగాడు చెం
గలువ సివంగి భైరవుడు
గత్తెర సంపగి వెండిగుండు...

(మను చరిత్ర, ౪ ఆ. ౩౨ ప.)

ఇంచుమించుగా గౌరనమంత్రి యడుగులకు మడుగు లొత్తిన శంకరకవిప్రతిభ యే మున్నదని ప్రశ్నింపవచ్చును. ఇతని

కవిత్వమందు స్వతంత్రత గలదు. ఈత డెట్లు గంటము త్రిప్పిన కవితాస్రోత స్సట్లు ప్రవహించినది. పద్యములలో తొట్రుపాటు గాని కుంటువడుటగాని కన్పింపదు. కావ్యాదిలో కవిత్వమును గురించి ఇట్లు చెప్పుకొనినాడు.

చ. పడియను ప్రాసమున్ వెదకు
వాడు ప్రబంధము పూని యేమిచె
ప్పెడు నను బాటగు న్నకవి
బృందము ముందట మాటలాడు నెం
బడినవి కెమ్మె దాపెను
లథ్థితితో నచిరస్థలంబులన్
బడి బడి వచ్చి విచ్చి బహు
ధంగుల ద్రోవల జూపకుండినన్.

నాటకము లిప్పటివలె నాకాలమున ప్రాముఖ్యము వహించియున్న యెడల శంకర కవి కావ్యమునకుబదులు నాటకము వ్రాసియుండెడువా డనుటకు సందేహము లేదు. కావ్యమున చాలచోట్లయందు పాత్రలు నాటకములో మాదిరి సంపూర్ణమైన పద్యములతో సంభాషించుచున్నారు. సంభాషణ మారవలసి వచ్చినప్పుడు కవి చిన్నపద్యము చేతనైనను వచనముచేతనైనను సూచించినాడు. సంభాషణలును పాత్రోచితముగా నున్నవి. ఒకచోట చూతము. కాటియందు హరిశ్చంద్రుడు చంద్రమతి దీనాలాపముల నాలకించి చనిపోయిన బాలుడు లోహితుడే మోయని శంకించియు గాంభీర్యము వహించి యుపల్పరుషక మాట్లాడును. మంగళసూత్ర వృత్తాంతముచే భర్తను గుర్తించినంతనే సందేహిబ్బ్రాములేని చంద్రమతి శోక మిట్లు వెల్లడించినది.

"హా హరిశ్చంద్ర నీపుత్రు లోహితాస్య
జేరి చూడుము మున్న నీయూరుపీఠి
నిద్ర జెందినక్రైవడి నేడు దీర్ఘ
నిద్ర పోవుచున్నన్న సన్నిద్రనేజా".

(౫ ఆ. ౯౫ ప.)

ఈపద్యముతో దుఃఖసాగరము చెలియలికట్ట జేరినది. ఎట్టి కఠోరహృదయునకును మనస్సు చలింపకమానని ఘట్ట మిది. ఈ చిన్నపద్యములో కవి గొప్పభావ మిమిడ్చినాడు. సామాన్యముగా 'నీపుత్రుడు చచ్చిపోయినా' డనిన చాలును. భర్తను పేరుతో సంబోధించుటచేతను, పుత్రునినామముతో నుదాహరించుటచేతను రాజునకతని పూర్వవైభవమును స్మరింపజేయుచున్నది. తరువాతి పాదములలో హరిశ్చంద్రునకు పూర్వపరిచిత ప్రేమఘట్టముతో ప్రస్తుత దీనావస్థను బోల్చి రాజాంతఃకరణములోని శోకాగ్నిని రగుల్కొలుపుచున్నది. తరువాత చంద్రమతి కామినీసహజముగ దుఃఖము వెడలగ్రక్కినది (౯౮ - ౧౦౩). ధీరోదాత్తుడైన హరిశ్చంద్రుడు దుఃఖము లోలోన దిగమ్రింగెను గాని పై కొక్కమాటయైన పలుకలేదు. ఇతర స్థలములందు కాలకౌశికుడు హరిశ్చంద్రునకు అప్పగవేయుమని బోధించుటయందు గాని కలహకంఠి మృతుడైన లోహితుని జూడబోయెద నన్న చంద్రమతికి ప్రత్యుత్తర మిచ్చునప్పుడుగాని కవి పాత్రోచితముగ భాషను భావముల నెట్లు గూర్చెనో తెలియగలదు. ఆధునిక నాటకకర్తలైన బలిజేపల్లి లక్ష్మీకాంతముగా రితని కావ్యమునే ముఖ్యముగా ననుసరించిరి.

ఇతడు 'ఆకుమరుగుపిందెలరీతి', 'వంటింటిలో కుందే ల్వచ్చినచందము', 'కడు భక్తి మొక్కజనుచో గుడి మీదం బడిన

యట్లు', 'పిలువని పేరంటము' మొదలగు లోకోక్తులను, ఈక్రింది లౌకికప్రయోగములను వాడినాడు.

> 'నేల యీనినయట్లు కోటానకోటులు గూడి' (౧-౧౪౯)
>
> 'ఎట్టెట్టటా మిము నొక్క మానవుడు' (౩-౮౭)
>
> 'అడిగిన విత్తము నాక్షణంబ యిందమని' (౪-౧౩౭)

ఇతని శైలియందు సంస్కృతాంధ్రములు సమానముగా నుండి గంభీరముగా నుండును. కావ్యమందు కష్టతరాలంకారములుగాని, క్లిష్టపదబంధములు గాని లేవు. భావౌన్నత్యమును ప్రకటింపవలసి వచ్చినప్పుడు తిక్కనవలె నితడు దీర్ఘసమాసప్రయోగ మొనర్చి సామాన్యముగు చోట్ల లలితపదబంధుర మగు పద్యముల వ్రాసినాడు. మచ్చున కొక పద్యము చూడుడు. కాటిలో బాలుని దహించకూడ దని వీరబాహు డాన తిచ్చినప్పుడు చంద్రమతి శోకించు సందర్భమున —

> అకటా చేరెడు నేలకుం దగదె సప్తాంభోధివేష్టి భవ
> త్సకలద్వీపకలాప భూపమకుటాంచ ద్పద్మరాగోజ్జ్వల
> ప్రకటావర్ణకవిర్ణశక్కరణసంధత్పాదు డైనట్టి రా
> జకుమారుండని యేడ్చె గన్నుగవ నశ్రుల్ గ్రక్కుల్వాలై
> పాటగన్.
>
> (౫ ఆ. ౯౬ ప.)

ఇతని పద్యములం దక్కడక్కడ కొంత స్ఖలితము కాగా నితరులు పూర్తి చేసినట్లు కనుపడుచున్నది. 'హరపద పూజకుం దొలగి...' (౫-౯౨) పద్యాంతమున 'గంధగజేంద్రసమానగామినీ' యను దీర్ఘసమాసమా సందర్భమున ననుచితముగా నున్నదనియు, దానిని పదప్రయోగనిపుణు డగు శంకరకవి వాడియుండ డనియు కీ. శే. మున్నంగి ... శర్మగా రనిరి. ఇట్లే మఱియొకచోట 'నా ప్రతిజ్ఞ విను విశ్వామిత్ర చిత్రంబుగన్' (౧-౧౦౮) అని యున్నది. 'చిత్రంబుగన్' అనుమాట నెవరో స్ఖాలిత్యమును పూర్తి చేయుట కుపయోగించినది. చంద్రమతి నమ్ము నప్పుడు 'నిద్దంపు నునుమించుటద్దంబు భ్రమసించు ముఖమండలము గల మోహనాంగి' అని హరిశ్చంద్రుడు సర్వాంగవర్ణన చేయుట మిక్కిలి యసంగతముగా నున్నది. ఇట్లే కాటిలో చంద్రమతిని జూచి రాజు 'కుసుమెఱుంగుసిబ్బరపుగుబ్బలపై నయనాంబుపూరముల్ చెదరగ నేల యేడ్చెదవు?' అను పద్య మసహ్యముగా నున్నది. ఆ సందర్భములో హరిశ్చంద్రుడట్లు మాట్లాడిన నాతని శీలమున కెంతేని భంగకరముగా నున్నది. ఈ పద్యమునకు కర్త లేదు. పూర్వాపర సందర్భములతో నిది సరిపడదు. ఇంతేగాక ఈ పద్యము రామరాజ భూషణుని హరిశ్చంద్ర నలోపాఖ్యానమున నున్నది. అతని కవిత్వధోరణి కీ పద్యము సరిపోవును. కావున నీ పద్యము నెవరో హరిశ్చంద్ర నలోపాఖ్యానమున నుండి శంకరకవి గ్రంథమున జొనిపి యుండవచ్చును.

శరభకవి:

శంకరకవి తరువాత నీకథను పద్యకావ్యముగ రచించినవాడు కంచి వీరశరభకవి. వీ రిద్దరును సమకాలికులే. ఇద్దరును గౌరన ననుకరించిరి, కాని శరభకవి కవిత్వము సంస్కృత సమాన జటిలమై శంకరకవి కవిత్వ

మునకన్న ప్రౌఢముగా నుండును. శరభకవి కావ్యములో కొన్నిపద్యము లెక్కువగా నున్నవి. ఇతనికావ్యము ఇంతవఱకు ముద్రింపబడలేదు.

రామరాజభూషణుడు:

ఇతడు హరిశ్చంద్రనలోపాఖ్యాన మను ద్వ్యర్థికావ్యమును వ్రాసెను. వసుచరిత్ర రచించినతరువాత దీనిని క్రీ. శ. ౧౫౮౦ ప్రాంతమున రచించినట్లు బ్రహ్మశ్రీ వడ్లమూడి సీతారామస్వామిశాస్త్రిగారు పీఠికలో వ్రాసిరి. ఈకావ్యమునకు చిత్రకవి పెద్దనార్యుని పుత్రుడైన అనంతకవి రచించిన టీక కలదు. ఈటీక వ్యావహారికభాషలో నుండగా సంస్కరించి ముద్రించినారు.

రామరాజభూషణుని కవిత్వ మనలే నారికేళపాకము. అందులో నిది శ్లేష కావ్యము. ఇక చెప్పవలసిన దే మున్నది. ఐనను ఇందలి శైలి వసుచరిత్రలోకన్న కొంచెము సులభముగా నున్నది. కథలో నితడు గౌరనమంత్రి ననుసరించినను కవిత్వములో కొన్నిచోట్ల మారనపోకడల బోయినాడు. ఒకయుదాహరణముమాత్రమిచ్చుచున్నాను.

౧. రావేల పదనిర్ఘరావేలసౌరభ్య
లోభలుబ్ధాళిభ్రద్రేభఘటలు...
(హరి. నలో. ౨ఆ. ౫౧ప.)

౨. కాంచనాలంకృతి గరిమొప్పి నీ ద్రోల
నేతెంచు గజఘట లెందుబోయె...
(మార్కండేయపురాణము. ౧ఆ. ౧౭౮ప.)

ఇతనికావ్యమందు ద్వైతవనమందున్న ధర్మరాజునకు మార్కండేయమహర్షి హరిశ్చంద్రనలోపాఖ్యానములను జెప్పిన ట్లున్నది. వ్యాసభారతమునందు మార్కండేయముని ధర్మరాజునకు నలోపాఖ్యానముగాని, హరిశ్చంద్రోపాఖ్యానముగాని చెప్పలేదు. నలోపాఖ్యానమును బృహదశ్వుడు చెప్పెను. అతడైనను ద్వైతవనమందు చెప్పలేదు. హరిశ్చంద్రునికథ భారతమం దసలే కనుపడదు. మార్కండేయపురాణమం దైనను మార్కండేయుడు ధర్మరాజునకు జెప్పినట్లు లేదు. గౌరన నిజకావ్యమందు హరిశ్చంద్రోపాఖ్యానమును మార్కండేయుడు ధర్మరాజునకు అరణ్యవాసక్లేశోపశమనముగా జెప్పినట్లు కల్పింప రామరాజభూషణు డతని ననుసరించుచు తనశ్లేషకావ్యమునకు సరిపడునట్లు హరిశ్చంద్రనలోపాఖ్యానముల రెండింటిని మార్కండేయుడు చెప్పినట్లు కల్పించినాడు.

మల్లారెడ్డి :

ఇతడును మల్కిభరాము వర్గమునకు జెందినవాడు. అందువలన నితడు క్రీ. శ. ౧౫౫౦-౧౭౦౦ కాలమధ్యమున జీవించి యుండవలెను. ఇతడు[4] షట్చక్రవర్తిచరిత్రమును వ్రాసి బిక్కనవోలు పట్టణమం దున్న సిద్ధరామలింగేశ్వరున కంకిత మొసగెను. ఇతడు రాచుళ్ళగోత్రజుడు, కాచభూపాలుని పుత్రుడు. అల్పసంఖ్యాకులైన

4. షట్చక్రవర్తి చరిత్రలోని గద్య:

"ఇది శ్రీమద్బిక్కనవోలి పట్టణప్రసిద్ధ సిద్ధసమస్తలోకలంబ సాంబ సిద్ధరామేశ్వర వరప్రసాద సమాసాదిత సంస్కృతాంధ్రభాషా కవితారస పోషణ విశేష చాతురీ చమత్కార గురుభక్తివిహార రాచుళ్ళ గోత్ర పవిత్ర కాచభూపాలపుత్ర బుధజనవిధేయ మల్లారెడ్డినామధేయ ప్రణీతంబయిన షట్చక్రవర్తిచరిత్రంబను మహాప్రబంధంబునందు..."

రాజకవులలో నితఁ డొకఁడు. ఒకనాఁడు మల్కిభరాం ప్రభువు తన యాస్థానము నకు కొందఱు రాజులతో బాటు మల్లారెడ్డిని, వారివారి ఆస్థాన కవీశ్వరులను బిలిపించి, ఆరాజులను పొగడిన పొగడ్తలు వినిపింప నాయా కవీశ్వరులను గోరెనట. అప్పుడు మల్లారెడ్డిపై చదివిన పద్య మిది.

చ. బలరిపుభోగ కృష్ణసర
పాలుని పేర కుమారమల్ల! మీ
కలితయశః ప్రభావములు
కర్ణానలే కల కట్టుమన్నె మూ
కలు తెల లొల్లరో ఓరుదు
గద్దియముల్ చదివించుకొందు రా
కొలది రాయుంగ జేర కల
కుక్కలు చుక్కల జూచి మొఱయవే.

ఈపద్యము విని తక్కినరాజు లాగ్రహ పూరితులై యుద్ధసన్నద్ధులు కాగా మల్కిభరామ్ వారిని "ఈపొగడ్తవలన పొగడిన వారికి న్యూనత యేర్పడును గాని మీ కేమి యు గొఱఁత కల్గ" దని చెప్పి శాంతింప జేసె నని యొక కథ గలదు. దీనివలన మల్లారెడ్డి, మల్కిభరాములు సమకాలికు లని తెలియుచున్నది.

హరిశ్చంద్రోపాఖ్యానమును రసవంత ముగా వ్రాసిన కవులలో మల్లారెడ్డి యొకఁడు. కవితాచమత్కృతిలో నితఁడు గౌరనేతర కవులను త్రోసిరా జనినాఁడు. నన్నయవలె నితడును గ్రంథాదిని సంస్కృతశ్లోకమును రచించినాఁడు. షట్చక్రవర్తిచరిత్రమునందు మొదటి మూఁడాశ్వాసములను హరిశ్చం ద్రునికథకు వినియోగించి, తక్కిన ఐదు గురు చక్రవర్తుల చరిత్రములును ఐదాశ్వాస ములలో ముగించెను. ఇందులో మొదట మూఁడవ ఆశ్వాసములో ౧౧౭-వ పద్యము వరకు కాశీవిశ్వనాథస్తుతి పర్యంతము కథ గడచినది. తరువాత కథ నంతయు ౬౩ పద్యములలో కవి త్వరగా ముగించెను. మల్లారెడ్డి హరిశ్చంద్రోపాఖ్యాన మొక్కటే నాలుగైదాశ్వాసముల గ్రంథముగా రచింప నెంచియు, పిదప శంకరకవి మొదలగువా రీకథనే వ్రాసినా రని తెలియవచ్చుటచే హరిశ్చంద్రోపాఖ్యానము నాయాశ్వాసము తో ముగించి, షట్చక్రవర్తి చరిత్రముల వ్రాయ నుపక్రమించి యుండ వచ్చును. అట్లు గాకున్న షట్చక్రవర్తి చరిత్రమునే వ్రాయుటకు మొదలుపెట్టి హరిశ్చంద్రుని కథపై గల యాదరభావముచే నాకథవర కెక్కువ వ్రాసియుండవచ్చును.

మల్లారెడ్డి కవిత్వము మృదువై విన సొంపుగా నున్నది. ఇతడు పండితకవి. ఏకా క్షర ద్వ్యక్షరకందములు, ఖడ్గబంధోత్సా హము, పుష్పమాలికాబంధోత్సాహము మొదలగు కష్టసాధ్యములగు వృత్తములతోడను యమకాది శబ్దాలంకారములతోడను నితని కావ్యము నిండియున్నది. కష్టతరవృత్తము లను రచించుటలోగూడ కవిత్వము కుంటుపడ లేదు. ఇతనికి సంస్కృతాంధ్రములందు సమానపాండిత్య మున్నట్లు కాశీవిశ్వనాథ స్తుతియందు వ్రాసిన సంస్కృతదండకము వలనను, కావ్యప్రారంభమున వ్రాసిన సం స్కృతశ్లోకమువలనను దెలియుచున్నది. ఇతడు హరిశ్చంద్రుని వేటను వర్ణించుటకై ఎనుబది పద్యములను వినియోగించెను. వేట నింత విపులముగా నేకవియు వర్ణింపలేదు. రా జగుటచే స్వయముగా వేటలో ననుభ వించిన దృశ్యము లన్నియు సహజముగా

వర్ణించినాడు. పైనుండి వేటగాండ్ర మాట లన్నియు గ్రామ్యభాషలో రచించి కావ్య మునకు గ్రామ్యత్వము గూర్చెను. ఈకావ్య ములో కొన్నివర్ణనలు సంస్కృతకాదంబ రిలో మహాకవి బాణుని వర్ణనలవలె నున్నవి. ఒకయుదాహరణము చూడుడు:

"మలినత హోమధూమములయందునె కాని
 మునిచరిత్రములపై మొనయ దెపుడు..."
 (పట్ప. ౨ ఆ. ౧౫౧.ప.)

'యత్రచ మలినతా హవిర్ధూమేషు న చరితేషు...'
 (కాదంబరీజాబాలితపోవర్ణన.)

ఇట్టి వనేకసాదృశ్యములు గలవు. అను ప్రాసనియమ మిం దెంత వీన సొంపుగా నున్నదో పరికింపుడు.

సీ. ఒకవెంచు రినమించు ప్రకటించుకొను మంచు
 నాదము సింగంబుల సరుల గ్రుచ్చె,
నొకటోయు రినబాయు నొగి దాయు వెస గూయు
 గబ్బిబెబ్బులిగుంపు నుబ్బణంచె,
నొకయురుక్కు రివనరుక్కు లాగి గురుక్కుమన నర్క
 గంధేభయూథ సంఘముల గూల్చె,
నొకమర్వ రవగర్వ మొగి బర్వ వడి సర్వ
 మేకరాశిగ దుల్చె వేకలముల...
 (౨ ఆ. ౧౦౮)

భావౌన్నత్యమునం దితఁ డొక్కొక్క చోట మహాకవిశ్రేణియందు పీఠ మధిష్ఠించి నాడు. మల్లారెడ్డిశైలికిని, భావగాంభీర్యము నకు నీపద్య మొకటి పరిశీలింపుడు.

సీ. కరుణారసము జాలి కురిసెనో యన మాలి
 బల్లవస్ఫుటజటాపటల మమర
జాబిల్లి పూదేనె జారెనో యన మేన
 నరసుధూళిప్రభావిరతి మెఱయ
రహి గంటిలో వన్నె రాజుచున్నది యన
 నోసల వేలిమిబొట్టు పసలు మసల
దొలికిన గాంగబిందుపరంపరో యన
 నజురాను స్ఫటికహారాళి చెలుక
గలికివన్నె యుపులితోలు కటిని గట్టి
యీశ్వరుని బోలి గాధేయు డేసుదేర
వెరువుగా జేగి భయభక్తు లెసగ నృపతి
యర్థి దండప్రణామంబు లాచరించె. (౨ ఆ. ౨ ప.)

ఆడిదము సూరకవి:

హరిశ్చంద్రోపాఖ్యానమును ప్రబంధ ముగా వ్రాసినవారిలో నితఁ డాఖరువాఁడు. ఇతఁడు పూసపాటి విజయరామరాజు కాల మున జీవించియుండుటచే క్రీ. శ. ౧౭౫౦ ప్రాంతమున నుండెను. ఇతఁడు కవిజనరంజన మనుపేర చంద్రమతీ పరిణయమునరకు అత్యంతకల్పనలతో ప్రబంధశైలిని రచించి నాఁడు. ఈ పుస్తకమునకే 'పిల్లవసుచరిత్ర' యని పేరు గలదు. సూరకవి ఆశుకవిత్వము నందు మొనగాఁడు, శాపానుగ్రహసమ ర్థుఁడు..[5]

---

౫. పైకవులు గాక చంద్రమౌళి, దేవరాజభట్టనువార లిదే కథను రచించి రని ఆంధ్రవాఙ్మయచరిత్ర సంగ్రహములో కవిత్వవేది వ్రాసెను. ఇంకను నీకథను పద్యకావ్యముగా వ్రాసినవారలు తిక్కాకుల్ల రామలింగన్న (ఉత్తరహరిశ్చంద్రకథ) మారెళ్ల సుబ్బరాయదాసు, బండి గట్టియ్య (ద్విపద), అయ్యవకోట పార్థసారథిశ్రేష్ఠి, రాయవరపు గవర్రాజు (శుద్ధాంధ్రము). కీ. శే. వడ్డాది సుబ్బారాయడుగారు నిరోష్ఠ్య హరిశ్చంద్ర వ్రాయగా వది నష్టమైనదని, దానిలో మిగిలిన రెండు పద్యంతములుమాత్రము కుందమాలనాటకమునం దిచ్చియున్నారు. జి. రామలింగకవి యీకథను యక్షగానముగా రచించెను. హరికథగా ఆదిభట్ల నారాయణదాసు, బాలాజీ దాసు, అప్పలదాసుగార్లు రచించిరి. వచనముగా వ్రాసినవారిలో వావిలకొలను సుబ్బారావుగారు ముఖ్యులు.

సాధ్యమైనంతవరకు హరిశ్చంద్రోపాఖ్యానమునకు సంబంధించిన వృత్తాంతమును సంపూర్ణముగా వ్రాసినాను. కొన్ని విషయములు వ్యాసవిస్తరభీతిచే సూక్ష్మముగా నుదాహరింపబడినవి. రసజ్ఞులగు పాఠకులు వ్యాసములోని విలువను గ్రహించి నాకృషిని సఫలము చేయుదు రని విశ్వసించుచున్నాను.



నాటకములుగా సుమా రిరువదియైదునుదు వ్రాసిరి. వీరిలో ముఖ్యులు కందుకూరి వీరేశలింగముగారు, కోలాచలం శ్రీనివాసరావుగారు, బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారు. ఆంధ్రరంగస్థలమున నటింపబడునదియు, బహువ్యాప్తి చెందినదియు బలిజేపల్లివారి నాటకము. దీనికీ ఖ్యాతికి కారణ మిదియొక్కటి సులభశైలిని వ్రాయబడుటయే. కవిత్వము రసవంతమై సెలయేటివలె ప్రవహించుచుండును; ద్రాక్షాపాకము, తిరుపతివేంకటకవుల ధోరణి. వారివలెనే నాటకములో పద్యము లధికముగా వ్రాయబడినవి. వక్రతకును పశ్చాత్తాపపడుట వీరి నూతనసృష్టి. ఆయాచోట్ల పాత్రలమనఃప్రవృత్తులను కవి చక్కగా ప్రదర్శించినాడు. హరిశ్చంద్ర, చంద్రమతీపాత్ర లాదర్శప్రాయములు. 'హృదయమా, పతికి నీబుణ మెల్ల పరిహారము', 'జవదాటి యెఱుగ దీయువతీలలామంబు' అను పద్యములు నిరుపమానములు. భావౌన్నత్యము జూపించవలసినచోట్ల చక్కని సులభవేద్యమైన సంస్కృత సమాసములనుగూడ వాడిరి. మచ్చున కొక్క పద్యము రుచి చూడుడు. గంగాదేవివర్ణనలో—

మ. హరిపాదోద్భవనాట నాజలమునం దాప్లావమున్ జేసినన్
సురుపంకంబు లడంగు మీ కనుచు నాన్ ఘోషించెదున్ చూడు, బం
ధురగంధాచలతుంగవాహిచలత్తుంగోర్మిజాలోత్కరో
త్కరసంఘట్టనజాయమాన తతరోధక్రాంతఘోరార్భటిన్,

త్యాగం*

శ్రీ నళినీకాంతరావు

అశోకుడు : చక్రవర్తి

తీవరుడు : యువరాజు

ధీయోస్ : యవనపండితుడు

వైశాలి : సామాన్య యువతి

మొదటి రంగము

[అందమైన కొండపల్లె. పాటలీపుత్రం నించి నావమీద రమారమి రెండుగంటల ప్రయాణం. సభ్యతా ప్రపంచం వాసన తగలని నిర్మలలోకం. విచ్చలవిడిగా, వెర్రిగా పెరిగిన అతిలోకరమణీయమైన ప్రకృతి. నిర్లక్ష్యంగా, ఉపద్రవంగా మనుష్యుని ధిక్కరిస్తూ హిరణ్యవతీనది ప్రవహిస్తూంటుంది. ఆవలి గట్టున కొంత సమప్రదేశం; తరవాత పెద్దపెద్దకొండలు, భయంగొలుపుతూ కీకారణ్యం. ఈవలి గట్టున దూరంగా కొండల్లో చుట్టూ ప్రకృతిలో కలిసిపోయి చిన్నపల్లె. నదివేపు ఒస్తూంటే దట్టంగా, గుంఫనంగా ఎదిగిన తరులతా గుల్మాదులు; వాటిసందా చూచాయగా తెలుస్తూ ఒక ఇరుకుదారి; ఒడ్డు సమీపిస్తూంటే రెండు సుందరమైన కొండలు. జలమందు ప్రతిబింబిస్తూన్న కొండమీద పీఠంలా అమరిన సొగసైనచోటులో, నిర్ఝరిణీగానంతో కంఠం మేళవించి, ఆవేశంతో ఆలపిస్తూ, ప్రకృతిదేవతని తలపిస్తూ, గాలిలో ఉత్సాహంతో నిలబడి, తిరుగుతూ - వైశాలి; పక్కనిహార్సుని పరవశు జొతూ, మధ్య మధ్య ఉలికిపడి చూస్తూ ఒక వృద్ధతేజస్వి; చుట్టూ, పుల కితమైన కొండ పుష్పించి పోయినట్టుగాకోటిపూవుల కొలువు... ఇరుకుత్రోవని పడి, సంగీతం మార్గదర్శి కాగా, కుతూహలంతో దొంగతనంగా చొరుచుకు వస్తూన్న అశోకచక్రవర్తి...]

[వై]శాలి — "ఇచటనే, ఇచటనే

ఈవదీ తటమునే

నను మొదట తారసిలి

నాడు నాప్రణయుండు!

[...]లల నెక్కి నీటిపక్షు లెలమి నూగులాడుచుండె,

[...]వ్వకోడు చెంత చెట్లగుబురునుండి పాడుచుండె;

[...]ంజ కెంపురాగరుచులు సంతరించె నలుదిక్కుల,

[...]ంట దివ్యనేత్రమువలె మెరసిపోయె నాకతారక!

[వృ]ద్ధుడు — అమ్మా, వైశాలీ! నామాట కొంచెం వినిపించుకో — సార్వభౌములు ఈ కొండపల్లె చూడ్డానికొచ్చారు. నీపాటలు ఎగిరిపోతున్నాయి. ప్రమాదం సుమా!

వై — నే నెందుకు పాడుకోకూడదు? మీరు ఇంత భయపడుతున్నా రెందు కీవేళ? సార్వభౌముడు నాకు లెక్కేమిటి? నేను ఏమీ చెయ్యకుండా పూరుకోడ మెలాగ? — నాహృదయం పరవళ్లు తొక్కుతోంది, నాకంఠం విరిసిపోతోంది! —

"అరసితొన్న శుభముహూర్తమందె కలసి ఒండొరులను

భవ్యమైన శపథము శాశ్వతముగ చేకొనియుంటిమి;

అతులితశోభావహమ్ము — ఆత్మసమర్పణదినమ్ము!

అనుగుసఖుడు నను వెదకుచు చనుదెంచిన ఆదినమ్ము!"

* ఆల్ ఇండియా రేడియో, మద్రాస్ వారు బ్రాడ్‌కాస్ట్ చేసిన నాటిక యిది, వారి అనుమతితో.

వృ — వైశాలీ, నాతల్లీ! ఆయన కంటబడకపోవడం శ్రేయస్కరమని చెబుతున్నా. ఏమి టింత పెంకెతనం చేస్తున్నావీ సాయంకాలం? నీభర్త చాలా అసూయాపరుడు సుమా!

వై — మంచి చిత్రంగా ఉంది కాదు! పేదవానికపడికి మహారాజు మీద అసూయట — అహ్హాహ్హా!

"ఇచటనే, ఇచటనే
ఈ నదీతటమునే—
నను రాణిగా చేసి
కొనినాడు నాస్వామి—"

అశోకుడు — నీవేనా వైశాలివి!

వై — అవును. నేనే వైశాలిని!

అ — ఆహా! ఎంత మనోహరమైన ప్రకృతి! కనుకనే యువరాజునకు ఈ ప్రాంతం అనుదిన విహార యోగ్యం, ఆకర్షణీయం ఐంది. అన్నట్టు — యువరాజు నెరుగుదువా నీవు?

వై — వారినావ ఈ పరిసరాల్లో పచారుచెయ్యడం ఎరుగుదును. కాని వారిని మా కుటీరాలు ఆకర్షించి నట్టు కనిపించదు!

అ — ఈ రమణీయ ప్రాంతం గురించి విన్నాం. ఇక్కడి మా ప్రజలతో పరిచయం చేసుకుందామని మా రాక — ఇదుగో! — పండితవర్యా! మీరు కావ్య విచారం జరిపిస్తూంట ఈవిధంగానా? బాగుంది. ముగ్ధమోహనరూపంతో సరస్వతీదేవి సాక్షాత్కరిస్తే, మీబోటి పండిత ప్రకాండులు సహితం సాగిలపడవలసినదే, లెండి!

వృ — ప్రభువులు మన్నించాలి. ఈమె సరస్వతీ కాదు — దేవీ కాదు. తమరు చిత్తగిస్తే — ప్రపంచ వాసనలేని, నిరాడంబరమైన పడవోళ్ల పడుచు మాత్రం. చిరకాలంగా ఇక్కడ ప్రవాసముంటోన్న విప్రవరుని పెంపుడుబిడ్డ — వనక నీదగ్గిర్లో జరిగిన నౌకాభంగం సందర్భంలో లభించినది.

అ — ఆ విషయం తెలుసు మాకు. ఆనేబాంతి కాదు? విష్ణుగుప్తులు వారి నామధేయం. ఇప్పుడే కలుసుకున్నాం వారిని. తరవాత — ఈసుందరి వారి పెంపుడుబిడ్డని ఎరుగుదుం కాని, మీరుకూడా పెంచుకుంటోన్న సంగతి మాకు తెలియదు!

వృ — ప్రభూ! మనవిచేస్తా—

అ — ఇప్పుడుకాదు! ముందు మీ దేవీమూర్తికి మమ్మ పరిచయం కావించండి.

వృ — వై—వైశాలీ! పి — రు అ — అశోక చక్రవర్తి.

వై — చక్రవర్తికి సుస్వాగతం!

అ — నిన్ను చూడగలగడం కేవలం మా అదృష్టం. ఏదేవతో మమ్మల్ని ఇలా మళ్లించకపోతే, ఇంత దూరం వచ్చి నిన్ను చూడకుండానే —

వై — నన్ను చూడనంత మాత్రాన్ని సార్వభౌముని కేమి నష్టం? నన్ను చూసినందువల్ల ప్రయోజనం తే దెవరికీ!

అ — నీ నాథు డలాగే అంటాడా!

వై — అనవలసిన దంటారు. మీతో ఎలా సంభాషించాలో వారికి నాకన్న బాగా తెలుసు.

అ — నీభర్త మాకు తెలిసి ఉండవచ్చు. ఆ పక్షంలో అతడు మాస్వంత సేవకులకు చెందినవాడయితే, వానికి ఉన్నతస్థితి కలగచెయ్యాలని మాకోరిక. అతని పేరేమిటి?

వై — అమ్మో, అది చెప్పకూడదు!

అ — చెప్పకూడదు? నీ ప్రభువు నిన్ను స్నేహపూర్వకంగా కోరినా సమాధాన మివ్వడం ఇష్టం లేదా?

వై — నిజనాథుడువినా, నా కన్యప్రభువు లేడు. ఆయన కన్నిటిలోనూ విధేయంగా ఉంటానని భగవంతుడు సాక్షిగా ప్రమాణంచేశాను.

వృ — మంచిదానవు! బుద్ధిమంతురాలవు! సుందరాంగులందరూ నీలాగ నోరు కట్టుకుని, భర్తల కడకవ చూపిస్తే ప్రపంచ మెంత సుఖపడుతుంది!

అ — వాస్తవం! కాని, భీరూ! వైవాహిక ప్రమాణాల ప్రతిబంధకం మీకు లేదనుకుంటాను. మా

కొలువులో ఉన్నంతకాలం మీకు నామాట శాసనం. గనుక ఈమెను చెట్టబట్టిన అదృష్టశాలి నామాక్షరాలు వెల్లడించడానికి మీ కభ్యంతరం ఉండకూడదు ?

— చిత్తం— ప్రశంసనీయమైన నా ఉద్యోగం ఒదులుకోగలను కాని— స్నేహితులకి ద్రోహం చెయ్యలేనని ఏలినవారికి వినయంగా మనవి చేసుకుంటున్నాను.

— ఏమి? నా అజ్ఞంటే ఇంత నిర్లక్ష్యమా? మేను తెలియకూడనంత పరమరహస్య మేమి బద్ధ అయింది?

— ఓ— మీ రాగ్రహిస్తున్నారు! ఈ వమాట నెగ్గక తల తెరక్కోను మామూలు మనిషికి, మహారాజుకి భేదం లేదన్న మాట!......సార్వభౌమా, అంత పెద్దరహస్య మేమీ లేదండులో. నే నొక దిక్కుమాలిన బాలికని, నన్ను వివాహమాడిన దొక నావికుడు. యువరాజుగారి నావమీద పనిచేర, ఈ వృత్తాంతం బయటికి పొక్కితే తన ఉద్యోగానికి మోసం వొస్తుం దని వారి భయం. ఇదీ సంగతి. ఇంత చిన్న విషయానికే భర్త కెందుకు వ్యతిరేకం చెయ్యాలని.

— నీభర్త కపిధ్యోయర మాపించవల్సిన అవసరం లేదులే. కాని— వివాహమాడినంత మాత్రాన్ని యువరాజు జబర్దస్తీ దండించడానికి కారణం లేదే! ఆవిని సేకందుకు తెలియ చెయ్యకూడదు? సుందు మీ కంతా అనుకూలంగా, హాయిగా ఉండేలా అన్ని విషయాలు సర్దుబాటు చేయిస్తాం. మామాట మీద నమ్మకం లేదూ ?

— ఉహూ. దేశం ప్రభువుకి వినయపూర్వకంగా వందనం చేస్తా గాని, కొలువుకి నా ప్రభువు నా కున్నాడు — సెలవు! (నిష్క్రమణ)

— థీమోస్! మీకు నిమిత్తంలేని ప్రమాదకరమైన విషయాల్లో జోక్యం కలుగచేసుకొంటున్నానని మా అభిప్రాయం—ఇప్పుడేమీ మాట్లాడవద్దు! మీరు చెప్పేకో వలసిం దంతా రేపు. ఈలోగా మీ కష్టాంతాలేవనక దయచేయండి. ఆ భర్తవరైనా ఆమెను మీ కప్పగించినట్టు తోస్తుంది. నా పట్ల అవిశ్వాసంగా ప్రవర్తించినా, నాదికి నమ్మక ద్రోహం చెయ్యకండి. వెళ్లండి.

(దూరంగా:)

"నను రాణిగా జేసి
కొనిపోదు నాస్వామి—
వరియించు వెంకట్రాటిగ
జగ మదును వరదాక!—"

రెండవ రంగము

[అశోకుని అభ్యంతర మందిరాంతరం: లోపల వనగా అశోకుడు, తొందరగా తీసుకొను—]

తీ — సార్వభౌమా! దోషరహితుడైన థీమోస్ పండితుని మీరు కష్టపెట్టకుండా మాడవచ్చును. ఈ విషయంలో దోష మంతా నా దొక్కడిదే!

అ — ఏ విషయంలో?

తీ — మీ కీపాటి కంతా తెలిసేవున్నప్పటికీ ఈ ప్రశ్న వెయ్యడం, వున్నదున్నట్టుగా మాట్లాడమని నన్ను కోరడ మనుకుంటాను. కనుక తిరుగా మనవి చేస్తున్నా: నిన్న హిరణ్యవతీనదీతీరాన్ని థీమోస్ ను మీరు కలిసినప్పటి విషయానికి — నేను, నే నొక్కణ్ణే బాధ్యుణ్ణి!

అ — మంచిది. పండితులు...కావ్యచింతనం మాని, కాంతాచింతనం మొదలుపెట్టిన సంగతొక్కటే తప్ప నా కింకేమీ వింతగా తోచలేదు. నిక్కముగా,... అయోనిసంభవ సౌందర్యం అసమానం......నావిక భర్తని దూరంగా పొనిచ్చి, రాజకుమారుడికి పాపం మనస్సు త్రిప్పడానికి థీమోస్ ప్రయత్నిస్తున్నాడేమో నని— నా అనుమానం. ఆమె సెంత సిగ్గైనా ఆ భర్తనామం తెలియచెయ్య లేదు...నీ కతి విచిత్రముగా ఆ ప్రకృతిశోభ నానందించడానికి క్రతువు కావాల్సి వచ్చిందనిపించుతుంది చూస్తున్నాను...నీ పక్క దేవో ప్రేమకథ నడుపుతున్నా నని మందలించడం కాదు సుమా! —స్వైరవిహారం కాదు, గౌరవం...

రాజకులానికి ప్రధానం అని నీకు జ్ఞాపకం చేస్తున్నానంతే...

తి — నేనీ విషయంలో రమతో పూర్తిగా ఏకీభవిస్తాను. ప్రస్తుత వ్యవహారంలో కూడా నేను ముఖ్యంగా ఆలోచించేది...గౌరవమే! వైశాలి నా ధర్మపత్ని.

అ — ధర్మపత్ని! నీ ధర్మపత్ని! నీకు మతిపోయిందా, తీవరా? నా అనంతరం సింహాసన మధిష్ఠింపవలసిన వాడవు! — ఆమెను వివాహం చేసుకున్నావా?

తి — ఆమెను ప్రేమిస్తున్నాను, మహారాజా! హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నాను. ఈ లోకంలో ప్రేమ ఇవ్వవలసిన రకంగా, కవచం — ఆమెకిచ్చాను. ఆమెను వివాహం చేసుకున్నాను.

అ — ఎంత అసందర్భం! —

తి — విష్ణుగుప్తులు మాకు యథావిధిగా వివాహం జరిపారు; రాజకుటుంబానికి చెందిన అతిమార్ద్రతి నన్నాను...ఈ ఒక్క విషయంలోను నా వైశాలిని మాయచేశాను, నా దాన్ని చేసుకోవటం కోసం. ఇంకిప్పు డామె నాది. ఆమె నిమిత్తం — సహోదరులకు ప్రాణాలని కనుకూలంగా — సింహాసనం త్యజించడానికికూడా సిద్ధం.

అ — ఇది చాలా అకస్మికం — మిక్కిలి దురదృష్టం! ఇంత తెలివితక్కువగా ప్రవర్తిస్తా వనుకోలేదు. నన్ను, నీ ప్రజని, ఆ అమాయికనికూడా మోసం చేశావు. శుభ్రమైన రాజకన్యను చూసి నీకు వెంటనే పెళ్లి చెయ్యటమే దీనికి తగిన ప్రాయశ్చిత్తం!

తి — పాలకుని క్రౌర్యం కారణంగా పలిగేరోజులు పెళ్లిపోయాయని మీకు వేరే విన్నవించ నక్కరలేదనుకుంటా. నా ఇష్టం లేకుండా నా కింకొక వివాహమా?

అ — ఇంకొక వివాహం పున్నావా రెవరు?

తి — తమరు — చక్రవర్తి!

అ — అవును. ఎంత శాస్త్రోక్తంగా జరిగినదైనా నీ వనుకొటు వివాహం చెల్లదు. అనాథబాల రాజకుమారుడికి అర్ధాంగి కాజాలదు. ఊరు పేరు లేని ఆ పేదపిల్లని కాబోయే చక్రవర్తి ధర్మపత్నిగా పాలితజనం ఆమోదించరు. ప్రజలకోసం, రాజ్యం కోసం నీవు తిరిగి వివాహం — ఉచిత వివాహం చేసుకుతీరాలి. వైశాలి నీ ప్రేయసిగా —

తి — అసంభవం! ఆమెను నాభార్యగా అంగీకరించినా నే నింకొక పెండ్లి చేసికొనను - సింహాసనానికి రాణికోసమని. శాస్త్రసమ్మతమైనా బహుభార్యాత్వం అనాగరికం, — నా కనంగీకారం. ఏకపత్నీవ్రతం ఆదర్శప్రాయం. ఆమె నగ్నిసాక్షిగా పరిగ్రహించాక —

అ — ప్రజలదృష్టికి —

తి — నాదృష్టికి కదే సరైన వివాహం. నేను న్యాయమూ రమైన ప్రజాభిప్రాయం పాటించను. ఆమెను పతి తయమాడేనందుకు నేను విచారించడం లేదు - పైగా గర్విస్తున్నాను. తనయావనం, జీవితం, ప్రేమ, సౌందర్యం, విశ్వాసం - తనసర్వస్వం సమర్పించింది నాకు. ఈ ప్రపంచంలో నాకు చెందిన యావత్తూ ఆమెకు చెందాలి, ఆమెకే చెందాలి. ఆమె అర్హురాలుకాని రాజగౌరవాలమీద నా కపేక్ష లేదు!

అ — సరేకాని, ఈశృంగారతత్వం ప్రజలర్థంచేసుకోరు, హర్షించరు!

తి — అప్పుడీ అరోగ్యమైన దేశమే విడిచి వెళ్లిపోతాను. జగత్తులోని సకలరాజ్యాలు జారవిడుస్తానుకాని, నావైశాలిని విడిచిపెట్టలేను.

అ — నీ విప్పుడు ప్రేమోన్మత్తుడవు! అంతకతీతంగా ఉండటం నా అభిమతం కాదు. అత్యంత సౌందర్యవతే ఆమె, నీవు భార్య అంటున్న —

తి — అనటం కాదు, — నాభార్య!

అ — అలాగే! నీభార్య-ప్రస్తుతం. కావలసినంత గడువిస్తాను. వివేచనతో ఈ విషయం జాగ్రత్తగా ఆలోచించు.

తి — నేను బాగా ఆలోచించే ఉన్నా.

అ — నీ వలాగే అనుకోవచ్చు-కాని,...వయస్సుచేత, అనుభవంచేత నీకన్న పదిరెట్లు పెద్దవాణ్ణి. నాసలహా

వినుః ఒకమాటు దేశపర్యటన చేసిరా. అప్పుడు నీలో ఏదయినా మార్పువస్తే-

తీ — వెళ్లడానికి నా అభ్యంతరం లేదు. కాని పరిస్థితులప్పుడూ సరిగా ఇదే విధంగా ఉంటాయి— వైశాలి నాభార్యగానే, నేనామె—

అ — తీవరా, తీవరా! నీవు నాతరవాత రాజ్యాని కొచ్చి, ఘనంగా పరిపాలిస్తావని ఎన్నో ఆశలు పెట్టుకున్నాను. ఇది వార్ధక్యంలో నేను భరించలేనిదెబ్బ!

తీ — నేను చాలా విచారిస్తున్నాను.

అ — తీవరా! ఆఖరుసారి ఆలోచించుకో—

తీ — నన్ను క్షమించండి!

అ — మంచిది...నీకు రాజ్యమంటే లెక్కలేదన్న మాట. నీచిత్తానుసారం జీవించ కోరుతున్నావు! మంచిది...నీవు రేపే దేశం విడి వెళ్లిపోవాలని నా నిర్ణయం. మహారాణి కారవాకి—

తీ — అమ్మగారితో ముందే ముచ్చటించా నీసంగతులు. అగ్గలంగా విచారించినా, వారి అభిప్రాయమూ ఇంతే అని తేల్చారు.

అ — సామ్రాజ్యక్షేమం, ప్రజాశాంతి ముఖ్యంగా ఎంచి, నీ వీ క్లిష్టసమయంలో అతిజాగ్రతగా, హుందాగా ప్రవర్తించాలని నాకోరిక. యుద్ధమన్నా, రక్తపాతమన్నా నాకు సరిపడని విషయం నీ కెరిగినదే. విశేషించి—నేను పెంపొందించిన ఈవిశాల సామ్రాజ్యం అవిచ్ఛిన్నంగా, ప్రశాంతంగా కొన్ని తరాలపాటు పరిఢవిల్లాలంటే నీ నిష్క్రమణం రహస్యంగా, నిరుపద్రవంగా జరిగిపోవాలి...నీవూ బుద్ధిమంతుడవే. నీకు నేను విశేషం చెప్పవలసిన పనిలేదు...

తీ — నే నెంతమాత్రం గౌరవహీనంగా, విప్లవకరంగా వ్యవహరించనని మీరు విశ్వసించవచ్చు.

అ — బుద్ధిని కాదని, హృదయంతో జీవించడానికి మనం పెట్టిపుట్టలేదు!

తీ — సార్వభౌముల సహృదయానికి, సానుభూతికి నాకృతజ్ఞత—

అ — ఫీరోజ్ పండితుల్ని నీకు తోడుగా తీసికెళ్లు. నీ కెంతధనం కావలసినా అభ్యంతరం లేదు. నీకు దేవుడు మేలుచేయుగాక!

తీ — మహాప్రసాదం.

మూడవ రంగము

[హిరణ్యవతీనదీతటం : ప్రకృతిసాన్నిధ్యంలో, పరులకంటికి కందకుండా ఎప్పటి సంకేత స్థలంలో కొండపైని కూర్చుంది తీవరుడు, వైశాలి- దూరాన్ని గాలిలో వింతవాయిద్యంతో కొండజాతి గానం......]

వై — రవీ! నామీద కోప మెక్కువగా ఉందా?

తీ — భా, కోప మేమిటి? నీమీద అస లెప్పుడైనా కోపగించగలనా? ఇంతకీ—ఎందుకని?

వై—బహుశా మొన్న జరిగిన వృత్తాంతం గురువుగారు నీకు-

తీ — చెప్పారు. కిన్నెరలా పాడి రాజచంద్రుణ్ణి నీవు ముగ్ధుని చేసిన తియ్యని సంగతి చెప్పారు... ఆయనదృష్టిని పడకుండా ఉంటే బాగుండిపోను. కాని జరిగిపోయింది కనక—అదీ ఒకందుకు మంచికే ఒచ్చిం దనుకుందాం!

వై — అది నా తప్పు-నా కేమిటో పూరికే పాడెయ్యాలని బుద్ధి పుట్టింది. ఆయ నెంత వారిస్తోన్నా విని పించుకోలేదు. ఇపు డెంతో విచారిస్తున్నా— అవునుకాని, గురువుగారు రాజయోగీ అని నా కింతవరకూ చెప్పలేదేం? వాళ్లిద్దరూ చాలా జోస్తీగా ఉన్నారు కూడాను.

తీ — ఫీరోజ్ చక్రవర్తి ఆస్థానపండితులు, అంతరంగికమిత్రులు-

వై — ఆస్థానపండితులా? ఆయన పైకంత గొప్పగా కనిపించరే? అతినిరాడంబరంగా, అమాయకంగా ప్రేమగల తాతయ్యలా ఉంటారుసుమా!

శ్రీ — అవును- ఆస్థానపండితు లవటంలో లేదు, ఆ నిరాడంబర మానవత్వంలోనే ఉంది ఆయన విశేషం. చాలా మంచివారు.

వై — అతిమెత్తని హృదయం కూడాను. ఎప్పుడూ నాకే స్తంగా ఉంటానని వాగ్దానం చేశారు. కాని నిన్న నలా అన్నారేమిటి? నాకు నిజంగా విసుగేసింది. నీ రవి నిన్ను మోసగించినట్టయితే ఏం చేస్తా వన్నారు. అలాంటి దెప్పుడేనా వూహించగలవా నువ్వు?

శ్రీ — ...ఆ...అది నిజమే అనుకో. నిన్ను మోసగించా ననుకో —

వై — ఏవిధంగా? చెప్పాలి! నే-నేను, నమ్మలేను!

శ్రీ — వైశాలీ, అలా వణకిపోకు! ఎట్టి దుర్మార్గ బుద్ధితోను నిన్ను మోసగించలేదు—మన ఇరువురి మంచికోసం తప్ప. నామాట నమ్ము...ఇంక మోసగించవలసిన పనిలేదు లే! నా అర్ధాంగివి, ప్రియురాలవు — నీ వింక నిజం తెలుసుకోవాలి, తెలుసుకుతీరాలి. నానిజస్థితి తెలుసుకుతీరాలి!

వై — నీ నిజస్థితా? ఏమి టిలా మాట్లాడుతున్నావు? ని న్నింతకాలం ఎవరికింద నమ్మానో —

శ్రీ — ఇప్పుడూ ఆరవిని, నీభర్తనే వైశాలీ! నీవు నాభార్యవే. దీనికి తిరుగులేదు. కాని నిజానికి నే నా పేదనావికుణ్ణి కా నసలు. నీ అనురాగం, ఆదరం పొందడానికి ఆవేషం వెయ్యవలసి వచ్చింది — ఎందుకు? అంత విపరీతంగా కంపించిపోతున్నావు? అబ్బా, నీకళ్ళు పైకెత్తి ఎప్పట్లాగ తియ్యగా, నమ్మకంగా నాకేసి చూడవూ?— అదుగో, అలా పెదమొగం పెట్టకు! — యువరాజా సేవకుణ్ణి కాక, యువరాజు నే నే నైనందుకు!

వై — యువరాజా? యువరాజు! నీవు-నాభర్తవు, నీవు - చక్రవర్తి కుమారుడవా? ఓ—ఎంత నిర్దయుడవు! దుర్భరం, దుర్భరం!

శ్రీ — ఊరుకో వైశాలీ! శాంతంగా విను. నీవలా విచారిస్తూంటే నా హృదయం బ్రద్ద లైపోతుంది. నా బ్రతుకంతా నీ కంకితం చేసేశాను, నీమీద ఆధారపడి ఉంది. కులమన్నా-గొప్పన్నా, స్థిరన్నా- సింహాసనమన్నా నీముందు నాకు తృణప్రాయమని తెలియదూ? ఈ ప్రపంచ మంతా పోయినా, నిన్ను పోగొట్టుకోలేనని ఎరగవూ? అలా ఏడవకు! నిన్ను మనసారా ప్రేమిస్తున్నాను, మన మొకరి నొకరం ప్రేమించు కుంటున్నాం, భగవంతుడి దృష్టిలో మన కభేదం!

వై — విష్ణుగుప్తుల కిది తెలియనియ్యకూడదు. తర వాత విడిచిపెట్టెయ్యడానికి నన్ను దొంగతనంగా పెళ్లాడా వని ఆయనకి తోస్తే— నిన్ను శపిస్తారు!

శ్రీ — అలాంటి మాట లనకు, వైశాలీ! నిన్ను విడిచిపెట్టడమా? నా జీవిత మంతా, నా జీవితంలో ని ప్రతిక్షణమూ— నీతోటే ఉన్నప్పుడు నిన్ను విడిచిపెట్టడమా? నాకు నువ్వెంతో కావలసినప్పుడే నన్ను తోసివేస్తే ఎలాగ? నీకు ధైర్యం లేదూ? ధర్మం లేదూ? నన్ను నీవు ప్రేమించడం లేదూ?

వై — అయ్యో, అయ్యో! నిన్ను పూర్తిగా ప్రేమిస్తున్నా...కాని, కాని...నన్నెంత మాయచేశావు? నాకు నిజమే చెప్పివున్నట్టయితే నిన్ను— నీ కోసం—అంగీకరించి ఉండేదాన్ని కాదు—

శ్రీ — అందుకనే నిరుపేదగా నటించి నిన్ను జయించుకున్నా. నారాణీ! —నాకు నీప్రేమంతా, విశ్వాసమంతా, సహాయమంతా కావాలి. విష్ణుగుప్తులకి నచ్చచెప్పేభారం ధీమోసుడి. ఆవిషయంలో బెంగవద్దు. నీవు నాధర్మపత్నివి! వైశాలీ నీవు దేవుడిముందు నాకెప్పుడూ విధేయురాలుగా వుంటానని వాగ్దత్త మిచ్చావు. నీ విధేయత నాహక్కు!—

వై — హక్కు వద మెందుకూ? ఎప్పుడూ నీదే. నీవేం చెబితే అది, ఎలా చెబితే అలా - చెయ్యడానికి సంసిద్ధురాలిని. చివరికి నీకోసం చచ్చి-

శ్రీ —అబ్బ! ఈ ఒక్క విషయంలోను నిన్ను మాయ చేసినందుకు నన్ను క్షమించు.

వై — రవీ, నిన్ను మునుపట్లా చూడ లేకపోతున్నాను........

శ్రీ — వైశాలీ! నీ ప్రేమ నా ప్రేమంత గొప్పదైతే నన్ను క్షమించగలవు!

వై — తప్పక క్షమిస్తా. అయ్యో, తప్పక — నిన్ను వెర్రిగా ప్రేమిస్తున్నాను. నీమాట కాదని చెప్ప లేను. నన్ను విశ్వసించు!—కాని ఈ నిమిషంలో ఏదో భయంగా ఉంది. నువ్వు కొత్తగా, నిన్నెవరో కొన్ని వేలమైళ్లు ఎడంగా తీసుకుని పోయినట్టుగా, చెప్పరానంత దిగులుగా ఉంది. కాస్త కుదుటపడనీ నన్ను. ధైర్యం తెచ్చుకోనీ. ఇప్పటికీ నువ్వు నా వాడివే నని తెలుసుకోనీ, అనుభవించనీ...

శ్రీ — వైశాలీ! నీ కా భయం వొద్దు. నే నెప్పటిలాగే, అతి సన్నిహితంగానే, ఆ సామాన్యవానిగన్నే మాత్రంగానే ఉన్నాను. నే నింక యువరాజును గాను!

వై — రవీ, రవీ!...ఇది భరించలేను...

శ్రీ — వైశాలీ! ఆవేశ మొద్దు. శాంతంగా విను. నీ భర్తని మన్నించు — ఈ నాటితో నాకు రాజ వంశంతోటి, రాజరికంతోటి సంబంధ బాంధవ్యా లు సరి. నాకు నువ్వే కావాలిగనక, అవన్నీ తన్ని వచ్చాను...హడావిడి లేకుండా శీఘ్రంగా దేశం విడిచి పోవలసిందిగా చక్రవర్తి నన్ను కోరారు... నే నిప్పుడు నావాణ్ణి, నీ కెప్పటివాణ్ణే!

వై — అంత త్యాగమే! అయ్యో, నీకు తగను నేను. నీత్యాగం ముందు నిలవలేక పోతున్నాను. నన్ను మరణించనీ—

శ్రీ — వైశాలీ! నాపత్నివి నువ్వు! — నిన్ను శాసిస్తున్నా!

వై — రవీ, నారవీ! ఎంతపని చేశావు! ఎంత గొప్ప వాడివి!—

శ్రీ — వైశాలీ! అన్యాయంగా మాట్లాడకు. నా ముక్కూ మొగం ఎరక్కుండానే నాకు సర్వం ధారా దత్తం చేసిన నీ గొప్పో!...అగ్నిసాక్షిగా నిన్ను స్వీకరించాక ఇది నావిధి! కాబట్టి — ఆ స్థలం లోనే, ఆ ఆకాశంకిందే, ఆ దేవతలు చూస్తూండ గానే, అసలురవిని నీకు మళ్లీ ఈ ముహూర్తంలో అర్పించుకోనీ!

వై — ఎట్లయినా నాస్వామివే నువ్వు. ఇదిగో— నాహృదయం, నాజీవితం, నాసమస్తం నీకు సంతో షంగా మళ్లీ నివాళి. నీసేవ కేవేళా సిద్ధమే!

శ్రీ — అరుగో! ఏర్పాట్లన్నీ కానించి విష్ణుశర్మలు, ధీయోస్ పండితులు ఉల్లాసంతో మనవైపే వొస్తు న్నారు. నావ సిద్ధం. నీదే తరవాయి. ఇంక ఆలస్యం చెయ్యకుండా, ఈసంజె చీకట్లలోపడి చల్లగా ఈరాజ్యం దాటిపోవాలి.

వై — ఎక్కడికి?

శ్రీ — మన రాజ్యానికి—

[నిశ్శబ్దం... అంతకంతకు దూరదూరంగా నావ పయనిస్తూన్న గల గలశబ్దం... గాలిలో తేలి ఆడుతూ సన్నని కిన్నెరగానం: "నాకుసుంత నన్ను జూచి...జగ ముడుగు సంబారా!"... గాలి శరీరం పులకించిపోయే కిలకిలనవ్వు మధ్యమధ్య................క్రమంగా— వడిహెచ్చి, వడిచేసే గొడవ అన్నిటినీ మింగివేస్తుంది.]

'కరుణకుమార' కథలు*

'విషనాగు'

మనపూర్వకవుల్ని అనేపని లేదుగాని — మొన్నటివరకూ మనజాతి శృంగారికస్వప్నాలనే చూస్తూ వచ్చింది — ఇంకా చూస్తోంది. అంతులేని భావప్రపంచం పడున్నప్పటికీ స్త్రీ స్త్రీపురుషసంబంధంలోనే కావ్యసౌందర్యాన్ని వెతికి వేసారిపోయింది. శృంగారసౌందర్యస్రోత మురికినీటితో నిండివుంది — వర్తమాన పట్నాలలోని సైడ్ కాలువగా మారినది. ఈ అతిశృంగారం లేక స్వప్నదోషం జాతిదౌర్బల్యసూచకమే; ఇంకా నిర్బలం చేస్తుంది. స్వప్నదోషంకన్నా సాహితీస్వప్నదోషం — అతిశృంగారం — మనజాతికిగాదు, సంపూర్ణ మానవజాతికి మహాభయంకరమయిన చీడపురుగువంటిది.

పూర్వం 'కవికలం' ప్రభువులముఖం చూచి నడిచేది. ప్రభువుల కామలిప్సను అమృతధారలో ముంచి లేవనెత్తుతూవుండేది. అదే పాశ్చాత్యసభ్యత (?) వ్యాపించేటప్పటికి నగరవాసుల మొఖంమీదుగా నడవడం మొదలెట్టింది. ప్రాచీనసాహితీనారి నకలు యూరోపియన్ లేడీగా (కథల్లో) మారింది. ఈవిధంగా నారిమీద సాహిత్యాన్ని ఆరోపించి అశ్లీలశృంగారాన్ని కెలకడం మానవ(-పురుష) పతనాన్ని సూచిస్తోంది.

గాంధియుగారంభంతో ఒక్క రాజకీయాల్లోనే గాదు, సంపూర్ణజీవనోపాంగాల్లో గొప్పమార్పు గలిగింది. భారతజాతి రోమరోమంలో స్ఫూర్తి - తేజం వచ్చేసింది. రాజనీతి ప్రభువులను పట్నాలను వదిలేసి పల్లెల్లోకి పరుగెత్తుకొచ్చింది. పల్లెలు పవిత్రకేంద్రాలుగా ఏర్పడ్డాయి. పల్లెటూరిగబ్బిలాయిలోనే ఆధ్యాత్మికసౌందర్యం కనిపిస్తోంది. మనం (పట్నవాసులం) పల్లెలకు పోకపోయినా మనసహజాత మానవభావన పల్లెలవేపుకే పోతోంది. అటువంటప్పుడు బాహ్యపరిస్థితిప్రభావం సాహిత్యంమీద పడడం సహజమేగదా! కాని కంట తడి పెట్టాల్సిన విషయం — మొన్నటివరకూ సత్యాగ్రహసమరంలో - స్వాతంత్ర్యవేదికమీద ఎందరో ఆంధ్రులు బలి అయినప్పటికీ ఆరక్తపువరదల్లోనే మనకథారచయితలు కౌగిలింతల్లో తల్లీనులై వున్నారు! అనుకున్నంతగా ప్రగతిశీలత్వం రాలేదు.

తెలుగుసాహిత్యంమీద యుగప్రభావంకన్నా పొరుగుసాహిత్యాలప్రభావం అధికంగా పడింది; అంటే యుగప్రభావం తిన్నగా ప్రవేశించక యితరసాహిత్యాలద్వారా ప్రాప్తించింది. కరుణకుమారగారిని 'మాలపల్లి' ప్రోత్సహించినప్పటికి తెలుగుకథాసాహిత్యప్రగతికి వంగ హిందీసాహిత్యాలు చాల తోడ్పడ్డాయి. ప్రథమం ఫ్రెంచిసాహిత్యప్రభావం లేక అనుకరణవల్ల మనకథాసాహిత్యరచనాప్రగతి కలిగింది. కాని తరువాత యితర భారతీయసాహిత్యాలతోబాటు రష్యాసాహిత్యప్రభావంవల్ల 'కథావస్తు'ప్రగతి కలిగింది. రష్యాప్రభావంవల్లనే మనకథకుల 'కలం' కూలినాలిజనంలో జీవనసౌందర్యాన్ని చూస్తోంది. అతిశృంగారపాకంలో లెస్సగా వుపకరించిన 'జలిబిలిపలుకుల బలుసుద్దులు ఒలికెడు' తెలుగుకలం నేడు పల్లెల్లో యింటింట తన కెక్కడయినా ఆశ్రయం దొరుకుతుందేమోనని వెదకుతోంది. పల్లెజీవనంతో సాహితిని శృంగారిస్తోంది. పల్లెహృదయాన్ని తెరచి మనకు చూపుతోంది.

కాని యింకా ఆవలింతలు- వదలలేదు!

---

* ప్రకాశకులు : ఆధునికవాఙ్మయకుటీరము, నెం. ౧, స్పర్ టాంక్, ౨-వ వీధి, ఎగ్మోరు, మద్రాసు, వెల పన్నెండణాలు.

౧

'కరుణకుమార' పేరుతో ఆంధ్రు లందరూ పరిచితులే. వీ రింతవరకు కథలద్వారా తమపరిచయం మాత్రమే యిచ్చారు. ఇంకా భూమికకూడ మొదలెట్టలేదు. కొద్దికాలంలోనే తమకథాత్మకరూపాన్ని ప్రగతిశీలతలో బాటు చూపిస్తారనే ఆశిస్తున్నాం.

ప్రథమంలో — కొద్దికాలంలోనే చక్కని సురుచిసంపన్నమయిన కథలు వ్రాస్తున్నందుకు కథకుల్ని అభినందించాలి. వీరి ప్రగతి నవకథాసాహిత్య ప్రగతిని సూచిస్తోంది.

సృష్టిలో ప్రతిప్రాణీ బాల్యయువావస్థల్లో జీవితసమస్యను — కర్తవ్యాన్ని మరిచిపోయి పొంగులో —పుల్లాసంలో నోలలాడుతోంటుంది. బాలకుడు తన బతుకుతెరువును గురించి ఆలోచించగలడా? ప్రథమంలో ఈదశే నవకథాసాహిత్యానిదికూడాను. మన కథకులు పరంపరా వస్తున్న శృంగారమనే మకిబుద్దిలో కలం ముంచి కథలు వ్రాయడమే ప్రధానంగా చూశారు. వారిముందు నురేసమస్య రాలేదు — వచ్చినా చూడలేదు. కాని నేడు నవకథాసాహిత్యం ప్రౌఢావస్థకు వస్తోంది. జీవితసమస్యను గుర్తించింది. దీనికి ప్రమాణం 'కరుణకుమార'గారే.

పత్రికలలో రచనస్థాయి పొందదు. పుస్తకరూపాన్నే రచన స్థాయిత్వం పొందుతుంది. కావున పత్రికల్లో ఖండఖండాలుగా పడివున్న 'కరుణకుమార'గారు పుస్తక రూపాన మన ఎదుటికి వచ్చారు. అభినందించడం మన (ఆంధ్రుల) కర్తవ్యం. కాని వీళ్లెన్నో పాలెన్నో తెలుసుకోవాలి.

ముందుగా మనదృష్టి పుస్తకనామకరణంమీద పడుతోంది — 'కరుణకుమార'కథలు, 'వెంకయ్యగారి పొలం' అన్నట్టుగా యీనామకరణం సాహిత్యానికి తగదు. 'సూర్యనారాయణకథలు', 'బుచ్చిబాబు కథలు' మొదలగు కథాసంగ్రహ నామకరణాలు తెలుగు కథాసాహిత్య బాల్యావస్థనే బోధిస్తున్నాయి! నామకరణం రసవత్తరంగా వుండాలి. రచయిత పేరుతో 'ఫలానా వారికథలు' అని నామకరణం చేసినందువల్ల ఆకర్షణ వుండదు. కథాసంపుటికి అనుకూలించిన కల్పిత నామమో లేక సంగృహీతకథల్లోని ప్రథమకథ నామమో వుంచినట్టయితే చాల బాగుండేది.

కథావస్తుస్థితి ననుసరించి కథలసంకలనం చేస్తే బాగుండేదేమో!

ఈసంపుటిలోని కథలను మూడురకాలుగా విభజింపవచ్చు:

౧ కుతూహలప్రధానం: పచ్చాత్తాపం, పెండ్లి సుచ్చట.

౨. సాంఘికం: పోలయ్య.

3. ప్రగతిశీలం: ఆకలిమంటలు, కొత్తచెప్పులు, వెంకన్న.

ఈసంపుటిలో 'వెంకన్న'కథ ఒకయెత్తు, తక్కినవి ఒకయెత్తు. వీరిరచనల్లోకి యిది సర్వోత్తమమైన కథ.

౨

సాహిత్యానికి హృదయమే ప్రధానం. బుద్ధి చమత్కారం చూపించడం గారడివానిపనిగాని, సాహిత్యికునిది గాదు. ఈహృదయానకు నగరాల కన్నా పల్లెలే అనుకూలంగా వున్నాయి. పల్లెల్లో వున్నంత భావోత్కర్షణ నగరాల్లో లేదు.

అదీగాక సాహిత్యకుడు యింట్లో కూర్చుని రాజనీతిజ్ఞునికన్నా దేశానికేగాదు, సంపూర్ణ మానవ జాతికి గొప్ప మేలు చేయగలడు. తనరచనల మూకవాణితో నిద్రపోతున్న జాతికి మనోరంజన కలిగిస్తూ ప్రత్యక్షంగా జాగృతి కలిగించగలడు.

గాంధీయుగంతో రాజనీతి పల్లెపల్లెకు వ్యాపించింది. ఇలాగే ప్రగతిశీలసాహిత్యం గ్రామగ్రామం వ్యాపించాలి. రాజదర్బారుల పరివర్తితరూపమయిన నగరాల్లో సాహిత్యం సఫలం గాజాలదు. రాజదర్బారుల్లో కవిత్వపాఠం చేసేరోజులు పోయాయి. పల్లెపల్లెకూ సాహిత్యం – అందులో ముఖ్యంగా కథాసాహిత్యం వ్యాపించాలి. అప్పుడే రచయితల

'రచన' సఫలం పొందగలదు. రచయిత 'కలం' ధన్య మవుతుంది. కావున పల్లెల్లో సాహిత్యం వ్యాపించ డానికి గ్రామీణుల జీవితాన్ని చిత్రించాలి. సాహిత్య దర్పణంలో వారి ప్రతిబింబమే కనిపించాలి. "ధీరో దాత్తో ధీరోద్ధత స్తథా ధీరలలితశ్చ, ధీరప్రశాంత ఇత్యయ ముక్తః ప్రథమశ్చతుర్భేదః" రోజులు గతించాయి. గ్రామీణులకు అందుబాటులో లేని జీవితాన్ని చిత్రించేప్పటికి రసోత్పత్తికి బదులు గ్రామీణుల హృదయంలో ఆశ్చర్యవృత్తిమాత్రమే పుడుతుంది. కావున నగరవాసుల చిత్రణవల్ల రసోత్పత్తికి బదులు అనర్థమే కలుగగలదు. "ఉట్టి కెక్కలేనమ్మ స్వర్గాని కెక్కప్రయత్నించిం"దన్నట్లుగా పూటికి లేక చస్తూన్న గ్రామీణ భావాత్మ నగరజీవితంపై పుకు పాకులాడటం మొదలెడుతుంది!

కావున ప్రగతిశీలసాహిత్యానికి గ్రామజీవన చిత్రణ ... శోషితుల ప్రతిబింబం ... అత్యావశ్యకం.

'కరుణకుమార' కథావస్తువు గ్రామీణం. పల్లెల్లో నిత్యం జరుగుతూఉండే విషయమే.

"ఈపుస్తకంలో వున్న కథ లన్నిటికి గ్రామమే రంగం అవడంచేత ఇప్పుడు సాధారణంగా వచ్చే కథ లన్నిటిలోకి ఇవి కొంత విలక్షణంగానూ, విశిష్టంగాను వుండి, చిరకాలం పట్నవాసం చేసినవాడు జీవనం మార్పుకోసం పల్లెటూరికి వెడితే మనస్సుకి ఎట్టి ఆనందకరమయిన హాయి కలుగుతుందో అట్టిహాయిని కలిగిస్తాయి. ఈకథలు చదువుతూవుంటే మనతెలుగుగడ్డే, మనపచ్చని పల్లెటూళ్ళే, మనపంటపొలాలే, మనపల్లెటూరికష్టజీవనమే ప్రతిపుటలోనూ గోచరిస్తుంది."

మల్లంపల్లి సోమశేఖరశర్మగారి ఈ పరిచయ వాక్యాలు అక్షరాలా నిజం.

గ్రామీణచిత్రణవల్ల రెండందాల లాభం వుంది. రసోత్పత్తి, మనోరంజనతోబాటు యుగయుగాల నుంచీ మరిచిపోతూవస్తూన్న పల్లెటూరిసోదరులను నగరవాసులు గుర్తిస్తారు. పల్లెటూరి గబ్బిలాయి జీవనంలోగూడ కావ్యసౌందర్యం వుందని తెలుస్తుంది. జీవచ్ఛవాలుగా ఉన్న నగరవాసుల మనుష్యత్వం పునర్జీవిస్తుంది. నగరవాసుల- గ్రామీణులమధ్య ఆర్థికంగా ఏర్పడ్డ కందకంమీద భావతంతువులతో "లక్ష్మణఝూలా" ఏర్పడగలదు.

3

ప్రాచీననాట్య సాహిత్యంలాగ కథాసాహిత్యాన్ని నియమాల్లో బంధించలేము; బంధించిన రోజునే కథాసాహిత్యం నిర్జీవమైపోగలదు. స్వాభావికతే కథకు పరుపుడురాయి (**test**). దీనినిబట్టే కొంత వరకు రచనను విమర్శించగలం. పండితులు కొన్ని వ్యాపకనియమాలను చూపించారు గాని వాటి నిక్కడ రాయడం అనవసరం.

కథ (నవలగూడాను) వస్తుప్రధాన మయినప్పటికీ 'చరిత్రచిత్రణ' ప్రాణంవంటిది. అందుకనే వస్తుప్రధాన మయి, చరిత్రచిత్రణ లేని రచనలు నిర్జీవంగా వుంటాయి. కావున చరిత్రచిత్రణ రచనకు అత్యావశ్యకం. సజీవచరిత్రచిత్రణవల్ల పాత్రలకు జీవం వస్తుంది. మజ్జమాంసాదులు గలిగినవారిలాగా పాత్రలు మనభావలోకంలోకి వస్తూపోతూంటారు.

'సరోజిని' కథాపాత్ర గాదు, ప్రతినిధిస్వరూప మయిన ఆంధ్రగృహిణి.

తెలుగునాడులో ఏయింట ఇటువంటి గృహిణి లేదు?

సరోజినిచిత్రణలో రచయిత చక్కని సఫలత పొందారు.

సజీవస్త్రీహృదయాన్ని మనకుం దుంచారు.

ఆడవాళ్ల భావనప్రవృత్తిలో మగవాళ్లకన్నా ఎక్కువగా మంచిప్రవృత్తు లున్నప్పటికీ ఆర్థికలోభానికి ఎక్కువగా వశు లయ్యారు. వారికోమలప్రవృత్తి మాత్రమే దీనికి కారణంకాదు. అనేకసాంఘికకారణాలుగూడ దీనికి సాయపడ్డాయి. వాళ్లు పిసినిగొట్టులు కాకపోయినా — గుళ్లుగోపురాలు కట్టిస్తూ దానధర్మాలు చేస్తున్నప్పటికీ — యీదలితజాతిదగ్గరకు వచ్చేప్పటికి అతిపిసినిగొట్టుతనాన్ని చూపిస్తున్నారు! సాంఘికపరిస్థితులవల్ల ఆడవాళ్లకు సీమితమయినలోకం

యిల్లుమాత్రమే! కావున వాళ్లు తమమానవీయదౌర్బ ల్యాన్ని 'సుబ్బ' వంటి నౌకరుచాకర్లమీదా - పొట్ట కూటికి యింటింటా తిరుగు కూరగాయలాది బేరగాళ్ల మీదా ప్రయోగిస్తున్నారు! ఈదృశ్యాన్ని మనం సరో జినిలోనే చూడాలి.

ఆడవాళ్లప్రవృత్తి అతికోమలం. మస్తిష్కం (మెదడు) ప్రధానం కానందువల్ల — అంటే ఆడ వాళ్లలో మేధాశక్తికన్నా హృదయత్వం, మాతృత్వం ఎక్కువగా వుంటుంది — ఆడవాళ్లప్రవృత్తి పరిస్థితి ననుసరించి పరిణామంచే త్వరగా తనరూపకరివర్తనం చేసు కొంటూవుంటుంది. అంతలో నీరైపోతారు. వాళ్లని ఆవరించివున్న మానవీయదౌర్బల్యాన్ని అణగదొక్కి ఒకక్షణకాలానికైనా సరే మాతృత్వం పైకి పొంగి వస్తుంది. ఈ దృశ్యాన్ని రచయితమాత్రం 'సరోజిని'లో చూస్తున్నాం. రోజూ సుబ్బిదైన్యదృశ్యాన్ని చూస్తూ కూడ తనబదులు పన్నెండేండ్ల తనపిల్లను పనిలోవుంచి తాను వరికోతలకు వెళ్లి, పదిడబ్బులు సంపాయించు కొంటానని బతిమలాడి సెలవడిగిన సుబ్బిని కనికరించని కఠోరహృదయ యిల్లాలు 'సరోజిని' - మధ్యాహ్నం పులకలు విసురుతూ తిరగలిసాడే సుబ్బి పడిపోగా చూచి నీరైపోతుంది. తత్తరపడి "ఏమండోయ్, ఇట్లా రండి - ఇట్లా రండి. తొందరగా రావలి, అయ్యో నాయ్యో!" అని భర్తను పిలుస్తుంది. కాని యీదయార్ద్ర హృదయ సరోజిని మళ్లా ఎంతలో లోభి అయిపో తుందో చూడండి: శేషకాయి సుబ్బ రాముడిచేతిలో ..ంజలు తెచ్చుకొని తినమని రెండురూపాయలు పెట్టేటప్పటికి "చేతి కంతే వస్తే అంతే. ముందూ వెనుకా ఆలోచన లేదు. ఒక్కసారే రెండురూపాయ లిస్తారా ఎక్కడనైనా. అంతా బడాయి" అంటూ తనపూర్వదౌర్బల్యాన్ని ప్రకటించుకొంటుంది.

రయితునాయకులకు 'రైతు' లక్షణా లేమిటో ప్రత్యెయినింగు పొందాలని వుంటే 'వెంకన్న' కథలో వచ్చి చూడమనండి.

రాగయ్య తెలుగునాడు ప్రతినిధిరైతు. బ్రతికి చెడ్డ ముదుసలి. ఎన్నడూ ఇతరుల వాకిట్లోకి పోయి 'దేహీ'అని చెయిచాపి యెరుగని అభిమాని. గౌరవంగా బతికినవాడు.

ఎద్దుని జప్తీచేసి తీసుకువెళ్లుతామంటే సహించ గలడా? నలుగురిలో తలెత్తుకు తిరిగేదెలా?

కూటికి లేకున్నయితే కులానికి లేకున్నా?

రాగయ్య అభిమానంచేత అయినకాడికి ఎద్దుని తెగనమ్మేస్తాడు. కాని శిస్తు కట్టడానికి గ్రామచావిడికి వెళ్లడ మెలా? జప్తిచేస్తామన్న కరణం-మునసబులకు తనముఖం చూపించగలడా? "నేను చెప్పానని చెప్పితే కరణం లెక్క తేల్చి యిస్తాడులేరా. నాకు వంట్లో వుసులుగా లేదు. నేను ఇప్పుడు నడిచిరాలేను, కాగితం రాయించి తీసుకొని రండి. ఇదిగో! పైకం సిద్ధంగా వుంది" అని చెప్పి గ్రామనౌకర్లని పంపేశాడు.

రాగయ్యసంపత్తిలో మిగిలిం దేమిటి?— తన గౌరవమూ, దొడ్లో పుట్టిన ఒక ఎద్దూ! ఎద్దుని వదులుకోగలడుగాని తనజీవితంలో — తాను సంపా యించుకొన్న సంపత్తిలో — మిగిలిన ఆమూల్య గౌరవాన్ని ఎలా వదులుకోగలడు? దానిమీద అభిమానంచేతనేగా తాను జీవిస్తున్నది!

'వెంకన్న' కథలో పూర్తిగా తెలుగుతనం వుట్టిపడుతోంది! చదువుతుంటే తెలుగుదేశంరైతుల్లో తిరుగుతున్నట్టే కనిపిస్తోంది.

సాధారణరైతుకుటుంబాన్ని చాల చక్కగా చిత్రించారు!

'లక్ష్మమ్మ' రాణీవాసపు రాణీ కాదు,—ఒళ్లు పులకరింపజేసే (కథల్లో) అప్-టు-డేట్ లేడీ(యువతి) కాదు, సాధారణరైతు యిల్లాలు. అమాయకురాలు. భర్తమీద ఆమెకు భక్తి మెండు. తనకొడుకుని లేకుండా చూచి, రాగయ్య (పెనిమిటిని)ను మాయచేస్తున్నారని భ్రమలో పడి— "నువ్వు మొదటినుంచీ ఇట్లాంటినీతులు చెప్పి సంసారం యింతకాడికి తెచ్చావు. నువ్వు శిస్తూ కట్టొద్దు,మదుపూ కట్టొద్దు,పల్లెలికి పోయిన పిల్లోడిని రానీ! కరణంకాడికి పోయి లెక్కచూచుకొని కట్టవలసి వుంటే వాడే కట్టి రశీదు తెచ్చుకొంటాడు" అని అం టుంది.

ఎంత అమాయకత్వం?

ఇంతవరకు తనపెనిమిటి పాడుచేసుకొంటూ వచ్చిన సంసారాన్ని తనకొడుకు బాగుచేస్తాడనే ఆమె తలంపు. తన ముసలితనంలో — పంటలుపండని కష్టకాలంలో నెత్తిన పాగాకుమూటేసుకుని పల్లెలవెంట పోయి సంపాయించుకోస్తాండే కొడుకుమీద యింత అభిమానం ఆమెలో వుండటం సహజమేగదా!

సామాన్య రైతుయింట పుట్టి రైతుజీవనం గడిపిన అనుభవంవల్ల ఈ విమర్శకునకు 'వెంకన్న'కథ గొప్ప దనమూ, విశిష్టత బాగా తెలుసు.

అనభిజ్ఞుల మయినందువల్ల మనమూ, అంతిమ ఘడియలు లెఖ్ఖపెడుతున్న 'రాగయ్య' గొరవానికీ 'ఎద్దు' ఒకలెఖ్ఖగా కనిపించకపోయినప్పటికీ ఇంకా బోలెడంత జీవితం గడపవలసిన ఆ అమాయకపు రైతు పుత్రాడు రమణయ్యకు అదే మహాలక్ష్మి. అది నాగలి కొయ్యగాదు దున్నేది, రమణయ్య జీవితరథాన్నే నడుపుతోంది. దొడ్లో పుట్టి, తనతో పెరుగుతూ తన జీవితాన్ని గడుపుతున్న 'ఎద్దు'ను తండ్రి అమ్మేశానంటే 'రమణయ్య'కు ఎక్కిళ్లు రావడం అస్వాభావికం గాదు.

'ఎద్దు'గూడ అకుటుంబాన్ని అంతగా ప్రేమించడం అసంభవంగాదు. ఆంధ్రదేశంలో 'వెంకన్న'వంటి ఎడ్లను ఎన్నిటిని చూడడంలేదు!

ఈవిధంగా చరిత్రచిత్రణ విమర్శించుకుంటూ పోతే గ్రంథం చాల పెరిగిపోతుంది[1].

కథాసంపుటిలో ఎచ్చటా 'చరిత్రచిత్రణన్యూనత'వల్ల రసోత్పత్తిలో బాధ కలుగలేదు.

'సన్మానం', కొంతవరకు 'కొత్తచెప్పులు' ఘటనావస్తుప్రధాన కథానికలు.

'పెండ్లిముచ్చట'లో 'సీనయ్య', 'పోలయ్య'లో 'వెంకటశాస్త్రి'చిత్రణ చాల మనోవైజ్ఞానికంగా వుంది. 'సీనయ్య'ప్రాణం పాఠకులముందు గిలగిల తన్నుకొంటున్నట్టుగానే కనిపిస్తుంది.

ఘటనాచక్రంలో పడి 'వెంకటశాస్త్రి'వ్యక్తిత్వం కుతకుత వుడుకెత్తిపోయింది.

'సన్మానం'లో 'వెంకటనారాయణ'భావసంఘర్షణ చాల బాగుంది. భావాన్ని మూర్తరూపంలోకి తీసుకొచ్చారు.

* * *

చరిత్రచిత్రణ రెండువిధాలుగా వుంటుంది:

౧. స్వయం (Direct).

౨. ప్రక్షిప్తం లేక నాటకీయత (Indirect or Dramatic). మొదటిదాంట్లో రచయితే స్వయం — డైరెక్టుగా —పాత్రవ్యక్తిత్వాన్ని, భావాల్ని, విచారాల్ని వర్ణనచేస్తూ విమర్శిస్తూ వస్తుంటాడు.

ఇందులో రచయిత చాల జాగ్రత్తగా మెలగాలి. ఎక్కడైనా కొంచెం పక్షపాతం వహించినట్టు కనిపిస్తే కళారాధననుండి చ్యుతుడవుతాడు.

రెండోదాంట్లో రచయిత తటస్థంగా వుంటాడు. పాత్రలే సంభాషణ(నాటకీయత)ద్వారా-ఒకరినొకరిని విమర్శించుకొంటూ—పనులద్వారా తమవ్యక్తిత్వాన్ని స్పష్టపరుస్తారు. పాఠకులకు చాల దగ్గరగా వస్తారు.

డైరెక్టుచిత్రణకంటె నాటకీయచిత్రణలో ఎక్కువ ఆనందం కలుగుతుంది. పాత్రలు మనముందు నడుస్తున్నట్టే కనిపిస్తారు.

కథానికకు నాటకీయత అత్యావశ్యకం.

నాటకీయతలోనే జీవనశక్తి- సౌందర్యం బాగా వికసించగలవు.

కాని కథానికకు రెండూ — డైరెక్టు - ఇన్‌డైరెక్టు చిత్రణ—ఆవశ్యకం. ఏది తక్కువయినా కథ తనస్థానంనుంచి పడిపోతుంది.

1. గ్రంథం పెరిగిపోతుందనే భయంచేత చరిత్రచిత్రణమీద విస్తారంగా విమర్శ రాయలేకపోయాను. —నాను.

'కరుణకుమార'గారు డైరెక్టుచిత్రణకూడ చాల బాగా చేశారు. 'పెండ్లిముచ్చట' డైరెక్టుప్రధాన మవుతూకూడ చాల ఆకర్షణగా వుంది.

చాలవరకు వీరికథలు డైరెక్టుప్రధానమనే చెప్పవచ్చు. డైరెక్టుచిత్రణ చేస్తూ 'కొత్తచెప్పులు'లో తొట్రుపడ్డారు. కథానికసౌందర్యం నష్టమయిపోయింది!

'ఆకలిమంటలు', 'పోలయ్య'లో నాటకీయతను చక్కగా నిర్వహించారు.

నాటకీయత(సంభాషణ)తోనే 'సరోజిని' వ్యక్తిత్వం (చరిత్రచిత్రణ) పాఠకులకు పూసగుచ్చినట్టు బోధపడుతుంది.

* * *

కావ్యానికి శిల్పసంపదకూడ ఆవశ్యకమే!

'కరుణకుమార' కథకుడే గాదు, చిత్రకారుడు కూడాను. వీరిరచనల్లో శిల్పసంపద వుట్టిపడుతూ వుంటుంది.

యుగయుగాంతరాలనుంచి భవనాలకింద నలగగొట్టబడుతూవస్తూన్న దళితమానవజాతిని చూచే భాగ్యం మనసాహిత్యమహారథులకు కలిగిందా ?

ఒక్కమారు 'సుబ్బి'గుడిసె – దానిపిల్లల దృశ్యచిత్రాన్ని చూడండి! (౩౬—౩౭ పేజీ).

'కరుణకుమార' పీడితమానవచిత్రకారుడు.

'సుబ్బి' శిల్పాన్ని చూడండి:

"తెచ్చినముంత తెచ్చినట్టుగానే కుడిచేత బట్టుకొని ఎడంచేత్తో తలగోక్కుంటూ,–"(౩౬ పేజీ)

"...క్రింద గోతం పరుచుకొని దానిమీద తిరగలి పెట్టుకొని వసారాగోడకు ఓఅడుగుదూరంలో దక్షిణపు ముఖంగా కూచోని, ఎడంకాలు ముడుచుకొని, కుడికాలు సాచుకొని ఎక్కుపెట్టిన ఉండేలు బద్దవలె ముందరికి వంగిపోయిన నడుముతో, ముందుకీ వెనక్కీ ఊగిసలాడుతూ ఉలవలు విసురుతూ కూర్చొంది—" (౩౯ పేజీ).

"నెత్తిని చుట్టిన గుడ్డ తీసి మంచంకోడుమీద వేసి, జుట్టు ముడి విప్పి, రెండుచేతులా దులుపుకొని మళ్లా ముడివేసుకొన్నాడు రమణయ్య"— (౧౦౭ పేజీ - వెంకన్న).

౪

గ్రాంథికభాషకన్నా వాడుకభాష చాల రసవత్తరంగా వుంటుంది. జీవనానికి దగ్గరగా వున్నందువల్ల వాడుకభాష శుష్కవిషయాన్నిగూడ రసవంతంగా చేస్తుంది. ఈశక్తి గ్రాంథికభాషలో లేదు.

వాడుకభాష విషయాన్ని (-కథను) మనజీవనానికి చాల దగ్గరగా తీసుకొస్తుంది.

జీవనప్రతిబింబమూ, జీవనంతోచాటు చేతులు కలిపి నడుస్తూఉండే కథాసాహిత్యానికి వాడుకభాష అనివార్యం. వాడుకభాషలోనే కథానిక రసవంతంగా వికసించగలదు.

కథానికలో పాత్రానుకూలంగా భాష వుండాలి. కాని డైరెక్టువర్ణన చేసేప్పుడు వాడుకరూపంలో శిష్టభాష ప్రయోగింపవచ్చు. కథ యింపుగానూ వుంటుంది.

కథావస్తువు గ్రామీణమయినప్పుడు భాషకూడ గ్రామీణం కావడం అనివార్యమేగదా! ఉదాహరణకు బండివర్ణన చూడండి: (౧౬౧ పేజీ - పోలయ్య) నగరవాసులకు వాటిపేర్లుగూడ తెలియవేమో!

'కరుణకుమార'భాష అతిగ్రామ్యం. గ్రామవాసులు నిత్యం ప్రయోగించే పదజాలాన్నే వాడారు. చిన్నప్పటినుంచీ సంస్కృతదాస్యం చేస్తూవస్తున్న తెలుగుతల్లి విముక్తి పొందిందేమో ననిపిస్తోంది.!

"ఎండపడింది. కాళ్లూ మొఖమూ కడుక్కొని, చద్దినీళ్లు తాగు నాయనా! ఎట్టపడిందే ఆమొఖం" (౧౦౭ పేజీ - వెంకన్న).

"ఎద్దునికూడా పొలంతోలిపెట్టావా ఈపొద్దు" –(౧౦౯ పేజీ - వెంకన్న).

"ఏందయ్యా! ఎద్దుని తీసుకొనిపోవాలం టున్నావు?" — (౯౪ పేజీ - వెంకన్న).

ఈక్రింది వుదాహరణాల్లో చూడండి, తెలుగు స్త్రీత్వం ఎలా వుట్టిపడుతోందో!

"...పడేశే. — (౮-పేజీ)

"నవ్వాల్టే వాగించకు.—" (౯ పేజీ- ఆకలి మంటలు.)

"ఏం నడమంతరపాడుదానివే. నీదగ్గరే యింత తాణాతనం ఉంటే ఇక మాబోటివాళ్లదగ్గ రెంత ఉండాలో అనుకొంటా—" (౧౦ పేజీ— ఆకలిమంటలు).

అంతటా పాత్రానుకూలమయిన భాషనే ప్రయోగించారు. డైరెక్టువర్ణనలోగూడ రచయితలు గ్రామ్య పదజాలాన్నే ప్రయోగించారు.

ప్రతివాక్యంలోనూ తెలుగుతనం ఉట్టిపడుతోంది! పల్లెభాషను — గ్రామీణఆత్మను — సాహిత్యంలోకి ఎక్కించారు.

హృదయప్రధాన కథాసాహిత్యంలో మాండలిక ప్రయోగాలు రావడం స్వాభావికమే. రాక తప్పదు; ఎందుకంటే రచయితల భావన మాండలికరూపాల్లోనే నిబిడీకృతమై వుంటుంది. కావున 'కరుణకుమార'లో మాండలిక ప్రయోగాలు వచ్చాయంటే అబ్బురం ఎందుకు?

'కరుణకుమార' మాండలిక ప్రయోగాలు అనుచితములు కావు. గ్రామీణచిత్రణలో మరీఎక్కువగా మాండలికశబ్దాల్ని ప్రయోగించాలిసి వస్తుంది. మాండలికాల్లోనే రచయిత తనపల్లెభావాన్ని చక్కగా ప్రకటించగలుగుతాడు.

మాండలిక ప్రయోగాలవల్ల భాషకు ముప్పు రాదు. పైగా భాష వ్యాపకత పొందుతుంది. తెలుగు హృదయం విశాలం కాగలదు.

జాతిలో ఆ ఐక్యత కలుగుతుంది.

మాండలిక ప్రయోగాలవల్ల యితర మండలాల వారికి అర్థంచేసుకోవడం కష్టమని కొందరనవచ్చును. ఇది కొంతవరకు నిజమే. కాని గ్రాహ్యతర్కం గాదు'

భావాన్ని ప్రకటించేది శబ్దం కాదు. శబ్దానికి స్వతంత్ర జీవితార్థం లేనేలేదు. వాక్యంలో ప్రయోగింపబడ్డప్పుడే శబ్దార్థం సార్థకమవుతుంది. కావున ఎంత అప్రచలిత శబ్దమయినా వాక్యంలో ప్రయోగింపబడేప్పటికి, పరిసరపద సంపర్కంవల్ల శబ్దభావం దానంతటదే ద్యోతక మవుతుంది— "డాక్టరును చూచి తెంబేలుపడ్డాడు"- ఇక్కడ 'తెంబేలు'అర్థం ఎవరికి తెలియదు?

* * *

భాషకు శైలికి విశేషఅంతరం లేదు.

భాషనడకను 'శైలి' అంటాం.

'కరుణకుమార' శైలి అలలులేని నిర్మలమయిన ప్రవాహంలాంటిది. చిన్నతనంలోనే అనేక యిబ్బందులకు పాలయి, కాకలుతేలిన ఆత్మనిబ్బరం గల నూనూగుమీసాల యువకుడు నడిచినట్టుగా నడుస్తూంటుంది. 'చలం'గార్లు శైలిలాగ చిరుతరంగాలు గలిగి మనస్సును తనవేపుకు ఆకర్షించి హృదయంలో 'ఖలబలి' పుట్టించదు. నిర్మలమయిన ఆకర్షణ- ఆత్మానందం కలుగుతూవుంటుంది.

వస్తువిషయమే దీనికి ప్రధానకారణం.

కథావస్తువును బట్టి 'శైలి' రూపం (నడక) మారుతూంటుంది.

ప్రాచీనశైలి ప్రభావం కూడ వీరిమీద వుంది.

మూర్తచిత్రణ గుక్కపట్టి మరీచేస్తారు!

౨౬, ౨౭ పేజీల్లో 'సుబ్బి' చిత్రణ చూడండి. ఎక్కడా ఆగకుండా పేజీవర్ణన చేశారు. ఇలాగే మరికొన్నిచోట్ల వర్ణనచేశారు. అయినా ప్రాచీనశైలిలోలాగ క్లిష్టత లేదు. 'కరుణకుమార' కథానికశైలి ప్రాచీన మనే చెప్పొచ్చు. ప్రాచీనం- నవ్యతకు మధ్యగావుంటుంది.

కొత్తచెప్పులు. సన్మానం, పోలయ్య కథానికలను ప్రాచీనశైలిలోనే ప్రారంభించారు.

నవ్యకథానిక శైలిలో ఎక్కువగా ప్రక్షిప్త భాగాలు వుంటాయి. కొన్ని ఘటనాఘట్టాలను పాఠకులు వూహించుకోవాలి. ఇది చాల ఆకర్షణగా వుంటుంది. పాఠకుల కల్పనాసౌందర్యం గూడ కథానికలో ప్రవేశిస్తుంది. అందువల్ల కథ నిత్యనూతనంగా కనిపిస్తుంది. ఈ ప్రక్షిప్తభాగం కథాసౌందర్యానికి అనివార్యంగా వుండాలి. కథ మనోవైజ్ఞానికంగా తయారవుతుంది.

ఇది 'కరుణకుమార' శైలిలో చాల తక్కువ.

పల్లెల్లో శాస్త్రిలు చెప్పుతున్నట్లుగా కథా
కను నడుపుతారు.

'కొత్తచెప్పులు' అటువంటిదే!

అయినా శైలి చాల ఆకర్షణగానూ, మనో
ంజకంగాను వుంటుంది. కథ చరచర నడుస్తుంది.
దవలెడితే ఎక్కడా ఆగ బుద్ధి పుట్టదు.

ప్రగతిశీల గ్రామ్యసాహిత్యానికి ఇటువంటి
రల సుగమశైలే కావాలి. గ్రామీణులకు సుగమం
గానిసాహిత్యం ప్రగతిశీల మయినమాత్రం ఏం లాభం?

* * *

నవలయొక్క చిన్నిరూపం కథ. రెండూ నడిచే
ధానం ఒకటే. అయినా కథలో ఏమాత్రం 'పొల్లు'కు
తావు లేదు. కథానిక మెరుగుపెట్టిన రత్నంలాంటిది.
వల రత్నాలు తవ్వే గనిలాంటిది. రెంటికీ యిదే భేదం.

కథ ఏదో ఒకఘటనను తీసుకొని నడుస్తున్న
టికి సంపూర్ణ జీవితంమీద ప్రకాశం పడుతుంది.

'కొత్తచెప్పులు'లో రచనాశిల్పత ఎక్కువగా
ంది. కథావస్తువు చాల మనోవైజ్ఞానికమయిందే;
ని రచనాశిల్పత్వంవల్ల మనోవైజ్ఞానిక సౌందర్యం
ష్టమయిపోయింది!

మొదటిఅధ్యాయంలో 'నరిసి' కళ్లు తేలేసిన
రువాత పేరాదగ్గరనుంచి, రెండోఅధ్యాయం ఆఖరు
రకు ప్రక్షిప్తంగా వుంచి 'రోగస్థితిలోవున్న చిన్నప
ద్ది' చింతనభావంలో చూపించినట్టయితే కథానిక
ాల సౌందర్యంగా వుండేది;

* * *

కథానిక ప్రారంభం మహత్వపూర్ణ మయినప్పటికీ
ంతంలోనే దానిసార్థక్యం యిమిడివుంది. కథానిక
ంద్రం అంతంలోనే వుండాలి. మూలభావం (బీజా
) మెల్లి మెల్లిగా అంతంలోనే ప్రకటితమవాలి. ఇదే
థానికసార్థకత. కథ చదువుతుంటే ముందేమి జరుగు
ందోనని — మూలభావానికి — పాఠకునిహృదయం
తూహలాడుతుండాలి. పాఠకునిహృదయం కుతూ
హలం అనే గుర్రంమీద ఎక్కి మూలభావాన్ని పట్టు
కోవడానికి పరుగెత్తుతోంటుంది —

వెంకన్న, పెండ్లిముచ్చట, పోలయ్యలో యీ
విధానం చక్కగా నిర్వహించబడింది. మూలభావం
అంతంలోనే కనిపిస్తుంది. కాని —

బీజార్థం (మూలభావం) ప్రకటితమయినతరువాత
రచయిత యింకా చెప్పాలనుకొంటే కథమూల్యం
చెడుతుంది. కుతూహలభావం చచ్చిపోతుంది. పాఠ
కునకు జిజ్ఞాస పుట్టాలి. ఆఖరికి (దీనితరువాత) ఏం జరి
గిందా అని ఈ జిజ్ఞాసలోనే — పాఠకుని ద్వంద్వ
భావంలో — సౌందర్యం వుంది.

మన గ్రామీణ శాస్త్రిల్లో గూడ యీతత్వం
వున్నట్టు కనిపిస్తోంది. శాస్త్రం పూర్తి అయినతరువాత
శ్రోతల జిజ్ఞాసహృదయాన్ని శాంతిపరచడానికి 'కథ
కంచిలో- మనం యింట్లో' అని ఆయోజనచేశారు.

ఈతత్వం 'కరుణకుమార'కథల్లో లేదు. కథాం
తం నీరసమయిపోయింది! 'వెంకన్న' చూడండి. అన్ని
విధాలా ఇది సర్వోత్తమమయిన కథ. కాని 'ఎద్దు
రెండుకళ్లూ మూసేసింది.' అన్నవాక్యం పాఠకుల
కుతూహలాన్ని చంపేస్తోంది. అలాగే 'ఆకలిమంటలు'
లోనూ. ఆదర్శం చూపించేప్పటికి 'మంటలు' ఆరి
పోయినాయి. పాఠకుల కుతూహలం పోతోంది. 'మా
అమ్మ నిన్నటినుంచి పస్తేనండి —' అన్న సుబ్బ
రాముడి వాక్యంతో కథను సమాప్తం చేసినట్టయితే
పాఠకుల కుతూహలం- జిజ్ఞాస జీవించి కలకలలాడుతూ
వుండేవి. 'ఆకలిమంటలు' మండుతూనేవుండేవి!

'పెండ్లిముచ్చట' వదలిపెడితే తక్కిన కథలన్ని
టిలోనూ అంతిమకుతూహలం చచ్చిపోయింది. మండు
తూన్న నిప్పుమీద నీళ్లుపోసినట్టుగా చప్పన చల్లారి
పోతుంది!

దీన్ని గుర్తించి రచయితలు ముందు మెలగుచు
కొందురని ప్రార్థన!

కాల్పనిక మవుతూ గూడ సాహిత్యం
ఇతిహాసంకన్నా సత్యమయింది. ఇతిహాసం

శవపరీక్షవంటిది. సాహిత్యం సజీవమయింది. సాహిత్య మనేసంపుటి (బరెణ్ణి)లో జాతిప్రాణం కల్పనద్వారా సజీవంగా వుంటుంది. ఎన్ని యుగాలు గడిచినా యీ సంపుటిని వదిలిపెట్టి జీవుడు పోలేడు. అందుకనే సాహిత్యం ప్రాచీనమవుతూగూడ నిత్యనూతనసజీవంగా వుంటుంది!

ఇతిహాసశవపరీక్షను సజీవంగా చేయాలంటే సాహిత్యాన్ని ఆధారంగా తీసుకోవాలి.

ఒకజాతి అంతర్యాన్ని తెలుసుకోవాలంటే ముందు ఆజాతిసాహిత్యాన్ని అధ్యయనంచేయాలి.

కావున ఒకశతాబ్దంకిందటివారి తెలుగుపల్లెల అంత ర్యాన్ని తెలుసుకోవడానికి యితిహాసకారులు 'కరుణ కుమార' కథల్ని అధ్యయనంచేయాలి!

సాహిత్యకారుడు దేశకాలాల్ని మీరిపోలేడు. రచనమీద సామయికప్రభావం తప్పక పడుతుంది. శృంగారాతిశృంగారరచనలను వదలిపెట్టి, మరేరచనా సామయికప్రభావం లేకుండా రచించరు

'కరుణకుమార' గారు మనకాగిలింపలకథకుల్లాగ దేశకాలాలను మీరిపోలేదు. జాతీయాత్మను చక్కగ గుర్తించారు. వీరిప్రగతిమార్గమే దీనికి నిదర్శనం.

తెలుగుకథాసాహిత్యం వీరికి రుణపడివుండ గలదు!

౬

రచనాశైలిలో ప్రగతిగలదాన్ని ప్రగతిసాహి త్యం అనజాలం. అది పద్యసాహిత్యంమాత్రమే! వస్తు వులో ప్రగతి వుండాలి. జాతీయాత్మనూ, శోషితహృద యాన్ని ప్రతిబింబించాలి. దాన్ని ప్రగతిసాహిత్యం అంటాం.

కొందరు అంటారు ధనికులమీద బీదవాళ్ళచేత దాడిచేయించడం, హత్యలు చేయించడమేనా ప్రగతి సాహిత్యమని......వారు అనేది నిజమే. కాని వారు ప్రగతి సాహిత్యాన్ని అర్థంచేసుకోవడం లేదు!

పుస్తకాలను చదవడం, పనిపుస్తకాలు వ్రాయ డం కళారాధన అనిపించుకోదు. విశ్వమానవప్రేమ కలవాడే సత్కళారాధకుడు. విశ్వంలో కళాకారునికి విరోధిఅయిన వస్తువు లేదు, ఒక్కరాక్షసత్వం తప్ప. అదైనా రాక్షసత్వం చెడ్డదని ప్రోపగండా చేయడు. ప్రపంచంలో వివిధరూపాల్లో జరుగుచుండు సదసత్తు లనుచిత్రిస్తాడు. మానవజాతిలో జరుగుచుండు అత్యా చారాలను, పీడితులను చూచి వీలైనచోట (రచనలో) తనహృదయసంవేద్యాన్ని తెలుపుకొంటాడు. కళలో ద్వేషానికి తావు లేదు.

రచన అందరికీ బాగుండాలి. సదసత్తు పాత్ర లందరూ చదివి ఆనందించాలి.

ద్వేషమున్న రచనలో యీసార్వభౌమికా నందదాయకత్వం రాదు.

రాజనీతిగూడ దండోపాయంలో అసఫలతే పొందుతుంది. అటువంటప్పుడు దండనీతికి భూమిక అను శాబ్దికద్వేషాన్ని చూపిస్తే ప్రగతిసాహిత్యం సఫలత పొందగలదా? నీవు చేసేది తప్పురా అంటే ఎవరూ తనది తప్పని ఒప్పుకోడు. కాని ఫలానావాడు తప్పుచేశాడని చెబితే దుర్మార్గుడుగూడ తప్పని ఒప్పు కొంటాడు. క్షణకాలానికి మనుష్యత్వం మేలు కొంటుంది. ఇటువంటిపాపం చేయగూడ దని వాడి హృదయం చెబుతుంది. కావున సాహిత్యంలోగూడ యీఅత్యాచారం (అసత్తు) వేపున సంకేతమాత్రం వుండాలి; అంటే రచయిత తనకు రుచించిన పాత్ర వేపు పక్షపాతం వహించి, వ్యతిరేకపాత్రను నింది స్తున్నట్టు కనిపించగూడదు. తా లోకసృష్టికర్తగా మాత్రం ప్రవర్తించాలి.

'కరుణకుమార' గారి 'కళ' యింకా వికసించ లేదనే ప్రథమంలో రాశాను. కాని 'కొత్తచెప్పులు' కథానికలో కళారాధననుండి బొత్తిగా పడిపోయారు! ఆంధ్రదేశంలో కమ్మ - రెడ్డి - తెలగ - వెలమదొరల సమక్షాన యిలా జరగడం నిజమయినప్పటికీ రచయి తలు అతిప్రగతిశీలత్వాన్ని చూపించారు!

'చిన్నపరెడ్డి' వ్యక్తిత్వాన్ని ఘటనలద్వారా నో, పాత్రలసంభాషణద్వారానో తెలియజేసినట్టయితే చాల బాగుండేది. అస్తు.

చిత్రాన్ని చూచేప్పుడు మనదృష్టి సంపూర్ణ చిత్రంమీద పడుతుందిగాని, ఎక్కడ ఏవంక వచ్చిందో చూడం. అలాగే 'కరుణకుమార' కథలను సూక్ష్మంగా పరిశీలిస్తే 'కళ' తక్కువగా కనిపించినప్పటికీ, సంపూర్ణంమీద చూపు వుంచినప్పుడు కళా పూర్ణంగానే కనిపిస్తుంటాయి.

'కరుణకుమార' గారి చూపు ఇంతవరకు గ్రామాల్లో జరుగు సంఘర్షణమీదనే వుంది.' 2 యుగయుగాల నుంచీ దళితజాతి మీద జరుగు అత్యాచారాలను దృష్టిలో వుంచుకొని గ్రామ్యహృదయాన్ని చిత్రిస్తున్నారు. కాని గ్రామ్యహృదయాన్ని దృష్టిలో వుంచుకొని యీసంఘర్షణను — అత్యాచారాలను — 'వెంకన్న'లాగ చిత్రిస్తే చాల బాగుండేది. వీరి ప్రగతివాదంతో బాటు కళకూడ వికసించేది! అస్తు.

సురుచి సంపన్నమయిన రూపుతో పీడిత హృదయ కపాలమాలను మెళ్లో వేసుకొని తెలుగుసాహిత్యంలో అవతరించినందుకు 'కరుణకుమార' గారికి కోటి అభినందనాలు!

*　　　*　　　*

అతిశ్యంగారాన్ని తిని తిని మొహంమొత్తిన తెలుగుహృదయానికి 'కరుణకుమార'కథలు చింతకాయ పచ్చడిలాగ నోటికి వచ్చగా వుంటాయి!

రచనలోవున్న కొద్దిలోపాన్ని పాటించక అంతులు 'కరుణకుమార' గారిని ప్రోత్సహిస్తారనే నా ఆశయం. ప్రోద్బలంవుంటే వీరికళ ముందింకా వికసించ గలదు!

---

2. కొత్తచెప్పులు, పోలయ్య, పశువులకొట్టం, హాలికమనిషి మొదలగునవి దీనికి నిదర్శనం.

మైనారిటీల సమస్య

శ్రీ వేదుల జగన్నాథం

భారతరాజకీయ రంగమున మైనారిటీల సమస్య తెగతెంపు లేని తీవ్రరూపమును దాల్చినది. జాతీయస్వాతంత్ర్యసమరమునకు సాంఘిక ఆర్థిక పురోభివృద్ధికి అగస్త్యాత్మ్యాపూర్వ వింధ్య మయినది. ఈ సమస్యాపరిష్కరణ మే మహాత్మునికై వేచియున్నదో!

మైనారిటీ లనగా దేశములోని అల్ప సంఖ్యాకోపసంఘములు. ఇవి ఏ యితర సంఘముకంటెనో స్వల్పసంఖ్యాకములని యీ నామమే స్ఫురింపచేయును. అల్పసంఖ్యాకములు వివిధములైన రకములుగా నుండవచ్చును. రాజకీయముగాగాని, సాంఘికముగాగాని, భాషాప్రయుక్తముగాగాని, లేక మతరూపమునగాని యుండవచ్చును. కమ్యూనిస్టు సోషలిస్టుపార్టీలు, ఫార్వర్డుబ్లాకు మొదలగునవి మొదటితరగతిక్రిందికివచ్చును. హరిజనుల జమీందారుల సంఘములు మొదలగునవి రెండవ తరగతిలోనికి వచ్చును. ఆంధ్ర, తమిళ, కన్నడ, కేరళ, మహారాష్ట్ర గుజరాతీయ, బెంగాలీ, బీహారీసమస్యలు మూడవ కక్ష్యక్రిందకు వచ్చును. శిక్కు, జైన, లింగాయత, క్రిస్టియను మహమ్మదీయ స్వల్ప సంఖ్యాకములు కడపటి కక్ష్యక్రిందకు వచ్చును.

'రాజకీయ' అల్ప సంఖ్యాకము లొకే సంఘమునకు చెందినవారు కావచ్చును లేక ఒకే దేశములో వివిధ ఉపసంఘములకు చెందినవారు కావచ్చును. కాంగ్రెసులోగాని, కమ్యూనిష్టుపార్టీలోగాని వివిధమతములకు, పలుభాషలకు చెందినవా రుండవచ్చును. ప్రజాభిప్రాయప్రకారము అధిక సంఖ్యాకపు సంఘము అల్ప సంఖ్యాకములుగా తారుమారగుట కవకాశములు కలవు. కాని ఇతర తరగతులలో అట్టి మార్పుల కవకాశములు లేవు.

రాజకీయ అల్పసంఖ్యాకము లాధునికములు. స్వయంనిర్ణయాధికారసూత్రముపై నిర్మింపబడిన జాతీయరాష్ట్రములలో ప్రజాప్రభుత్వవిధాన మమలులోకి వచ్చిననాటి నుండియు (౧౮-వ శతాబ్దాంతము, ౧౯-వ శతాబ్దము) పార్టీ పరిపాలన మభివృద్ధి చెందుచూ వచ్చెను. అధికసంఖ్యాకపు పార్టీ పరిపాలనము ప్రజాప్రభుత్వపుమూలసూత్రము. పార్లమెంటరీ ప్రభుత్వపరిపాలిత దేశము లగు ఇంగ్లాండు, ఫ్రాన్సు, కెనడా, ఆస్ట్రేలియా మొదలగు దేశములలోను, ప్రజాధ్యక్షపరిపాలిత దేశమగు అమెరికా సంయుక్త రాష్ట్రములలోను రాజకీయములగు అధిక అల్ప సంఖ్యాకపు పార్టీల స్వేచ్ఛాజీవనప్రచారముపై ప్రభుత్వము సాగుచున్నది. ఏకైకపార్టీ నియంతృత్వ ప్రభుత్వదేశములగు జర్మని, ఇటలీ, రష్యా మొదలగు దేశములలో రాజకీయ స్వల్పసంఖ్యాకసంఘముల స్వేచ్ఛాజీవనమునకు తావు లేదు.

రాజకీయములైన అల్పసంఖ్యాకసమస్య
తిక్లిష్టమైనది కాదు. అవి స్వల్పజీవులు.
తాత్కాలిక ప్రజాశయములపై నాధారపడి
యుండును. వర్తమాన భారతరాజకీయ
ంగమున వీటికి ప్రాముఖ్యము తక్కువ.

భాషాప్రయుక్తములగు అల్పసంఖ్యాక
ంఘములు స్వాతంత్ర్యసమరమున కెక్కువ
భ్యంతరము కల్గించుటలేదు. స్వతంత్ర
ారత దేశము భాషాప్రయుక్తరాష్ట్రవిభజన
ాత్రములపై పునర్నిర్మించిన వెంటనే యీ
మస్య తేలిపోవును.

సంఘసంస్కరణవల్లను, కాలము
ార్పువల్లను, సాంఘిక అల్పసంఖ్యాక
మస్య పరిష్కృతము కాగలదను ధైర్యము
ాలమందికి కలదు. పారిశ్రామికయుగంలో
ారిజన బ్రాహ్మణేతర జమీందారీ సంస్థా
ీయము మార్పు పొందకతీరదు. పాశ్చా
్యాదర్శ సంస్కరణాభిలాషులగు యువకుల
్ృదయంలో ఈవిభేదము నశించుచున్నది.
క తరము గతించినవెనుక ఈ సంస్థా
ీయము చరిత్రాభిలాష మవును.

ఇక నాల్గవది మతసంబంధమగు అల్ప
ంఖ్యాక సంఘము. దీనిలో తరతమ
ాధాన్యభేదము లేకపోలేదు. శిక్కు, జైన,
ంగాయతులు ప్రస్తుతములో మందగొడిగా
న్నవి. క్రిస్టియనులు దేశమంతను వ్యా
ించియున్నారు; బ్రిటిషు పరిపాలకుల ఆదర
ు పాత్రులయియున్నారు. కాని మహ
్మదీయ అల్పసంఖ్యాక సముదాయముతో
ోల్చిన వీ రందఱును కల్గించు అలజడి
ను, అభ్యంతరములును తక్కువనియే
్పవలయును.

అల్పసంఖ్యాకము లన్నిటిలోను అగ్ర
తాంబూల మందుకొన్నది మహమ్మదీయ
మత సంఘము (Muslim League). ౧౯౦౬
నాటినుండియు భారతరాజకీయ రంగమున
ప్రాధాన్యమును వహించుచు వచ్చుచున్నది.

ఆనాడిండియాకు సెక్రిటరీఆఫ్‌స్టేటు
అగు మార్లేగారితో ఆ మతనాయకు లీక్రింది
విధముగా విన్నవించుకొనిరి.

"శతశతాబ్దములుగా భారతదేశమును
పరిపాలించిన మహమ్మదీయవంశపు రాజుల
యొక్క వారసులమగు మాకు ప్రాచీన
గౌరవమునకును కీర్తికిని అనువగు హక్కుల
నిచ్చి మాసంస్థల కేవిధమగు భంగమును
కలుగకుండ మా ప్రత్యేకాధికారములవలన
కాపాడవలెను." ఇట్లు ప్రాచీన ప్రఖ్యాతు
లను పురస్కరించుకొని హక్కులను కోర
ప్రారంభించిరి. బ్రిటిషుపరిపాలన సాగినంత
కాలము వారిమతమున కేవిధమగు హాని
యును కలుగనీయమని వాగ్దానమిచ్చిరి.

మింటోమార్లే సంస్కరణాగమన కాల
మునుండియు నీమతనాయకు లలజడి లేవ
దీయుటలో అర్థము లేకపోలేదు. ౧౯౦౯
నాటినుండియు శాసనసభలలో ప్రజానాయ
కుల ప్రాతినిధ్యము వృద్ధిచేయబడుచున్నది.
౧౯౧౯ చట్టప్రకారము రాష్ట్రవ్యవహారము
లందు కొంతభాగములో ప్రజాప్రతినిధులగు
మంత్రులకు స్వపరిపాలనాధికార మీయ
బడినది (Dyarchy). ఆప-వత్సర రాజ్యాంగ
ప్రణాళికయొక్క ఉపోద్ఘాతములో "అధినివేశ
ప్రతిపత్తి (Dominion Status) ఇండియా రాజ
కీయాదర్శ మని ప్రకటింపబడినది. ఇట్టిప్రజా
పరిపాలనా విధానము వేగముగా వ్యాపిం
చుట కొందఱు మహమ్మదీయనాయకులలో

సంచలనమును కల్గించినది. నాటినుండియు ప్రత్యేకపుప్రాతినిధ్యముకొరకును, హక్కుల కొరకును పోరాటమును లేవదీసిరి. ఈ పోరాటము సంపూర్ణముగా రాజకీయము. రాజకీయాధికారమును పొందుటకై లేవదీయ బడిన మతకలహము.

పోరాటమును చల్లార్చుటకు జాతీయ నాయకులు నిద్రాహారములు మాని పని చేయుచున్నారు. ప్రకృతస్వాభావికమగు దూరదృష్టితో 'మహాత్మ' డీమతవిద్వేష ములయొక్కయు, విభాగములయొక్కయు ముప్పును గ్రహించి ప్రప్రథమమునుండియు భారత దేశపు మతసాంఘికసామరస్యముపై దృష్టిని కేంద్రీకరింపచేయుచుండెను. హిందూ మహమ్మదీయసఖ్యమును సమకూర్చుటకు 'ఖిలాఫత్' సంచలనములోనికి ౧౯౧౬ లో లక్నోఒడంబడికప్రకారము ప్రత్యేక ప్రాతినిధ్యసూత్ర మాధారముగా చేసికొని సంధి పత్రము వ్రాసికొనిరి. మహాత్ముని నిర్మాణ కార్యక్రమత్రయములో హిందూమహమ్మదీయసఖ్యము ముఖ్యమైనది. దానినిమిత్తము రాజేంద్రబాబు, జవహారిలాలు నెహ్రూ, గాంధీమహాత్మ ప్రభృతులు ప్రతి సంవత్సరము విడువకుండ ప్రయత్నములు చేయు చుండిరి ప్రచారము సాగించుచుండిరి. దైవ మును ప్రార్థించుచుండిరి. కాని ఫలితము కన్పించుటలేదు. ఆశ లడుగంటుచున్నవి. ఆనాటి కానా డీసమస్య సంకుచితాశయ మయమై క్లిష్టరూపమును దాల్చుచున్నది. తీవ్రత హెచ్చుచున్నది.

ఆనేటి కానేడు మహమ్మదీయమత నాయకుల కోర్కె లధిక మగుచున్నవి! ఏడునుండి పదునాల్గువరకును, నేడు పదు నేడువరకును హెచ్చినవి. 'ముస్లింలీగును' కాంగ్రెసుతో సమానప్రతిపత్తిగల సంస్థగా పరిగణించి, ఇండియాలోని మహమ్మదీయు లందఱికిని అది ప్రాతినిధ్య జాతీయసంస్థగా నెంచవలె ననునది వారి ముఖ్యమైనకోర్కె. మహమ్మదీయప్రజాబాహుళ్యమునకు సంబంధించిన ఏవిషయము గూర్చి యైనను లీగుతోనే రాయబారములు జరుపవలె నని కోరుచున్నారు.

స్వతంత్రభారత దేశములో ప్రజాపరిపాలన మనిన వారికి కొన్ని భయములును, అనుమానములును కలవు. ప్రజా ప్రభుత్వ మనగా అధికసంఖ్యాకుల పాలన మనియును, అట్టి విధానము హిందూ ప్రజా ప్రతినిధుల పాలనమునకు గడంగు ననియును, అట్టి హిందువుల పరిపాలనలో వారియొక్క మత మునకు, సంప్రదాయములకును సాంఘిక వ్యవస్థలకును ముప్పు వాటిల్లు ననియు వారి భయము. తరతరమ్ములుగా వచ్చు వారి స్వత్వమును, విశిష్టాచారవ్యవహారములను వ్యక్తపరచుట కవకాశములుండ వనియు వారి అనుమానము. కాంగ్రెసు నాయకు లిచ్చు ప్రత్యేకపు హక్కులును, వాగ్దానములును వారి సాంఘిక విషయములను కాపాడజాల వనియును, టర్కీ, ఇరాకు, ఆఫగనిస్థానపు ముస్లింసహోదరులప్రతిపత్తికిని, తమ పూర్వ ప్రతిష్ఠ కనువగు అధికారమును చలాయించుట కవకాశములు హక్కుల నిచ్చినగాని రాజీ కుదరదనియు ప్రఖ్యాత ముస్లింనాయకులు ప్రచారము గావించుచున్నారు. వారొక ప్రత్యేకజాతి యనియు, మహమ్మదీయు లధికసంఖ్యాకములుగా గల రాష్ట్రములగు బెంగాలు, సింధు, పంజాబు, వాయువ్య సరి

హాద్దురాష్ట్రములును ఇస్లామునకు కాటపట్టగు అఫ్‌గన్‌స్థానము మొదలగు దేశములతో ఎక్కువ జాతీయమత సంబంధనులు గలవనియు, అందుచే వాటిని ప్రత్యేకరాష్ట్రము (state) గా నిర్మించి ఇస్లాం దేశములతో నైక్యము చేయవలసినదనికూడ ప్రచారము సాగునట్లు సూచనలు కల్పించుచున్నవి.

ఈపై వివరించిన ముస్లింలీగు కోర్కెల నంగీకరించిన భారతదేశ చరిత్రకు కల్గు ముప్పు విపులముగా వర్ణించ నవసరములేదు. అఖండ భారతదేశము రెండుగా శస్త్రము చేసినట్లగును. ఇది సర్వజనవిదితము. కాని సమస్యా పరిష్కరణ మెట్లు జరుగునో యను నది గమనీయాంశము.

(మహమ్మదీయ సభయొక్క కోర్కెలన్నియు ఆధారములేనివి కావు. వారి అనుమానభయములకు తావు లేకపోలేదు. ఈ సందర్భమున ఇతర దేశములలో నీ సమస్యా పరిష్కార మెట్లు జరిగినదియు గ్రహించి మన దేశీయసమస్యకూడ ఆ పరిజ్ఞానానుభవముతో పరిష్కరించుటకు ప్రయత్నించవలెను.)

మత కలహములు హిందూ దేశపు ప్రత్యేక లక్షణములు కావు. ఐర్లాండులో కాథలిక్కు, ప్రొటాస్టాంటుల కలహ తీవ్రత యధికముగా నున్నది. అంతర్జాతీయ సభా పరిపాలనా చట్టములో జాతీయ స్వల్పసంఖ్యాకుల సమస్య (Problem of racial minorities) యొక ముఖ్యమైన అంశంగా పరిగణింపబడినది. ఏదేశములోను ఈసమస్య సంతృప్తికరముగా పరిష్కరింపబడలేదు. ప్రభుత్వ విధానమును, సాంఘిక ఆర్థికజీవన దృక్పథమును సంపూర్ణముగా విప్లవపు మార్పు చెందిన సోవియటు రష్యాలో మాత్రము పరిష్కరింపబడినది.

హిందూదేశములో కూడ కక్ష లనివార్యములు కావు. ఇరుపక్షములవారును సహృదయముతో, సమరసభావముతో రాయబారములు సాగించి ముఖ్యావసరములగు విషయములలో రాజీ కుదుర్చుకొని అట్లు కానివాటిలో పరస్పర స్నేహభావముతో సహనశక్తి నలవరచుకొనినయెడల హిందూ దేశములో ఈ సమస్యకు తావులేదు.

ఈ మతకలహము పట్టణములలో ప్రబలముగా నున్నది. గ్రామములలో రెండు మతములవారును ప్రశాంతముగా వ్యవసాయ పారిశ్రామిక దైనికజీవనములలో ఐకమత్యము గలిగి జీవించుచున్నారు. పట్టణములలో ఏ కొన్ని పండుగదినములలోనో తప్ప ఈ సమస్య తీవ్రముగా లేదు. ఆర్థికవిషయములు కులవిభేదపు కలహములపై నాధారపడి యుండవు. వ్యాపారవ్యవహారములు రూపాయ లణాల పైసల వరకును ఖచ్చితముగా జరుగును. ధనిక శ్రామికవర్గ కలహములు రెండు మతసంఘములలోను సమానముగా జరుగుచున్నవి. స్వల్పములగు మసీదుల ముందు సంగీతము, గోవధ మొదలగు స్థానిక విషయములలో తప్ప, ప్రబలరూపము దాల్చిన నేటి మతస్వల్పసంఖ్యాకసమస్య సంపూర్ణముగా రాజకీయ మని గమనించవలెను. ప్రజాపరిపాలనాగమనము అధికారము చలాయించుట కవకాశము లభివృద్ధి చేసినది. తద్వారా, అధికారవ్యామకారము ద్విగుణీకృత మయినది. ఈ మమకారము రెండు మతములలోను విద్యాధికులలోను, పట్టణములలోను ఎక్కువగా నున్నది.

తాత్కాలికముగా సమస్య పరిష్కరించవలె ననిన రాజకీయరంగమున కొంత త్యాగము చేయాలి. ఈ త్యాగము పరస్పర మిచ్చి పుచ్చుకొను సూత్రముపై ఆధారపడి యున్న రాజీ సులభము. మహమ్మదీయ ప్రజాసంఖ్యను బట్టి ప్రాతినిధ్య మొసంగుట శాస్త్రసమ్మతము కాని సంఘసఖ్యతకై శాస్త్ర మతిగమించవలసివచ్చును. ఎన్నిక దారు లేకముగా నుండి రెండుగాని అంత కన్న ఎక్కువగాని వోటింగుహక్కు నీయ వచ్చును.

సఖ్యము సమకూర్చుట కేమాత్ర మవకాశ మున్నను, ప్రత్యేక ప్రాతినిధ్యమునకు తోడుగా సమష్టి మంత్రిత్వము (Composite cabinet) ల ననుసరించి ప్రయత్నించవలయును ఈ సూత్ర మాంగ్లేయ ప్రభుత్వవిధానమునకు వ్యతిరేకము కావచ్చును. కాని యూరోపులో కొన్ని దేశములలో అనుసరింపబడుచున్నది. ప్రభుత్వవిధానమును దేశీయ పరిస్థితుల కనుగుణముగా మార్చుకొనవలె ననునది సామాన్యాంశము. దీనివలన జాతీ యైక్యమున కపాయము వచ్చునని కొందఱు సందియపడుచుండిరి. ఆ సందేహమును వీడి ప్రయత్నించి పరీక్ష చేయవలెను. తప్పులు చేసి దిద్దుకొనుకు అనుభవమును పొందగలుగుటయే ప్రజాప్రభుత్వములోని గొప్ప సుగుణము.

కాని ప్రత్యేక ప్రాతినిధ్యము, మంత్రి పదవులు, హామీలు మొదలగునవి పత్రలిఖితములు. అవి తాత్కాలిక శాంతి కనుసరించవలసిన ఓషధులు మాత్రమే. సాంఘిక శరీరములో రోగమూల మగు క్రిమిసంహారణమునకై తీవ్రమార్గ మనుసరించవలెను. ప్రజలలో ఆర్థిక, విజ్ఞాన, చారిత్ర విషయములలోని ఐక్యమును గూర్చి బోధన చేసి నూత్న చైతన్యమును కల్గించవలెను. దృక్పథములో మార్పు తీసుకురావలెను. మత దృక్పథమునకు మార్పు ఆర్థికదృష్టితో సమస్యలను పరిష్కరించు మానసిక ప్రవృత్తి నలవరచవలెను.

పసితనమునుండియు పాఠశాలలలో ఐక్యతను గూర్చి బోధన జరుగవలెను ఇందుకు హిందూదేశ చరిత్ర తిరిగి మార్చి వ్రాయవలెను. హిందూ మహమ్మదీయ విద్యాసంస్థలు వేరువేరుగా నుండరాదు. హిందూ మహమ్మదీయ విభేదములను మరపింపజేయు సాంఘికసంస్థల నేర్పరచి, దైనిక వ్యవహారములలో ఎక్కువ జోక్యమునకు సఖ్యమునకు, అవకాశములు కల్పించి, ఇరు పక్షములవారును గ్రామ పట్టణ దేశీయ సర్వ సామ్యవిషయములకై పాటుపడునట్లు చేయవలెను. కుల మతాంతర వివాహములు ప్రోత్సహించవలెను. దృఢతర భారతపుత్రుల నొనగుటయే గాక, ఈ వివాహబంధములు, భారతీయజాతి అనురాగబంధమును వృద్ధి చేయగలదు. ఇందులో కష్టములు గలవు గాని సమర్థించుకొనవలెను. దేశీయము లగు శలవుదినములు, పండుగలు మొదలగునవి ప్రోత్సహించవలెను. ప్రస్తుత సాంఘిక, మత రాజకీయ ఆర్థిక దాస్య దృక్పథములో గొప్ప మార్పు రావలెను. ఏకైక స్వతంత్ర భారతజాతీయదృష్టి కలుగవలెను—ఎన్నడో—ఎప్పుడో.

సాంత్వనము

శ్రీ గుఱ్ఱం వేంకటసుబ్రహ్మణ్యం

ోపమేల ? మనస్వినీ కూర్మికాని
నకాండ మిట్లు ? ఖలుల భాషణములు
ణుల దంశనములు నొక్కవరుసలోని
ని మెఱుంగుమ సంశయమును దొరంగి.

శిని గానేమొ, కానుభో ప్రాకృతుండను
ాహారవిలాస విన్యాసవాణి వలుక
ంగభంగురములు గావు ప్రణయవర్త
ములు, మనసులు గలియ దేహములె వేఱు.

వర్థితాలోక సుశ్రీక వాక్సిపుణపు
కలహారచన సేసెదో రసోద్గమనకాంక్ష ?
దర్పణార్పిత బింబ సందర్శనములు
గావె దంపతుల సుమనోజీవనములు.

గమనిక యుపక్వ భావసంజ్ఞాత సంజ్ఞ
శ్వాసభూతమా భావ మజ్ఞాతసరణి
బరఁగుఁ గాదుదాసీనత పరమ విహిత
చరిత మట్టిద నీవ నిన్నరయు నబల.

ఆంధ్రతేజము

(రెడ్డిరాజులకాలమునాటి యాంధ్రదేశచరిత్రాత్మక నాటకము)

శ్రీ నండూరి బంగారయ్య

అయిదవయంకము — మొదటిరంగము

[ధరణికోటలో అనపోతారెడ్డి యొక్క అంతఃపురమందిరములో నొకగది. ప్రవేశము : భోజనానంతరము తాంబూలములు వైచుకొనుచు సుఖాసీనులయి అనపోతారెడ్డి, పురుషవేషమున విజయాంబ.]

అ. పో — ఎంత సాహసము! ఎంత సాహసము! ఇదివరకు మాదానీసితో మీ కేమయిన పరిచితి యున్నదా ?

విజయా — పరిచయమున కెంత గావలయును ? "నీవు ఆంధ్రపుత్రుడవు గావా? నీకు బుద్ధి లేదా ?" అని చీవాట్లు పెట్టుట కెవరయినను చాలరా ?

అ. పో — అంతమాత్రముచేతనే యాతనిబుద్ధి మరలిన దందురా ?

విజయా — నా మాటలవలననే యాతనిబుద్ధి పూర్ణముగ మరలినదని నిశ్చయించుటకు వీలు లేదు. కాని చాలవరకు మెత్తబడినాడు. ఇంతలో "రోగియు పాలే కోరినాడు, వైద్యుడును పాలే చెప్పినా" డనినట్లుగ అన్నగారియొద్దనుండి యుద్ధ మాపుచేయవలసిన దని ఏదో శ్రీముఖము వచ్చినది. బహుశః బహామనీసుల్తాను రాజగిరిపైకి దండయాత్రకు బయలుదేరి యుండునని నా యూహ. —

అ. పో — అసలు మీకు వారి శిబిరములోనికి ప్రవేశ మెట్లు చిక్కినది ?

విజయా — ప్రాణములకు తెగించినవానికి ప్రవేశము చిక్కుట కేమున్నది ? ప్రతీహారికి రెండు ప్రహారణము లిచ్చితిని.

అ. పో — అయినచో మిమ్ము వారు మరల విడిచిపెట్టుట యెట్లు సంభవించెను ?

విజయా — ఎన్ని చెప్పినను మాదానీసియొద్ద కొంత యౌదార్య మున్నది కాని లేకపోలేదు. దేశముదురవస్థ వర్ణింపగనే అతనిమనస్సు కూడ కరగి, నాపయి కొంత మొగ్గర ముదయించినది. —

అ. పో — ఘాతుకమృగములకు కరుణారసము, మాదాసీని కౌదార్యమునా? నేను నమ్మను. మీరు చెప్పినట్లుగ ఏదో దేవత మి మ్మావహించి మీచే నీకార్యము నిర్వహింపచేసినది. ఏమైనఁ గానిండు, మీరు నేడు మా రాజ్యమునకు చేసిన మహోపకృతిని మే మెన్నటికిని మరవజాలము.

విజయా — మీ రట్లు సెలవీయఁదగదు. ఇది యంతయు నా స్వార్థము నాశించి నేను చేసికొనుచున్నది గాని యింకొకరి నెవ్వరిని ఉద్ధరించుటకు గాదు.

అ. పో — అమాత్యశేఖరులు నేటి మీసాహసమునకు చాల సంతసించిరి. మిమ్ము మంత్రివర్గములోఁ జేర్చుకొనదల చుచున్నారు. రేపు మహారాజీ నగరమునకు దయచేసి యిక్కడనే విందుకొలు విచ్చునని యిప్పుడే వర్తమానము వచ్చినది. కొలువులో మీసేవను ప్రశంసించి మీకు మంత్రిపదవి నిప్పించెదరట.

విజయా — మీ ప్రశంస వినగ నాలో నాకే సిగ్గువేయుచున్నది.

అ. పో — ఆ... (అని ఆవులించుచు చిటుకవేయును.)

విజయా — మీకు నిద్దుర వచ్చుచున్నట్లున్నది. నేను సెలవు తీసికొందునా?

అ. పో — మీరుకూడ ఆ శయ్యపై రవంతసేపు విశ్రమింపరాదా? ఈ దినమున నేను చేసినపని యేమియు లేకున్నను మనస్సులో పడినయారాటమునకు కన్నులు బరువెక్కి మూతపడుచున్నవి.

విజయా — నాకు పగటిపూట నిద్దుర యలవాటు లేదు.

(అనపోతారెడ్డి పరుండినవెంటనే నిద్రపోవును.)

విజయా — ఈతనికి మాటలాడుచుండఁగనే నిద్రపట్టినదే! ఈతనినసన్నిధిని ప్రాణములు పీడు నవకాశము చిరకాలమునకు దొరకినది. ఈ తరుణము మించినచో మరల దొరకదు. పరమేశ్వరా! మునుపటిజన్మమున నయిన నా కీతనిని పతిగ ననుగ్రహింపుము.

(అని యాత్మహత్యకై కత్తి యెత్తును.)

(తెరలో, రామాప్రెగ్గడ— ద్రోహీ! ఆగుము. ఆగుము.)

[అని చివాలున ప్రవేశించి విజయుని దక్షిణహస్తమును బట్టుకొనును. అతని వెనుకనే కొందరు భటులు ప్రవేశింతురు.]

రామా — (బిగ్గరగ) ఎంత పాపాత్ముడవురా? ఎంత దుర్మార్గుడవురా! మొదటినుండియు నే ననుమానించుచునే యుంటిని.

అ. పో — (కన్నులు నులిమికొనుచు) ఏమి యీ నిద్రాభంగము. (కన్నులు తెరచి చూచి) ఏమి యీ దృశ్యము! (అని విస్మయము.)

రామా — కుమారా! మేము నీకు నిద్రాభంగము చేయకయుండినచో నీ గోముఖవ్యాఘ్రము మీసరికి ఎంత దారుణ మొనర్చియుండునో యెరుగుదువా?

అ. పో — సచివోత్తమా!— మీరు కంటికి రెప్పవలె మమ్ము కాపాడుచుండగా మాకొక యాపద తటస్థించునా? మీ రీతని యుద్యమము నెట్లు గనిపెట్టితిరి?

రామా — కుమారా! మొదటినుండియు నేను చెప్పుచుండుట లేదా? ఈతని వాలకము నాకు చాల ననుమానాస్పదముగ నున్నది. ఈత డీ యుదయమున మాదాసీని శిబిర మెప్పుడు ప్రవేశించెనో అప్పటినుండియు నాకు మరింత యనుమానముగ నున్నది. ఈతడు వారి యాంతరంగికుడే గాకున్నచో వారి యభ్యంతర శిబిరమున కీతని కంత సునాయాసముగ ప్రవేశము లభించునా?

అ. పో — ఈతడు మాదాసీని యనుచరు డందురా?

రామా — ఇంకను సందేహమా? మాదాసీ డంత యకస్మాత్తుగ 'ధర్మదార' పూరించుటకూడ నా కసహజముగానే కనవచ్చినది. ఈతడు రహస్యముగ నీ ప్రాణములను దీసెద నని యాతనికి వాగ్దాన మిచ్చినమీదట నాతడు సంతృప్తి వహించి వెనుకకు బోయియుండును.

అ. పో — మీయూహ ఒక్క యంశముతో నతుకకుండ నున్నది.— ఆ రాత్రి నేను హతుడ నగుటకు సిద్ధముగ నున్న సమయమున నీత డెందులకు నన్ను రక్షింపవలెను? "కాదలచిన పని గంధర్వులే చేయుచున్నా" రని యూరకుండవచ్చునే!

రామా — నీ వొక్కడవే హతుడవైనచో ప్రయోజనము తక్కువగాదా? నీవిశ్వాసము నార్జించుకొని తానుకూడ నీ యతిథియై కోటలో బ్రవేశించి రాజకీయ రహస్యము లన్నియు గనిపెట్టవలెను. లేకున్న నీతడు కలగనినట్లు నిన్ను హత్య చేయుసమయమున కచ్చటి కెందులకు రావలయును? అప్పటి హత్యాప్రయత్నముకూడ ఈతని పన్నాగమే యైయుండవలెను.

అ. పో — ప్రపంచములో నెచ్చటను అంతటి కపటనాటక మసంభవము.

రామా — నాయనా! నన్ను క్షమింపుము. నీకు చిన్నతనము.

అ. పో — అమాత్యశేఖరా! ఏదైన నిశ్చయమునకు వచ్చుటకు పూర్వము మనము యుక్తాయుక్తములను బాగుగా విచారింపవలసియుండును. మనకు నిజముగ శత్రువైనవానిని మిత్రు డనుకొనుటవలన వచ్చు నష్టముకంటె నిజముగ మిత్రు డయినవానిని శత్రు వనుకొనుటవలన నష్ట మధికము.

రామా — ఉత్తమశీలిలో నీవు చెప్పిన సిద్ధాంతము సరియైనదే. కాని రాజనీతి యందుల కంగీకరింపదు. భారతము పరీక్షించినచో రాజులు ఎంతటి మిత్రునయినను నమ్మినట్లు నటించుచు నమ్మరాదని వచించుచున్నది.

బి. పో — ఈతని ముఖము చూచినచో ద్రోహబుద్ధుల కాతనిహృదయములో తా వున్నట్లు కాసరాదే?

రామా — అయ్యయ్యో! ఇప్పుడు నిస్సహాయుడు వధించియుండినచో మాగతి ఏమి కావలసినది? ఆంధ్రదేశచరిత్రమునకు మకుట మనదగిన మహావీరుడు అకారణ మరణముపాలయి దేశ మరాజకము గావలసిన దేనా?

బి. పో — సర్వేశ్వరుడు భక్తసంరక్షకుడు గదా! మన కాపద రానిచ్చునా?

విజయరా — (తనలో) మహాపురుషా! ప్రేమించిన నీవంటివారినే ప్రేమింపవలయును. నాజన్మ మీ మహత్కార్యమున సార్థక మయినది.

బి. పో — (విజయరాంబవంక చూచి) మిత్రమా! నీ వర్తనలు విపరీతముగ నున్నవే! నీ వేమి చెప్పెదవు?

విజయరా — ఏమియు చెప్పను. ఏశిక్ష విధించినను చిరునవ్వుతో స్వీకరించుటకు సిద్ధముగ నున్నాను. విధించుశిక్ష మరణమునకు తక్కువ కానీయకుడు.

బి. పో — అమాత్యశేఖరా!— ఈతని చరిత్రలో నేదో యగాధవిశేష ముండితీరవలెను. మనము తొందరపడరాదని నా యభిప్రాయము. ఈ సమయమునకుం గ నింత స్థైర్యముతో జవాబు చెప్పుట ప్రాకృతపురుషలక్షణము గాదు.—

రామా — యువరాజా! నీ వెన్ని చెప్పినను నీమాట నేను వినదలచుకొనలేదు. నీమాట దేశక్షేమకరము కాదు.— నీ తండ్రికి నిన్ను సురక్షితముగ నొప్పచెప్పవలసిన బాధ్యత నాపై నున్నది. (భటులతో) ఈతనిని తక్షణమే కాలుచేతులు బంధించి కారాగృహమున నుంపుడు. రేపు విండోలగము కదా? అప్పుడే నేరము విచారణ జరుగును.—(అనపోతారెడ్డితో) విచారణ గాకుండమాత్ర మీతని కెట్టి శిక్షయు విధింపను.

(భటులు బంధించి యువ విజయరాంబతో నిష్క్రమింతురు. రామబ్రహ్మము నిష్క్రమించును.)

బి. పో — నెచ్చెలీ! ప్రౌఢకావ్యమువలె నీ చరిత్రము నా కవగాహనము కాకుండ నున్నదే?

> ఉ. పాలని మ్రింగలేక విసపాన మటంచు త్యజింపలేక యూ
> గాలమిలోకన ప్రగ్గల లోకములన్ మరపించు శక్తికిన్
> గీలక మేం దొరుంగక ప్రకీర్ణ మనస్కత స్విగ్ధవేదన
> జ్వాలల గ్రాగు నావలపుసౌఖ్యరసంబును గ్రోలు టెన్నడో!

రెండవరంగము.

[ప్రగడకోటలో కొలువుకూటము.]

(తెరలో వైతాళికులు)

గేయము; మంజరి.

శ్రీశైలశిఖరమ్ము శీర్షభాగమ్ము;
గోదావరీగంగ స్తన్యమావహము;
నీలవేణ్యబువేణి నీకు కృష్ణాంబ;
ధాన్యవాటిక నీకు సద్యాసనంబు;
ఆంధ్రరాజ్యస్థాపనాచార్యుడైన
వేమావనీశుండు నీకు మనోహరుడు;
దీపాలదిక్కులై తీర్చి కూర్చున్న
తేనె చిల్కెడువాణి! తెనుగునారాణి!
నీకు మంగళమమ్మ! నిర్మలకల్యాణి!

[అని తెరలో పాడుచుండగ తెర తొలగును. రంగస్థలమున సింహాసనమునకు సామంతరాజులు మొదలగువారు, ముఖ్యముగా కవి ఎర్రాప్రెగ్గడ, మంత్రి రామాప్రెగ్గడ, యువరాజు అనవోతారెడ్డి రాజాగమనమును వీక్షించుచు ఉచితాసనములపయి కూర్చుందురు. నాగస్వరబృందము వచ్చి "వందడి మూరము వందడి మూరము" అని చెప్పగనే అందరు లేచి నిలుచుందురు. పరువాత వందిబృందము ప్రవేశించి

పల్లవాదిత్య, జయ విజయీభవ! సంగ్రామధనం జయ జయ విజయీభవ! అపరిమిత భూదాన పరశురామ, జయ విజయీభవ! శ్రీపర్వతాహోబల నిర్మిత సోపాన; జయ విజయీభవ! బ్రహ్మకుండి సహ్యజా గౌతమీ జలక్రీడావినోద, జయ విజయీభవ!

[అని యనుచుండగ ప్రోలయ వేమారెడ్డి ప్రవేశించి సింహాసనమునకు నమస్కరించి సభకు నమస్కరించి నిలువబడియుండును.)

ఎర్రా— (అక్షతలు దాల్చి ప్రోలయ వేమారెడ్డిని ప్రశంసించి)

సీ॥ విద్యాకళా పూర్ణ విప్రుల కగ్రహారము లిచ్చి ప్రోచితి మన్ననల కీర్తి
పాడిపంటలు సదా వర్ధిల్ల ప్రజకెల్ల రామరాజ్యమెుసర్చు నీయశము కీర్తి
సింహాసన మహోద్ధర్మ సౌందర్య రక్షణ ప్రాభవో దేవతా బాహుబలము
చేమా బ్రహ్మకీర్తి శాశ్వతపదాన నివహానిర్మాణ చిహ్నితో విభూతి
ఇష్టదేవతలై నీదు కష్టములను
కొలని విజయంబు గూర్చె నిర్మలచరిత్ర
ధాన్యవాటిక పావంద్రతారకముగ
నేలుకొనుమయ్య యాంధ్రభూపాలమౌళి!

(అని యక్షతలు వేమారెడ్డిశిరముపై చల్లును.)

ా. వే — (తల వంచి) బ్రాహ్మణాశీర్వచనము పరిగృహీతము.

(అని ఎఱ్ఱాప్రెగ్గడకు నమస్కరించును. ఎఱ్ఱాప్రెగ్గడ తన యాసనమునకు బోయి కూర్చుండును.)

మహామాత్యా! ఇప్పటికి మన నగరము మనకు నిలబడినదా?

రామా — మహారాజా! ఇప్పటి దేశపరిస్థితులలో నిదికూడ యొక ఘనకార్యము క్రిందనే మనము సంతసింపవలెను.

ా. వే — ఇంతలో నీ దేశపరిస్థితులు బాగుపడునట్లు నాకు తోఁచదు. తల్లీ! ఆంధ్రమాత!

సీ. విశ్వవిసంచికా విమలగానరసంబు నీవాణి నొకమారు వినఁగఁజేసెం;
నవఖండపాలనానందకందళనముల నీకొండ యొకమారు నిండఁజేసెం;
పూర్వదిగ్వల్లికి ప్రభ్వనికుంజంబు నీవేంగి నొకతీరు పూయఁజేసెం;
పశ్చిమాశామణి బాల్యనర్తనకేళి నీప్రోల నొకలీల నెగడఁజేసెం;
ఇనుకటి దినంబులెల్లను విస్మరించి
బ్రదుకుచున్నాము జీవచ్ఛవంబులట్లు;
తొంటి యౌన్నత్య మార్త్యకు దోఁచినపుడు
గుండె వ్రక్కలు గాకుండ నుండఁగలమె?

ా —

సీ. ఉత్తమోద్యమముల కుద్రేకపడుచును స్వాగతం బొసఁగు సత్యాగ్రహోక్తి
త్రికరణశుద్ధిగా సకలంకబుజామార్గ గామియై చేసిన నమ్మకపుటప్పుత్తి
తనవారి పెరవారి తారతమ్యముతోడ శిక్షింపజాలని విపులదృష్టి
అడుగుపెట్టినతోట మరిమరి త్రిప్పక నిల్చు యోధుల కిరవైన సాహసంబు
ఎన్ని సుగుణంబు లున్నను నేమి ఫలము?
పోదు మనయాంధ్రజాతికి భేదబుద్ధి;
రాదు స్వజనానురాగంబు; లేదు దీక్ష;
కాదు మునుపటికిని గూడ కార్యసిద్ధి.

ా. వే — సరే కానిండు. ఏది కెదురీడ నెపరితరము? సచివాగ్రణీ! — యుద్ధమున మన పక్షమున ప్రాణము లర్పించిన మహావీరుల కుటుంబములకు తగినవృత్తు లేర్పరుపఁబడినవా?

రామా — ఆ... యివిగో! (అని కొన్ని శాసనముల నిచ్చును.)

ా. వే — (భటుడు చూపఁగ చూచి తల యూచినపిమ్మట వానిపై నొక యుద్యోగి రాజముద్రలు వేయును.)

రామా. — నిర్వక్ర పరాక్రమ ధుర్యులగు రెడ్డి, కమ్మ, బలిజకులభూషణులారా! ప్రాచీన వైభవమునకు పట్టుగొమ్మయు, ఆంధ్ర విద్యా పీఠముల కలంకారమును అగు నీ నగర

లక్ష్మిని రక్షించుటలో తోడ్పడిన మీ భుజబలమును మెచ్చుకొనుచు మీకీ సంభావనా శాసనము లీయబడుచున్నవి. (అని కొన్ని శాసనముల భటుని కీయగ రాజు శిరఃకంపమును గైకొని యాత డుద్యోగి కిచ్చి ముద్రలు వేయించును.)

రామా — మహారాజా! ఒకానొకవ్యక్తి యువరాజును హత్యచేయుటకు యత్నించినది. రాజకుటుంబముపట్ల నేర మగుటచే నది నిండుకొలువున విచారణ కాదగియున్నది. —

(భటులు బద్ధరై పురుషవేషమునను్న విజయాంబను ప్రవేశ పెట్టుదురు.)

రామా — మహారాజా! ఈతనివృత్తాంతము కడువిచిత్రముగ నున్నదని యిదివరకే తమకు మనవిచేసికొనియున్నాను. ఓయీ! నీవు యువరాజులుంగారిపట్ల స్వామిద్రోహివై వారిని నిద్రలో నుండగ పొడిచి చంపుటకు యత్నించినట్లు నీమీద నేరము ఆరోపితమైనది. — దీనికి నీ వేమి చెప్పెదవు?

విజయా — ఏమియును చెప్పదలచుకొనలేదు. మీఇష్టము వచ్చిన శిక్షను విధించినచో ననుభవించుటకు సిద్ధముగ నున్నాను.

రామా — రాజకుటుంబములోవారి నెవరినైనను హత్య గావించుటకు యత్నించిన నేరస్థుని కన్నులను కనకనలాడు నినుపశలాకలతోఁ బొడిచి కరచరణాదులను ఖండించు చిత్రవధ విధింపవలెన నని శాసనము—

అ. పో — మహారాజా! నా దొక్క మనవి యున్నది. ఒకసారి కృష్ణాతీరమున నొంటిగ కొందరు ద్రోహులతో బోరాడుచు జీవితముపై నిరాశ చేసికొనియున్న సమయమున నడ్డుపడి న న్నితడు రక్షించెను అట్టి యీ యకారణబాంధవుడు నన్ను వధించుటకు యత్నించె ననగ నేను నమ్మజాలకున్నాను.

రామా — నీవు నిద్రించునపుడు నీప్రక్కను గూర్చుండి ఖడ్గము నొరనుండి తీయుచుండగ నీతనిని నేను పట్టుకొంటినా? లేదా?

అ. పో — కూర్చుండి ఖడ్గము తీయుచున్నచో నది యాత్మహత్యకై యుండును గాని యన్యవధకై యుండదే?

రామా — అతని క్షేమమును గూర్చి యాతనికి లేని పట్టుదల నీకేల?

అ. పో — ఒకవేళ నిరపరాధిని వధించినచో నది మన రాజ్యమున కరిష్టదాయకము గాదా?

పో. వే — నాయనా! ఇది విషమపరిస్థితివలె గనవచ్చుచున్నదే! అతని చారిత్రమును గూర్చి యాతడు చెప్పడు; మనకు తెలియదు? ఇం కేమి గతి?

అ. పో — ఈత డొక పేదరాశి పెద్దమ్మ యింటిలో బనచేసినాడు. ఆమె నడిగినచో ఈతని వృత్తాంత మేమైనఁ దెలియవచ్చును.

(ప్రతీహారి తొందరగ ప్రవేశించును.)

ప్రతీహా — మహామంత్రిగారు నిన్న కారాగారమున ప్రవేశపెట్టిన ముసలమ్మ యొకసారి రాజదర్శన మిప్పించవలసిన దని పదేపదే మమ్ములను బాధించు చున్నది.

రామా — (రాజుతో) ఆమెయే పేదరాశి పెద్దమ్మ. (భటునితో) ఆమెను త్వరగ ప్రవేశ పెట్టుము.

(ప్రవేశము : పేదరాశి పెద్దమ్మ.)

రామా — అవ్వా! యీ పడుచువాడు నీ యింట నీ నడుమ బస చేసినాడుగదా?

పే. పె. — అవును బాబూ!

రామా — ఈతని వృత్తాంతము నీకు తెలిసినంతవరకు బూర్ణముగ జెప్పుము. పెద్దదానవు దేవునిముఖము చూచి నిజము చెప్పవలయును.

పే. పె — నాభర్తయు నాఏకపుత్రుడును సార్వభౌమునికయి తమరక్తమును ధారపోసి అలూఫ్‌ఖానునితోడి యుద్ధమున వీరశయనము నొందినారు. నే నబద్ధమాడుదునా? (పోలయవేమనవంక తిరిగి) బాబూ! ఇందులూరి రుద్రరాజుగారిపేరు తమరు విని యున్నారా?

పో. వే — కొలని ప్రతాపరుద్రులా? రేచర్లవారికిని మాకునుగూడ వారాయుధవిద్యా గురువులు కారా? వారిపేరు వినియుండుట ఏమి? మాబాల్య మంతయు వారి యింటనే గడచినది. ఇటు ఓరుగంటి తూర్పుగవని మొదలుకొని అటు సింహాచలమువరకు గల యాంధ్రభూభాగమును చక్రవర్తికి బ్రతినిధిగ బరిపాలించిన మహానాయకులు, పాపము అలూఫ్‌ఖానునితో పోరాడుచు వీరస్వర్గమును చూరగొనినారు.

పే. పె. — ఈమె వారి కుమార్తె.

పో. వే — ఈమె యెవరు? ఈతడు పురుషుడు కాడా?

పే. పె — పరాక్రమ సాహసాదిగుణములలో పురుషులనుకూడ నతిక్రమింపనేవచ్చును. కాని బ్రహ్మనిర్ణయమునుబట్టి ఈమె స్త్రీయేకాని పురుషుడు కాడు. తల్లీ! విజయాంబ! ఇంకను దాపరిక మెందులకు?

(పైవేషమును తీసివేయగ విజయాంబ స్త్రీరూపమున నిల్చును.)

పో. వే — ఈమె సార్వభౌముని సన్నిహితబంధు వనినమాట. అదిగో! ఆ వర్చస్సు చెప్పకయే చెప్పుచున్నది. ఎంత ప్రమాదము తప్పినది!

రామా — ఒకసారి నే నడుగగా ఈమె నీ పెత్తండ్రికుమారు డని చెప్పితివే?

పే. పె — క్షమింపవలయును. ఇందులూరి రుద్రరాజుగారి మరణసమయమునకు మాచానీడు సమీపమున నుండుటచే వా రాతనికి నీమె నొప్పజెప్పినారు. అప్పటి నుండియు నభిమానపుత్రికగ ఈమె నాతడు పెంచుకొనివచ్చినాడు.

రామా — యుద్ధసమయమున రాజాజ్ఞకు వ్యతిరిక్తముగ నీవు శత్రుపక్షమునకు సంశ్రయ మొసంగితివా?

పే. పె — ఈమె శత్రుపక్షమో మిత్రపక్షమో మీరే నిర్ణయించవలయును. యువరాజు మీది వలపుచే మాచానితో విరోధపడి మారువేషమున నీమె మనసీమ చేరుకొన్నది. తరువాతియుదంతము లన్నియు మీకుఁ దెలియనే తెలియును.

రామా — అయినచో నీమె యువరాజును హత్యగావించుట కేందుల కుద్యమించినది?

పే. పె — మహామాత్యు లీమెను మొదటినుండియు ననుమానించి ఈమెయెడ చూపుచు వచ్చిన కాఠిన్యమునకు ఈమె ఎన్నియోపర్యాయము లాత్మహత్య సంకల్పించుకొనగా నేను ధైర్యము చెప్పుచువచ్చితిని.

పో. వే — అయ్యయ్యో! పాప మెంత శ్రమపడినది!

పే. పె — బాబూ! ఈమె బూత్తుగ ముక్కుపట్టని ముత్యము. "ఎట్లయినను యువరాజు గారి సన్నిధిని ప్రాణములు విడువగలిగినచో ధన్యురాల" నని ఈమె నాతో పదే పదే చెప్పుచుండెడిది.

పో. వే — ఈమె యభిమానమునకు అమాత్యుల యనుమానమునకు సరిపోయినది. ఇప్పు డీయుదంతము పూర్వాపరసందర్భములతో చక్కగ నతుకుచున్నది. ఇక చెప్ప నక్కర లేదు.

పే. పె — ఈసంగతి ప్రభువులకు విన్నవించుటకయి నేను తొందరపడితిని. ప్రభువులు నన్ను మన్నింపవలెను.

పో. వె — అవ్వా! నీవు మమ్ము దురితసముద్రమునుండి యుద్ధరించితివి. (రామాప్రెగ్గడతో) మనమకుటాగ్రమున ధరింపవలసిన మాణిక్యమును నేలను బెట్టి కాలను రాయుటకు సిద్ధపడితిమిగదా?

రామా — (అనపోతారెడ్డితో) కుమారా! నా యనుమానమే పరాభూత మయినది. నీ సహనమే విజయ మొందినది. (విజయాంబతో) తల్లీ! నీవు నన్ను క్షమింపవలయును.

అ. పో — రాజక్షేమమును గూర్చి మీరు వహించిన దీక్షయే మీ కఠినవర్తనమునకు కారణ మని యామె గ్రహింపకపోయినదా?

ో. వే — సార్వభౌముని సన్నిహితబంధువును కోడలుగ గైకొను భాగ్యము లభించు
నని కలలోనైన ననుకొనలేదు. తల్లీ! నీవు మా కులదేవతవు. కుమారా!

(అని అనపోతారెడ్డివైపును మంత్రివైపును జూచును.)

రామా — ఇరువురయెడను చేసిన ద్రోహమునకు ఇరువురను నేనే సంధానింతును.

(అని విజయాంబదక్షిణహస్తమును దెచ్చి అనపోతారెడ్డిచేతిలో నుంచును. అందరును పూవులు చల్లుదురు.)

త్రా — కుమారా! మీ యిరువురి కల్యాణమండపమే జాతికిం గూడ కల్యాణమండపమగుగాక!

ఉ. పంటలులేని యీభరతవర్షపు భాగ్యము మోసులెత్త, మీ
న్నంటగ జూచుకోరికల నాంధ్రయశోరమ పుల్కరింప, మా
వంటి స్వధర్మరక్తులకు పండువుగా, విజయాంబికామనో
మంటప మెక్కి పంటకులమండన! యాంధ్రధరిత్రి నేలుమా!

న. విజ — మహాకవుల యాశీర్వాదమును శిరసావహించుచున్నారము.

త్రా — కుమారా! వివాహమునకు ధరించిన దీక్షావస్త్రములే దేశసేవకుగూడ మీ దంపతులకు దీక్షావస్త్రము లగుగాక!

సీ. పెరదేశములయందు పరతంత్రబడి బాగ్గి తనజన్మభూమి స్వాతంత్ర్యలక్ష్మి;
పెరదేశములయందు పీనుంగుపెంటలు తనమాతృభూమిలో జనసమృద్ధి;
పెరదేశములయందు కరవుకోటకములై తనతల్లి యొడిలోనం గనకవృష్టి;
పెరదేశములయందు విషవాయుపూరంబు తనదేశమందు చందనసమీర;

మిట్టి జాతీయతను నిరసించి నైచి
"యాత్మవత్సర్వభూతాని" యనుచు బలుకు
భరతజాతీయసందేశభరము దాల్చు
నాంధ్రసామ్రాజ్యనిర్మాత వగును తండ్రి!

న. విజ — మహాకవీ! వేదమంత్రతుల్యమయిన మీపవిత్రోపదేశమును పదే పదే జపించుకొందుము.

గీ. భరతమాతకు ముద్దులపట్టి, మమ్ము
గన్నతల్లి; కవీంద్రుల కల్పవల్లి;
బ్రహ్మవిద్యాధిరాజులపాలవెల్లి;
యాంధ్రమాతకు మంగళ మగునుగాక!

(తెర పడును.)

సమాప్తము

ఆంధ్రులు - సంగీతము

శ్రీ వింజమూరి వరాహ నరసింహాచార్యులు

వేమభూపాలుని సంగీత చింతామణి

ఈ వేమభూపాలుడు పైన తెలిపిన కోమటి వేమారెడ్డియే. ఈయన కొండవీడు రాజ్యమును క్రీ. శ. ౧౪౦౦ మొదలు ౧౪౨౦ వరకు పాలించెను. ఈయన గీర్వాణాంధ్ర భాషాకోవిదుడు. ఈయనకే ఎఱ్ఱాప్రగడ శంభుదాసులు తమకృతులను కృతి నిచ్చిరి. ఈయన మంత్రి మామిడిసింగన్న కొలువును వర్ణించుచు శ్రీనాథుడు అప్పటి వేశ్యాంగనల నృత్యమును గొప్పగ వర్ణించినాడు. ఈయన యాస్థానవిద్వాంసుడు వామనభట్టబాణుడు 'సాహిత్యచింతామణి' గ్రంథము రచించెను. ఎఱ్ఱాప్రగడ గురువును పైనతెలిపిన విద్యారణ్యుల గురుడు నొక్కరే అనియు, నాయన శంకరస్వామి యతీంద్రు లనియు దెలియుచున్నది. వేమభూపాలకృత సంగీతచింతామణి సమగ్రప్రతి త్రివేంద్రం పుస్తకాలయమున జూతుము

టి. ఆఫ్రెక్ట్ గారు తమగ్రంథావళి సంపుటి యందు సంగీతచింతామణిని గూర్చి చెప్పెను కాని యది కమలలోచనకృతము. కమలలోచనుడు "సంగీతామృత"మను మరియొక సంగీతగ్రంథము రచించినట్లు ఈయన గ్రంథావళినుండి గ్రహింతుము. సరస్వతీమహాలు గ్రంథాలయమున "సంగీత చింతామణి" అసమగ్రప్రతి కలదు.

గోపేంద్ర తిప్పభూపాల కృతతాల దీపిక

గోపేంద్రతిప్ప సాళువవంశీయు డనియు, తిరుమలరాయపురమును విజయనగర రాష్ట్రాధిపతికి ప్రతినిధిగ నేలెననియు, నితడు తిరుమలరాయ తమ్ముడనియు దెలియుచున్నది. ఈయన రెండవ దేవరాయలక్రింద పాలకుడని ఎఱుగుదుము. దేవరాయలు క్రీ. శ. ౧౪౨౨-౧౪౪౬ వరకు పరిపాలకుడుగ నుంట దెలియుచున్నది. మనగ్రంథకర్త తండ్రిపేరు గోప. తాతతిప్ప. ఈయనకూడ కొంత రాజ్యమును పరిపాలించుటచే గోపేంద్రతిప్ప భూపాలుడుగ పేర్కొనబడెను. ఈయన "తాలదీపిక" అను గ్రంథమును రచించెను. ఇయ్యది తంజావూరు మద్రాసు గ్రంథాలయము లందు చూతుము. ఇందలి గద్య ఇట్లున్నది.

"ఇతి సాళువ వంశార్ణవ పూర్ణిమా చంద్రస్య భరతమత పారావారపారీణస్య శ్రీ గోపతిప్ప భూపాలస్య తాలదీపికాయాం మార్గతాలప్రస్తారాదిప్రత్యయ నిరూపణ ప్రకరణమ్"

ఈయన అలంకారసూత్రములకు వ్యాఖ్యానము చేయుచు నాట్యమును గూర్చియు నొక గ్రంథము రచించినట్లు తెలిపినాడు.

"ప్రబన్ధం తాలానాం భవనతిమిషేణాతనుత యః
సివా అప్తా కారా నటన కరణానామపి ధియా"

ఈ నాట్యగ్రంథము మనకు అందుబాటులో లేకున్నది.

చతురకల్లినాథుడు

ఈయన సంగీతరత్నాకరమునకు "కళానిధి" అను వ్యాఖ్యానము రచించినట్లును ఇప్పుడది ఆనందాశ్రమ గ్రంథావళియందు ముద్రితమై యున్నదనియు నెఱుగుదుము. ఈయన ఆంధ్ర సంగీతశాస్త్ర గ్రంథకర్తలలో గొప్ప భరతాచార్యుడై తోడరమల్లు బిరుదము వహించి యుండెను. ఈయన తండ్రి లక్ష్మీధరుడు. సంగీత మే కాక ఆయుర్వేదము, మీమాంసాశాస్త్రము మున్నగునవికూడ నెరిగియుండెను. ఇమ్మడి దేవ లేక మల్లికార్జునరాయల కాలమున, (అనగా క్రీ.శ. ౧౪౪౬-౧౪౬౫) ఉండెను. అప్పటి కర్నాటకరాజ్య విస్తీర్ణము గూర్చి ఇతడు చెప్పినది పైన తెలిపియుంటిని. కల్లినాథుడు తనవ్యాఖ్యాన

...న పెక్కు పూర్వపు భరతాచార్యులను పేర్కొని ...డు. కోహలుని "సంగీతమేరు" నుండియు "...మ ...త్య" మను గ్రంథము నుండియు నుదాహరణములు ...ప్పుచుండును.

తాళ్లపాకవారు

తాళ్లపాకవారు నందవరీక బ్రాహ్మణులు, ఋగ్వే...లు, ఆశ్వలాయన సూత్రులు, భారద్వాజసగోత్రులు. ... తిరుపతి క్షేత్రమున సంకీర్తనాచార్యులై, పదకవితా ...ఖ్యాతులై, భక్తాగ్రేసరులై, మార్గదర్శకులై యుండిరి. ...సంఖ్యాకములగు సంకీర్తనలు పాడి గేయకవితను ...తము చేసినారు. వీరి గ్రంథములు రాగిరేకులపై వ్రాయ...డి శ్రీ తిరుపతి క్షేత్రమున తాళ్లపాకవారి కొట్టడ...ను కోట భద్రపరుపబడియున్నవి. వీరి గ్రంథములన్నియు ...ద్రింపబడలేదు. శ్రీ తిరుపతి దేవస్థానమువారు తాళ్ల...కవారి కృతులన్నియు సంగ్రహించి సంపూర్ణచరి...తో ప్రకటింతు రని తెలియుచున్నది. అందులకు ...గీతలోకము కూడ సంతసిల్లగలదు.

అన్నమాచార్యుడు

ఈయన యీవంశమునకు మూలపురుషుడు. ప్రథ...మున నీయన స్మార్తబ్రాహ్మణుడై అనంతరమున శ్రీ ...మానుజమతము నవలంభించెను. ఈయన స్వగ్రామము ...పజిల్లాయందలి రాజంపేట తాలూలోని తాళ్లపాక. ...గ్రామము వీడి అన్నమాచార్యుడు శ్రీ తిరుపతి క్షేత్ర...మునకు వచ్చి యటకాపుర ముండెను. ఇచ్చట అన్నమ...య్యంగారి పేర ఊర్ధ్వపుండ్రములు దాల్చి పరమభక్తుడై ... వేంకటేశుని సేవించి యుండెను. ఈయన ద్రావిడ ...సంస్కృత భాషలనేర్చి తెనుగున కవియై శ్రీ వేంక...టేశ్వరులపై తనకుగల భక్తిని కీర్తనరూపమున పాడి ...ంచినాడు. ఇట్లు "అధ్యాత్మసంకీర్తనలు" "శృంగార ...కీర్తనలు" "శృంగారమంజరి" మున్నగు గేయములు ...ంథరూపమున పాడెను. కర్ణాటకరాజ్యము నేలిన ...ఢదేవరాయలకాలము ౧౪౨౩ మొదలు విరూ...పాక్షరాయలకాలము ౧౪౮౬ వరకు పెద్దకాలము ...గేయవాఙ్మయమును నిర్మించినాడు. ఈయన తన ...౧౬-వ ఏటనుండియు (క్రీ. శ. ౧౪౨౪ వత్సరము) గీర్తనలు పాడుచుండెనట. ఇట్లు సంకీర్తనాచార్యుడై 'ద్రవిడాగమసార్వభౌమ, పంచాగమచక్రవర్తి' అను బిరుదములు వడసెను. శ్రీ వేంకటేశ్వరశతకము చంప కోత్పలమాలికలతో రచియించినాడు. "సంకీర్తన లక్షణ"మను ద్విపద, చౌపద, రగడ, ఏలపాట, కీర్తనలకు లక్షణములు చెప్పుచు గ్రంథమొకటి వ్రాసెను. అద్దాని నితనికుమారుడు చిన్నన్న పద్యరూపమున వెలయించెను. ఈయన శృంగారమంజరియందలి నాయకుడు శ్రీ వేంకటేశ్వరస్వామి, నాయికి తానే.

పెద్ద తిరుమలయ్యంగారు

ఈయన కుమారుడు తిరుమలయ్యయు నీకాలమున నుండెను. ఈయన పెద్ద తిరుమలయ్యంగా రని పిలువబడెను. ఈయనయు తండ్రివలె పెక్కు కీర్తనలు భక్తిమానసమున పాడినాడు. ఈయనను గూర్చి చిన్నన్న ఇట్లు వ్రాసెను.

"వేదాంతవిద్యా ప్రవీణుడై యాంధ్ర
వేదాంత మొనరించె ద్విపదరూపమున
శ్రుతులు చిక్కులు దీర్చు శుకతాతవోలె
పతితరేఫ అకారపరణు లేర్పరిచి
సంగీతసాహిత్య సార్వజ్ఞకళల
మంగళ సామ్రాజ్య మహితుడైయుండె"

ఈయన క్రీ. శ. ౧౫౦౩-వ సంవత్సరము నుండియు గీర్తనాదులు రచించుచుండెను. అచ్యుతరాయల కాలము క్రీ. శ. ౧౫౩౦ న నుండెను.

తాళ్లపాక చిన్నన్న

ఈయన పెద్ద తిరుమలయ్యంగారి కుమారుడు. తండ్రితాతలవలె సంకీర్తనపరుడై - సంగీతకోవిదుడై - భక్తుడై పెక్కు కీర్తనలు పాడెను. రాగిరేకులందు లిఖతమైయున్న యీయనకీర్తనలు ముద్రితములై యాంధ్రలోకము నరికట్టి కర్ణాటకగానమునకు వన్నె తెచ్చునని నమ్ముదుము. ఇనమునకు చేయిద్విపదలు వర్ణనభూయిష్ఠముగ గణిశిరఃకంపన యోగ్యరసప్రభావముగ చెప్పగలిగె నట. ఈయన సమకాలికుడు తెనాలిరామలింగకవి "చిన్నన్న ద్విపద కెఱుగును" అని చెప్పినాడు. కస్తూరి పీకొనల్లార్చిన కరణి, కప్పురపుగ్రోవి విడలించినకరణి,

పరిమళించు కవితచే కీర్తనాదులు రచించి మార్గదర్శకుడాయెను. ఈయన "అష్టమహిషీకల్యాణము, పరమయోగివిలాసము" అను గ్రంథములు రచించెను. ఈయన పుట్టుక పేరు తిరువేంగళనాథుడు.

చినతిరుమలయ్యంగారు

ఈయన పెద్దతిరుమలాచార్యుల కుమారుడు. "అధ్యాత్మసంకీర్తనలు, అష్టభాషాదండకము, శృంగారసంకీర్తనలు" మున్నగునవి రచించెను. అష్టభాషాదండకమితడు క్రీ. శ. ౧౫౩౭ వత్సరములో గావించినట్లు తెలిపినాడు.

తాళ్లపాక తిరువేంగలసూరి

ఈయన తిరుమలయ్యంగారి పుత్రుడు. సంస్కృతాంధ్రములందు పండితుడు. అమరమునకు టీక వ్రాసెను. సురుబాలప్రబోధిక యితని కృతియని తాళ్ళప్రతులందు తెలియుచున్నది.

ఇట్లు తాళ్లపాకవారు మూడుతరములవరకు, అనగా శ్రీ కృష్ణదేవరాయల అనంతరమువరకు తెనుగు సాహిత్యమునకును కర్నాటక సంగీతమునకు మిగుల తోడ్పడిరి. వీరికీర్తనములు ఆకాలమునందలి లక్ష్యసంగీతము తెలుసుకొనుటకు వీలుకలుగజేయును.

లక్ష్మీనారాయణకృతసంగీతసూర్యోదయః

౧౪, ౧౫ శతాబ్దములందు పైన పేర్కొనిన భరతాచార్యులు వెలసి కర్నాటక సామ్రాజ్యమునందు కర్నాటక సంగీతమును మహోన్నతపదవికి దీసికొని వచ్చుచుండిరని తెలిసికొంటిమి. ౧౬వ శతాబ్దమునను ఆంధ్రుల ఉత్సాహాలతో పెరిగిన ఈ గానకన్యక అల్లారుముద్దుగ నుంట దెలియుచున్నది. కర్నాటక రాజ్యమును జేగీయమానముగ ప్రకాశింపజేసి భోజరాజువలె సమస్త విద్యలను పోషించి అష్టదిగ్గజములను పెద్దనార్యాదుల తనయాస్థానమున గౌరవించి కీర్తిగాంచిన శ్రీ కృష్ణదేవరాయల ప్రేరణచే వారియాస్థానపోషిత భరతాచార్యుడగు లక్ష్మీనారాయణ అను బ్రాహ్మణోత్తముడు "సంగీతసూర్యోదయ"మను గ్రంథమును వెలయించెను. చతుర కల్లినాథునివలె ఇతడు రాజవాగ్గేయకార, తోడరమల్ల బిరుదములుకూడ వహించియుండెను. ఈయన భారద్వాజసగోత్రీయుడు. తాత కేశవామాత్యుడు, తండ్రి విఠలాఖ్యుడు. గురుడు విష్ణుభట్టారకుడు. తనవంశమును గూర్చి యిట్లు చెప్పినాడు.

"యో భారద్వాజగోత్రే సమజని బహువిత్ కేశవామాత్యవర్యః
తద్దేవీ గౌరమాంబా తదమలజఠరే విఠలాఖ్యో వరేణ్యః
తద్భార్యా రుక్మిణీతి ప్రచురతరగుణా తత్ సుధాపూరగర్భే
లక్ష్మీనారాయణోయం జయతి భువి యతః స్యాదపత్యం సులక్ష్మ."

ఈయన సంగీతసూర్యోదయగ్రంథము మద్రాసు గ్రంథాలయమున కలదు. ఇయ్యది (౧) తాలాధ్యాయము (౨) నృత్యాధ్యాయము (౩) స్వరగతాధ్యాయము (౪) రాగజాత్యధ్యాయము (౫) ప్రబన్ధాధ్యాయము అను అయిదధ్యాయములుగ నున్నది. ఈయన క్రీ. శ. ౧౫౦౯-౧౫౭౦ ప్రాంతమున నుండెను. ప్రస్తావనలో నిట్లుకూడ చెప్పినాడు.

"భూమా శ్రీకృష్ణరాయక్షితి పతికృపయా వర్ధతే సర్వవన్ద్యః
సంగీతాగమలక్ష్య లక్ష్మనిపుణైః శ్రీవిష్ణుభట్టారకైః
జ్ఞాత్వా దత్తిలకోహలాది భరత గ్రన్థాన్ సటీకాన్వితాన్
భూమా కీర్తి శరీరరక్షణధియా గ్రంథః కృతోఽయం మయా
సంగీతగ్రహయోగ్యతాధికతరః సంగీత సూర్యోదయః"

ఇందలి గద్య ఇట్లున్నది.

"ఇతి శ్రీమత్ విప్రకులవర్య బండారు విఠలేశ్వర నన్దనసూక్ష్మ లక్షితాచార్య రాయబయకార తోడరమల్ల అభినవ భరతాచార్య శ్రీలక్ష్మీనారాయణ విరచితే సంగీతసూర్యోదయే నృత్తాధ్యాయో ద్వితీయః"

రాగదీపిక

భరతశాస్త్ర గ్రంథమున లక్ష్మీధరునిచే రాగదీపికను గూర్చి చెప్పబడెను. ఈ గ్రంథకర్తపేరు తెలియదు. తెనుగువాడగునని ఎంచవచ్చును.

...రంకహారి లక్ష్మీధరకృత భరతశాస్త్ర గ్రంథము

ఈయన ఆర్వీటిరాజగు తిరుమలరాయల యాస్థానము ...ందుండినట్లు తెల్లము. ఈయన సంటూరిలోని చరు ...రు వాస్తవ్యుడుగ నుండును. ఈయన గీతగోవింద ...వ్యమునకు "శ్రుతిరంజని" అను వ్యాఖ్యానము రచిం ...ను. శ్రుతిరంజని ప్రతులు తంజావూరు, మద్రాసు, ...కినాడ గ్రంథాలయములందు చూడుము. శ్రుతిరంజని ...వ్యాఖ్యయం దుదాహరింపబడిన సంగీత గ్రంథములు ...న తెలిపిన(౧)రాగదీపిక (౨)సంగీతచూడామణి (౩) ...త్నమాల (౪) భావప్రకాశ (౫) భరతశాస్త్ర గ్రం ...ము మున్నగునవి. ఈ గ్రంథములు భరతశాస్త్ర ...ంథమునను పేర్కొనబడెను. ఇత్యాది భండార్కరు గ ...ంథావళియందు కానవచ్చును.

గీత ప్రకాశ

ఈ గ్రంథము ఒరియాలిపిలో మద్రాసు గ్రంథాలయ ...మున గలదు. నారాయణదేవకృత "సంగీతనారాయణ" ...ంథమున గీతప్రకాశమునుండి పెక్కు ఉదాహరణము ...ల్లేఖింపబడెను. ఇందుండి మల్లార రాగమునగల ...ుక కీర్తన ఉదాహరింబడెను. సదరు కీర్తన కుది ...రణమున నిట్లున్నది.

"శృణుత కర్ణసుఖకరీ కృష్ణదాస విరచితాం ...జపతి నృపహృదయ"—

ఇందు పేర్కొనిన గజపతి గంగవంశపు గజ ...తిగ దెలియుదుము. మరియు కవినారాయణకృతము ...సంగీతసారణి" అను గ్రంథమున సుంపకరి రాగమున ...రామానందకవి రాయని చిత్రపద మొందు గీతప్రకాశ ...మునగల యొట్టిది చెప్పబడెను."జయతు రుద్రగజేశ్వముదితం ...రామానందకవి రాయకవిగీతం" అని యాకీర్తనయందు ...లదు. ఇట్లు పేర్కొనిన గజపతి శ్రీకృష్ణదేవరాయలచే ...డింపబడి యాయనకు దన కూతునిచ్చి వివాహముచేసిన ...హాయనరెయని తెలియుదుము.రామానందుడు గజపతి ...స్థానమందుండెను. ఈరాజు చైతన్యునకు శిష్యుడు. ...తడు ౧౫౪౧ వరకు రాజ్యమేలుటచే గీతప్రకాశ ఈ ...లముదిగ నెంచుము. ఒరియాభాష తెలియమి ఈ ...ంథమునుగూర్చి ఎక్కువగ వ్రాయ వీలు లేకున్నది—

రామామాత్యుని స్వరమేళకళానిధి

సంగీతశాస్త్రజ్ఞులకు రామామాత్యుని పేరు కరతలామలకము. పై గ్రంథము కొంతకాలము క్రిందటనే ముద్రింపబడెను. తెనుగు వాగ్గేయుల గ్రంథములు పెక్కులున్నను ఈయన గ్రంథము అందఱకును దెలియుటకు కారణము ముద్రణమనవచ్చును. ఈయన విజయనగరము నేలిన రామరాజు కాలమునుండెను. ఈయన శ్రీకృష్ణదేవరాయల అల్లుడు అళియరామరాజే. సదాశివ రాయలు పేరునకు రాజుగనుండెను. కాని వాస్తవమునది రామరాజే నిజముగ రాజ్యమును పాలించుచుండెను. అచ్యుతరాయలు సదాశివరాయల కాలమున కొండవీడు రాష్ట్రమును రామప్ప లేక రామామాత్యుడు పాలించుచుండెను. ఈయనయే మన గ్రంథకర్త. ఈయన తండ్రి తిమ్మామాత్యుడు తోడరమల్ల బిరుదము వహించిన చతుర ఖల్లినాథుని దౌహిత్రుడని తెలియుచున్నది. రామామాత్యుడు స్వరమేళకలానిధి క్రీ. శ. ౧౫౫౦-వ సంవత్సరమున రచించినట్లు తెలిపినాడు. ఈ గ్రంథమును గూర్చియు నప్పటి రాగములు స్వరములనుగూర్చియు దెలుపుట ఇట వీలులేదు కావున సంగీతచరిత్ర వ్రాయునప్పుడు వేరుగ చెప్పవలసియున్నది. ఈయన గ్రంథము సంగీతలోకమునకు మిక్కిలి నావశ్యకముగ నున్నది.

సోమనాథుని రాగవిబోధ

సోమనాథుని రాగవిబోధకూడ రామామాత్యుని గ్రంథమువలె అనతికాలముననే సంగీతలోకము నరికట్టెను. ఇయ్యదికూడ ముద్రింపబడియుండలేదు కాక క్రోడించి, ఇంగ్లీషు భాషలలోనికి తర్జుమా చేయబడెను. సోమనాథుని వాసస్థానము గోదావరిమండలములోని అంద్రదింగి గ్రామముగ జెప్పుదురు. తన గ్రంథము నీయన క్రీ. శ. ౧౬౦౯ వత్సరమున రచించినట్లు తెలిపినాడు. ఎస్. ఆర్. భండార్కరుగారు తన గ్రంథావళియందు "రాగవిబోధవివేక" మను గ్రంథమును తెలిపి యది రాగవిబోధవ్యాఖ్యాన మనియు సోమనాథుని విరచితమే యనియు దెలిపిరి.

సోమనాథుడు బ్రాహ్మణుడు. సకలకల బిరుదము గలవాడు. ఈయన తాత మంగనాథుడు, తండ్రి

ముద్దలమూరి. ఈయన సంగీత శాస్త్రవేత్తయై భరతాచార్యుడైయుండియు నలంకారము, మీమాంసశాస్త్రము మున్నగునవియు నెఱిగియుండెను. రాగవిబోధ (౧) శ్రుతిస్వరాదివివేక (౨) వీణాభేదవివేక (౩) మేళవివేక (౪) రాగవివేక అను నాలుగధ్యాయముల గ్రంథము. ఇయ్యది కర్ణాటక సంగీతమునకు మిగుల నుపకారిగ నున్నది. ఈయన మన దేశపు వీణలకు సారికల నేర్పరచి విశ్రుతకీర్తిని గడించినాడు. అంతకుముందు వీణలకు సారికలు లేవనుటకు అలసాని పెద్దనామాత్యకవి మను చరిత్రలో చెప్పు యీవాక్యము చూడవగును.

"వాలారుం గొనగోళ్ల నీవలపలన్
వాయించుచో నాటకన్
మేళంబైన విపంచి నిన్నుమొదలన్
నీవంటమింజేసి యా
యాలాపంబె యవేళబల్కెడు
బ్రభాతాయాతవాతాహతా
లోలత్తంత్రుల మేళవింపఁగఁదనే
లోలాక్షీ! దేశాక్షిన్"

ఉత్తర దేశపు వీణెల కిప్పటికిని నిశ్చలమగు మెట్లు లేవని గ్రహించిన సోమనాథ్యుని ప్రజ్ఞ వెల్లడికాగలదు. సంగీతమున నాయన పూర్వులవలె కొత్త యిరువదిమూడు గమకములను నేర్కొనెను. అందుచే నీయన వైణికుడై లక్ష్యమును బాగుగ నెఱిగియుండెననుదుము. ఈయన మతమును గూర్చి తెలుపుట బాహుళ్యమగును.

సంగీతసుధ క్రీ. శ. (౧౬౦౪)

తంజావూరునాయకరాజులలో మేటిరై వెలసిన అచ్యుతరాయలకాలమునను ఈయనకుమారుడు రఘునాథరాయలకాలమునను గోవిందదీక్షితులను తెనుగు అమాత్యవరుడు సకలవిద్యాపారంగతుడై రాజ్యము నడుపుచుండెను. విజయనగరమున కర్ణాటకరాజ్యము క్షీణించుటచే తెనుగువిద్వాంసులు, శాస్త్రజ్ఞులు, వేదాంతులు, నటకులు, వేశ్యలు మున్నగువారు ఆంధ్ర దేశమునుండి తంజావూరురాష్ట్రము చేరిరనియు, నాయకరాజులు వారినట పోషించిరనియు జరిత్రజ్ఞులు చెప్పుదురు. అట్లు వెడలిన యాంధ్రు లిప్పటికి నీ ప్రాంతములందు పెక్కురు కలరు.

గోవిందదీక్షితులు "సంగీతసుధ" గ్రంథకర్తగ దెలియుదుము. ఈగ్రంథము రఘునాథరాయలకృతముగ జెప్పబడినను అది యమాత్యవరుడు గోవిందదీక్షితులే రచించి రాజుగారిపేర వెలయింపజేసెనని యెంతుము. ఇందుకు ఈయన కుమారుడు వేంకటమఖి తెలిపిన ఈ వాక్యము చూడనగును.

"కల్లక్షణంతు సంగీతసుధానిధి గిరిస్రుతే,
చక్రయ్యచ్యుతభూపాల రఘునాథ నృపాంకితే
అస్మత్తాతకృతేగ్రంథే ప్రోక్తాన్ శ్లోకాన్
లిఖామ్యహమ్."

మరియు వేంకటమఖి తనపరమగురుడు తానప్పాచార్యుడని ఇట్లు

"తాయసామాన్యల క్ష్మేదం వేంకటాధ్వరి జోదితమ్.
పరమో గురు రస్మాకం తానప్పాచార్య శేఖరః.
సర్వేషామపి రాగాణా మేతల్లక్ష్మాను సారతః,
తాయాన్ ప్రకల్పయామాస లక్ష్య మస్య తదేవ సః"

చెప్పినప్పుడు ఈయన గోవిందదీక్షితులే యని కొందరెంచుచున్నారు. గోవిందదీక్షితులు వేంకటమఖితండ్రియై గురుడై సంగీతలోకమునకు కూడ మహోపకారియై యుండెనని తెలియుచున్నది.

ఇప్పుడు కర్ణాటక సంగీతమున చెలియు డెబ్బది రెండు మేళకర్తలు గోవిందదీక్షితులు కలిగించెనని "సంగీతసుధ" నుండి గ్రహింతుము. అట్లయ్యు వేంకటమఖి తననిర్మితముగ నిట్లు చెప్పుకొనుట తన ప్రఖ్యాతిని వెల్లడించుకొనుటకని తలతుము.

"మేలద్విసప్తతిః శ్రీమ ద్వేంకటాధ్వరి కల్పితా"

రఘునాథరాయలుకూడ సంగీతవేత్తయై కొన్నిరాగములు తాళములు స్వకీయముగ జెప్పినట్లు తెలియుదుము.

"జయన్తసేనాదిమరాగరామా నన్దాదితాలాన్ రచ
యన్నవీనాన్,
సంగీతవిద్యాం సముపాదిశత్త్వం విపంచికావాద విచ
క్షణానామ్.
కించత్త్వమంచద్భవదీయనామ మేలాంతరం సంప్రతి
కల్పయిత్వా
మేలాంతరే తత్ర సమస్తరాగాన్ ప్రకాశయోగ్యాన్
సులభాన్ కరోషి"

మరియు గోవిందదీక్షితుల పెద్దకుమారుడు యజ్ఞనారాయణదీక్షితులు తన సాహిత్య రత్నాకరమున రఘునాథరాయల తండ్రి అచ్యుతరాయల ప్రేమాలము స్తవిద్వాంసులసభలో వీణాగానము చేయుటను వర్ణించియుంట తెలియుదుము. ఇందుచే రఘునాథరాయల సంగీతప్రజ్ఞ వెల్లడికాగలదు.

వేంకట మఖికృత చతుర్దండి ప్రకాశిక

గోవింద దీక్షితుల రెండవ కుమారుడు వేంకటమఖి చతుర్దండీ ప్రకాశిక వెలయించి యాదర్శకు డాయెను. ఈయన గ్రంథము సమగ్రప్రతిగ సంగీతపరిషత్తువారు ముద్రింపించినారు. ఈయన పంద్రెండు స్వరములు ఎట్లు గ్రహించినదియు శ్రుతులు దీనియం దెట్లు ఎంచినదియు మున్నగునవి తెలుపుట కిట కూడదు. ఈయన విజయరాఘవనాయక కాలమున క్రీ. శ. ౧౬౬౦ ప్రాంతమున తన గ్రంథమును రచించెను. డెబ్బదిరెండు మేళకర్తలందు లక్షణగీతములుకూడ ఈయన వెలయించినాడు. ఈయన గ్రంథము తరువాత తంజావూరు మహారాష్ట్రరాజులలో తులజేంద్రుని "సంగీతసారామృత"మను గ్రంథము మాత్రము లక్షణ గ్రంథముగ వెలువడియున్నది.

గోవిందకృత సంగీతశాస్త్ర సంక్షేపము

సంగీతశాస్త్ర సంక్షేపము ప్రతి అడయారు గ్రంథాలయమున గలదు. ఇయ్యది గోవిందదీక్షితుల గ్రంథముకు పూర్వమునాటిదిగ గొందఱును, మిగుల నిటీవలి కాలమునాటిదిగ గొందఱును చెప్పుచున్నారు. లభ్యమగుప్రతి దోషములతో నుంటచే తంజావూరు సుబ్రహ్మణ్య శాస్త్రిగారు సవరణప్రతి రచించిరి. ఈ గ్రంథము స్కాందపురాణమునందలి భాగముగ ఈ గద్యలో తెలియుదుము. "ఇతి స్కాందపురాణే సంగ్రహచూడామణౌ (శౌ) షణ్ముఖవిరచితే ప్రథమోఽధ్యాయః." మానవల్లి రామకృష్ణకవిగారు ఈ గ్రంథకర్త గోవిందనునాతనియు, "రాగతాళ చింతామణి" అను గ్రంథమును రచించి రామామాత్యుని ౨౦ మేళములు సమవదించెననియు, మరియొక గ్రంథప్రతులు లభ్యముగు గ్రంథమున చేర్చబడెననియు దలతురు.

అప్పలాచార్యుని సంగీత సంగ్రహ చింతామణి

ఈ గ్రంథము అడయారునందు కలదు. ఇందు తాళ ప్రకరణము వర్తన ప్రకరణము మాత్రము కలవు. వర్తనాధ్యాయమున

"శ్రీ ముష్ణాప్పలయజ్వేన్ద్రో మానవాప్పలసూరిణా,
తన్యతే సంగ్రహః పద్యైః శ్రీ చిన్తామణిః స్వయమ్."

కొన్ని గ్రంథములు తెలుగుప్రతులు సంగీతమును గూర్చినవి "తాళలక్షణము" "మృదంగలక్షణము" "రాగసాగరము" "రాగవర్ణనిరూపణము" "రాగప్రదీపము" "తాళదశ ప్రాణలక్షణము" "స్వరరాగసుధారసం" "తాళకలావిలాసం" "భరతశాస్త్రం" మున్నగు పేర్లతో వ్రాయు గ్రంథాలయములందు మాఱును. ఎవరు రచించినదియు తాటగ తెలియుట దుస్తరముగ నున్నది. ఇవి తెనుగువారి విరచితములుగ నుండనోపు.

కావున సంగీతమునకు పూర్వమునుండియు తెనుగువారి యాదరణ-పోషణ మెక్కుడుగ నుండెననియు గర్నాటక సంగీతమను పేర దక్షిణాపథమందలి సంగీతము ఆంధ్రుల ఉగ్గుపాలతో కర్నాటక సామ్రాజ్యమందు పెరిగి యా సామ్రాజ్య నృపతులు తంజావూరు మధుర, తెలుగుచే నచ్చట యౌవనముదాల్చి సర్వాభరణభూషితయై సుందరముగ నుండెననియు కీర్తము. కర్నాటకసంగీత మిట్లు ఆంధ్రుల శక్తి స్వమును, కళారాధనము, కౌశల్యమును, స్వకీయతను, అనన్యప్రతిభను తెలుపుచున్న దనుటకు తక్కిన వానికన్న సంగీతమే యాంధ్రుల ఘనతను చాటగలుగు ననుటకు అరవలు, మలయాళీలు, కన్నడులు, కేరళులు మున్నగు వారు ఈకళ నుపాసించుటయు, నది స్వకీయముగ నెంచుటయు గ్రహించిన జాలును. వారందఱు కర్నాటక సంగీతమునకు మున్నలగుట యస్థానిప్రశస్తి- యుత్కృష్టతే - ప్రతిభయే యని తెలియనగును. ఇతరదేశములవారును పాశ్చాత్యులును ఈకళ కౌత్కర్ష్యమును గాంచుచున్నారు. మున్నలగుచున్నారు - నేర్చుట కుత్సాహులగుచున్నారు. నేర్చి ఉపాసించుచున్నారు. వీరి నృత్యము యితరదేశములందు ప్రదర్శింపబడుచున్నది. ఉదయశంకరు మున్నగువా రీకళను నేర్చి ప్రజ్ఞావంతులై ధన్యులగుచున్నారు.

స్వకీయమగు కర్ణాటకసంగీతమును ఇప్పటి ఆంధ్రసోదరులు వెక్కురు చేర్చి, ఉపాసించి,తరించకపోవుట శోచనీయము. సంగీతకళారాధన సేయువారిని ఆంధ్రసోదరులు ప్రోత్సాహము సేయుట కర్తవ్యమై యున్నది. అట్లు లేనిచో స్వకీయసంగీతము రాష్ట్రేతరులచేతిలో జిక్కి వారి యనుగ్రహమున మాత్రము మనయింటికి బంపబడి చూపునకు కరవుగ నుండును. అట్టి కో బుట్టినిల్లు మరవగలదు. ఇప్పటికే యాలస్య మగున ట్లున్నది. ఇందుకు దృష్టాంత మిప్పుడు మనము విను నాటకము లే-సినీమాలే. వీని యందు మనము విను సంగీతము ఏమాత్రము స్వకీయముగ లేకున్నది. పొరిగింటి పుల్లకూర రుచించు నను చొప్పున ఉత్తరదేశపు సంగీతపోకడల కలవాటుపడుట, అనుసరించుట భావ్యము కాదు. ఇట్టిచో మనవ్యక్తిత్వము పూర్తిగ బోనాడుటయే యగును. అనుకరణసంగీతము భావయుతము కాదు – రసపూరితము కాదు. అఱవలు తమనాటకాదులం దంతగా కర్ణాటకసంగీతమును విడనాడుటలేదు. కావున ప్రతివారును తమ కర్ణాటకసంగీతమును పోషించి - యాదరించి – ఆరాధించి - ఉపాసించి తరింతు రని నమ్ముదును. అట్లయిన మన యాంధ్రావని గౌరవము ఈ విద్యయందు తిరిగి పాదుకొనగలదు.

ఇంతవరకు పదునెనిమిదవ శతాబ్దమువరకుగల ఆంధ్రసంగీతశాస్త్రజ్ఞులయొక్కయు, ఇతరశాస్త్రాచార్యులయొక్కయు గ్రంథములు పేర్కొనబడెను. అంతటి నుండి నేటివరకుగల శాస్త్రజ్ఞులగ్రంథములు, వారిసంగీతకృషి వేరుగ వ్రాయవలసియుండు నని తెల్పుకొని విరమించెదను.

తొలిచూపువలపు

శ్రీ శ్రీపాద లక్ష్మీనారాయణమూర్తి

ఆ తొలిచూపులోన నమ్ర
    తాధికమాధురి లీను పోయగం
బో తను భోగలాలసత
    నూడ్చెడి యొక్క పవిత్ర సత్కళా
స్రోతమొ, తుచ్ఛభూస్థలిని
    రోసి యనంత విహంగ మార్గపున్
ద్యోతుల దేల్చు శక్తియొ, ఎ
    దో గురుతింపగ లేను నేటికిన్.

ఆమె తొలిచూపులో సమస్తావనీత
లస్థితానంతప్రకృతి విలాససుధను
తనివి తీరంగ గ్రోలు సాధనము గాగ
నాకు లభియించె సొగసు ప్రణాళి యొకటి.

నలుదెసల నావరించి యున్నట్టి నిబిడ
తమతమఃపటలంబును తలగజేయు
ననితరప్రాప్తమా జ్యోతి యామె కనుల
మొదటి చూపులో కనుపించె మోద మెసగ.

ఎన్ని ధనరాసు లిచ్చిన, నెన్ని పూజ
లాచరించిన దొరకనియట్టి సుఖము
నొక్క తృటిలో ప్రసాదించు నక్కజంపు
ప్రేమదేవతామూర్తి కన్పించె నందు.

ఆ క్షణమునందె ఇద్దరి యాత్మ లేక
మయ్యె; మేనులు లెక్క చేయంగనేల ?
నాటి ప్రణయలతానుబంధంపు మహిమ
మమ్ము కల్పును జన్మజన్మాలకైన.

యోగదర్శనము*

'చైతన్య'

యస్త్యక్త్వా రూపమాద్యం ప్రభవతి
జగతో ఽ నేకధా ఽ నుగ్రహాయ
ప్రక్షీణక్లేశరాశి ర్విషమవిష
ధరో ఽ నేకవక్త్రః సుభోగీ
సర్వజ్ఞానప్రసూతి ర్భుజగపరికరః
ప్రీతయే యస్య నిత్యం
దేవో ఽ హీశః స వో ఽ వ్యా త్సితవి
మలతను ర్యోగదో యోగయుక్తః.

— వ్యా. భా.

౧

యోగదర్శన (సూత్ర) ప్రణేత భగవాన్ పతంజలి; ప్రణేత అనుటకంటె అనుశాసకుఁడు అనుట మేలు. ఏలయన, యోగము శివప్రోక్త మనియు, హిరణ్యగర్భ ప్రోక్త మనియు రెండు తెఱఁగులుగ నున్నది. అందు, శివప్రోక్తయోగము మరల మంత్ర, హఠ, లయ, శివశక్తియోగములను నాలుగుభాగములుగ విభజింపబడినది. మంత్రయోగముయొక్క వివరణ నారాయణోపనిషదాది గ్రంథములలోను, హఠయోగముయొక్క రీతి ఘేరండ సంహితాది గ్రంథములలోను గానవగును. 'రసో వై సః' (తై. ఉ.) అను శ్రుతివాక్యమునకు పెడ అర్థము లాగి, ఈ హఠయోగము పొందిన విపరీతపరిణతియే 'రసేశ్వర దర్శనము.' నిద్రయందు మనస్సును లయ మొనర్చునట్లు, ఇష్టదేవతయందు మనస్సును లయ మొనర్చుటయే లయయోగము. షట్చక్రభేదన మొనర్చి కుండలినీశక్తిని సహస్రారమునకు గొనిపోవుటయే శివశక్తియోగ మనంబడుచున్నది. ఈ రెండుయోగములు మహానిర్వాణాది తంత్రగ్రంథముల వివరింపబడియున్నవి. ఈ తంత్రముల సంఖ్య అఱువదినాల్గు అని ప్రసిద్ధి. ఔర్వ, జమదగ్ని, భృగు, కశ్యప, ప్రచేతస, దధీచి, మార్కండేయాదులు ఈ యోగప్రచారకులుగ చెప్పబడుచున్నారు.

ఇక హిరణ్యగర్భప్రోక్త మగు యోగము 'రాజయోగము' అనంబడుచున్నది. దీనిని, దత్తాత్రేయులు ప్రచార మొనర్చినట్లు శాస్త్రముల గానబడుచున్నది. 'రాజ' శబ్దము శ్రేష్ఠార్థద్యోతక మగుటవలన ఈయోగ మన్నిటికంటె శ్రేష్ఠముగ నెన్నబడుచున్నది. ఇయ్యది, కాలవశమున వినష్టమైపోవ, పరమకరుణామయుఁడగు పతంజలి దీనిని ఉద్ధరించి అనుశాసించినాఁడు; అందువలననే పతంజలిని 'ప్రణేత' యనక 'అనుశాసకుఁడు' అనుట మే లంటిమి.

ఈసూత్రములకు వేదవ్యాసు డొకభాష్యమును రచించినాడు; కాని, రచయిత వ్యాసుడేయను విషయము నిర్వివాదము కాదు. ఏలయన, భాష్యాంతగద్యయందు వ్యాసునిపేరు కానవచ్చుట లేదు. అయినను పూర్వీకులందరు ఈ విషయము నంగీకరించియుండిరి. సర్వతంత్రస్వతంత్రుడగు వాచస్పతిమిశ్ర ఈ భాష్యమునకు 'తత్త్వవైశారది' అను టీక నొకదానిని రచించినాడు. అందు, 'వేదవ్యాసేన భాషితే సంక్షిప్తస్పష్టబహ్వర్థా భాష్యే' అని నుడివి, భాష్యము వైయాసిక మగుటను దృఢపరచినాడు.

'ఏతేన యోగః ప్రత్యుక్తః'—(వే. సూ. ౨౧౩) అని యోగమును ఖండించిన వ్యాసుడు మరల దానికే భాష్యమును వ్రాయుటా? — అసంభవము. అని నుడువుచో, దాని కియ్యది ప్రత్యుక్తి:—

---

* ఈవ్యాసము ప్రప్రథమమున ౧౯౩౬ నవంబరు భారతిలో సాంఖ్యదర్శనానంతరము ప్రకటింప నుద్దేశింపబడెను. కాని విధివశమున పొసగలేదు. నేటికిమఱల వెలువడుచున్నది. —వ్యా. క.

ప్రతిశాస్త్రమున ప్రతిపాద్య విషయములు ముఖ్యములనియు గౌణములనియు ద్వివిధములగనుండును. గౌణవిషయముల స్పృశించు దోషములు ముఖ్యవిషయముల నంటజాల వనుట సర్వవాదిసమ్మతము; ముఖ్యవిషయమునందే శాస్త్రతాత్పర్యము శోధింపబడియుండును. ఇక, యోగదర్శన ముఖ్యప్రతిపాద్యవిషయము, 'యోగము' అని, 'అథ యోగానుశాసనమ్' (యో. సూ. ౧. ౧) అను సూత్రమువలన మనకు తెలియవచ్చుచున్నది. వేదాంతసూత్రముల 'యోగః ప్రత్యుక్తః' అనుచోట ఖండింపబడినది 'యోగము' కాదు; సాంఖ్యుల ననుసరించి జగదుపాదానకారణము ప్రకృతియని యోగులు వచించు విషయము. ఈసంగతి యింకెంత పూర్వాపరములు విచారించి చూచిన స్పష్టమవగలదు. 'త్రిరున్నతం స్థాప్య శరీరమ్', 'తాంయోగ మితి మన్యన్తే' అను శ్రుతివాక్యములవలనను, 'ఆసీన స్సంభవాత్' (వే. సూ.) ఇత్యాది న్యాయములవలనను 'యోగము' అంగీకరింపబడినది గాని ఖండింపబడలేదని తెలియగలము. మఱియు:

'గుణానాం పరమంరూపం న దృష్టిపథమృచ్ఛతి
యత్తు దృష్టిపథం ప్రాప్తం తన్మాయేవ సుతుచ్ఛకమ్'

అను వార్షగణ్యకారికవలన సాంఖ్యోక్తపదార్థముల యోగుల కంతగా శ్రద్ధ లేదనియు, నిరాలంబమను యోగ మొనర్పజనదుగాన, ఆపదార్థములు గ్రహింపబడిన వనియు, అవి తుచ్ఛము లనియు తేలుచున్నది. అందువలన యోగదర్శన ముఖ్యప్రతిపాద్యవిషయమగు 'యోగమును', తత్సాధనను వ్యాసు డంగీకరించుటలో దోషము లేదు. అందువలన, పూర్వోక్త భాష్యము ఏకకర్తృక మనుట అసమంజసము కానేరదు.[1]

ధారేశ్వరుడగు భోజుడు ఈసూత్రములకొక వృత్తిని రచించినాడు. అందు, పతంజలి లోకులయెడ అనుగ్రహమును వహించి, వైద్య, వ్యాకరణ, యోగ గ్రంథములను రచించి, జనుల శారీరక, వాచిక, మానసికమలముల బాపినా డని ప్రశంసించినాడు. ఈ పతంజలి శేషుని అవతారమని పండితుల నమ్మకము. 'ఫణాధిపతికృతిన్యాసేషు వృత్తిం వ్యధాత్' అని రాజమార్తాండటీక పతంజలిని ఫణాధిపతిగ పేర్కొనుచున్నది.

ఇట పేర్కొనబడిన వ్యాకరణము ఫణిభాష్యమనబడు మహాభాష్యము — పాణిని సూత్రములకు కాత్యాయనుడు రచించిన వృత్తికి విశదీకరణము. వైద్యగ్రంథము చరకము. (గాథ) చారుని వలె శేషుడు భూలోకమున కరుగెంచి, జనులు రోగపీడితులై యుంట గాంచి, మునిపుత్రుడై జన్మించి దయగొని ఈ గ్రంథమును వ్రాసినాడని పూర్వీకుల మతము. మూడవది, ఈ వ్యాసవిషయమగు యోగదర్శనము లేక సూత్రములు.

అయితే, ఈ ముగ్గురును ఒకరే అను విషయమున ప్రాచీనులను వారి పదాంకానుకర్తలగు అస్మద్దేశీయ పండితులకును వాదు లేదు. వారు చూపునుపపత్తి శేషుడే విభిన్న సమయముల ముమ్మూర్తుల దాల్చి విభిన్న గ్రంథముల రచించియుండుట అసంభవముకాదు; లేక, మహాయోగియగు పతంజలి దీర్ఘకాలము మని, దేశకాలపరిస్థితుల ననుసరించి, ఆయా గ్రంథములను లిఖించియుండవచ్చును.

ఇక పాశ్చాత్యపండితులును వారి పదానుసరణ మొనర్చు భారతీయ విద్వాంసులును, పై విషయములను నమ్మక, ముగ్గురకు విభిన్న సమయములను[2] నిర్దేశించుచున్నారు. భోజుడు పతంజలిని ప్రశంసించిన శ్లోకము పెక్కు ప్రతులలో గానవచ్చుట లేదనియు, అసలా టీక భోజకృతమో కాదో యనియు సందియమును వెల్లడించుచున్నారు.

1. వ్యాసు డొక్కడే యనవేల, భారతదేశమునందలి దార్శనికు లందరును పతంజలి నుడివిన యోగసాధనను, తదవాంతరఫలములను విభూతులను, పరమఫలమగు కైవల్యమును అంగీకరించినారు.

2. చరకుడు క్రీ. శ. ౧-శతాబ్దమునను, వైయాకరణ పతంజలి క్రీ. పూ. ౨వ-శతాబ్దమునను, యోగపతంజలి క్రీ. పూ. ౪-వ శతాబ్దమునను ఉన్నట్లు పాశ్చాత్య పండితు లభిప్రాయపడుచున్నారు.

మేము ఈ ద్వివిధాభిప్రాయములను ప్రదర్శించి, నిగమనభారము పాఠకులకు వదలివైచి, ప్రకృత మను సరించుచున్నారము.

౨

పాతంజలదర్శనమున మొత్తము ౧౯౫ సూత్రములు ఉన్నవి; నాలుగు పాదములుగ విభజింపబడినవి. వాటి నామములు క్రమముగ: సమాధి, సాధన, విభూతి, కైవల్యపాదములు. కొందరి అభిప్రాయమును అనుసరించి మొదటి మూడుపాదములు మాత్రమే పతంజలి విరచితములు; నాల్గవది తరువాత చేర్పబడినది. దీనికి గల కారణము తృతీయపాదాంతసూత్రము 'ఇతి' అను సమాపకవచనమున ముగియుటే! కాని, ప్రాచీనులకు ఈసందియము తట్టలేదు.

[ప్రథమపాదమున యోగముయొక్క ఉద్దేశము, లక్షణము, వృత్తుల లక్షణము, యోగోపాయములు, యోగభేదములును వర్ణింపబడినవి.]

[రెండవపాదమున క్రియాయోగము, క్లేశములు, కర్మవిపాకము, దాని దుఃఖస్వరూపము, చతుర్వ్యూహములు చేర్కొనబడినవి.

[తృతీయపాదమున, అంతరంగ - అంగములు, పరిణామములు, సంయమభేదములు, విభూతి, వివేకజ్ఞానములు, ప్రస్తావింపబడినవి.

[నాల్గవపాదమున ముక్తియోగ్యమగు చిత్తము, పరలోకసిద్ధి, బాహ్యార్థసిద్ధి, ఆత్మసిద్ధి, ధర్మమేఘసమాధి, జీవన్ముక్తి, విదేహకైవల్యములు ప్రసంగింపబడినవి.

3

పతంజలి సాంఖ్యుల పంచవింశతితత్త్వముల నంగీకరించి, పైపెచ్చు వారు ఖండించిన ఈశ్వరునిగూడ గ్రహించినాడు. అందువలన పతంజలితత్త్వములు మొత్తము ఇరువదియారు అగుచున్నవి. (ఈ ఈశ్వరగ్రహణము, తనదర్శనమును వ్యాపకమునకు గొనివచ్చుటకే యని కొందరు తలచుచున్నారు.)

ఈ ఈశ్వరు డెవడు? 'అథ ప్రధానపురుష వ్యతిరిక్తః కోయం ఈశ్వరో నామ?' అను ప్రశ్నకు పతంజలి,

క్లేశకర్మవిపాకాశయై రపరామృష్టః పురుషవిశేష ఈశ్వరః. (యో. సూ. ౧-౨౪) తత్ర నిరతిశయం సర్వజ్ఞబీజం (యో. సూ. ౧-౨౫) స ఏష పూర్వేషామపి గురుః కాలేన అనవచ్ఛేదాత్ యో. సూ. (౧-౨౬) అను సూత్రముల ఈశ్వరతత్త్వమును పతంజలి వర్ణించినాడు.

ఏ పురుషవిశేషమున క్లేశ, కర్మ, విపాక, ఆశయముల సంపర్కము లేదో, అతడే ఈశ్వరుడు. అతడు జ్ఞానముయొక్క పరమోత్కర్ష. సర్వజ్ఞుడు. అతడు పూర్వాచార్యులకుగూడ గురువు, కారణము, అతడు కాలాతీతుడు.

సాధారణమానవు లందఱు పైన చెప్పబడిన క్లేశాదియుక్తులు. ఈక్లేశము ఐదు తెఱఁగులు—అవిద్య, అస్మిత, రాగ, ద్వేష, అభినివేశము లను పేరిట నియ్యది వ్యవహృతము.

అవిద్య యనగా మిథ్యాజ్ఞానము. అనాత్మవస్తువులగు శరీరాదులయందు ఆత్మభావన దీని కుదాహరణ. అస్మిత యన విభిన్నవస్తువుల అభేదప్రతీతి. రాగ మన అనురాగము. ద్వేష మన అనిష్టవస్తువులయెడ విరాగము. అభినివేశ మన మరణభయము.

కర్మ నాల్గువిధములు — కృష్ణ, శుక్లకృష్ణ, శుక్ల, అశుక్లాకృష్ణ యని. అత్యంతము పాపకర్మ కృష్ణకర్మ. బహిరంగములగు సాధనములతో నొనర్పబడు యజ్ఞయాగాదులు శుక్లకృష్ణకర్మలు. తపస్స్వాధ్యాయ ధ్యానాది కర్మలు శుక్లములు. యోగానుష్ఠానము అశుక్లాకృష్ణ.

3. సత్త్వపురుషయోః శుద్ధిసామ్యే కైవల్యమితి— యో. సూ. 3-౫౫.

4. **See Sir S. Radhakrishnan's Indian Philosophy Vol. II.**

విపాకము అనగా కర్మఫలము; ఇయ్యది జాతి, ఆయుః, భోగములని త్రివిధము.

ఈ విపాకానుగుణమగు సంస్కారమే ఆశయము; ఈ సంస్కారము లేనిచో భోగమే లేదు.

అందువలన, ఈ పంచవిధక్లేశముల సంపర్కము లేనివాడును, జ్ఞాననిధియును, కాలాతీతుడును, నిత్యముక్తుడును, అద్వితీయుడును అగు పరమపురుషుడే ఈశ్వరుడని అవగమ్యము. ఈయనతప్ప తక్కినవారందరును యోగాంగముల నభ్యసించి, కైవల్యమును పొందవలె ననుటయే పతంజలి అభిమతము. అందువలన యోగమునుగూర్చి ఒకింత ప్రసంగింతము.

౪

వైద్యశాస్త్రమున రోగము, రోగహేతువు, ఆరోగ్యము, భైషజ్యము అను నాల్గుప్రకరణము లున్నట్లే, యోగశాస్త్రమునగూడ నాల్గు ప్రకరణము లున్నవి. అవి: హేయము, హేయహేతువు, హానము, హానోపాయములు. సంసారము దుఃఖమయము; అందువలన నియ్యది హేయము.5 దీనికి కారణమేమి? ప్రకృతి పురుషులసంయోగము.6 ఈ సంయోగమును వియోగ మొనర్పవచ్చును. ఇదియే హానము7 దీని కనుపాయ మేమి? ప్రకృతిపురుషుల భేదజ్ఞానము8.

౫

'యోగ' శ్చిత్తవృత్తినిరోధః యో. సూ. ౧. ౧. అను సూత్రమున పతంజలి చిత్తవృత్తుల నిరోధమే యోగమని స్థిరీకరించియున్నాడు. ఈచిత్తము క్షిప్తము, మూఢము, విక్షిప్తము, ఏకాగ్రము, నిరుద్ధము అని పంచవిధములు. రజోగుణాధిక్యమున చంచలమైన క్షిప్తమనియు, తమోగుణాధిక్యమున మోహాచ్ఛన్నమైన మూఢ మనియు, సత్వగుణప్రాబల్యమున ఒకప్పుడు స్థిరమగుచు మరొకప్పుడు చంచలమైన విక్షిప్తమనియు, ధ్యేయవస్తువున ఏకతానతా ప్రవాహమైన ఏకాగ్రమనియు, వృత్తినిరోధమై వృత్తిజనిత సంస్కారము మాత్రమే మిగిలిన నిరుద్ధ మనియు అందురు. క్షిప్త, మూఢచిత్తముల యోగ మసంభవము. విక్షిప్త చిత్తమున, యోగ మారంభ మగుచున్నది. ఇట్టిచిత్తమును 'క్రియాయోగము'9 వలన ఏకాగ్రమొనర్చిన యోగాధికారి అగును.

ఇక చిత్తవృత్తులు ప్రమాణ, విపర్యయ, వికల్ప, నిద్రా, స్మృతు లని పంచవిధములు.

ప్రమాణ త్రైవిధ్యము ప్రత్యక్ష, అనుమాన, ఆగమ నామముల పేర్కొనబడుచున్నది. విపర్యయమన మిథ్యాజ్ఞానము: విషయము (Object) లేకపోయినను శబ్దజ్ఞానమువలన నుత్పన్నమగు, ఆకాశకుసుము, నరశృంగసంబంధము లగు వృత్తులు 'వికల్పము'. నిద్రయన సుషుప్తి. స్మృతి యన అనుభూతవిషయస్మరణ. చిత్తవృత్తు లన్నియు ఈ విభాగమునకే చేరిపోవుచున్నవి. ఈ చిత్తవృత్తుల నన్నిటిని నిరోధింపవలెను. కారణము, కేవలుడును, నిర్గుణుడును అగు పురుషుడు చిత్తముతో గలయుట వలన, ఈవృత్తు లన్నియును అతనియందు ఉపచరింపబడి, దుఃఖమును గలిగించుచున్నవి. వీటిని నిరోధించిన పురుషునకు చిచ్ఛాయ తొలగి, నిజస్వరూపమున వెలయును. 10

'అథ ఆసాం నిరోధే క ఉపాయ ఇతి'— వీటి నిరోధమునకగు ఉపాయ మేమి? అభ్యాస వైరాగ్యము లని పతంజలి నుడివినాడు. 11 అభ్యాస మన,

5. దుఃఖమేవ సర్వం వివేకినః. హేయం దుఃఖమనాగతమ్. యో. సూ. ౨-౧౫-౧౬.
6. దృగ్దృశ్యయోః సంయోగో హేయహేతుః. యో. సూ. ౨-౧౭.
7. తదభావాత్ సంయోగాభావో హానం. యో. సూ. ౨. ౨౫.
8. వివేకఖ్యాతిః అవిప్లవా హానోపాయః. యో. సూ. ౨-౨౬.
9 తపః స్వాధ్యాయేశ్వర ప్రణిధానాని క్రియాయోగః —సా. పా. ౧.
10. తదా ద్రష్టుస్స్వరూపే అవస్థానం, వృత్తిసారూప్యం ఇతరత్ర. యో. సూ. ౧.౩,౪.
11. అభ్యాస వైరాగ్యాభ్యామ్ తన్నిరోధః. యో. సూ. ౧-౧౨.

చిత్తవృత్తుల నేకాగ్రమొనర్ప నొనర్చు యత్నము. శ్రద్ధా బ్రహ్మచర్యపూర్వకముగ నిరంతరము, దీర్ఘకాలము అనుష్ఠించిన, అభ్యాసము దృఢమగును. దృష్టాదృష్ట విషయ వితృష్ణ వైరాగ్యము. అభ్యాసమువలన వివేక మబ్బును. వైరాగ్యమున విషయవాసన నిర్వాపిత మగును. అభ్యాస వైరాగ్యము లబ్బిన శ్రద్ధా, స్మృతి, ఉత్సాహము, ఏకాగ్రతలు కలిగి వైరాగ్యమువలన సంప్రజ్ఞాత సమాధియును; వైరాగ్యము సంపూర్ణమైన అసంప్రజ్ఞాత సమాధియును లభింపగలవు. మఱియు, తీవ్రప్రయత్నము గలవారికి 'సమాధి' కరతలామలకము. 12

సమాధికి ఈ అభ్యాస వైరాగ్యములుగాక మఱే మైన ఉపాయ మున్నదా? ఉన్నది. ఈశ్వరప్రణిధానము, ఏకతత్త్వాభ్యాసము, చిత్తప్రసాదము, శ్వాస నిరోధము, చిత్తస్థైర్యము, జ్యోతిర్ధ్యానము, మహాత్ముల ధ్యానము, స్వప్న జ్ఞానావలంబనము, లేక యథాభిమత ధ్యానములలో నేదేనియొకదానినైన అవలంబింపవచ్చును.

సాధనాకాలమున యోగికి కొన్ని అలౌకిక శక్తు లబ్బును. వీటిని, విభూతులని గాని, సిద్ధులని గాని అందురు. పాతంజలదర్శన తృతీయపాదమున వీటి వివరణ యున్నది. ఇయ్యవి సమాధికి విఘ్నములు; పెడదారిని కొనిపోవును. అందువలన సాధకుడు వీటిని గర్హించి, నిర్జించి చరమస్థితియగు కైవల్యము నందవలెనని పతంజలి అభిమతము13.

౬

ఈ యోగమునకు ఎనిమిది అంగములు ఉన్నవి. అవి: యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధులు. వీటి నభ్యసించిన చిత్తము శుద్ధమై, క్షయమైపోవును. అందువలన వీటి నిట వివరించుట అనవసరము కాదు.

అహింసా, సత్య, అస్తేయ, బ్రహ్మచర్య, అపరిగ్రహములు యమ మనబడుచున్నవి.

సర్వత్ర, సర్వకాలముల, జాతిదేశకాలముల నపేక్షింపక అవ్యభిచారముగ నొనర్పబడు మహావ్రతము అహింస. మత్స్యాహారులకు మత్స్యములయెడ నున్న హింస జాతీయము; వారి కన్యత్ర ఉన్న అహింస జాత్యవచ్ఛిన్నము. 'తీర్థముల మత్స్యముల హింసింపవలదు' ఇది దేశావచ్ఛిన్నమగు అహింస. పర్వదినముల మత్స్యహింస నొనర్పకుండుట కాలావచ్ఛిన్నము; దేవ బ్రాహ్మణార్థము మత్స్యముల హింసించునది, అన్యత్ర వలదు — ఇది నియమావచ్ఛిన్నము. ఇట్లు, జాతి దేశ కాల సమయానవచ్ఛిన్నమును సార్వభౌమమునునగు మహావ్రతమే అహింస. దీనియందు ప్రతిష్ఠితుడైన సాధకుని సమీపమున హింస జరుగజాలదు. ఋష్యాశ్రమముల సింహములు, లేళ్లు ఒక్కట విహరించుట విందుము. 14

మనోవాక్కాయకర్మల యథార్థచింతన, కథన, ఆచరణములే సత్యము. దీని నవలంబించిన అహింసావ్రతము పరిపూర్ణమగు; వచించిన ట్లగును. గ్రహాతార కౌసిర పేతముగ మహర్షుల వాక్యములు ఫలించినట్లు పురాణములు వచించుచున్నవి.

అచౌర్యముగ పరద్రవ్యాపహరణము నొనర్పకుండుటయే అస్తేయము. దీని నవలంబించిన సర్వరత్నములు వాటియంతట అవియే వచ్చును. 15

అష్టవిధమైథునత్యాగపూర్వకముగ ఒనర్పబడు ఇంద్రియదమనము బ్రహ్మచర్యము. దీన వీర్యలాభమగును. 'మేధా'నాడి ఉత్పన్నమై సత్యగ్రహణశక్తి బలవత్తర మొనర్చును.

విషయార్జనా రక్షణముల గల దోషముల బరిశీలించి, వాటిని బరిగ్రహింపకుండుటయే, అపరిగ్రహము.

---

12. తీవ్రసంవేగానా మాసన్నః — యో. సూ. ౧-౨౧.
13 తే సమాధావుపసర్గా వ్యుత్థానే సిద్ధయః — యో. సూ. 3-3౭.
14. జాతిదేశకాలసమయానవచ్ఛిన్నాః సార్వభౌమా మహావ్రతం — యో. సూ. ౨.3౧.
15. అహింసాప్రతిష్ఠాయాం తత్సన్నిధౌ వైరత్యాగః — యో. సూ. ౨.3౫.

వలన భూత భవిష్య ద్వర్తమాన జన్మలను, అనగా, స్మృతిసంస్కారములను గ్రహించుశక్తి లభించును. సంస్కారముల గ్రహించిన వాటి నిరూపణలవను లీకయగును. శ్రీమద్భాగవతమున శ్రీకృష్ణుడు మంది ందుని జాతిస్మరత్వమును పొంది, ముక్తి పద తదే దియుండుట, లక్షింపనగును.

శౌచ, సంతోష, తపః, స్వాధ్యాయ, ఈశ్వర ణిధానములు నియమములు.

శౌచము బాహ్యము, అభ్యంతరము అని ద్విధము. మృజ్జలముల, పవిత్రవస్తువుల వను శౌచము బాహ్యము; చిత్తమలశోధన మాభ్యంతర ము. దీనివలన సర్వశరీరముల విరక్తి జనించును; నగా, అశుచిపదార్థముల శుచిత్వము రాదని మన న సుస్థిరమై శరీరాదులను అనాత్మపదార్థముల సక్తి దూరమగును. ఫలతః, సౌమనస్య, సత్వశుద్ధి, కాగ్రతా, ఇంద్రియజయములు లభించి, ఆత్మదర్శన నకు సాహాయ్యకరము లగును.

యదృచ్ఛాలాభముగ దొరికినవాటితో తృప్తి దియుండుటయే సంతోషము. దీనివలన లేనిసుఖ లుగూడును. సహస్రాధికవత్సరభోగియగు యయాతి దకు సుఖము లబ్ధియునుగూడ, 'తృష్ణాక్షయస్య ాం నార్హంతి షోడశీమ్' అని నుడివినాడు. మను ్యది ఆనందముల నన్నిటిని ఒక్కటి అభివర్ణించి, నిని 'అకామహతుడగు శ్రోత్రియుని ఆనందము'తో ాన మొనర్చినది తైత్తిరీయశ్రుతి.

శీతోష్ణ, సుఖదుఃఖాది రూపకమగు ద్వంద్వ ానమే తపస్సు. దీనివలన అజ్ఞానావరణ తొలగి, సిద్ధాదులును దూరశ్రవణదర్శనములును లభింపగలవు.

మోక్షశాస్త్రాధ్యయనము, స్వశాఖావేదాధ్యయ ము, ఈశ్వరస్తుతి, ప్రణవజపము, మంత్రజపములు ్వాధ్యాయ మనబడుచున్నవి. గీతాది సద్గ్రంథములను మోక్షశాస్త్రములుగ పరిగ్రహింప నగును. స్వశాఖా ధ్యయనమును గురించిన విశేషప్రశంస తైత్తిరీయా రణ్యకమున, శతపథబ్రాహ్మణమున, గానవగును.16

ఈశ్వరస్తుతి పురాణముల, చాటువుల సుఖరి తము. నధాతునిష్పన్నమగు ప్రణవశబ్దము మతిపరము. దీనియందు, అకార, ఉకార, మకారములను మూడు మాత్రల సంయోజన ఉన్నది. వీటిని శేషము మాండూ క్యోపనిషత్తున గానవగును. మంత్రములు వైదికతాం త్రిక భేదముల ద్వివిధములు. మరల, వైదికమంత్రములు ప్రగీతాప్రగీత భేదముల నిరూపింపబడుచున్నవి. ప్రగీత ము లన గాన మొనర్పబడు సామములు; వీట మరల బృహద్రథంతరాది బహువిధభేదము లున్నవి. అప్రగీత ములన గానరహితములని పర్యవసానము; వీట ఛందో, అఛందభేద మున్నది. ఛందోయుతములు ఋక్కులు; తద్రహితము యజుస్సు. తాంత్రికమంత్రముల స్త్రీ పుంనపుంసక భేద మున్నది. స్వాహాశబ్దప్రయుక్తములు స్త్రీజాతీయములు; నమశ్శబ్దయుతములు నపుంసకములు; మిగిలినవి పుమంతర్గతములు. వీటి మొత్తము సప్తకోటియని ప్రసిద్ధి. చతుష్షష్టి (౬౪) తంత్రముల వీటి సంస్కార విధి ఉపదేశింపబడియున్నది. గురుముఖమున ఉపదేశము నంది జపించుట సంప్రదాయము. ఈ జపము మరల, వాచిక, మానసిక, ఉపాంశు భేదముల నొప్పారు చున్నది. వాచిక మన స్పష్టముగ, పరశ్రుతి మగునట్లు ఉచ్చరించుట. ఉపాంశువన ఓష్ఠస్పందన మొనర్చుచు, ధ్వని స్వకర్ణకుహరమునమాత్రమే ప్రవేశించునట్లు, ఉచ్చరించుట. మానసికమన ఓష్ఠాదిస్పందనరహితముగ ఒనర్చునది. ఈ జపమును గురించియే గీతలలో భగ వానుడు 'యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి' అని నుడివి నాడు.

ఈ స్వాధ్యాయాభ్యాసమున విజ్ఞతవశతాదర్శ నము లభించును.

16. యాంతివా అపః, ఏతి ఆదిత్యః, ఏతిచంద్రమాః, యాంతి నక్షత్రాణి, యథాహవా ఏతో తా నేయుర్నకుర్యుః, ఏవం హైవ తదహర్బ్రాహ్మణో భవతి యదహః స్వాధ్యాయం నాధీయతే, ్మాత్ స్వాధ్యాయో అధ్యేతవ్యః. — ఇత్యాది.

పరమగురుడగు పరమేశ్వరునకు సమస్తకర్మల నర్పించుటయే ఈశ్వరప్రణిధానము. ఆధునిక భావములో నిష్కామకర్మ.

నిశ్చలముగను సుఖముగను కూర్చుండుతీరు ఆసనము. పద్మ, భద్ర, వీరాది భేదము లెండు ఎనుబది నాల్గు ఉన్నవి. దీనివలన ద్వంద్వజయము లభించి, ధ్యాన పథము సుగమ మగును.

ప్రాణవాయు సంయమము ప్రాణాయామము. ఇందు రేచక పూరక కుంభకాది విధము లున్నవి. దీని వివరణ గురుముఖమునసే వినుట మంచిది. దీన, నాడీశుద్ధి, మనోనిగ్రహములు లభించును.

ఇంద్రియములను వాటివాటివిషయములనుండి మరలించుటయే ప్రత్యాహారము.

హృత్పద్మాదులగు ఆంతరికవిషయములగాని, చంద్రనక్షత్రాది బాహ్యవిషయములగాని చిత్తమును బంధించుటయే ధారణ.

నిర్దిష్టవస్తుముఖముగ అవిచ్ఛిన్న తైలధారవలె ప్రవహించు చిత్తప్రవాహమే ధ్యానము.

చిత్తము తదాకారాకారితమై, ధ్యేయవస్తు రూపమును దాల్చి, స్వప్రత్యయరహితమగు స్థితినే 'సమాధి' అందురు.

ఇది సబీజము, నిర్బీజము అని రెండు తెఱగులు' సబీజసమాధి సవితర్క, నిర్వితర్క, సవిచార, నిర్వి చారములని నాల్గువిధములు. ఇట ధ్యేయవిషయకమగు సాత్త్విక చిత్తవృత్తి యుండును. దీనిని బొందుటకు బూర్వము, మధుమతి, మధుప్రతీకా, విశోకా, సంస్కారశేషములను యోగభూమికల నధిరోహింపవలసి యున్నది. తర్వాతను నిర్బీజసమాధి.

ఈ యోగాంగములలో మొదటి నాలిగింటిని బహిరంగ- అంగము లనియు, మిగిలిన నాలుగింటిని అంతరంగ- అంగము లనియు వ్యవహరింతురు. ఒకసంగతి: ఈ ఎనిమిదింటిలో నేదొకదాని నవలంబించినను మిగిలినవి, వాటియంతట అవియే వచ్చి సాధకుని ఆశ్రయించునని మాయభిమతము. ఈశ్వరప్రణిధానము నొక్కదాని నవలంబించిన చరమమగు యోగసిద్ధి లభింపగలదని, యోగసూత్ర - భాష్యప్రణేతయగు వ్యాసుని అభిప్రాయము; పతంజలిగూడ 'ఈశ్వరప్రణిధానాద్వా' అని అంగీకరించినాడు. అపరిగ్రహవ్రతావలంబనమువలనే జన్మరాహిత్యమని తురీయానందుడు.

మహత్తములగు యోగాంగములనుగుఱించి, వ్యాసవిస్తృతిభయమున దిఙ్మాత్రముగ సూచించితిమి. అన్యత్ర ఇతోధికముగ ప్రసంగించు ఇచ్ఛతో, ప్రస్తుత ముపక్రమించుచున్నారము.

౨

ఈ యోగమునకు వ్యాధి, స్త్యాన, సంశయ, ప్రమాద, ఆలస్య, అవిరతి, భ్రాంతిదర్శన, అలబ్ధభూమికత్వ, అనవస్థితత్వములను విఘ్నము లున్నవి. వాత పిత్త శ్లేష్మధాతువుల వైషమ్యము వ్యాధి' చిత్తముయొక్క జడత స్త్యానము. అనిశ్చిత జ్ఞానము సంశయము. సాధనయత్నాభావము ప్రమాదము. కఫాది జనిత శరీరగురుత్వమునను, తమోజనితమగు మానసిక గురుత్వమునను అగు అప్రవృత్తి ఆలస్యము. భ్రాంతి దర్శన మన విపర్యయజ్ఞానము. సమాధియోగ్యమగు చిత్తభూమికను ప్రాపింపకుండుట అలబ్ధభూమికత్వము. దీనిని బొందియు పోగొట్టుకొనుట అనవస్థితత్వము.

ఇవిగాక, దుఃఖ, దౌర్మనస్య, అంగమేజయత్వ, శ్వాస ప్రశ్వాసలుగూడ చిత్తవిక్షేపకరములు.

పైన ప్రదర్శింపబడిన వ్యాధి స్త్యానాదులవలన నగు ఫలితము, దుఃఖము. ఇచ్ఛ ఫలింపకుండుటవలన గలుగు క్షోభ దౌర్మనస్యము. అంగమేజయత్వమన శరీరాంగకంపము. ఇచ్ఛాన్యతిక్రమముగ ప్రాణ వాయువు లోపలికి ప్రవేశించుట, వెలికి వచ్చుట శ్వాసప్రశ్వాసలు.

ఈవిఘ్నములు దొలగుటకు ఉపాయము — యథాభిమత ధ్యానము. లేక, ప్రణవజప, తదర్థభావనల గూడ నాశ్రయింపవచ్చును.

౩

పై ఉపాయముల నవలంబించి నిర్బీజ సమాధి నందిన పురుషుడు, ప్రకృతినుండి విడివడి, స్వస్వరూప

...న స్థితు డగును — ఇట్టి పురుషుడు శుద్ధముక్తస్వభా...డై వెలయును; ఇదియే కైవల్యము.[17]

దీని ఫలితముగ అవిద్య నివృత్తమగును; పంచ...శములు తొలగిపోవును. క్లేశనివృత్తిదైన కర్మఫలము...క్కమగును. ప్రయోజనసిద్ధి యగుటవలన మరి...కృతి కంటబడదు. అప్పుడు పురుషుడు కేవలుడై, ...ర్మలజ్యోతిస్ స్వరూపమున వెలయును.

౬

పతంజలి మతము ననుసరించి కారణములు ...మ్మిది విధములుగ చేర్కొనబడుచున్నవి. అవి: ...త్పత్తికారణము, స్థితికారణము, అభివ్యక్తికారణము, వికారకారణము, ప్రత్యయకారణము, ప్రాప్తికారణము, ధృతికారణము లనునవి.

జ్ఞానోత్పత్తికారణము మనస్సు. మనస్సుయొక్క స్థితికారణము పురుషార్థము. శరీరస్థితికారణము ఆహారము. వెలుగు రూపముయొక్క అభివ్యక్తికారణము. విషయాంతరము మనస్సుయొక్క వికారకారణము, ఋషులకు అప్సరోదర్శనాదులు. పాకవస్తువులకు వికారకారణము అగ్ని. ధూమజ్ఞానము అగ్నికి, ప్రత్యయకారణము. యోగాంగానుష్ఠానము వివేకముపట్ల, ప్రాప్తికారణము. కమసాలి స్వర్ణమునకు అన్యత్వకారణము, అతఁ డద్దానిని ఆభరణాదికముగ మార్చునుగనుక. శరీరము ఇంద్రియములకు ధృతికారణము. మనుష్యుడు ఫలమూలాదుల భక్షించును; అవి వానికి ధృతికారణము. ఈ శరీరమే మరల వ్యాఘ్రభక్షితమైన దానికి ధృతికారణ మగుచున్నది. అందువలన సమస్తవస్తువుల సమస్తశక్తి యున్నది; సమస్తవస్తువులు సమస్తాత్మకములు.

కాని, ఒక్కొక్క దానియందు ఒక్కొక్క శక్తి విశేషముగ ప్రస్ఫురించుచున్నది; అందువలన వీటియం దితరశక్తులు లేవని తలపకూడదు. అన్నియును కారణాత్మకములు, అనగా, మూలశక్తియం దిమిడియున్నవి. దీని పరిణామమే ఈ విచిత్రజగత్తు; పరిణామ మన అవస్థాంతరప్రాప్తి. ఇయ్యది, ధర్మ, లక్షణ, అవస్థాపరిణామములను త్రివిధ నామముల చేర్కొనబడుచున్నది.



17. సత్త్వపురుషయోః శుద్ధిసామ్యే కైవల్యమితి — యో. సూ. 3—3౫.

ఒక కథ

'అజ్ఞాత్'

౮-౧-౩౯
బొంబాయి.

"ఇప్పటికి సరిగా వారంరోజు లయింది మిమ్మల్నందరిని వదిలిపెట్టి. ధర్మవరం దాటగానే నాకు వెనక్కి తిరిగి ఇంటికొచ్చెయ్యాలనిపించింది. కాని దాసు చాలా ప్రోత్సాహించాడు మళ్లా. అంచేత అంత బెంగలేకుండా ఇక్కడికొచ్చాను.

నిన్ను చూచిచూచి రావడానికి కాళ్లాడలేదు. కాని లక్ష్మి, భగవంతునిదయ యుంటే, ఏమో మనం అనుకున్నట్టూ ఈయారునెల లయినతరువాత సర్కారు ఓపరికరాలిస్తే! ఇస్తారుట ఎల్లాగైనా ఆఖరికి నాలుగైనా. ఏమో మనకల లన్నీ నిజమవుతాయేమో? హాయిగా హార్బని పండించుకోవచ్చు. పిల్ల లదృష్టం. ఇప్పుడేగనూ ఈరాత్రనక పగలనక ఈకష్టం. యుద్ధమా మాట్లా? తరవాత రోజులన్నీ మనఇష్టం. గువ్వల్లా గూట్లో పడి ఆకాస్తగింజలూ పండించుకోవచ్చు.

పిల్లలు కళ్లల్లో కట్టినట్టున్నారు. నేను బయలుదేరేటప్పుడు కారు కదిలేవరకూ నీముఖం చూడడానికి ధైర్యం లేకపోయింది. నివ్వెంత దుఃఖపడుతున్నావో నాకు తెలుసును. ఏం చేస్తాం. బెంగపెట్టుకోకు. కోత లవంగానే తిరిగీ వచ్చేస్తా. దేవు డిచ్చిన ఆయుస్సు తిన్నగా వుంటే మన కేం భయంలేదు.

చేను జాగ్రత్తగా చూచుకొంటూండు. రాముణ్ణి నూతిదగ్గిర ఆడుకోనివ్వవద్దు. అమ్మనీ పిల్లల్ని ఎంతో భద్రంగా చూచుకొంటావో. ఓడ ఎక్కగానే వ్రాస్తా మళ్లీ. అమ్మకి దణ్ణాలు."

ఉత్తరం చదివించి విన్నది. అత్తగారితో పిల్లలిద్దరూ వాకిట్లో ఆడుకుంటున్నారు. నమ్మంలోకి వచ్చింది లక్ష్మి కష్టంగా రింటినుంచి. కళ్లల్లో నీళ్లు గిర్రున తిరిగాయి. రాముడివేపు చూచింది. రాముడు కనబడలేదు. నీళ్లడ్డం. రాముడు చిన్నిముఖం ఎత్తి పలుకరించాడు:

"అమ్మా, నాన్నెప్పు డొస్తాడే? నాక్కొక్క బండి తెస్తాడా?"

లక్ష్మికి యేడు పొగలేదు. రాముడు తల్లికాళ్లు చుట్టేసుకున్నాడు.

*   *   *   *

కోడి కూసింది—మలుకోడి.

లక్ష్మి యథాప్రకారం లేచింది. రాత్రంతా ఏమేమో కలలు: ఒకదానికీ తెన్నూ లేని ఊహలు. ఒకళ్లనొకళ్లు చంపుకోడం, రక్తప్రవాహాలు, గుణ్ణాలు, పెద్దపెద్ద ఓడలు, రైలుబండ్లు. నారాయణా తానూ చేలో కలిసి కలుపు తీస్తూ ఎందుకో పకపక నవ్వేవారట. ఇంకా చాలా. అర్థం లేదు.

మంచుతో బరువుగా చిన్నిగాలి వీస్తోంది. రాత్రి ఒకజల్లు కురిసి ఆగినట్టుంది వాన. వాకిలి కొంచెం చెమ్మగా వుంది. వెన్నెల. లక్ష్మి ముఖం కడుక్కుని చల్లచేసుకుంది. గొడ్ల సావిట్లోకి వెళ్లి పని చేసుకుంటూంది. తెల్లవారొస్తోంది తూర్పున. ఇప్పటికి పది మాసపాళ్లు కచ్చితంగా తెల్లవారింది నారాయణ పటాలంలోకి వెళ్లిన తరువాత. ఇన్నిరోజులకీ ఈనాడు ప్రొద్దున్నమాత్రం హృదయం కొంచెం భారం తగ్గినట్టుంది లక్ష్మికి. ఆరుమాసాలేగదూ. ఆరమావాస్యలు, ఆరుపున్నాలు. అంతే. యేర్రావు ఈనేటప్పటికి తిరిగి రావాలి మరి. అదృష్టం వుంటే పుల్లావూ కోడె దూడ్నికూడా వెయ్యాలి. లక్ష్మిభావాలు పరిగెడుతున్నాయి. పాలు తీసి లేగల్ని విప్పింది.

తూర్పున దేవుడికి దణ్ణం పెట్టి, పిల్లలకి అన్నం పెట్టి తలలు దువ్వి చొక్కాలు తొడిగి బడిలోకి పంపేంది.

అత్తగారు లక్ష్మికి చద్దన్నం పెట్టుకున్నారు. సోమవారం, ఓడలోనుంచీ వ్రాసేవుత్తరం వస్తుందని చెప్పుకున్నారు, ఇద్దరూను.

ఆనాడు లక్ష్మి చేలోకి వెళ్లింది. ప్రతిరోజూ అంటే ఆనాడు కొంచెం సంతోషంగానే వుంది. కాని ఈపదిహేను దినాలనుంచీ వున్న వెలితి మాత్రం పోలేదు.

ఊడ్పిన చేనంతా నాటుకుంది. ఈ చేను పెరిగి పండేటప్పటికి నారాయణ తిరిగి వస్తాడు. వేసవి అంతా ఇంట్లోనే వుంటాడు. ఆతరువాతకూడాను. ఈ తలంపు తోనే ఒక విధమైన ధైర్యంకూడా వచ్చింది లక్ష్మికి.

ఆకులు పోసినవెంటనే వెళ్లాడు నారాయణ.

లక్ష్మి తల్లి లేనిదవడంవల్లనున్నూ మేనరిక మవడం వల్లనున్నూ పెండ్లి అయినతరువాతా, అవకముందూ కూడా ఆ ఇంట్లోనే పెరిగింది, నారాయణ దగ్గరగా ఉన్నాళ్లు వరసాగ్గా కళ్లకి కనబడకుండా వుండడం పెండ్లి అయిన తరువాత ఇదే మొదటిసారి నారాయణ, ఈ యెనిమిదిసంవత్సరాలకీ. భర్తవైపున బంధువులు అసలే లేరు లక్ష్మికి. అంచేత తానే నడుం కట్టుకుని ఆకు తీయించి ఊడ్పించింది. లక్ష్మితండ్రి దూరాన్నున్నాడు. పండుగలకు వచ్చి పోయేవాడు.

నారాయణ లేనంతట తానే అయితే వెళ్లకనే పోనేమో. కాని అతని బాల్యస్నేహితుడు దాసు ప్రోత్సాహం జాస్తి అయింది. దాసు బలగం గలవాడు. బ్రహ్మచారి. వీళ్లకంటే కొంత బాగా బ్రతుకుతూన్న వాళ్లు కూడాను. గడచిన పదిసంవత్సరాలలో పంతకు బస్తీ వెళ్లడంతప్ప మరేవీ బయట పని లేని నారాయణకి పటాలం కొలువంటే కొత్త సరదాగానే వుంది. యుద్ధం లేనిరోజుల్లో ఒకవుడు పటాలంలో చేరి వచ్చేవాడుకూడాను. అదికాక పటాలం పనివాళ్లందరికి తిరిగి వచ్చాక పొలాలిస్తారనే ఆశ ఒకటి.

మరునాడు తలంటిపోసుకొని లక్ష్మి శనివారం చేసుకుంది. సోమవారానికి ఒక్కరోజే మధ్య వుంది.

ఆ రెన్నాళ్లూ రెండు గడియలలా గడిచినాయి.

సోమవారం: ౧౪-౨-౩౯

“మేము ఓడలో వున్నాం. మన తెలుగుభాష రాని వాళ్లు కూడా చాలా మంది మా ఓడలో వున్నారు. నాకే విశేషమైన లోటూ కనబడడం లేదు. చాలా సరదాగా ఉంది. ఒహ ఆటలూ, ఒహ పాటలూ గావు. అన్నీ తిరిగి వచ్చాక చెబుతానులే.

“పిల్లల మీద మాత్రం చాలా బెంగగా ఉంది. మరీ రాముడు కళ్లల్లో తిరుగుతున్నాడు. వాడు జాగ్రత్త సుమా.”

ఉత్తరం వచ్చింది. ఏమిటో ఆ సరదా లక్ష్మికి అర్థంకాలేదు. ఇక తరుచు ఉత్తరాలు వస్తూ వున్నాయి.

౨౩-౭-౩౯ బస్రా.

“మా పటాలం ఇక్కడే దిగి పొమ్మన్నారు. మాతోపాటు ఇంకా రెండు రెజిమెంట్లు దిగాయి. దాసు బాగానే ఉన్నాడు. ఏమీ పని లేదు. రోజూ కవాతు చేయిస్తారు మాచేత. అది అయినతరవాత కోరినతిండి, పేకాట. ఒక్కొక్కప్పుడు ఊళ్లోకి వెళ్లి నాలుగు వీధులు తిరగడం. బలేగా ఉంది.”

మనస్సులో బాధగా ఉన్నా లక్ష్మి ఆ ఉత్తరాలు చూసుకొని ధైర్యం తెచ్చుకుంది. ఆయన సుఖంగా ఉన్నదీ లేనిదీ తెలుస్తోంది. అంతే చాలు.

పొరుగింటి పిల్లల్ని చూసి లక్ష్మిపిల్లలు గోల పెడుతూంటే వాళ్లకు కూడా కుడుములు చేసి యిద్దామని చేసింది. ఆఖర్న తనూ ఒకటి తీసుకొంది. నారాయణకు చాలా యిష్టం కుడుము లంటే. తలవని తీరిగా తలంచుకుంది. కుడుము నోట్లో పెట్ట బుద్ధి పుట్టలేదు.

ఇంకా నారాయణదగ్గరనుంచి ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి.

లక్ష్మి విన్నదీ ఉత్తరం. హృదయంలో గాయం పడ్డది. ఇంటికొచ్చింది:

౧౦-౮-'౩౯
బస్రా

"యుద్ధం ఆరంభం అయింది. మా రెజిమెంటు ఈ రాత్రి పన్నెండు గంటలకు బయలుదేరాలి."

"అబ్బ! ఎన్నెన్నో కొత్తకొత్త మరతుపాకీలు తెచ్చారు. నిన్నంతా మాకు చూపించారు. మొహాలకి గంతలు ఎన్నోరకాలు. ఈవింతలన్నీ తిరిగి వచ్చాక చెబుతాను."

"నిన్నంతా నువ్వే కనపడ్డావు కళ్లకి".

"అమ్మా పిల్లలూ జాగ్రత్త! రాముడు జాగ్రత్త సుమా"

లక్ష్మి పనంతా చేసుకుని తీరికగా ఉన్నప్పుడు కర్ణంగారి వాకిట్లోకి పోవడం కద్దు. కరణంగారి భార్య రంగమ్మగారు, చాలా మంచిది. నలుగురూ కలిసి కొస్త ముచ్చట్లాడుకొని నీళ్లవేళకి ఇళ్లకు జేరుకుంటారు. ఈ సంవత్సరం రంగమ్మగారి పెద్ద బ్బాయి రామ్మూర్తి చెన్నపట్నంలో ఓర్యేల్ పాసై ఇప్పుడింటోనే ఉన్నాడు. ఇంగ్లీషున్యూస్ పేపరు తెప్పిస్తూంటాడు. చదివి ఎప్పటికప్పుడు రంగమ్మ గారితోను తండ్రిగారితోను చెబుతూంటాడు వాట్లల్లో సంగతులు. వాట్లల్లో భయంకరమైన మరతుపాకీలు, శిథిలమైపోయిన పట్నాలు, శత్రువులు ధ్వంసం చేసిన కట్టడాలు, మరణిస్తూ ఉన్న సిపాయీలు—వీట్ల అన్నిటి బొమ్మలూ చూపించి అర్థం చెబుతూంటాడు.

నారాయణవుత్తరాలన్నీ అయనే చదివి చెప్పేవాడు లక్ష్మికి. లక్ష్మికి అక్షరజ్ఞానం లేదు.

నారాయణవుత్తరం తిరిగి వచ్చేవరకూ అదే కాలక్షేపం లక్ష్మికి. రంగమ్మగారి ద్వారా యుద్ధ సమాచారాలు తెలుసుకోడం, ఆబొమ్మలాశ్చర్యంగా చూస్తూండడం; ఇదీ వరస.

౨౦-౮-'౩౯
బస్రా

"ఇన్నాళ్లూ ఈతొనుకు ఎల్లా తోసేశో, ఇప్పుడు అసహ్యావేస్తోంది. ఈఅన్నం మనగొడ్లుకూడా తినవు. ఈ బ్రతుకు బ్రతికేకంటే చస్తే మేలు. తాగ డానికి నీళ్లుకూడా దొరకడం లేదు. దోమలు పీపు మీద ఒకగేదెబరువు. ఏదో పాపం చేస్తే తప్ప యుద్ధంలోకి రారు."

తప్పంతా తనదే ననుకుని దృఢం చేసుకొంది మనస్సులో. తానే వెళ్లనిచ్చింది. ఒంటరిగా. అంత దూర దేశం. ఏమనకూడదూ? చిన్నా పెద్దచే చెప్పించ కూడదూ? నారాయణ పెద్దమనిషి. పెద్దలమాట కెదురు చెప్పడే! అయినా తనపూర్వజన్మప్రాలబ్ధం అంతేనేమో! ఇంకా ఎన్నో తలంపులు వచ్చాయి ఆరాత్రంతా. నిద్రపట్టలేదు. నారాయణ సుఖంగా తిరిగి వస్తే ఒక మేకపోతును మొక్కుకుంది మహాలక్ష్మి అమ్మవారికి.

౩౦-౮-'౩౯,
బస్రా.

"గడచిన రెండుదినములూ ఘోరమైన యుద్ధం చేశాము. ఇటువంటి ఘోరం యమలోకంలోకూడా ఉండదు. నీవు ఊహించుకోలేవు. నాహృదయాన్ని చంపుకున్నాను. యుద్ధానికి ఎందుకొచ్చానా అని పరితపిస్తున్నాను. నేను వెంటనే తిరిగి మీఅందరినీ చూచే వరకూ ప్రాణాలు కుదురుగా ఉండవు."

"అమ్మ ఏడుస్తోందా?"

౧౦-౯-'౩౯,
బస్రా.

"నాకు మతి పోతోంది. పదిమైళ్లు ముందుకి పోగాం. నిన్నంతా మురికినీళ్లలో, కందకంలో శవాల మధ్య ఉన్నాము. నాకు ప్రాణస్నేహితు లందరూ చస్తూంటే వాళ్ల కేకలు వినికూడా వాళ్ల మీదనుండి ముందుకు నడిచిపోయాం. హృదయం రాయిచేసుకొన్నాను. తోటివాళ్లందరూ గాలిలో పురుగుల్లా కనిపించవలసివచ్చింది. కన్ను మూసి తెరిచేటప్పటికి కవ్వున కేకలుపెట్టి చుట్టూ కూలిపోతున్నారు. ప్రాణంతో సమానంగా చూసుకొన్న స్నేహితుల్ని ప్రాణం పోకముందే వదలి ముందుకు పోవలసివస్తోంది. ఏఘడియ కేమో?"

తెం-౯-౨౫,
బస్తా.

"నేనింకా బతికే ఉండడం నాకే ఆశ్చర్యంగా
ంది. నాకు మతిపోయింది. నాకీపాపం ఇష్టంలేదు.
క్కడ చస్తే వీరస్వర్గం అంటారు. నాకు నమ్మకం
దు. నన్ను డిశ్చార్జిచేస్తే బాగుండును. మీ అందరి
ిక్కి వచ్చి పడిపోతాను."

ఈ ఉత్తరాలు విని లక్ష్మి చాలా దిగులుపడింది.
యన బయలుదేరేటప్పుడు కాళ్లమీద పడి ఘోరున
్చినట్లయితే వెళ్లకపోనేవారో? ఎందుకు అంత ఏహ్యా
ఫుకొన్నాను అని చాలా విచారించింది. నల్లని
బ్బు కమ్ముకొన్నట్టు మనస్సుని విషాదం కమ్ముకుంది.
ను పచ్చపూన వేసింది. రోజులు గడుస్తూన్నాయి.
కనెల వుత్తారాలు లేవు.

లక్ష్మితండ్రి కన్నయ్య పదిమైళ్ళదూరంలో
న్న మంగళూరుబస్తీలో వున్నాడు. ఏకో కలి
ట్టినట్టు ఒకఆరుసంవత్సరాలు వరసాగ్గా పంట సరిగా
ండక కొత్తభూమీ పెట్టుబడి పెట్టిన షాహుకారికి
కయించేశాడు. భుక్తి జరిగేమార్గం లేదు. పాలి
ోపుగా ఎవ్వరికైనా పనిచెయ్యడానికి ఫుప్పులమిన్న
ళ్లో కట్టె లమ్మిన ట్టనిపించిం దాతనికి. అందువల్ల
ారు మారి బుచ్చిరాజుగారి దివాణంలో పంకా
ాగడానికీ మారలు తేవడానికీ వాల్గురూపాయిల
తానికి నౌకరీ కుదిరాడు. ఆవిధంగా ౨౦ సంవత్స
ాలు చేశాడు. బుచ్చిరాజుగారు కాలంచేశారు.
యన అల్లుడు దివాణాని కధికారై చాలామంది
ౌకర్లపన్ను తీసేశాడు. కోచిమాన్‌లిని నుజ్జవాళ్ళని
ి Motor కార్లు కొన్నాడు రెండు. పంకావాళ్ళని
ి Electric పంకాలు నవనాగరీకంగా పెట్టించాడు.
ల్లాగే అన్నీ. ఆసందర్భంలో కన్నయ్యనౌకరీ కాస్తా
ోయింది. కాని చాలాకాలం ఇల్లు కనిపెట్టుకున్నా
ీ బాగా ముసలివాడనీ బుచ్చిరాజుగారిభార్య
ాళ్ళదొడ్లో ఫుప్పులచెట్లూ అవీ వుండగా కాస్త
ుల్లవుంటే దానిలో ఉచితంగా పాకా వేసుకుని
ుతికేమని హుకుం ఇప్పించింది. కన్నయ్య ఆవుల్ని
ాని పాలవర్తకంవల్ల జీవిస్తూన్నాడు. బ్రతుకు
సుఖంగానే వుంది. మంగళూరు చాలా పెద్దబస్తీ,
పాలకి ఖర్చు జాస్తి. తిండికీ బట్టకీ వెలితిలేకుండా
జరుగుతూంది.

ఓనాడు కన్నయ్యకి జబ్బుచేసింది. విషజ్వరం.
బాగా పెద్దవాడైనందున తిప్పుకో లేకపోయాడు.
మనుమల్ని కూతుర్ని ఒక్కమాటు చూచి వున్నవాల్లు
దూడల్ని కంచరిసామానూ వప్పజెప్పి బాధ్యత వది
లించుకోవాలని దివాణంగుమాస్తాగారిచేత వుత్తరం
ఒకటి వ్రాయించి పంపేచాడు లక్ష్మికి, వెంటనే బయ
లుదేరి రమ్మని.

ఎప్పటిలా కర్ణంగారింటికి తీసికెళ్లింది లక్ష్మి
వుత్తరం రామ్మూర్తిగారు చదివి చెప్పారు.

చేలో ఒకనెలవరకూ అట్టే పని వుండదు.
అందువల్ల పక్కింటివారిని బ్రతిమాలి విషయం చెప్పి
చెల్లమ్మఅనుమతి పుచ్చుకుని చిన్నపిల్లల్ని ఇద్దర్ని
తీసుకుని బయలుదేరింది మంగళూరు లక్ష్మి. ఆనాడు
కర్ణంగారి చెట్టి ఎంకడు మంగళూరు తాలూకాఆఫీ
సుకు వెడుతూంటే వాడివెంట వచ్చింది. భద్రంగా
పడవ దాటించి, కన్నయ్యపాకలో ఒప్పజెప్పి వెళ్లాడు
చెట్టి.

తండ్రి కూతురు చూచుకుని ఏడ్చినారు. నారా
యణ పటాలంలోకి వెళ్లడం కన్నయ్యకి అంత ఇష్టం
లేదు. తనకూతురుబ్రతుకేమవుతుందో అని దిగులుగా
వున్నాడు. పిల్లల్ని దగ్గిరికి పిల్చి ముద్దులాడాడు.

రెండవనాడు,కన్నయ్యకు మందిస్తున్న సాతాని
తాత, నమ్మకం లేదని చెప్పాడు లక్ష్మితో. లక్ష్మికి
జీవితంలో తండ్రితో ఎక్కువ కలిసి బ్రతికకపోయినా
ఆదేదో కొండంత ధైర్యంగా వుండేది తండ్రి వున్నా
డంటే. అదీకాక తనతండ్రి అని ఎవ్వరిని పిలిస్తే కడుపు
నిండుతుంది?—ఇంతగా. అతిచిన్నతనంలో తల్లిని
మరిపించి పెంచాడు కన్నయ్య కూతుర్ని, తరువాత
దూరంగా మేనమామగారింటో ఇచ్చేశాడుగాని.
బుచ్చిరాజుగారి భార్య కాశీకి వెళ్లారు. ఊళ్లో లేరు.
ఆమె వున్నా ఏఇంగ్లీషు డాక్టరునైనా పిలుపించు
నేమో, గొప్పమందు లిప్పించునేమో. ఇప్పుడు ప్రపం

చంలో తన్ని కాపాడి రక్షించ గలిగినవాళ్లు ఎవ్వరూ లేరు కన్నయ్యకి. కూతుర్ని చూచి నిశ్శబ్దంగా కన్నీళ్లు కార్చాడు.

పటాలాల్లోకి వెళ్లినవాళ్ల సంగతి కొంతవరకు పెద్దవాడుగనక కన్నయ్యకి అనుభవం. వాళ్ల భార్యా పిల్లలు పడుతూన్న కష్టాలకు గుండె నీరయిపోయేది కన్నయ్యకి పిల్లల్ని తల్లి నీ చూస్తోంటే. కాని లక్ష్మికి తెలుసు. నారాయణ తొందరలో వస్తాడని. తండ్రిది పట్టి వెఱ్ఱి ప్రేమ. జ్వరతీవ్రత అని అనుకుంది.

మూడవనాడు, అమావాస్య తగిలింది. కన్నయ్య క్రొత్తసంగతులు మాట్లాడుతున్నాడు. క్రొత్తమనుషులని పలకరించాడు. సంతోషంగా నవ్వాడు. సంధి!

లక్ష్మికి దిక్కు లేదు. నారాయణ దూరాన్నున్నాడు. దివాణంలో వున్నవారికి ఈ పల్లెటూరిపిల్ల వింత, హాస్యం. ఎవ్వరూ పలుకరించరు హృదయపూర్వకంగా. ఈపిల్లని ఎరుగరు వాళ్లెవ్వరూ. కన్నయ్య వీళ్లకొలువులోకి రావడానికి రెండేండ్లముందే పుట్టింది — తండ్రి నడివయసులో. ఈవూరెరుగరు. ఈపేరెరుగరు. ఈప్రజ నెరుగరు.

రెండు అమావాస్యనాడు కన్నయ్య రెండుగంటలు కలతలేని నిద్ర పోయాడు. లక్ష్మికి మనస్సు కుదురుపడ్డది. ఈవిధంగా జబ్బు నిమ్మళిస్తే చాలు ఎన్నాళ్లకి లేచి తిరిగితేం? ప్రాణం వుంటే బలుసాకు ఏరుకుని బ్రతకొచ్చు. ఇది తేలేక ఇక్కడ ఒంటరిగా బ్రతకనివ్వను. నయమాన్నా భయాన్నా చెప్పి మాఇంటికే తీసుకుపోతాను. కళ్లముందుంటాడు. ఇక్కడెవ్వరూ? అండలేనిచోట వుండ దోషమన్నారు పెద్దలు. ఇప్పుడు తప్పదుగా. ఈజబ్బు తేలేవరకూ కదలకూడదు. తేలిన వెంటనే, బయలుదేరాలి. ఈతలంపులతో, తూర్పున తెల్లవారినట్టూ, ఆనందం తొలకాడింది లక్ష్మిముఖం మీద. తాను కాచిన బార్లీగంజి చల్లార్చి నెమ్మదిగా లేపింది. 'అయ్యా లే' మ్మని.

అయ్య పలుకలేదు.

నుదుటిమీద చెయ్యివేసి లేపింది. నుదురు చలువరాయిలా తగిలింది చేతికి. చైతన్యం లేదు.

* * *

ఈ ఆవుల్ని ఈసామానువిషయం ఏదో తెవుల్చుకునే వరకూ లక్ష్మి మంగళూరు విడువలేకపోయింది. పిల్లేదు? దివాణంవారు కన్నయ్య అంత్యకర్మలకు అయిన ఖర్చుక్రింద వాళ్లవద్ద కన్నయ్య దాచుకున్న సొమ్ములో సగం మినహాయించుకున్నారు. అందువల్ల దివాణంవారిమీద ఎంత అసహ్యం వేసినా లక్ష్మి వాళ్లతో పేచీ పడులుకుంటేగాని కదల్లేకపోయింది. పైగా ఆవుల్ని ఆశుక్రవారం సంతకి పంపించి పోకడల పెట్టాలి. లేకపోతే ఆవుల్ని ఎల్లా తోలుకెళ్లడం అంతదూరం? ఈఆస్తి విడిచిపెట్టి తిరిగి వెళ్లిపోదామంటే, కన్నయ్య 'వియులు' (Will) వ్రాసి వుంచాడు ఆ సంవత్సరాల క్రితమే — కూతురుకేనని — లేక కూతురుపిల్లలికనీ. తన కవసరం లేకపోతే పిల్లలికో. పిల్లల నోటిదగ్గరనుంచీ తియ్యడం ద్రోహం. గుండె నిలుపుకుని ఈవారం ఇక్కడే వుండి తెవుల్చుకుని వెళ్లాలి. పోయిన తండ్రికొరకు గగ్గోలుపెట్టి ఏడ్చింది. తల తిరిగిపోయింది.

ఓవారం గడిచింది. దివాణంలో దాసీలు రోజూ పని తీరికయినప్పుడల్లా వచ్చి పలుకరించేవారు. నీభర్త ఎక్కడ? నీ కెంతమంది పిల్లలు? అని తోచిన ప్రశ్నలన్నీ వేశారు. విచారంలో వుండి పటాలంలో వున్నాడని ముభావంగా చెప్పి తనపని తాను చూచుకునేది. పట్టణాలలో దుష్ప్రవర్తన కలవాటుపడి శీలం పోయిన కొంతమంది దాసీలు, లక్ష్మికి భర్తవిషయం చెప్పటం ఇష్టం లేదని భావించుకున్నారు. వాళ్లల్లో వాళ్లు తర్కంలోకి దిగారు, భర్త విడిచిపెట్టి వెళ్లాడు అని నిశ్చయించుకున్నారు. ఈదాసీల భోగట్టాలు అంతఃపురం చేరినాయి. బుచ్చిరాజుగారి భార్యకీ బుచ్చిరాజుగారి కుమార్తెకూ చాలా భేదం వుంది. ఈమె వివేకంలేని స్త్రీ. దాసీలు చెప్పినమాటలు నమ్మి నవ్వింది. హృదయం లేదు. మంచి చెడ్డ వివక్షత తెలియదు. తనవినోదంకోసం లక్ష్మిని కబురుపెట్టి పిలిపించింది. క్రమేపీ దివాణంలో మగవాళ్లదాకా పాకింది ఈ లక్ష్మికి భర్తలేదనీ, లక్ష్మి భర్త అధీనంలో లేదనీ. లక్ష్మి వీళ్లకి వెళ్లినప్పుడు మగవాళ్లు వెకిలినవ్వులునవ్వారు. కిచకిచమని చెప్పుకున్నారు.

ఒకవూరు కాపు ఒకవూరు పెట్టి అన్నట్టు ధర్మ
ంలో నారాయణభార్య, ఇల్లాలని గౌరవంగా
తికిన లక్ష్మి ఈవేళ దిక్కులేని దానిలా అందరి జాలి
ఫులకు హాస్యాలకి గురి అయ్యింది. లోటు లేనదీ
ను. లక్ష్మికి ఈ ప్రజల ప్రవర్తనలు చాలాకాలం
లిలనంలేదు. కాని రోజు పైబడ్డకొద్దీ లక్ష్మిమనస్సు
తపడుతూంది. వీళ్ల కామెమీద కలిగిన లేలికవ
నికి కారణం తెలియదు. పట్టణపుప్రజ ఇంతేకాబో
ంకుంది. తనకు తెలిసిన పట్టణప్రజ అంతే. సాధ్య
నంత తొందరగా ధర్మవరం వెళ్లిపోవాలని నిశ్చ
ంచుకుంది.

ఆనాడు కోడిమాతకి మెళుకువ వచ్చింది లక్ష్మికి
నూమూలువాడు కదు. పైగా ఇది క్రొత్తవూరవడం
మనీద్ర సరిగ్గా పట్టడమే లేదుగూడాను. దివాణం
…న్న మాటలు వినిపించివాయి. లక్ష్మి కర్థం
లేదు. పిల్లల్ని దగ్గరగా లాక్కుని మళ్లీ పడు
ంది. తెల్లవారేవరకూ బస్తీలో ఏంపని వుంటుంది?
అందులోనూ, లక్ష్మివున్న పరిస్థితుల్లో? వుద
న్న ఇద్దరు నుగ్గురు దాసీలొచ్చి అతిగర్వంగా
మ్మగారు పిలుస్తున్నారని చెప్పారు. వెళ్లింది. వెళ్తూం
వారిలో "ఇదే, ఇదే, దొంగ" అన్న మాటలూ
వ్వులూ వినిపించాయి. "300 రూ. బంగారుగొలుసు
యింది. నీవుతప్ప ఈ ఆవరణలో క్రొత్తవాళ్లు లేరు.
వ్వరూ రానూలేదు. పైగా రాత్రి నీసుదూరి నైపు,
రటిచెట్టుక్రింద నిన్ను మా పెద్దగుమస్తా చూశాడట.
ంతరాత్రి నీవు కాంపౌండులో ఎందు కుండవలసి
చ్చింది? కనుక పోలీసులకు కబురు పెడతాను. నిజం
ప్పకుని తెస్తావా తెచ్చి ఇయ్యి గొలుసు, లేకపోతే
ంచుకో. మరి నీయిష్టం. ఆవులూ దీవులు అమ్మ
లుసుఖరీదు తీసుకుంటాం. పైగా ఎన్నాళ్లైనా
ళ్ళూరు ఖైదువేస్తే, పిల్లలకి ఎవ నవుతావు. ఏం ఏం
బుతావు ?" అని వినిపించింది లక్ష్మికి మేడ ఎక్క
నే. అమ్మగారు గర్జించింది. లక్ష్మికి కాళ్లక్రింద
మి తిరిగిపోయింది. నోట మాట రాలేదు. ఏదో
తిలో వున్నప్పుడు పైనున్న వాళ్ల మాటలువిను
ంచినట్టు "ఈవేళ గడువిస్తాం సాయంత్రం లోపుగా
ఇవ్వకపోతే రేపు పోలీసుస్టేషనుకి వెడతావు సరే,
పో. ఇక వెళ్లు ఆలోచించుకో" అని వినిపించింది.
కాస్సేపటికి లక్ష్మి తనకు తెలియకుండానే నడిచి
వచ్చింది తంత్రిపాకలోకి. తన కేమీ అర్థం కాలేదు.
తండ్రిలేని కొరత చెప్పలేనంతగా కనిపించింది. ఏం
చెయ్యగలదు? ఒక్కతె అదుది. తెలియని వూరు. తన
వూరు గాదు తనపల్లె గాదు. భర్త దూరాన వున్నాడు.
మరి దిక్కులేదు. బ్రతుకు దుర్భరంగా కని
పించింది. ఏది ఈ కల్లోలంలోనుంచి తప్పించుకునే
మార్గం? ఎవరు తప్పిస్తారు? ఎందుకు ఈదుస్థితి
రావాలి? ఎల్లాగైనా బావిలోనైనా పడి, కళ్లు మూసు
కుంటేనో? అమ్మో! పిల్లలో! ముసలమ్మో!

పిల్లలు తల్లిదుఃఖం చూచి వెర్రిపట్టిన ట్లేడు
స్తున్నారు. సాయంత్రం అయింది. దివాణంనుంచి
పెద్దకారు బయలుదేరి యజమానులిద్దర్నీ ఎక్కించుకు
వెళ్లింది రైలుస్టేషన్‌కి. మరికొందు కార్లు ఎదురు వెళ్లి
నయ్. పెద్దమ్మగారు కాశీనుంచి వచ్చేరోజు ఈవేళ.
వచ్చారు.

ఈ లోగాయిదా ఆమె చెవిలో వేశారు పెద్ద
వంటవాడూ దాసీలూ. లక్ష్మిని పిలిపించ మన్నారు
అమ్మగారు. ఈలోపుగా స్నానం చెయ్యడానికి వెళ్లితే
ఆమెకే గంగాళంలో నీళ్లల్లో అడుగున గొలుసు
మెరుస్తో కనిపించింది. లోపలి కెళితే తలుపువూల
అనుర్దాగా నక్కుకు వంటవాడు. ఆమె చూచి నిజం
చెప్పమంది. చెప్పాడు. పనిలోనుంచి తీసివేశారు.
కుమార్తెను గద్దించారు. లక్ష్మిని ఓదార్చి, కొంతుచీరలు
పెట్టి, కన్యాపాద్యంతాను, ఆవులున్న ధరలు కట్టి
మరోపదిరూపాయలు ఎక్కువవేసి పంపించారు పెద్ద
మ్మగారు, బంట్రోతుని పడవవరకూ వెంట ఇచ్చి.

ఇదరల వడ్డున దిగేటప్పటికి తూర్పు తెల్లపడు
తూంది. ఈగడచిన రెండురోజుల చర్యా ఒక పెద్ద పీడ
కలలా కనిపించింది లక్ష్మికి. స్వప్నంలో తిరిగొచ్చి
నట్టు వింతవడక జరిగింది. లక్ష్మి తను ఎప్పుడూ అనుకోని
సంగతి: ఎప్పుడూ ఎరుగని అనుభవాలు. మరియొక
ప్రపంచంతో సంబంధం; జీవితమే వింత. ఇది కల
కాదు. చేతిలో బిళ్లకుడుముల్లా ౨౦౦ పైగా రూపాయి

లున్నవి. తన ఆస్తి. తండ్రి తన కిచ్చినది. తాను తన పిల్లలకి దాచవలసినది. మూట భద్రంగా చూచుకుంది.

అదృష్టంకొద్దీ, తిరుగుబండ్లు ధర్మవరంవి కనిపిస్తే వాట్లల్లో ఎక్కి ధర్మవరం చేరింది. చెల్లమ్మతో ఇది యావత్తు చెప్పింది. చెల్లమ్మ గుండె కొట్టుకుంది.

తిరిగీ తాను యథారీతిని బ్రతుకుతూంది నారాయణ వచ్చేవరకూ రోజులు లెక్క పెట్టుకుంటూ— తనపశువులూ, పొలం, పిల్లలు, తనఇల్లూ—ఈచిన్ని ప్రపంచం తనది. ఈప్రపంచం తన్ని గౌరవిస్తుంది. తనబాల్యం తెలుసు. తా నెవ్వరో తెలుసు. ఈచిన్ని ప్రపంచంలో తా నొకతె—వేరు కాదు. ఈప్రపంచ మంతా తన్నెరుగును. తానా ప్రపంచానికి పొరుగు గాదు.

మరియొక నెల గడిచింది. ఇప్పటికి రెండు నెలలయింది నారాయణవద్దనుంచి వుత్తరం వచ్చి.

యుద్ధం మాత్రం జరుగుతూనే ఉందని ప్రతి రోజూ తెలుస్తూనే ఉంది లక్ష్మికి రంగమ్మగారిద్వారా. కాని ఉత్తరం రాకపోడానికి కారణం ఏమిటో తెలియ లేదు. ఒకవేళ సెలవు తీసుకొని బయలు దేరాడేమో తిరిగి వచ్చెయ్యడానికని ఒక ఊహ కూడా పుట్టింది.

ఈసంవత్సరం ములక వస్తుం దన్నారు. ఆ గింజలు కొస్తా రాకపోతే పిల్లలూ, ముసలమ్మ, లక్ష్మి ఏం గావాలి? లక్ష్మి కృశిస్తోంది కొద్ది కొద్దిగా. ఇంతట్లో దాసు ఉత్తరం వేశాడు.

౧౫-౧౧-౩౯

బస్రా

"దురదృష్టంవల్ల చాలా బలమైన గాయాలు తగిలి నారాయణను ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పుడే రాయాలంటే చేతు లాడాయి కావు. అప్పుడు తప్పదు. రాత్రి మాపై అధికారిని అడిగాను. నిన్ననే ప్రాణం పోయిందని చెప్పాడు. దుఃఖపడి ఏమీ లాభం లేదు. పిల్లల ముఖం చూసి బ్రతకాలి. ముసలమ్మను జాగ్రత్తగా చూడాలి. ఎప్పటికయినా తప్పనిదే ఈచావు."

లక్ష్మి విరిగిపోయింది. చీకటి. అంధకారం. తాను చేయని పాపానికి శిక్ష అనుభవించింది.

ఇరుగుపొరుగువాళ్లు చాలా సహాయం చేశారు. లక్ష్మిప్రాణం నిలిచింది. ముసలమ్మ మనసు రాయిచేసుకొంది. రెండుసార్లు పొద్దు పొడిచింది. లక్ష్మికి తెలియదు.

మూడవనాడు తిరిగీ ఒకఉత్తరం.

౧౪-౧౧-౩౯.

బస్రా.

"ఏనాటి పాపమో ఈవిధంగా అన్ని విధాలా బాధ అనుభవిస్తున్నాను. దాసు ఈవిధంగా నీకుత్తరం రాశానని నాతో చెప్పాడు. నాగుండెలు జారిపోయినై. తప్పు అతనిదీ కాదు. మా యజమాని తాగి నెంబరు పొరపాటు చెప్పాడు. నాకు స్మృతి తప్పిపోయాక ఆస్పత్రికి తీసుకొచ్చారు. నాలాంటి పరిస్థితులలోనే ఉన్న మరొకాయన మూడు రోజులక్రితం పోయాడు. నీనోముఫలంవల్ల నే నిప్పటికి తేలాను. కాళ్లూ చేతులూ బాగానే ఉన్నాయి. వీలయినంత త్వరలో వచ్చేస్తాను."

"ఇంకా ఈవారం ఉంటుందేమో ఈయుద్ధం. రాజీ చేసుకునే టట్లు ఉన్నారట ఉభయ పక్షాల వాళ్లూ."

"పిల్లలు కళ్లకు కట్టినట్లున్నారు."

"అమ్మకి దండాలు."

ఈసారి నారాయణే రాశాడు లక్ష్మికి.—

ఆమరునాడంతా స్వప్నంలో తిరిగినట్లు తిరిగింది లక్ష్మి. రోజులు గడుస్తూన్నాయి.

ములక రాలేదు. చేను పండి ఒరిగింది. నిండు పంట. పైఊళ్లవాళ్లు గట్టుమీదనుంచి వెళ్తూ ఒకమాటు పరకాయించి మరీ వెళుతున్నారు.

నారాయణ మళ్లీ రాశాడు. కొత్తసంగతులు ఏమీ లేవు. నారాయణ లేకుండానే కోతకూడా జరిగింది. కుప్ప వేశారు. నారాయణ దగ్గిరనుంచి ఉత్తరం మళ్లీ రాలేదు. ఇంకా బహుశా బయల్దేరి

న్నా ఈపాటికి ఓడలో ఉండాలి. ఎల్లాగా నరి డి అయ్యేటప్పటి కయినా రాదా మొదట చెప్పిన ప్రకారం ?

నురిపిడి అయింది. పనిపాట లన్నీ అయ్యాయి. లక్ష్మి ఇంటినిండా ధాన్యం కూర్చింది. భర్తకోసం, సుఖంకోసం, ఎదురుచూస్తోంది.

నెల అయింది. ఏమీ జాబు లేదు, ఏకబుర్లూ తెలియటం లేదు. కోసినవట్లు కోసినట్లే ఉన్నాయి. నారాయణ వచ్చి గరిసె కడతాడని నమ్మకంతో అది అల్లాగే ఉంచింది. నేడో రేపో రావాలి. ఆఖరికి ఉత్తరమైనా.

ఆవాడు పండులాడే పనంతా తెమల్చుకొని రణంగారి యింటికి వెళ్ళింది. రంగమ్మగారు పెద్ద న్నాయిగారు అరుగుమీద కూచున్నారు. ఎప్పటిలా ఇంగ్లీషు కాగితం వచ్చింది. ఒక తెల్లదొర గొప్పవిందు ల్ల ముందర ప్రముఖులతో మాట్లాడుతూ ఉన్నట్లు ఏదో బొమ్మ ఉంది. దాన్లో నారాయణ దగ్గరనుంచి ఉత్తరం వచ్చినంత ఆదుర్దా కలిగింది లక్ష్మికి. రామ మూర్తిగారిని అడగబోతోంది దానిలో సంగతులు. అంతలో రంగమ్మగారే పలకరించారు.

"ఏం! లక్ష్మి! యుద్ధం అయిపోయిందట. అందరూ సమాధానపడి సంధి చేసుకొన్నారు. మన దేశంనుంచి వెళ్ళిన పటాలా లన్నీ తిరిగీ పంపించేశారు. ఇంక రెండు వారాలలో మన నారాయణ కూడా వచ్చేస్తా డన్నమాట. బయలుదేరే డన్నమాట."

లక్ష్మి కండ్లు చుక్కల్లా మెరిశాయి. ఒక్క పరుగున ఇంటి కొచ్చింది. పిల్లల్ని పేరుపేరు వరసన పిల్చింది చెప్పింది, "నాన్న వస్తున్నాడు" అని. వీధి సి చూసి ఏడని ఆదుర్దాగా అడిగారు వాళ్ళు.

"ఇం కేముంది. ఇంక పదిహేనురోజులు! ఓడలో ఉన్నారు."

అత్తగారికి చెప్పింది సంగతంతా. చెల్లమ్మకి సముద్రమంత అంతులేని సంతోషం కలిగింది. బోసి నోక్కమాటు ఇకిలించింది. కన్నకడుపు. ఆకాశాను వైపు చూసింది. ఒక్కదణ్ణం పెట్టింది. పొంగి పొంగి వచ్చినై కళ్ళల్లోకి నీళ్ళు.

రాత్రి లక్ష్మి పడుకొంది. ఎప్పుడు తెల్లవారుతుందో అనిపించింది. తెల్లవారితే ఒక్కరోజు గడచిందన్నమాట. ఓడ మరికొంత దగ్గర కొచ్చిఉంటుంది, ఇంకా పద్నాల్గుపొద్దులూ పద్నాల్గురాత్రుల్లూ గడవాలి. పువ్వుల్లాంటి చక్కని కలలొచ్చాయి. ప్రకృతిలో సౌందర్యమంతా లక్ష్మిదే. సృష్టిలో ఇమిడిన ఆనందమంతా తనదే. ఆదినుంచి తుదివరకూ ఆనందమే కనిపించింది. ఒకప్పుడు తను అనుభవించిన దుఃఖం లక్ష్మి మరచిపోయింది. కష్టాలు తీరిపోయినవి. ఇహ జీవితంలో ఒకవెలితిలేని ఆనందం.

మరునాడు పొలంగట్టుమీద తెంపకాయల కోసం వెళ్ళి అటూ ఇటూ చూసి, చిన్నతనంలో తాను నేర్చుకున్న పాట మెల్లగా గొంతెత్తి పాడింది లక్ష్మి. పిల్లబోదులలో నీళ్ళన్నీ ఎండిపోయినా అంగ లేసి దాటి వచ్చింది.

అత్తగారికీ పిల్లలకీ వడ్డించింది. నాన్న వస్తాడని ఊరించి మరోకముద్ద తినిపించింది రాముడికి. తనూ భోంచేసింది. పట్టెడన్నమే. కడుపు నిండింది. ఆకలికూడా లేదు.

సాయంకాలం సూర్యుడు అస్తమిస్తున్నాడు. పడమట కావిరి కమ్మింది. ఆవులు పొలంనుంచి తిరిగివచ్చినై. ఎత్తావు కోడెదూడ అల్లరిచేస్తో రాముడితో ఆడుకొంటోంది. లక్ష్మి సూర్యుడి కెదురుగా నీళ్ళ కెడుతోంది. లక్ష్మినీడ పొడవుగా పడ్డది. రాముడు ఆడుకుంటూ నీడలో కొచ్చాడు. ఎదురుగా కాకీబట్టలు వేసుకొని ఒకమనిషి వచ్చి ఒక పెద్ద కాకీకవరు యిచ్చాడు.

ఇంకెవరు ఉత్తరం రాస్తారూ, నారాయణ తప్ప! కవరు కళ్ళ కద్దుకుంది. కొంగులో ముడివేసుకొని బిందె నింపుకొని ఇంటికి గాలిలో నడచి వచ్చింది.

ఇది విప్పి చదివించేవరకు తృప్తిలేదు. పిల్లల మాట అత్తగారిమాటా తరవాత. ముందర తాను వినాలి. ఏరోజు కారుకి వస్తారో ధర్మవరం!

ఈ వుత్తరం ఏదో మామూలుకంటే భేదంగా వుంది. కాని ఇల్లాంటి కవర్లు ఇదివరకు కొన్నిమార్లు చూచినట్లు జ్ఞాపకం వచ్చింది. — కరణంగారి ఇంట్లో రంగమ్మగారి నడిగితే సర్కారు కాగితాలు, సర్కారు ఉత్తరాలు అని చెప్పింది. కనుక ఇదీ సర్కారుదేనేమో? సర్కారు కేంపని నాతో అనుకుంది లక్ష్మి. కాని వెంటనే అర్థమయింది. సర్కారు పొలాలు ఇస్తారుగా యుద్ధమయింతరవాత. ఆహుతుడు అయి ఉంటుంది. ఎన్ని యకరా లిచ్చారో! చదవగలిగితే బాగుండును.

ఉత్తరంచదివి సర్కారు అన్నమాట రామ్మూర్తి గారు చెప్పాలి.

ఆ ఉత్తరం పళ్లో పెట్టుకొని చిరునవ్వుతో కరణంగారి యింటికి పరుగెత్తింది — లక్ష్మి.

రామమూర్తిగారు చదివారు — రెండవ రెజిమెంటు ౧౨౦ నెం. నారాయణ అఖరునాటి యుద్ధంలో పోయాడు. అతని కుటుంబానికి సర్కారు వారు కృష్ణాజిల్లా పోలవరంతాలూకా నెం. ౫/౭౫ అకాసర్వేభూమి ౫ ఎకరాలు గ్రాంటుచేశారు.

ఉగాదిభిక్షుకుఁడు

శ్రీ భట్టిప్రోలు కృష్ణమూర్తి

తలిరుల మెక్కిమెక్కి యెడఁదన్ నవరాగము లుప్పతిల్లఁ గో
మ్మలపయి నాకుఁజొంపములమాటున దాఁగి కుహూ యటంచు కో
కిల గళ మెత్తి పాడఁ బులకించిన మానసవీథి నేవెవో
తలఁపులు మూఁగ ద్వారనవిధమ్మున నిల్చితి చైత్రపాద్యమిన్.

వాడిన తీగలెల్ల కనుపండువుగాఁ జిగురించి మున్ను నా
పాథవినీలమేఘముల చల్లఁదనమ్మును దాఁచిదాఁచి యీ
నాఁడు వసుంధరన్ గురిసె నాహృదయమ్ము వసంతగీతికల్
బాడఁ దలంచుచుండ నొకరావము విన్పడె "బిక్ష మమ్మరో!

పండుగ, తల్లి! యీకడుపు భగ్గున నాఁకలి కోర్వఁజాలకన్
మండెడు, గుప్పెఁడన్నమయినన్ గలవయ్యెఁ, గృహాంతరంగవై
పండుగనాఁడు బిచ్చ మిడి భవ్యచరిత్రవు గమ్ము ధారుణీ
మండలి నింక దిక్కెవరు మాతరో! యీ దురదృష్టజీవికిన్ ?

వారమురోజు లయ్యె తనివారఁగ నన్నముఁ గళ్లఁ జూచి; యీ
ధారుణి నుండఁ గష్టమని తా నరిగెన్ దివికిం గళత్ర మిం
కేరును లేరు శూన్యమగు నీధర నొక్కఁడ నుండిపోతి నీ
కారుమొగిళ్ల జీవితముఁ గావఁగ నమ్మరొ! భిక్షు వీరాయవే!"

కోకిల కంఠమున్ సరుదుకొన్నది చైత్రశుభప్రభాతవం
శీకలగానమందు తన నిర్మలగానము మేళవింప; భూ
లోకము మోదవార్ధి నటులో పయనించెడువేళ నెవ్వఁ డి
ట్లాఁకలి యంచు కేకలిడునం చటువైపున చూపు నిల్పితిన్.

చీలికలైన వస్త్రములు, చింపిరిజుట్టును, చేత కర్రయున్,
పాలిన చెక్కిళుల్, ముడతవడ్డ శరీరము, వెన్ను నంటి శూ
న్యాలయమైన గర్భమును, నాఁకలిమంటలఁ గ్రక్కునోరు —కం
కాళసముండు భిక్షుకుఁ డొకం డటు వచ్చుచు నుండఁ గాంచితిన్.

పాలుస్రవించు చెక్కిళులపై చిరునవ్వులు తళ్కులొత్తఁగన్
బాలురు బాలికల్ గలిసి బాటను తల్లులు కట్టినట్టివ
స్త్రాలవియెల్లఁ బాడువడఁ జక్కఁగ నాడుటఁ గాంచి భిక్షుకుం
డేఁకొ జార్చెఁ గన్గొనల కృష్ణకవోష్ణ విషాదబాష్పముల్.

చినిగిన చెంగుతో కనులఁ జేరిన బాష్పకణాలఁ దుడ్చుకొం
చు నరిగె బాట భిక్షుకుఁడు శోకము దైన్యము రూపుఁ జెంద; నా
మనము కలంత నొందె నిటు మానవుఁ డొక్కఁడు తోడివాఁడు వే
దనలఁ గృశింపఁగా జనులు తామిటు పండుగ గోల నుందురే!



నిరక్షరాస్యతను నిర్మూలించటం

శ్రీ బుర్రా వెంకట సుబ్రహ్మణ్యం

"మనదేశంలో మనం రాజకీయంగా చాలా అధోగతిలో ఉన్నప్పటికీకూడా దేశంలోని నిరక్షరాస్యతను నిలవ నియ్యకుండా చెయ్యటానికి మార్గాలు అన్వేషించుకోవచ్చు. వాటిని అవలంబిస్తే హిందూదేశపు ప్రజలు సర్వకాలాలకీ నిరక్షరాస్యులుగా ఉండిపో నవసరంలేదు." అని పాశ్చాత్య దేశాలు వెళ్ళి, అక్కడి జీవితానికి సంబంధించిన ఆధునిక ఉద్యమాలని పరిశీలించి వచ్చిన ఒక ఇండియన్ సివిల్ సర్వీసు ఉద్యోగి చెప్పుతున్నాడు. మన విద్యాశాఖమంత్రులు, డైరెక్టర్లు ఈ నిరక్షరాస్యతాసమస్యను రెండువిధాలైన కారణాలవల్ల విజయవంతంగా ఎదుర్కోలేక పోతున్నారు. ఒకటి, వాళ్ళకి కావలసినంత డబ్బులేదు (ఈ విషయం అందరూ ఆమోదించిన విషయమే); రెండు వాళ్ళకి తగిన ఉత్సాహము, ఊహలులేవు. పరిస్థితులు, ఇట్లా, హృదయవిదారకంగా ఉన్నప్పటికీ ఈసమస్య బాగా ఎదుర్కోబడ వచ్చునని ఆ ఉద్యోగి చెప్పతుంటే చాలా ఉత్సాహకరంగా ఉన్నది. కష్టపరిస్థితులచే అణగారి పోవటం, అణగారిపోతున్నామని మనని మనం క్షమించుకుంటూ ఆ కష్టపరిస్థితులమీద నిందమోపటం- అంత సులభమైన కార్యాలు ఇక లేవు. అభివృద్ధి ఎప్పుడూ అన్నం తినగానే బొజ్జలు నిమురుకుంటూ నిద్రపోతే రాదు. మత్తులేకుండా, మనస్సును సౌఖ్యాలకోసం పాకులాడ నియ్యకుండా ఉండటంయొక్క, ఎడతెగనటువంటి ఆలోచనయొక్క ఫలితం అభివృద్ధంటే. ఈ ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగిచేసిన ముఖ్యమైన సూచనలను గురించి మనం ఆలోచించటానికి ముందు ఒకటి చేద్దాం. అసలు ఈ నిరక్షరాస్యతాసమస్య యొక్క వృత్తాంతం ఏమిటి? ఇంతవరకూ ఈసమస్యని ఎదుర్కోటానికి అవలంబించబడ్డ విధానాలేమిటి? —ఈప్రశ్నలకి సమాధానాలు చెప్పకుందాం.

౧౮౩౦ పూర్వం ఈ నిరక్షరాస్యతాసమస్య ప్రపంచం అంతటా ఉంది. ౧౮౩౨ లో, ఇంగ్లండులో 'టోరీ' ప్రభుత్వం (దానికి సూత్రధారుడు డిజ్రేలీ) 'విగ్గు' లను తరిమివేసే ప్రయత్నంలో ఓట్లనిచ్చే అధికారం అనేకమంది చదువురాని పారిశ్రామికులకు కూడా ఇచ్చింది. మూడేళ్ళ తర్వాత గ్లాడ్‌స్టన్ యొక్క ప్రభుత్వం తమ యొక్క (రాజకీయ) యజమానులను (ఈయజమానులు ఎన్నుకునేటటువంటి ప్రజలు) చదువుకున్నవాళ్ళనుగా చేసే ప్రయత్నంలో నిర్బంధప్రాథమిక విద్యావిధానాన్ని ప్రవేశపెట్టింది. ఇతర ముఖ్యమైన పాశ్చాత్యదేశాలు ప్రజాసామాన్యంలో ఉండే నిరక్షరాస్యతని రూపుమాపటానికి చేసినపను లన్నీ, అవలంబించిన విధానాలన్నీ పంధొమ్మిదవ శతాబ్దపు చివరిపాదంలోనే కొంచెం అటూ ఇటూగా ౧౯౦౦ అప్పటికి యూరప్‌లోని, అమెరికాలోని రైతులు, కూలీలు ఇప్పటి మన హిందూదేశపు రైతులకన్న ఎక్కువ అక్షరజ్ఞానమున్నవాళ్ళు కాదు. హిందూదేశంలో నిరక్షరాస్యతాసమస్య నిర్మూలింప బడటాన్నిగూర్చి ఆశలు ఏమంత ఎక్కువగా పెట్టుకోనటువంటి చాలాగొప్పవారు ఈ సంగతిని మరిచిపోతున్నారు. హిందూదేశపు జనసంఖ్యలో నూటికి తొంభైవంతులుకన్న ఎక్కువ నిరక్షరాస్యత ఉన్నది. ఈహిందూదేశం సంపూర్ణంగా అక్షరాస్యత ఉన్న యూరప్‌ఖండంకన్న మహావెనకబడి- అంటే ౫౦ ఏళ్ళు వెనకబడిఉన్నది. ఒకజాతియొక్క చరిత్రలో ఈ కాలం స్వల్పకాలమనే చెప్పవచ్చు. ఇంకా, హిందూదేశంలోనిరైతు సామాన్యపు ఐరోపీయునికన్న చదువు చెప్పితే నేర్చుకోటంలో తక్కువచెయ్యకాదు. మనదేశంలో ప్రవశల్యపరీక్ష చేసే విమర్శకులుకూడా మనదేశంలోని రైతు తనతెల్లతోలు సోదరునికి తెలివితేటలలోను, ప్రపంచజ్ఞానంలోను,

ంతచెడ్డా, సమానుడవుతాడని ఒప్పుకోవలసొచ్చింది. న నిరక్షరాస్యులైన ప్రజలయొక్క శక్తిసామర్థ్యాలను ంచి కాని, మనం నిరక్షరాస్యతా సమస్యని దుర్కోటానికి ప్రారంభించటం ఆలస్యం అయింటే కాని మనం ఎక్కువ మనోదౌర్బల్యం చెంది, కటానికి ఏ మంత ప్రత్యేకమైన కారణం లేదు.

కాని యూరప్‌లోని దేశాలు తమ ప్రజలలో న్న నిరక్షరాస్యతను పోగొట్టాలని నిశ్చయం చేసి ప్పుడు, వాటికి మంచి ఊహలూ, ఉత్సాహమే కుండా కావలసినంత డబ్బుకూడా ఉంది. పారి శ్రామిక అభివృద్ధి, వాణిజ్యాభివృద్ధి, వాటితో వచ్చిన బ్బు—వీటితో అక్షరాస్యతకూడా అభివృద్ధిపొందింది యూరప్ ఖండంలోని దేశాలలో. కాని హిందూదేశం నకబడి ఉన్నది, దీన అవటంచేత మన మున్న ప్పటి పరిస్థితులలో యూరప్‌యొక్క ఉదాహరణ నకు అట్టే ఉపయోగకరంకాదు. ఇంగ్లండుదేశంలో తి గ్రామంలోనూ చాలా బడు లున్నై (Net work of schools). ఏదో కొంత వయస్సునుంచి ంత వయస్సుదాకా ఈడుగల మగపిల్లలూ, ఆడ ల్లలూ అందరూ తప్పకుండా బడులలో హాజరు కావాలి. వీళ్లందరూ హాజరయ్యేటట్లు చూడటం ఆ దేశంలోని సమర్థంగా పనిచేసే స్థానికసంస్థల విధి. కాని మన గ్రామాలలో ఇంగ్లండులోని గ్రామాలలో ఉన్న న్న బడులుకాని, అక్కడి స్థానికసంస్థలలాగా సమ ంగా పనిచేసే స్థానికసంస్థలుకాని లేవు. మనదేశంలో కొన్ని రాష్ట్రాలలోని, కొన్ని భాగాలలో ఉన్న న్ని స్థానికసంస్థలలో నిర్బంధప్రాథమికవిద్యను మలులో పెట్టటానికి శాసనం తమ కిచ్చిన అధికా న్ని వినియోగించటంలో పరిశోధనచేసినై. కాని, టువంటిసంస్థలు చాలా కొద్ది; సాధారణంగా అవి గా పనిచెయ్యటంలేదు; ఈ పరిశోధన ఎక్కడా డా పట్టణాలని దాటి బయటికి పోకపోవటంచేత గ్రామప్రాంతాలు యథాప్రకారంగానే ఉన్నై.

ఇక రష్యాలో లెనిన్, స్టాలిన్‌లు రాక ర్వం పరిస్థితులు చాలా అసహ్యకరంగా ఉండేవి. కాని వారు వచ్చినతర్వాత పదిసంవత్సరాలకాలంలో ప్రజల అక్షరాస్యతలో అత్యాశ్చర్యకరమైన అభివృద్ధి కలిగింది. అటువంటి రష్యా మన అక్షరాస్యతా నిర్మూలన ప్రయత్నంలో మనకు మార్గదర్శకం కావచ్చునని మనకు తోచవచ్చు. కాని కాస్త జాగ్రత్తగా గనుక పరిశీలిస్తే రష్యాయొక్క పద్ధతులుకూడా మన శక్తికి మించినవని మనకు బోధపడుతుంది. నిరక్షరాస్యతానిర్మూలనంలో రష్యాలోని విప్లవనాయకులకు కలిగిన ప్రతిబంధకాలు అసలు ఏవైనా కానియ్యండి, మనకు వాటితో ప్రమేయం లేదు. కాని ప్రభుత్వం గట్టిగా నాటుకున్నాక, నియంతృత్వం స్థిరపడ్డాక రష్యా తనయొక్క నిర్బంధ ప్రాథమిక విద్యా విధానాన్ని అమలు జరపటంలో యూరప్ ఖండంలోని ఇతర దేశాలు ఏమార్గాన్ని అవలంబించాయో, అచ్చంగా ఆ మార్గాన్నే అవలంబించింది. ఆ దేశంలోని బడులు ఆ దేశంలో వచ్చిన విప్లవం వల్ల ఏర్పడ్డ ప్రత్యేకపరిస్థితుల కనుగుణంగా ఏర్పాటు చెయ్యబడవచ్చు; అక్కడ బోధింపబడేవిద్య అధికారంలో ఉన్న పక్షంయొక్క రాజకీయ, ఆర్థికఅవసరాలకు అనుగుణంగా ఉన్నది కావచ్చు. కాని, ప్రభుత్వం బడులని స్థాపించటం, పిల్లలు బడులలోకి తప్పక హాజరుకావలెననే నిర్బంధం, బడులు సమర్థంగా చెయ్యటం—ఇవన్నీ ఇతర ఐరోపీయ దేశాలలో వాటి మోస్తరే. ఇదివరకు యూరప్‌ఖండంలోని ఇతర దేశాలలోని ప్రజలు నూటికి నూరుమంది ఎట్లా అక్షరాస్యులైనారో, అదేవిధంగా ఇప్పుడు రష్యాలోని ప్రజలుకూడా అక్షరాస్యులవుతున్నారు.

కాబట్టి, మన దేశంలో అక్షరాస్యత అభివృద్ధి చెందాలంటే, ఇదివరకటిపద్ధతులు కాక ఏవో కొత్త పద్ధతులను గురించి ఆలోచించటం అవసరం. మనం అవలంబిస్తున్న పద్ధతులు మనకు కొత్తవి కావు. రాత్రి పూట బడులు పెట్టి చదువు చెప్పటం, బాగా ఎదిగినవాళ్లకి చదువుచెప్పటం (**Night Schools & Adult Education** రాత్రిపూట బడులు పెట్టి చదువు చెప్పటంలోనే పెద్దవాళ్లకి చదువు చెప్పటం సంభవిస్తుంది తరుచు)— మనం అక్షరాస్యతను అభివృద్ధిపరచటానికి చేసిన యత్నమంతా ఈ పద్ధతులమీదే.

ఇక 'లైబ్రరీ'ల విషయం మనం చెప్పుకో నవసరం లేదు. ఎందుకంటే, అవి ఉన్న అక్షరజ్ఞానాన్ని పెంపొంద చేసుకోటానికి పనికివస్తై కాని అక్షరాస్యతను సృష్టించటానికి పనికిరావు కాబట్టి.

ఇప్పుడు ఈ రాత్రిబడులు ఉన్నయ్యే, అవి మన దేశంలో కావలసినంత నిరక్షరాస్యత ఉన్నదని తెలియపరుస్తయ్యే కాని ఈ నిరక్షరాస్యతా సమస్యని పోగొట్టగలవి కావని తేటపడుతుంది. రైతు పగలంతా పనిచేసి ఇంటికి వస్తాడు. అతనికి రాత్రిపూట ఇతరవిషయాలన్నింటికన్నా కూడా ముఖ్యంగా కావలసింది విశ్రాంతి, నిద్ర. అటువంటి అతను సగం నిద్రపోతూఉండే ఆ గంటల్లో, కిరసనాయిలు లాంతరు సుడ్డివెలుగులో చదువుతూ ఒకభాషను నేర్చుకోటం కాని, లెక్కలు నేర్చుకోటం కాని దాదాపు అసంభవం. చదువుకునే ఈడూ, మీరిపోయింది; చదువుకునే విషయాలా, గడ్డయిన విషయాలు; చదువు చెప్పే సమయమా, అపసమయం. వయస్సు మీరినవయతనికి చదువు చెప్పటం ఈ విధంగా కాదు. ఈవిధంగా గనక చేస్తే, అతనికీ శ్రమే చదువు చెప్పేవాళ్లకీ శ్రమే. ఉపన్యాసాల ద్వారాను (Propaganda), ఆరోగ్య సూత్రాలను బోధించే ఫిలిములద్వారాను అతనికి విద్యగరపాలి కాని, గణిత శాస్త్రంలోని మానాల ద్వారాగాని, వ్యాకరణ శాస్త్రపు సూత్రాలద్వారాగాని విద్య గరపకూడదు. నిరక్షరాస్యుడైన రైతువద్దనుంచి మనం కోరతగింది ఏమిటంటే అతను తనపిల్లలు అక్షరాస్యు లవటానికి ప్రతిబంధకంగా ఉండకుండా ఉండటమే.

ఈ రాత్రిపూట బడులుపెట్టి చదువు చెప్పటం ఇంకొక విధంగా అపాయకరమని చెప్పవలసుంటుంది. ఈ బడులుపెట్టి చదువు చెప్పేవాళ్లందే వాళ్లు ఏమనుకుంటారంటే, తాము నిరక్షరాస్యతా సమస్యని పరిష్కారం చెయ్యటానికి పూనుకోటం మాత్రమే కాకుండా, ఆ పరిష్కారం చెయ్యటంలో సరియైన మార్గాన్నే తొక్కుతున్నామనీ, తమయొక్క నిర్ణీతస్థలానికి చాలా దగ్గరగా ఉన్నామనీ, ఈ విషయమై మరేమంత ఫరవాలేదనీ అనుకుంటారు. కాని ఆ అనుకోటంలో అర్థం లేదు. ఈ రాత్రి బడులు నిరక్షరాస్యతాసమస్యని వేరొక విధంగా నిర్మూలించటానికి అనువయ్యే మార్గాలని అన్వేషించ నియ్యకుండా చేస్తున్నై మనల్ని. ఇతర మార్గాలని అన్వేషించటం మనకు పరమ ముఖ్యం. మనదేశంలో ఉన్నంత నిరక్షరాస్యత ఈ రాత్రి బడులవల్ల పోనేపోదు. ఈ నిరక్షరాస్యతా సమస్యతో మనమంతా నడుంకట్టి దేశంలోని ప్రతిభాగం లోనూ చాలాకాలంవరకు గట్టిగా పోట్లాడితేనేకాని అది మనని వదిలిపెట్టే సమస్య కాదు. ఇంత కన్న తక్కువగా మనంచేసే పని ఏదీకూడా చాలనే చాలదు.

చదువుకోటానికి వయస్సుమీరిన పెద్దవాళ్లకి మామూలు పిల్లలు పాఠశాలకు వెళ్లి చదువుకునే పద్ధతి బాగుండదని మనం అనుకున్నప్పటికీ, మన దేశంలోకూడా రోజంతా పనిచేసి నప్పటికీ ప్రాథమిక విద్య అంతా నేర్చుకోవా లనుకునే పెద్దవాళ్లు--వీళ్లకు విద్యమీద ప్రత్యేకమైన అభిమానం ఉంటుంది— కొంతమంది ఉంటారు. వాళ్లకి ఈ ఉపన్యాసాల యొక్క, ఆరోగ్యసూత్రాలను కూర్చిన ఫిలుముల పద్ధతిద్వారానే కాకుండా, నిరక్షరాస్యులైన చిన్నపిల్లలకు చదువుచెప్పేటప్పుడు మనం ఉపయోగించే పద్ధతిద్వారాకూడా విద్య గరపాలి. ఈరెండు పద్ధతులూ అటువంటి రకపు మనుష్యులకి అందుబాటులో ఉండాలి.

నిరక్షరాస్యతాసమస్య అంటే, నిరక్షరాస్యులైన చిన్నపిల్లల సమస్యే ముఖ్యంగా, అసలు. ఎందుకంటే, ఒకపదేళ్లలో ఈ నిరక్షరాస్యులైన చిన్నపిల్లలే నిరక్షరాస్యులైన పెద్దవాళ్లుగా తయారవుతారు. చదువురాని రైతులకు రాత్రిబడులు పనికిరావు అని చెప్పటానికి ఏకారణాలయితే ఉన్నయ్యో, చిన్నపిల్లలకికూడా రాత్రిబడులు పనికిరా వవటానికీ అవే కారణాలు. చిన్నపిల్లలు వాళ్లతల్లి తండ్రులు చేసేటంతపని రోజూ చెయ్య రన్నమాట నిజం. కాని, వాళ్లకికూడా ఏవో పనులు కల్పించబడుతూనే ఉంటై పగటిపూట, వాళ్లు రోజూ గొడ్లని కాస్తూ ఉండవచ్చు! నాట్లు, కోతలు, నూర్పిడులు మొదలైన ముఖ్యమైన సమయాలలో ఇంకొకాస్త ముఖ్యమైన పనికూడా

చేస్తూ ఉండవచ్చు. ప్రతి గ్రామీణుడు ఈపనులు ముఖ్యమని వాదిస్తాడు. బాగా నాగరీకములైన దేశాలలో ప్రభుత్వంచే నిర్ణయింపబడ్డ ఒకవయస్సులోఉండే పిల్లలు, వాళ్లు బడులలో హాజరవవలసిన సమయాలలో ఇంకేపనిమీదా పంపబడకుండా ఉండేటట్లు చూసుకుంటుంది. మనదేశంలో అంత అనుకూలమైన పరిస్థితులు లేకపోవటంచేత చిన్నపిల్లలకి ప్రాథమిక విద్యావిధానాన్ని ఒకదాన్ని నిర్ణయించేటప్పుడు వాళ్లయొక్క ఈ దినకృత్యాలని కూడా మనం లెక్కలోకి తీసుకోవాలి.

ఇంకా కాసేపటివరకూ బడులను ఎవరు నడపాలో, బడులలో ఎవరు బోధించాలో అనే సంగతుని అవతల ఉంచుదాం. సుందర స్థాపించవలసిన బడులు ఉదయంపూట పనిచేసే బడులు కాని రాత్రిపూట పనిచేసే బడులు కావని మనం నిర్ధారణ చేసుకోవాలి. రాత్రిబడులు, వాటియొక్క స్వభావాలనిబట్టి, పిల్లలలో చదువంటే ఉత్సాహాన్ని కలిగించలేవు. బడులు నిజంగా ప్రయోజనకారులు కావాలంటే, అవి పిల్లలలో ఆ ఉత్సాహాన్నికూడా కలిగించాలి. ప్రతిఉదయమూ తమపిల్లల్ని రెండు గంటలసేపు చదుకోటానికి స్వేచ్ఛగా వదిలిపెయ్యాలని తల్లితండ్రులని ఒప్పించటం అంత కష్టమైన పని కాదు. తరగతులు వుదయం ౮ గంటలనుంచి ౯ గంటలవరకూ వుండవచ్చు. ఒకగంటలో చదవటమూ, వ్రాయటమూ నేర్పవచ్చు, ఒకగంటలో లెక్కలు చెయ్యటం నేర్పవచ్చు. ప్రతిభాషాప్రయుక్త రాష్ట్రంలోనూ చదువుచెప్పటం ఆరాష్ట్రపు మాతృభాషలోనే జరగాలి. ఇతర భాషలు ఏవీ ఈ విద్యాపద్ధతిలోకి రాకూడదు. పరిస్థితిగనక లెక్కలు తీసుకుంటే, రాత్రిపూట చదువుకుని అక్షరాస్యులైన వాళ్లు నిరక్షరాస్యతలోకి జారిపోతూ ఉంటారని తేల్తుంది. కాబట్టి ఈ బడులు పెట్టటంలో అభివృద్ధికరమైన మార్పుచేయటం ముఖ్యం. ఈ రాత్రిబడులను ప్రాతఃకాలపు బడులలోకి గనక మార్చినట్టే, అవి పిల్లలని ఎక్కువగా ఆకర్షిస్తై; పిల్లలు చెప్పే పాఠాలని చురుకుగా గ్రహిస్తారు; పంతుళ్లు చెప్పటంలో సమర్థంగా చెప్తారు.

ప్రాతఃకాలపుబడికి తోడుగా రాత్రుళ్లప్పుడు (అంటే రాత్రిపూట ౮ లేక ౮-౩౦ గంటలప్పుడు) ఉపయోగకరంగా ఉండే ప్రసంగాలు చెయ్యటం, పురాణాలలోని కథలుకాని, బైబిలులోని కథలుకాని, ఇంకా ఇతర మతగ్రంథాలలోని కథలుకాని చెప్పటం ఉండాలి. తెరమీద ఆరోగ్యసూత్రాలని బోధించేటటువంటి ఫిలిములద్వారా చూపించాలి. లేకపోతే, బోధనతోపాటు ఉషారును (**Amusement**) కలిగించే పద్ధతి ఏదైనా సరే. ఈవిధంగా సామాన్యపు నిరక్షరాస్యుడైన పెద్దమనిషికి విద్యగరపవచ్చు, ఈవిధంగా ఈజ్ఞానంకన్న ఇంకా ఎక్కువ జ్ఞానాన్ని సంపాదిద్దామన్న కుతూహలాన్ని పిల్లలలో కలిగించవచ్చు. ఈ పద్ధతిని రోజూ గ్రామీయులమీద వేసిరుద్ది, దీనిలో వాళ్లకి అభిరుచిని పోగొట్టకూడదు. వాళ్లకు దీనిలో అభిరుచిని నిలిపేందుకు ౫, ౬రోజుల కొకమాటో లేక వారాని కొకమాటో ఈ ప్రదర్శనాలను, ప్రసంగాలను ఏర్పాటు చేస్తూ ఉండాలి. ఇవన్నీ చిన్నచిన్న అంశాలు. అనుభవం వచ్చినకొద్దీ వీటిలో తగు అభివృద్ధికరమైన మార్పులను చేసుకోవచ్చు.

కాని అతిముఖ్యమైన విషయం ఇంకా మిగిలే ఉంది. ఇది ప్రతిగ్రామంలోను పనిచెయ్యవలసిన ఉపాధ్యాయులను ఏర్పాటుచెయ్యటం. మనకు నిరక్షరాస్యత పోవాలి. మన ప్రభుత్వం ప్రతిగ్రామంలోనూ బడిని, జీతా లిచ్చి పంతుళ్లను భరించలేదు. కాబట్టి ఏదో కొత్తపద్ధతిని మనం కనిపెట్టటం అవసరం. మన దేశంలో ఒకపక్క గొప్పసంఖ్యలలో నిరక్షరాస్యులున్నారు, ఇంకొకపక్క ఉన్నతవిద్యను పొందుతూ తరవాత ఉద్యోగాలు సంపాదించలేకుండా ఉండే యువకులు మనన్ని ఆశ్చర్యపడచేసేటంత మంది ఉన్నారు. ఈమధ్య జాతీయనాయకులు అప్పుడప్పుడు చేసే ఉపన్యాసాలలోనూ, విశ్వవిద్యాలయాల్లో ఏటేటా జరిగే స్నాతకోపన్యాసాలలోనూ సలహాలు చాలా వస్తున్నై. ఈ యువకులంతా గ్రామాలకు వెళ్లి గ్రామస్థులను సాధ్యమయిన ప్రతిపద్ధతిద్వారా విద్యావంతులను చెయ్యాలనీ, తద్వారా 'జాతికి లేక 'దేశాని' కి సేవచెయ్యాలనీ సంపత్స

రాని కొకరకపు విశ్వవిద్యాలయపు భవనాల్లోనూ, బహుశా నెలకొక రకపు రాజకీయ బహిరంగసభలలోనూ ఈ యువకులు గ్రామాలకువెళ్ళి, అధోగతిలో ఉన్న గ్రామస్థుల స్థితిని బాగుచేద్దామనే ఆలోచనలతో ఆవేశంపొందుతారు. కాని ఆ ఆవేశం అక్కడే అంతమౌతుంది. ఈ దేశంలోని యువకులు పల్లెలకి వెళ్ళి విద్యావంతు లవుతున్నా రంటే, అవుతున్నారు. అంతే. కాని, వాళ్ళ శిక్షణలో తమ శక్తిసామర్థ్యాల మీద ఆధారపడవలెననే ఉత్సాహం మృగ్యం. ఆ ఉత్సాహం ఉంటేనే యువకులు తమంతట తాము ఏదైనా నిర్మాణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి, దేశంలో అన్నిచోట్లా నడపగలుగుతారు. యువకులలో స్వశక్తి సామర్థ్యాలమీద ఆధారపడదామనే ఉత్సాహమూ, కొత్తపనులను చెయ్యటంలో పరిశోధనలు చేద్దాం అనే అభిలాషా, మనం గనక యూరప్ ఖండం వెళ్తే, అక్కడి యువకులలోనూ, యువక ఉద్యమాలలోనూ చూడగలుగుతాం. మనదేశంలో పాఠశాలలలోనూ కళాశాలలలోనూ ఇప్పుడు ఇవ్వబడుతున్న శిక్షణవంటి శిక్షణలో ఉన్న మన యువకులు వాళ్ళంతట వాళ్ళు గ్రామోద్ధరణకు కావలసిన ఉద్యమాన్ని లేవదీసి నడపగలరు అని మనం ఆశలు పెట్టుకోటం అసమంజసం. ఒక విద్యార్థి తనొక్కడే ఒక గ్రామానికి వెళ్ళి విశ్వవిద్యాలయంలో తను నేర్చుకున్న గొప్పవిజ్ఞానం అంతా ఆ గ్రామంలో వ్యాపింప చెయ్యవచ్చు అని మనం కలలు కనటం మరీ క్షమించ వీలులేని విషయం. మన విశ్వవిద్యాలయాలలో చెప్పే చదువు మన విద్యార్థులని ఇటువంటివాటికి తగిన వాళ్ళనుగా చెయ్యటం లేదనీ, సామాన్యవిద్యార్థుల జీవితాల్లో వారికి ఆర్థికసంబంధమైన చిక్కులుకూడా అడ్డువస్తున్నాయనీ మనం మరిచిపోకూడదు.

మన విద్యార్థులు వాళ్ళంతట వాళ్ళు కూడబలుక్కుని ఈ ఉద్యమాన్ని లేవతీయలేనప్పుడు, ఇంకెవరైనా వాళ్ళని కూడదీసి వాళ్ళచేత ఈ ఉద్యమాన్ని లేవతీస్తారా? ఈ కూడతీయటం ఎప్పుడు, ఎట్లాగు? ఇక్కడ ఆ సివిల్ సర్వీస్ ఉద్యోగి చెప్పినమాటలు మనకి బాగా పనికి వస్తై. యూరప్ ఖండంలోని ప్రతిదేశంలోనూ ప్రతి దేశీయుడూ సైనికనిర్బంధం రూపంగా రెండు లేక ఎక్కువసంవత్సరాలపాటు తనదేశానికి సేవచెయ్యాలనే నిర్బంధం ఉంది అని ఆయన మనకి జ్ఞాపకం చేస్తున్నాడు. జర్మనీదేశంలో 'ల్యాండ్ రిక్లమేషన్ స్కీమ్' (అనగా ఇదివరకు సాగుచేయబడని భూమిని జర్మను యువకులయొక్క, యువతుల యొక్క సాయంతో సాగుచేసి పంటలు పండించటం) అనే ఉద్యమాన్ని ప్రవేశపెట్టింది అన్నవిషయమును ఆయన మనకు ఎరుకపరుస్తున్నాడు. ఇప్పుడు జర్మను యువకులు మెట్రిక్యులేషన్ పరీక్షలో నెగ్గినతర్వాత ఏదో ఒకగ్రామంలో సాగుకానిభూమిని సాగుచెయ్యటంలో ఆరునెలలపాటు పనిచెయ్యకపోతే, విశ్వవిద్యాలయంలో చేరలేరు. ఈరెండు ఉదాహరణలనీ ఆయన ఎందుకు పేర్కొన్నాడంటే, ఒకడు తనసంఘానికి సేవచెయ్యటానికి తనజీవితంలో బహు కొద్దిభాగాన్ని వినియోగించటం అసాధారణం కాదు, ఇదివరకెక్కడా జరగనిదీ కాదు అన్న సంగతిని దృఢపరిచేందుకే. అంతేకాని నిర్బంధపెట్టటంలో ఉండే గొప్ప గుణాలనికాని, నియంతృత్వపరిపాలనయొక్క, యుద్ధంయొక్క గొప్పగుణాలనికాని కొండంత చెయ్యటానికి కాదు. ఈపరిస్థితులవంటి పరిస్థితులు మనదేశంలో ఏర్పాటు చెయ్యాలి (అంటే, ఉద్యమరూపంగా గ్రామాలలో ఉన్న విద్యాబోధకు యువకులంతా, తమ విద్యని పూర్తిచేసి, ఎవరి ఇష్టానుసారంగా వాళ్ళు జీవితంలో అభివృద్ధి చెందటానికి ప్రారంభించక పూర్వం, తమ జీవితకాలంలో ఒకసంవత్సరాన్ని వినియోగించటం మొదలైన పరిస్థితులు) అని ఆయన మనకు సూచన చేస్తున్నాడు. విశ్వవిద్యాలయాన్ని వదిలిపెట్టిన తర్వాత చాలాకాలంవరకు ఏపనీ దొరకకుండా ఉన్న యువకులకు ఒకసంవత్సరం కాలాన్ని గ్రామాలలో వినియోగపరచటం ఏమంత పెద్దనష్టంకాదు. విద్యాధికుల వద్దనుంచీ, పాఠశాలలలోనూ, కళాశాలలలోనూ చదువుతున్న విద్యార్థులవద్దనుంచీ ఇప్పుడు మనంగనక ఓట్లను తీసుకుంటే, విద్యార్థియొక్క జీవితంలో ఒక సంవత్సరం తీసుకుని నిరక్షరాస్యులను అభివృద్ధిచెయ్యటానికి వినియోగించటంయొక్క సమర్థనకై ఓట్లన్నీ. మన మిప్పుడు మన

ంలో కొత్తజీవన పరిస్థితుల్ని అనుభవిస్తున్నాం.
యువకులయొక్క, యువతులయొక్క ఊహలు,
లోచనలు ప్రకోపింపబడిఉన్నై. మనమా ఊహలనీ,
నీ అరికట్టి మనదేశానికి ఉపయోగపడే విధానాల
కి మళ్లించాలి. అట్లా ఉపయోగించకపోతిమా,
దేశచరిత్రలో ఒకగొప్ప అవకాశాన్ని మనం
గొట్టుకుంటున్నా మన్నమాట. మనదేశపు యువ
లయొక్క సేవలను ఉపయోగించుకోటానికి ఇటు
టి ఉద్యమాలను నెలకొల్పాలంటే వాటికి ముఖ్య
తరుణం ఇదే. గ్రామాలని అభివృద్ధి చెయ్యటం
క్క ఆవశ్యకతను ఇప్పుడు ప్రభుత్వమూ గ్రహిం
ది, ప్రజలూ గ్రహించారు. గ్రామాలలో నిరక్ష
స్యతను పోగొట్టటానికి మనయువజనులు ఒక సంవ
రంపాటు గ్రామాలతో సంబంధం పెట్టుకున్న
త్వాత జీవితంలోకి ప్రవేశించినప్పుడు వాళ్ళకి జాతీయ
సమస్యలు బాగా అర్థమవుతాయి, కాబట్టి ఇదేమంచి
ణమని స్పష్టమౌతున్నది. ఇక, విశ్వవిద్యాలయం
కి చేరబోయే మెట్రిక్యులేషన్ పరీక్షలో నెగ్గిన,
విద్యార్థీ బాగా నడపబడుతున్న గ్రామోద్ధర
ద్యమంలో ఒకఏడు తప్పకుండా గడపాలి అనే
యం చెయ్యబడితే దానిలో నియంతృత్వపరిపాలన
లూకు నిర్బంధం ఏమీ లేదు. పోనీ మెట్రిక్యు
షన్ పరీక్షలో నెగ్గినవాడు ఈ ఉద్యమంలో పని
య్యటానికి తగినంత పెద్దవాడు కాడని ఈ ఆలోచ
తోసివేస్తే, పట్టపరీక్షలో నెగ్గినవిద్యార్థి తన పట్ట
ను పొందటానికి అర్హుడయ్యేముందు ఒక సంవ
రంపాటు గ్రామోద్ధరణోద్యమంలో పనిచెయ్యా
నిర్ణయంచెయ్యవచ్చు. విద్యార్థిదశలో ఈ ఒక
వత్సరం ఆపుదలా ఇంకా ఎప్పుడు జరిగినా,
వాంఛనీయం కాదు. మెట్రిక్యులేషన్ వరకూ
వితే చాలు నిరక్షరాస్యులకు కనీసపు విద్య
టానికి ఒక అతను అర్హుడవగలడు. ఒక అతను
విశ్వవిద్యాలయంలో ప్రవేశించటానికి అర్హుడవాలం
, అతను మెట్రిక్యులేషన్ పరీక్షలో నెగ్గిన తర్వాత
ఏడు గ్రామాల్లో సేవ చెయ్యాలని నిర్బంధంపెట్టి
దువల్ల లాభమేమిటంటే: ఏటా మెట్రిక్యులేషన్
క్షలో నెగ్గేవాళ్లసంఖ్య పట్టభద్రుల సంఖ్యకంటె

చాలారెట్లు ఎక్కువ, అందువల్ల, గ్రామాలకు చాలా ఎక్కువమంది 'విద్యార్థి—ఉపాధ్యాయులు' లభిస్తారు. మెట్రిక్యులేషన్ పరీక్షలో నెగ్గినవాళ్లని ఉపాధ్యాయులుగా పెట్టినందువల్ల రాగల లాభాలు చాలా ఉన్నా ఈ లాభాలన్నిటినీ మించగల నష్టం ఒకటుంది. అది ఈ ఉద్యమంలో వీళ్లు భాగం తీసుకోలేనంత చిన్నవాళ్లుగా వుంటారనేది. ఇంకా ఈ యువకుల తల్లి తండ్రులు తమయొక్క భయాలనుగురించీ,హక్కులను గురించీ వాదించి పరిస్థితులని తికమకలు చెయ్యవచ్చు. కాబట్టి, పట్టపరీక్ష అయినతర్వాత విద్యార్థి ఒక సంవత్సరం ఒక గ్రామంలో గడపాలని నిర్ణయించటంకన్న గత్యంతరం లేదు.

కాని, ఇటువంటి సరికొత్త పద్ధతిని అవలంబించటానికి ముందుగానే ఒక ఏర్పాటు (scheme)వుండాలి, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగ తయారు చేసేందుకు. ఈ ఏర్పాటు వుంటే, విద్యార్థులు దీనిలో చేరి పనిచెయ్యగలరు. ఇటువంటి ఏర్పాటును విద్యార్థులే చెయ్యలేరన్న విషయాన్ని మనం చూసేం. విశ్వవిద్యాలయాలు ఈ ఏర్పాటును చెయ్యక పోవచ్చు. ఎందుకంటే,వాటికివాటికి వున్న కాలాన్నంతా ఆక్రమించేందుకు కావలసినంత పని వున్నది. ఇక ప్రభుత్వం. ప్రతి గ్రామంలోనూ బడులనూ, వాటిలో నెలజీతాలు తీసుకునే వుపాధ్యాయులను భరించలేకపోవచ్చు, కాని ఇటువంటి ఏర్పాటును సులభంగా చెయ్యగల శక్తి ప్రభుత్వానికి వుంది. ఇంకా ఈ ఏర్పాటును విజయవంతంగా చెయ్యగలగటానికి కావలసిన అనేక చిన్న చిన్న వసతులు ప్రభుత్వానికే అందుబాటులో ఉంటై. విద్యార్థులకు కావలసిన ఉత్సాహాన్ని మనం ఇవ్వటంతోటే వాళ్లు డబ్బుకేమీ ఆశపడకుండా తమయొక్క నిరక్షరాస్యులైన సోదరులకు, సోదరీమణులకు సేవచెయ్యటానికి సంతోషంగా సిద్ధపడతారు. అటువంటప్పుడు ఈ యువజనుల జట్టుతో నిరక్షరాస్యతా నిర్మూలనానికి ఒక ఏర్పాటును (Scheme) చెయ్యటం ప్రభుత్వానికి ఒక పెద్ద బరువైన పనికాదు, ఆర్థికంగా అయినప్పటికీ, పరిపాలనావిధంగా అయినప్పటికీ. చిట్టచివరికి

అయ్యే డబ్బుకర్చు ప్రతి గ్రామంలోను (అంటే, విద్యనేర్చుకోటానికి ప్రస్తుతం ఏమీ వసతులులేని ప్రతిగ్రామంలోను) ఉండే ఇద్దరు లేక ఎక్కువమంది 'విద్యార్థి – వుపాధ్యాయుల' తిండికీ, వాళ్లు బస చెయ్యటానికీ అయ్యేకర్చులే. ఇటువంటి గ్రామాలన్నిటికీ సరిపోయినంతమంది 'విద్యార్థి – వుపాధ్యాయులు' లేకపోతే, వున్నవాళ్లతో నిరక్షరాస్యతానిర్మూలనసంరంభాన్ని గ్రామాలలో ప్రారంభించి, మిగతా కొరతను తీర్చటానికి కావలసినంత మంది విద్యాధికులలోనుంచి రావలసిందని దేశీయులకు ఒకవిజ్ఞాపన చెయ్యాలి.

ఈ వుద్యమానికి డబ్బు సంబంధమైన చిక్కులు లేనప్పుడు ఇక పాఠ్యవిధానము, 'స్లైడ్ – టేబిల్' మొదలైన చిన్నచిన్న విషయాలకి సంబంధించిన చిక్కులు ఏమీ ఉండవు అట్టే. సాధారణంగా ఒక నిరక్షరాస్యుడు చెప్పుకోతగ్గ అక్షరాస్యుడవాలంటే రెండేళ్లు చాలు. కాబట్టి సులభమైన పద్ధతి ఏదంటే, ఇద్దరు 'విద్యార్థి — వుపాధ్యాయుల' కింద రెండు తరగతులను వుంచటం. ఒక తరగతిలో ఆ సంవత్సరం కొత్తగా చేరిన పిల్లలు వుంటారు, ఇంకొక తరగతిలో ఒక ఏడు చదివి పరీక్షలో నెగ్గిన పిల్లలు వుంటారు. భవిష్యత్తున ఎప్పుడైనా ప్రతి గ్రామపాఠశాలకీ ఇద్దరుకన్న ఎక్కువమంది 'విద్యార్థి – వుపాధ్యాయులు' దొరికితే, బోధించే విషయాలు ఎక్కువ చెయ్యటానికీ, బోధనను ఎక్కువపూర్తిగా చెయ్యటానికి వీలు కలుగుతుంది.

కాబట్టి ఈదేశంలో దగ్గరిభవిష్యత్తులో నిరక్షరాస్యతాసమస్య ఎదుర్కోవబడాలంటే (దేశమంతటా) రాష్ట్రీయప్రభుత్వాల మధ్య, విశ్వవిద్యాలయపు విద్యార్థులమధ్య ఎడతెగని సహకారం Co-operation) వుండాలి. వుండి, ఈపైచెప్పిన ఏర్పాటును రాష్ట్రీయప్రభుత్వాలూ, 'విద్యార్థి-వుపాధ్యాయులూ' విజయవంతంగా చేస్తేనేకాని లాభంలేదు. ఎందుకంటే, ఇప్పటి కొత్తచట్టంకింద కాంగ్రెసు మంత్రులుకూడా ఈదేశమంతటా ప్రతి గ్రామంలోనూ బడులుపెట్టి, డబ్బిచ్చి వుపాధ్యాయులను భరించలేరు, ఈ 'విద్యార్థి-వుపాధ్యాయుల' ఏర్పాటువంటి దాన్ని దేన్నో ఒక దాన్ని అవలంబించకపోతే.

ఈ పైనచెప్పిన దానిలో గ్రామాలలోకి వెళ్లే యువకులను గురించి మాత్రమే మనం ఆలోచిస్తున్నాం కాని యువతులను గురించి ఆలోచించటంలేదు. యువతులు యువకులు పంపబడేటంత సులభంగాకాని, నమ్మకంతోకాని పంపబడకూడదు. పైగా వాళ్లలో మెట్రిక్యులేషన్ పరీక్షలో నెగ్గినవాళ్లు కాని (ఇంకా, పట్టభద్రులుకాని), ఎంతోమంది ఉండరు. అనప్పుడు మందిని గ్రామానికొకత్తె వంతున పంపుదా మనుకోటం తలపెట్టనేకూడదు. సరే—కాని ఈకారణంచేత మాత్రమే వాళ్లు విశ్వవిద్యాలయంలో చేరటానికి పూర్వంకాని, పట్టమును పుచ్చుకోకపూర్వంకాని ఒకసంవత్సరం సేవ చెయ్యకుండా వదలిపెట్టబడకూడదు. ఇప్పుడు ప్రతిపట్టణంలోనూ చాలామంది స్త్రీలున్నారు. రోజులో కొన్ని గంటలసమయంలో వీరు ఖాళీగా వుంటారు. వీరికి విద్యాభివృద్ధిచేసుకోటానికి సరియైన వసతులు లేకపోవటంచేత వీ రాసమయాన్నంతా పూర్తిగా వృథాచేస్తారు. అటువంటప్పుడు ఈ స్త్రీవిద్యార్థు లందరూ తమవిద్యార్థిదశలో ఒకసంవత్సరాన్ని పట్టణాల్లో వుండే ఈస్త్రీలకు, మామూలు పాఠశాల పద్ధతిలోకాని, ప్రసంగాల పద్ధతిలోకాని విద్యాబోధ చెయ్యటంలో గడపటం అసంభవం కాదు.

ప్రస్తుతకాలంలో మనం మనదేశంలో మనుష్యులు దున్నే పొలాల్ని బాగుచెయ్యటానికీ, మనుష్యులు నాటేవిత్తనాలని బాగుచెయ్యటానికీ, మనుష్యులు తమపొలాలు దున్నటానికి వుపయోగించే పశువులను బాగుచెయ్యటానికి ఆతురతతో వున్నాం — కాని, మనుష్యులనే బాగుచేద్దాం అని ఆత్రపడటం లేదు. అనేకవిధాలైన ఆర్థికసమస్యలలో మనం ఆర్థికసమస్యలకి మూలసమస్య అయిన సమస్యను, అనగా మనుష్యుడిని, మరిచిపోతున్నాం. మనుష్యుడికి 'ఓ, న, మః' లు వచ్చినంతమాత్రంచేతనే అతను అభివృద్ధి చెందినవాడుగా అయిపోడని తిరిగి సమాధానం చెప్పటం చాలా సులభం. నిరక్షరాస్యుడు అక్షరాస్యుడయినందువల్ల అతను కొత్త మాధుర్యంలో

నుంచి ఇంకా తక్కువ మూఢత్వంలో పడుతున్నాడని కాదు. అతను మూఢాచారాలలోను, చదువుకున్నవాడు ఏది చెప్తే అదే వేదవాక్కని నమ్మే తెలివితక్కువతనంతోను నిండి వున్న ప్రపంచంలో నుంచి, వెలుతురుతోను, తనకు తాను 'ఇదిమంచి, ఇది చెడ్డ' అని నిశ్చయం చేసుకోగల శక్తితోను నిండివున్న ప్రపంచంలోకి పోతాడు. అక్షరాస్యత ఎటువంటి దంటే తనలో తాను ఏమీ మార్పు చెందకుండా ఇతర పదార్థాలలో సంపూర్ణమైన మార్పు తెప్పించగల ఒక రసాయనిక పదార్థం వంటిది. అక్షరాస్యత, దాని మట్టుకు అది, ఏమీ ప్రాముఖ్యత కలదిగా కనబడక పోవచ్చు. కాని అక్షరాస్యత మనదేశం యొక్క భవిష్యత్తుకు రూపేర్పడ చెయ్యగల జాతీయప్రవర్ధన శక్తులన్నింటినీ బలవత్తరమైన వాటినిగా చెయ్యగలదు. మనజనసంఖ్యలో నూటికి తొంభైవంతులు ఉన్న నిరక్షరాస్యతతో! అది దేశంలోని అతి అభివృద్ధికరమైన మార్పులు చేసే శక్తులన్నింటినీ బలహీనం చేస్తుంది. మానవుడు తన పుట్టుకతోనే కొన్ని హక్కులను కలిగి ఉంటాడంటే, ఆహక్కులలో అతను అక్షరాస్యుడవటం కూడా ఒకటి. మానవుడు తాను చెయ్యగల ఘన కార్యాలలో దేన్నైనా చేశాడంటే, మొట్టమొదట అతను అక్షరాస్యుడవటంవల్లనే చెయ్యకలుగుతాడు దాన్ని. నిరక్షరాస్యుడు కొంచెపు బుద్ధివికాసంతోనే జీవితాన్ని ప్రారంభిస్తాడు కాబట్టి అతను అసంపూర్ణమైనటువంటి, కోరికలు నెరవేరనటువంటి జీవితం గడుపుతాడు. నిరక్షరాస్యులు తాము అక్షరాస్యులై ఉండి ఉంటే తమ జీవితం ఇంకా నిండుకాగలదని తెలుసుకోలేకపోయినప్పుడు విషయం మరీ విషాదకరమౌతుంది. "తను చదువు నేర్చుకోటానికి శక్తుడయిన మనుష్యుడు ఒక్కడయినా సరే అక్షరజ్ఞానం లేనివాడుగా చనిపోయినాడంటే, నేను దానిని అత్యంత విషాదకరమైన విషయమని అంటాను," అని వ్రాశాడు కార్లయిల్. అయినప్పటికీ ఇటువంటి అత్యంత విషాదకరమైన విషయమే మన దేశంలో, మనకళ్లముందర, ముప్పైకోట్లకన్న ఎక్కువమంది జనానికి సంభవిస్తూ ఉన్నది.

దోమ: ఏనుగు

కొలంబోనుండి కాండికి వెళ్లేమార్గమున ఒక రాజకుమారుడు ఏనుగుపై వెళ్లుచుండగా రోడ్డు ప్రక్కనే పచ్చికపైనుండి ఒకదోమ చూచినది. ఏనుగు తన ఆధిక్యతను వెల్లడించుచు నడచుచుండెను: "ఏనుగు గొప్పతనమునుగాని, రాజకుమారుని విలువగల దుస్తులు రాజఠీవి గాని దోమ లక్ష్యపెట్టలేదు. పచ్చికపై కూర్చుండియే ఏనుగును, దాని యజమానుని నిర్లక్ష్యభావముతో చూచెను.

దోమ ఈక్రిందిరీతిగా తన ద్వేషమును ప్రకటించెను, నేనొక పనికిమాలిన చిన్నదోమనని మీరు నిజముగా తలంచుచుందురు. కాని నేను కుట్టినంతనే రాజకుమారుడు చనిపోవును. అంతట యజమానుని గోల్పోయి, తిండిలేక ఏనుగు అడవిలో చచ్చిపోవును."

ఏనుగు దోమ చెప్పినదంతా విని ఈక్రింది రీతిగా ప్రత్యుత్తర మొసంగెను. "పనికిమాలిన దోమా దూరముగా పొమ్ము, నా చర్మము చాల మందముగా నున్నది. నన్ను కుట్టుట నీకు సాధ్యముకాదు. ఇకను నా యజమానుని సంగతా, నీవిషము అతనిపై పనిచేయదు. నానాజాతిసమితి మలేరియా కమీషన్ వారి శిఫార్సును అతడు అనుసరించును. మలేరియా చెలరేగిన దినములలో మలేరియావ్యాధి రాకుండునటుల వీరు దినమునకు 6 గ్రెయినుల వంతున క్వినైన్ సేవించుచుందురు. మలేరియా జ్వరము వచ్చిన వెంటనే 5-7 దినములలో దినమునకు 15-20 గ్రెయినుల వంతున క్వినైన్ సేవించెదరు. 1938 సం॥ మలేరియా కమీషన్ వారి నివేదికలోని 125 పుటలో కమీషన్ వారు క్వినైన్ మలేరియాకు చాల క్షేమమైనమందనియు, నిరపాయముగా అందరు దీనిని వాడవచ్చుననియు దీనిని వాడే విధానము అందరికి తెలియుననియు వ్రాసిరి. దీని విషయమై నీకేమి చెప్పెదవు?"

తలవని తలంపుగా చెప్పినట్టియు, వివేకముతో కూడినట్టియు ఏనుగు సలహా విని దోమ ఆశ్చర్యపడి, ఏనుగుకు ఎక్కువ తెలివి తేటలున్నవని ఒప్పుకొనక తప్పినదికాదు.

ఆలోచనలో మునిగి, దోమ తన స్థానమునకు చేరెను. నిద్రనుండి లేచేటప్పటికి ఏనుగు దాని యజమానుడు చాలా దూరము వెళ్లియుండిరి.

M. E. No. 201.

మాంచాలతో

శ్రీ గుంటుపల్లి వేంకటేశ్వరరావు

మాంచాలశయనగృహం. బాలచంద్రుడు రణోద్యుక్తుడై వీరావేశముతో రా మాంచాల ఆరాత్రి అద్భుట శయనించి పొమ్మంటుంది బాలుణ్ణి. అప్పుడు బాలుడు :

కాయము మాత్ర మిచ్చుట వికాసవిహీనత విల్చె ప్రాణముల్
పోయెడు అశ్వవేగమున పుణ్యరణోర్వికి; జాల మేల కాం
తా! యిడుమా చనంగ భవదాజ్ఞ నకుంఠిత త్యాగబుద్ధి; ఇం
తే యని కోలుపోకుమి మదీయ తిరమా ప్రణయైకభావమున్.

నీ కనుగోనలన్ మసలు నిర్మల ప్రేమ విలోకనాలు బం
దీకృతు సేయజాలు నను ఇప్పుడు సంగరరంగతాండవా
లంకృతసమ్మదోత్సవ విలాసత రోషప్రచండవైరి బా
ణాంకుర తీక్ష్ణపాతములు నై మును ముందున కేగ నెట్టెడున్.

ఇనుపకచ్చులు విడివడ మనసు పొరలి
పులకరించునీ కౌగిలింతలకు మించి
మత్తరిపువీరవారణమార్గణముల
వాడిపోట్లు సౌఖ్యము నాకు వనిత! ఇపుడు.

నీ నవనీత కోమల ఘనీభవ నిర్మల మభావసం
ధానితవాసరంబు లవి దాగియ యున్నవి కాలమందు నె
న్నో ; నను బంపు సౌఖ్యముల నోలల నాడుద మావలన్ సురా
స్థానములన్, యశోభరిత సాంద్ర సుధామధురాంగణంబులన్.

ఏల రవంతజాలము సఖీ! నిముసం బాక హాయనంబు—' మాం
చాలధవుండు వచ్చె రిపుసైన్యము చిందరవంద రౌను మా
కే లభియించు—నిక్కము జయేందిర ' యంచు స్వకీయు లాడువా
క్యాళిని విన్నయప్పుడె సుమా! — మనదంపతిజన్మ ధన్యమా.

శత్రుసంఘము పచ్చినెత్రు పశ్చిమవీథి గ్రొత్త జేగురురంగు హత్తవలయు
పలనాట దిరుగాడు ప్రతిపక్షీనోట మాంసపుముక్కగని వెదజల్లవలయు
బ్రహ్మనాయని కడ్పుపంట ఈత డన వైరి వీరు లెదల తాండవించవలయు
రాచపాడి దొఱంగి రాయబారిని జంపె నరసింహుమూర్ధంబు నఱకవలయు

కదనరంగవిశ్వ విహారకాంతు జూచి
వేలుపులు పూలవాన గుర్పింప బ్రీతి
సిగ్గు దొలుకాడు ఆ జయశ్రీ వరింప
ఇంతి! ఆశ్లేషసుఖము నీ కిడగవలయు.

ఇంత వచింప నీ విమల హృద్య మనోహర భావ మొంచియే—
కాంత! స్వశక్తిహీనమయి కాళులు ముందున కేగలేవు ఆ
వంతయు వంత లేక 'ఘనప్రాక్తనవైభవశౌర్యరక్షదీ
గ్దంతియబాలుడం' చని జగంబున బ్రేముడి సాగనంపుమా.

లేతచివురుచేతుల నెత్తి జోత లిడుచు
పాదముల నొత్తి ప్రార్థింపవలదు - వలదు -
బాలచంద్రుమనము వెన్నవంటి దెపుడా?
ఇపుడు వజ్రాతి కఠిన మింకేల బేల?

(బాలచంద్రుడునుండి)



శాతవాహన యుగము: ఆంధ్రుల ఔన్నత్యము

[క్రీ. పూ. ౨౨౫—క్రీ. శ. ౨౨౫]

శ్రీ మంథా సూర్యనారాయణ,

ప్రపంచమందు వన్నె కెక్కి విరాజిల్లిన నాగరికజాతులలో ఆంధ్రజాతి గరీయసి. ఈ ఆంధ్రజాతి నాగరికత ఏ యుగంలో ప్రారంభమయినదో గ్రహించడానికి అలవి కాదు. చారిత్రకపరిశోధకులు కాలగర్భంలో ఎంత వెనుకకుపోయి చూచిన అంత వెనుకటి వరకు ఆంధ్రజాతీయ ఔన్నత్యము కనబడుతూనే ఉంది. నేటికి ౨౦౦౦ సంవత్సరములకు పూర్వము అశోకచక్రవర్తికాలమునాటికే ఆంధ్రులు మహోన్నతస్థితిలో ఉన్నట్టు యవనరాయబారి మెగాస్తనీసు రచనలనుపట్టి తెలుస్తూంది.

అంతకుపూర్వమే ప్రజలు ఒక జాతీయతను పెంపొందించుకొనినవారుగా రామాయణాది పురాణములవల్లను, బ్రాహ్మణములవల్లను తెలుస్తూంది. అశోకుని అనంతరము శాతవాహనచక్రవర్తులు ౪౫౦ సంవత్సరములు అఖండవిజయములతో మన ఆంధ్రదేశమును పరిపాలించిన విషయం ఎల్లరకును తెలిసినదే. శాతవాహనులు పరిపాలించినకాలం ఆంధ్రచరిత్రలో ఒక స్వర్ణయుగం. ఈవంశానికి మూలపురుషుడు ఆంధ్రవిష్ణువు. రాజధాని ధాన్యకటకము. ఈతనితరువాత కృష్ణ అనే రాజు గంగాతీరమున మగధచక్రవర్తులను జయించి మగధరాజ్యాన్ని ఆంధ్రరాజ్యంలో కలిపివేసెను. ఈ వంశంలో గొప్పవాడు గౌతమీపుత్ర శాతకర్ణి. ఈతడు వీరశిఖామణి. ధనుర్విద్యాకోవిదుడు. పశ్చిమ హిందూదేశమును పాలించుచున్న యవనరాజులు పహ్లవులు, శకులు మొదలయిన రాజులను జయించి తనరాజ్యాన్ని పశ్చిమతీరమువరకును వ్యాపింపజేసెను. క్రీ. శ. ౨౨౫లో ఈ వంశం అంతరించినట్టు తెలుస్తూంది.

శిల్పకళాచాతుర్యము

ఆంధ్రజాతి శిల్పకళలో అద్వితీయమయిన చాతుర్యాన్ని చూపించింది. ఆనాటి ఆంధ్రుల శిల్పనైపుణికి సాక్షి అమరావతీస్తూపము. ఈస్తూప నిర్మాణకాలం క్రీ. పూ. మూడవశతాబ్ది అని చారిత్రకులు నిరూపించారు. అంటే నేటికి ౨౨౦౦ సంవత్సరములకు పూర్వం అన్నమాట. ఈ ప్రదేశమున ఒకానొకప్పుడు ఒక మహాపట్టణముండేదట. ఆ పట్టణము పేరు ధరణికోట. ఇదియే ధాన్యకటక మేమో అని చారిత్రకుల ఊహ.

ఈ స్తూపమునకు నిర్మింపబడిన చలువరాతి పలకలపై అత్యద్భుతములైన విగ్రహాలు చెక్కబడి ఉన్నాయి. ప్రేమమతాన్ని బోధించి, జీవహింసను రూపుమాపిన బుద్ధభగవానుని స్మారకచిహ్నంగా నెలకొంది ఈ స్తూపం. ఇందుపైన చెక్కబడిన విగ్రహాలన్నీ బౌద్ధమతాన్నే బోధిస్తున్నాయి. జ్ఞానముద్రలో నున్న బుద్ధుడు, పుష్పాలను కొనిపోతూన్న పరిచారికలు, నాగులు, బోధివృక్షము మొదలయిన దృశ్యాలు చాల భావికముగా చెక్కబడినవి. బుద్ధభగవానుడు, ఒకొక్కచోట అనుచరులతో కూడ నిలుచున్నట్టు, ఇంకొకచోట బోధించుతూన్నట్టు చక్కగా చెక్కారు శిల్పులు. సుందరవదనారవిందముతో శిష్యులకు ప్రేమమార్గము ఉపదేశించుచున్న చిత్రము చాల స్వాభావికంగాను, భక్తి ఉద్దీపించగలదిగాను ఉన్నదని శిల్పశాస్త్రలాక్షణికులు మెచ్చుకొన్నారు.

స్తూపముమీద ఒకపెట్టె, దానిమీద ఒకరాతిగొడుగు లవు. దేవతలు, యక్షులు, నాగులు ఈ గొడుగుదగ్గ కు ఎగిరి వెళ్లుతూన్నట్టు చమత్కారమయిన చిత్ర ులు చిత్రింపబడి ఉన్నాయి.

ఈ స్తూపనుపైన చెక్కబడిన చైత్యములో ెండు చక్రస్తంభాలు ఉన్నాయి. ఈ రెండూ రమా ుమి ౬ అడుగులు ఎత్తుగలిగి ఒకదాని కొకటి అంతే ూరంలో ఉన్నాయి. ఇరుప్రక్కల మనుష్యులు, ృగాలు చెక్కబడి ఉన్నాయి.

మీదని మూడు సింహాలు, ఆపైని చక్రముకలవు. ఈ చక్రంపైని ఉద్రేకంతో మైమరచి నృత్యంచేస్తూ ్న దేవదాసి, ఆపైని ఒకయక్షుడు కలరు. ఎంతో ార్యదీక్ష, ఓరిమి ఉన్నగాని ఇన్నివిషయములు ప్రత్యేకించి రాతిపైని మలచుట సాధ్యం ాదు. అమరావతీ శిల్పికి సాధ్యంకాని చిత్ర చన లేదు. ఏనుగులు, పులులు, గుర్రాలు, పక్షులు ుదలైనవానిని చాల వాస్తవికంగా చిత్రించాడు. ునుష్యుల ముఖలక్షణాలలో, వింత, ఆశ్చర్యం, ాంతభావాలు, మరొకచోట కరుణరసం తొణు ాడే భావాలను చిత్రించాడు. జనసమూహంలో ాజులు, రాణులు ముఖలక్షణాలనుబట్టి గ్రహించు ా నేటంత చక్కగా నిర్మింపబడిరి. .కానొకప్రక్కను చెక్కబడిన యుద్ధదృశ్యంలో రరసం ఉట్టిపడుతూంది. అశ్వారూఢులైన సైనికులు స్త్రులుదూసి శత్రువులను వీరావేశంతో ఎదుర్కొంటూ ్నట్టు వున్న దృశ్యాన్నిచూస్తే, ఎంతపిరికిపందకైనా క్తం కాకెక్కక మానదు. దానికి సమీపంగానే ృంగారరసప్రధానమయిన నృత్యగాన కళాప్రద ్శనం. ఇంత నిర్మయంగా, స్వాభావికంగా, మనో ంజకముగా వర్ధిల్లిన శిల్పవిద్య కాలగర్భంలో కలసి ోయింది.

సాంఘికజీవనము

ఆనాటిప్రజల జీవనవిధానము చాల మెచ్చు ా తగ్గది. స్త్రీలకు ఘోషా లేనేలేదు. రాణివాసము స్త్రీలుకూడ బాహాటముగా కొలువుకూటములకు వచ్చే వారు. వారు ధరించే దుస్తులు బహుస్వల్పము. స్త్రీలు, పురుషులు చెంలబట్టను మాత్రమే ధరించేవారు. శ్రీ మంతులు చాల సన్ననిదుస్తులను ధరించేవారు. చేతులకు విపరీతంగా ఆభరణాలు ఉండేవి. అజంతా, అమరా వతి చిత్రాలలో స్త్రీపురుషులు అన్యోన్యంగా కలసి వుండడము చూస్తే ఆనాటిస్త్రీలకు సంఘంలో వున్న స్వాతంత్ర్యము, పురుషులకు వారిపైని గౌరవభావం బోధపడుతుంది. అప్పుడు ప్రజలు అనుభవించిన భోగం వర్ణనాతీతం. అజంతాచిత్రాలలో శ్రీమంతులు అలంక రించుకొనే దృశ్యాలను చూస్తే తెలుస్తుంది. ఒక్కొక్క స్త్రీకి అనేకమంది పరిచారికలు ఉండేవారు. చిలుకలను, నెమిళ్ళను, కుక్కలను, వినోదార్థము పెంచుకొనేవారు. ప్రజలకు చిత్రకళయందు అభిరుచి మెండు. ఇందుకు అమరావతిస్తూపం, అజంతాచిత్రాలు సాక్ష్యమిస్తు న్నాయి. సంగీతసాహిత్యములలోకూడ గొప్పకృషి చేసినవారే అప్పటి ఆంధ్రులు.

పురుషులుకూడా ఆభరణాలను ధరించడం ఆరోజులలో ఒకనాగరికత. అజంతా అమరావతి చిత్రాలలో పురుషులు చెవులకు వలయములు, చేతికి కడియములు, కంఠానికి హారాలు ధరించేవారు.

స్త్రీలు రవికెలు తొడిగికోవడంకాని, పైట వేసుకోవడంగాని ఎరుగరు. రాజు తనతొడలపైని తన ఇరువురు భార్యలను కూర్చోపెట్టుకొనివున్న చిత్ర మునుపట్టి ఆకాలంలో బహుపత్నీత్వం ఉన్నట్టు తెలుస్తుంది.

శాతవాహన యుగంలో ఆంధ్రప్రజలు సంపూర్ణ శృంగారప్రియులు. అప్పటివాఙ్మయమే వారి అభిరుచు లను తెలియచేస్తూంది. గాథాసప్తశతి అనే కావ్యసంపు టములోగాని, అజంతా అమరావతి చిత్రములలోగాని శృంగారభావములేని తావే లేదు. కాని గృహస్థాచార ములు చాల నీతిమంతంగానే వుండేవి. భర్త ఊరులో లేనప్పుడు భార్య అలంకరించుకొనుట చాలా దోష ముగా తలచేవారు. అలాగువచ్చే భర్త ఊరలేని స్త్రీ పగటి పూట నిద్రించుట రాత్రి నిద్రలేమిని సూచించి అను మానాస్పద మగునని పగటిపూట నిద్ర కులకాంతలకి నిషేధించేవారు. ఈ లాంటినీతులు ఎన్నో గాథాసప్త

శతిలో ఉన్నాయి. గుణాఢ్యుడు రచించిన బృహత్కథలలో సహగమనం ఆచారం ఉన్నట్టుకూడా తెలుస్తుంది. తప్పుచేస్తే స్త్రీలనుకూడా కారాగృహంలో ఉంచి శిక్షించేవారు. ప్రయాణార్థమై పోవునప్పుడు శుభం కలిగేందుకు మామిడిచిగుళ్లను కోసి నీళ్లతోనున్న చెంబులో నుంచి వీధి గుమ్మంవద్ద వుంచేవారట. ఈలాటివిషయాలు ఎన్నో వాఙ్మయంలో కనబడుతున్నాయి.

శృంగారప్రియులయిన పురుషులు రసికు లని వేరే చెప్పనక్కరలేదుకదా. ఔదార్యంతో స్త్రీలకుకూడా సమానగౌరవం ఇవ్వడం, ఒక్కొక్కప్పుడు వారికి లోకువరై వారి అనుగ్రహాన్ని పుచ్చుకోవడం, వారి రసికతయొక్క లక్షణం. స్త్రీలపట్ల రసికతి ఏలాగున వుండేదో తెలిసేందుకు ఒక్కవుదాహరణం చాలును. ప్రియురాండ్రు తమమీద అలిగితే అలక తీర్చేందుకు ఆఖరు వుపాయం వారికాళ్లమీద పడి ప్రార్థించడమే. అంతటితో భార్య కోపం వదలి భర్తని మన్నిస్తుంది. లేక భార్య పంతం వదలక మన్నించక విడిచిందా వారి దాంపత్యం ఆనాటితో సరి. ఈ విషయం ఈ క్రింది పద్యంవల్ల తెలుస్తుంది.

ఆ॥ "చెడుగుదాన! కాళ్లబడినాడు నీపతి
ఇంకనైన లేవనెత్తవేల?
వలపు లెంకగట్టివారిన వయ్యును
ఇదియె విషము వానికెల్ల మేర."

(గాథాసప్తశతి).

పశ్చిమాంధ్రదేశం (**West coast**) లో శాతవాహనుల శాసనములవలనను, విదేశనావికుల రచనల వలనను ఆంధ్రదేశపు ధనసంపత్తి, దేశీయుల ఉదార స్వభావము, విదేశీయులతో వర్తక వ్యవహారములు తెలుస్తవి. తూర్పున చైనావరకును, పశ్చిమమున ఈజిప్టు, రోము దేశములవరకును ఆంధ్రము వర్తకము జరిపేది. దేశమునుండి ఎగుమతి అయిన వస్తువులలో "మస్లిన్" ఒకటి. ఈ "మస్లిన్" బట్ట, రోము దేశీయులు ఎత్తుకుసరి ఎత్తుబంగారమునిచ్చి కొనుక్కొనెడువారు. రోము దేశములో ఈబట్టను ధనవంతులయిన స్త్రీలు ఎంతో విలువకైనను కొనుక్కొని అతిప్రీతితో ధరించెడివారట. ఈబట్టలు చాల సన్నవిగా ఉండుటచే గాలినే దారముగా తీసి బట్టలను నేసిరేమో అని భావించేవారు. ఈబట్టల ఎగుమతివలన ఆంధ్రదేశంలో, ఈజిప్టు, ఇటలీ దేశములనుండి వచ్చిపడిన బంగారం అపారం. కొన్నికొన్ని భూప్రదేశాలు త్రవ్వినప్పుడు నేటికికూడా మనదేశంలో పూర్వపు రోమను బంగారపు నాణెములు దొరుకుతున్నాయి. అప్పుడు విదేశాలతో వర్తకం ఒంటరిగానే కాకుండా, ఉమ్మడిగాకూడా జరిగేది. వర్తకు లందరూ సంస్థల నేర్పరచుకొని ధనమును పోగుచేసి, వర్తకానికి పెట్టుబడి పెట్టుకొనుచుండెడివారు. వారు ధనమును నిలువచేసికొనెడు సంస్థలు ఒకవిధమయిన బేంకులవలె ఉండేవి. శాతవాహన చక్రవర్తుల నాణెములు "ఓడ"ముద్ర గలిగినవి కొన్ని కనపడుతున్నాయి. దీనినిపట్టి రాజులు వర్తకమును ఎక్కువగా ప్రోత్సహించేవారో లేక తామకూడ వర్తకములో పెట్టుబడిపెట్టి స్వయంగా వర్తకము చేసేవారో అనే ఊహ కలుగుతుంది. లేకుంటే వర్తకులకు ఓడప్రయాణములందు చెల్లుబడి అయేందుకు ప్రత్యేకముగా ముద్రింపించిన నాణెములైనా అయివుండాలి. ఏది ఎట్లున్నను మనదేశంలోకి బంగారు అపరిమితంగా ప్రవహింప జేసినంత వర్తకం ఖండాంతరములతో నుండెడిదని తెలుస్తుంది. మంచిముత్యములను, రత్నములనుకూడ ఎగుమతి చేసెడివారు.

రోము దేశంలో బంగారం యావత్తు ఆంధ్రము మొదలయిన విదేశములకు పోవడం రోమను సామ్రాజ్యపతనానికి ఒక కారణ మని రోము దేశచారిత్రకులు చరిత్రలో రచించారు. ఇప్పుడు అమెరికా దేశం ఎంత ధనవంతంగా వుందో, ఆంధ్రదేశం అప్పుడు అంత ధనవంతంగా వుందని చెప్పడం అతిశయోక్తి కానేరదు.

శాస్త్రాభివృద్ధి

రసాయనాది సమస్తశాస్త్రములు తొలిసారి కృషిచేసినది ఆంధ్రదేశములోనే అని చారిత్రకుల అభిప్రాయము. సర్వవిద్యాపారంగతుడైన నాగార్జునస్వామి రసాయనశాస్త్రానికి మూలపురుషుడు. మహాయానబౌద్ధమతాన్ని దిద్ది వర్ధిల్లజేసిన మహాజ్ఞాని ఇతడే.

వైదికమతానికి శంకరుడు ఎట్టివాడో బౌద్ధమతానికి ఈ మేధావి అట్టివాడు. ఇతడు నాగులకు పునికిపట్టయిన పాతాళలోకంలోకి పోయి జ్ఞానోదయాన్ని పొందేడని చాల కథలు చెబుతున్నాయి. ఈ పాతాళలోకం సింహళద్వీపం తప్ప మరొకటి కాదని చారిత్రకుల ఊహ.

ఈ మేధాశాలి కృషిచేయని శాస్త్రము ఒక్కటి లేదు. తాను అంతర్ధానం అయ్యేశక్తిగల సిద్ధపురుషుడట. "ఖగోళశాస్త్రము" "ఆయుర్వేదము" "ఆరోగ్యశాస్త్రము" "బౌద్ధధర్మము" "వేదములు" "వ్యాకరణము" మొదలయిన విద్యలయందు అసమాన ప్రజ్ఞావంతు డని హియాన్ సాంగ్ పండితుడు తన డైరీలో వ్రాసుకొన్నాడు. నాగార్జునుడు కవిత్వముకూడ చెప్పగలడట.

ఈతనితరువాత రచింపబడిన వైద్యగ్రంథములు ఈతనిని స్తుతిస్తున్నాయి. వనమూలికలను వాటిలక్షణముల ప్రకారము విభజించి, అవి మానవశరీరముపైని ఏవిధంగా పనిచేస్తాయో అనేపరిశోధనక్రియ ఈశాస్త్రజ్ఞుని యాజమాన్యముక్రిందనే జరిగినది. పాదరసమును, క్షారాలను చూర్ణము చేసేవిధం తొలిసారి కనిపెట్టిన దీతడే. సుశ్రుతమును పరిశోధించి, కాక్షపుటతంత్రమును, ఆరోగ్యమంజరి అనేగ్రంథాన్ని స్వయంగా రచించాడు.

ఇదికాక, గ్రహముల సంచారము, గ్రహములు భూమిమీద ప్రసరింపచేస్తూన్న తేజము, అందువలన కలిగిన ఫలములు విశదీకరించి రచించిన సిద్ధాంతి ఇతడే. ఈశాస్త్రాన్నే గుప్తచక్రవర్తుల కాలంలో వరాహమిహిరుడు మొదలయిన ఖగోళశాస్త్రజ్ఞులు అభివృద్ధిచేసి ప్రకాశింపచేశారు.

రసాయనశాస్త్రములో ఈతడు చేసిన పరిశోధనల ఫలితములు ఈనాటికి కూడ ప్రమాణములే. ఇప్పుడు నాగార్జునకొండమీద శిథిలమయి వున్న బౌద్ధక్షేత్రము ఒకానొకప్పుడు అసమాన మేధాశాలులైన శాస్త్రపరిశోధకులకు కర్మాగారమై విరాజిల్లెడిది. నాగార్జునస్వామి వీరికెల్లరకు నియంతయై పరిశోధనలను జరిపేవాడు. నాగార్జునుడు రాళ్లను బంగారముగా మార్చేవాడని హియాన్ సాంగ్ రాశాడు. ఇటువంటి అద్భుతవిషయాలను చరిత్రలో చదువగానే ఆంధ్రుల హృదయాలు వుప్పొంగిపోతాయి. ఇట్టివిద్యలు నేడు అంతరించిపోవడంచేత, ఈ విషయాలు అసత్యములేమో అనే అనుమానాలుకూడా కలుగుతూ వుంటాయి. నాగార్జునుడు ఎన్నో గ్రంథాలు రాశాడు. కాని అవి చాలామట్టుకు చెదపురుగుల పొట్టలలో జీర్ణించిపోయి వుంటాయి.

సారస్వతోపాసకులయిన హియాన్ సాంగ్ వంటి మహనీయులు మాత్రం కొన్నిటిని పొందుపరచుకొని దాచుకొన్నారు. అవే లోకానికి మిగిలేయి. తదితర గ్రంథములు చైనా, మంగోలియా, టిబెట్, దేశాల భాండాగారాలలో ఏమారుమూలలనో అజ్ఞాతవాసం చేస్తూవుంటాయని నాఊహ. దేశబద్ధానురాగులైన పరిశోధకులు శోధిస్తే దొరుకుతాయేమో. ఇప్పటికి దొరికిన గ్రంథాలలో కొన్ని ఈక్రింద వుదాహరిస్తున్నాను.

౧. ప్రజ్ఞానపారమితశాస్త్రము
౨. ప్రజ్ఞామూలశాస్త్రటీక
౩. ప్రజ్ఞాప్రదీపశాస్త్రకారిక
౪. మూలమాధ్యమికశాస్త్రము
౫. శూన్యసప్తతి
౬. మధ్యాంతానుగమశాస్త్రము.
౭. దశభూమి విభాగశాస్త్రము
౮. ప్రమాణవివేచనము
౯. విగ్రహవ్యావర్తనీకారిక

హియాన్ సాంగ్ సన్యాసి స్వప్నభ్రాంతిని వెరగుపడి వర్ణించిన సంఘారామము వర్ణన ప్రతి ఆంధ్రుడును చదువవలసినదే.

"నాగార్జునునకై శాతవాహన చక్రవర్తి ఒక కొండను ౫ అంతస్తుల ఆలయంగా చెక్కించాడు. ౧౫౦౦ మంది బౌద్ధ సన్యాసులు నివసించడానికి గదులుగలవు. ఒక్కొక్క అంతస్తుకి ఒకవిహారం, ఆవిహారంలో ౬ అడుగులు ఎత్తుగల్గిన బుద్ధభగవానుని బంగారు ప్రతిమ కలవు. గొప్పపుస్తకభాండాగారం ఇందులో వుండేది. పండితులూ సన్యాసులూ ఎప్పుడూ

తర్కిస్తూ వుండేవారు" ఈ విషయాలనుపట్టి ఆలోచిస్తే ఇది ఒక విశ్వవిద్యాలయమని ఊహింపవచ్చును. ఈ విశ్వవిద్యాలయం భారతదేశంలో వర్ధిల్లిన తక్షశిల, నాలంద, విక్రమశీల మొదలయిన విద్యాలయాలకన్న చాలపెద్దదేమో అనిపిస్తుంది. వేదాంత, విజ్ఞానవిషయములలో ఇంతకృషి, పరిశోధన మరెచ్చటను కానరాదు.

మతములు

క్రీ. పూర్వపు శతాబ్దులలో బ్రాహ్మణమతము ప్రాముఖ్యంలో ఉంది. క్రైస్తవ శతాబ్దులనాటికి బౌద్ధమతము ప్రబలినట్లు గోచరిస్తుంది. శాతవాహన వంశంలో మొదటి చక్రవర్తులు బ్రాహ్మణమతోద్ధారకులు. గౌతమీ పుత్ర శాతకర్ణి తాను ఏకబ్రాహ్మణుడ నని తన శాసనములలో చెప్పుకొన్నాడు. రాజులేకాక సామంతులుకూడా బ్రాహ్మణమతాన్నే అవలంబించుచు పండితులను పోషించుచు వచ్చేవారు. దేవాలయములను కట్టించి గుహాలను దొలచి ప్రజలకు భక్తులకు ఇస్తూ వుండేవారు. దేశము, తొలి రోజులలో విదేశీయులగు యవనులు, శకులు, పహ్లవులు మొదలయినవారికి ఘంటాపథమయి యుండెను. వీరు బ్రాహ్మణమతాన్ని స్వీకరించి పోషించినట్లు కనబడుతుంది. అప్పటి దానకర్తల శాసనాలలో యవనుల పేర్లు విరివిగా కనపడుతున్నాయి. రానురాను వీరు బ్రాహ్మణమతాన్ని విసర్జించి మహాయానబౌద్ధమతాన్ని స్వీకరించారు. నాసిక శాసనములో ఉషవదత్తుడు ఒక కొండను మఠముగా దొలచి బ్రాహ్మణులకు నివాసార్థము ఇచ్చినట్లు వుంది. లక్షమంది బ్రాహ్మణులకు భోజనముకూడా పెట్టినట.

క్రైస్తవ శకం ప్రారంభంలోనే బౌద్ధమతం ప్రారంభమయింది. హీనయానము మహాయానములోనికి మారింది. మహాయానమతానికి పితామహుడు నాగార్జునుడే. పుట్టినిల్లు తెనుగుదేశమే.

మహాయానమతప్రచారము

మొట్టమొదట బుద్ధభగవానునిచే ఉపన్యసింపబడిన బౌద్ధమతాన్ని హీనయాన మంటారు. ఈ మతానికి ముఖ్యాను సర్వ్రవర్తన. విగ్రహారాధన లేదు. యజ్ఞాలు చేయుట నీచము. భగవంతుడు వున్నాడా లేడా అనేప్రశ్నతో ఈమతానికి ప్రసక్తిలేదు. ఈ విశ్వానికి అంతటికీ భగవంతుడు సృష్టికర్త అని నమ్మరు బౌద్ధులు. వారికి కర్మే ప్రధానము. సత్కర్మ ఆచరించినవాడే నిర్వాణమును పొందుతాడని వారి సంపూర్ణ నమ్మకము. కాబట్టి హీనయానమతం బ్రాహ్మణమతానికి ఎదురుముఖ మయి వుంది.

మహాయానమతంలో కొలకణాలు చాలమట్టుకు మారిపోయినాయి. భగవంతుడు వున్నాడనే నమ్మకకలిగింది. బుద్ధుడిసే భగవంతునిఅవతార మన్నారు. బుద్ధుని విగ్రహానుచేసి ఆలయంలో వుంచి కొలుచుటను ముక్తిసాధనంగా ఎంచేవారు. పూజలు వుత్సవములు చేస్తూ వుండేవారు. ఇప్పుడు మనం చూస్తున్న రథయాత్రోత్సవములు ఆకాలంలోనే ప్రారంభమయినాయేమో అని తోస్తుంది.

హీనయానమతానికి మూలకట్టు అయిన కర్మసాధనాన్ని విడిచివేసి ఆధ్యాత్మిక, విజ్ఞానవిషయాలను సాధించడం ప్రారంభించారు మతోద్ధారకులు. ఈ ఆలోచనలలో విపరీతంగా మేధాశక్తి వినియోగపడుట వల్ల, తర్కశాస్త్రములు, న్యాయశాస్త్రములు, ఎన్నో అవతరించాయి.

వైదికమతాన విజ్ఞానపూరితములయిన ఉపనిషత్తులు రచింపబడిన యజుర్వేదకాలము ఎటువంటిదో, బౌద్ధమతచరిత్రలో ఈకాల మట్టిదే. అమరావతివిశ్వవిద్యాలయంలో ఆనాడు అద్భుతమయిన మేధాశక్తి రవిలి ఆసేతు హిమాచలపర్యంతము ప్రకాశించింది. సన్నగిల్లిపోతూన్న బ్రాహ్మణమతానికి బ్రాహ్మణవిజ్ఞానానికి కేలూత ఇచ్చి ఆలింగనంచేసుకొని, దానితో ఐక్యమయి ప్రస్తుత హిందూమతాన్ని వేలెత్తి చూపించింది ఈమహాయానమతమే.

ఈమతానికి మూలపురుషుడు నాగార్జునస్వామి అయితే, ప్రచారముచేసినవాడు ఆర్యదేవుడు. ఈతడు నాగార్జునిని అనుచరులలోకెల్ల గొప్పవాడు.

ఈనాడు గాంధిమహాత్ముని అసహాయోద్యమమతాన్ని మాలవ్యావంటి వక్తలు దేశం అంతటా ప్రచా

ంచేసినట్లే ఇతడు మహాయానమతాన్ని యావద్భార
తాన్ని ప్రచారంచేయ సమకట్టిన సాహసికుడు. కాని
రాప వీరాతడు ఎంతోకాలం ఈవుద్యమాన్ని సాగించ
లేక పోయినాడు. ప్రతికక్షకు చెందిన అసూయాపరు
డెవ్వడో ఇతనిని హత్యగావించాడట. తనజీవితంలో
దేశం చాలమట్టుకు పర్యటనముచేశాడు. కోసలపాటలీ
పుత్రను మొదలయిన పట్టణములలో తీర్థికులకు ప్రతి
కనాయకులతో వాదించి సంపూర్ణమయిన విజయం
పొందాడు. నాలందసంఘారామములో గొప్పగౌరవము
పొందాడు. "శతశాస్త్రము" "చిత్తవిశుద్ధిప్రకరణము"
ఇతను రచించిన గ్రంథాలలో కొన్ని. ఈ రెండుపుస్త
కాలలోను బ్రాహ్మణమతాన్ని, అందులోని మూఢ
నమ్మకాలను ధిక్కరించేను. ఈతర్కపండితుడు
ధాన్యకటకానికి దక్షిణంగా ఒకకొండగుహలో వుండే
వాడు. "మహాయాన శాస్త్రము" "ప్రజ్ఞాన దీప
శాస్త్రము" "సాంఖ్య తర్కజ్వాల" ఇతని గ్రంథా
లలో ముఖ్యమయినవి.

ఇతని తరువాత దిఙ్నాగుడు ప్రసిద్ధికెక్కిన
యో గా చా రి. (అప్పటికి శాతవాహనవంశం
ంతరించింది) ఇతని నివాసంభూ
ంధ్ర దేశమే. మహారాష్ట్ర, ఓఢ్ర
దేశాలలో పర్యటనము చేసి అనేకమంది తీర్థకులను
ద్ధులనుగా చేశాడట. ఒరిస్సాదేశంలో, రాజుమ
ంత్రిని తనమతంలోనికి కలుపుకొని పదిఆరు మహా
హారాలను నిర్మించి, కళింగలో శాశ్వతంగా బౌద్ధ
మతాన్ని నెలకొల్పేడు. "మతను" "అధ్యాత్మవాదము"
ఈరెండు వేరువేరు విషయములని నిరూపించిన తర్క
వాది. "ప్రమాణసముచ్చయము"(**Law of Evidence**)
అనే మహాకావ్యానికి కర్త. ఈగ్రంథరాజము తరువాత
వృద్ధిజెందిన న్యాయశాస్త్రానికి కంతటికీ ప్రమాణముగా
పరిగణింపబడుతూ వచ్చింది. ఈ అఖండపండితుడు
ఏడాలుశాస్త్రములు రచించాడని ఇండియాను చూడ
వచ్చిన హియాన్‌సాంగ్ పండితుడు చెబుతున్నాడు.

వీరేకాక, అమరావతి, నాగార్జునకొండ,
జగ్గయ్యపేటవద్ద దొరకిన శాసనాలలో అనేకమంది
పండితులపేర్లు కనబడుతున్నాయి. వారిచరిత్రగాని,
కృతులుగాని దేశంలో కానరావు. భావిపరిశోధనల
వలన చాలావిషయములు తెలుస్తవి.

వాఙ్మయము

మహదైశ్వర్యముతో తులతూగి, లలితకళలలో అద్వితీయమయిన చాతుర్యాన్ని, రసాయనాది శాస్త్రములలో అపారమయిన పరిశోధనాశక్తిని చూపి లోకమున కంతటికీ చాటిన ఆంధ్రజాతి అద్భుతమయిన వాఙ్మయాన్ని పొందుపరచిందని చెప్పడంలో అతిశయోక్తిలేదు. కాని మన దురదృష్టంచేత ఆకాలపు గ్రంథాలు చాలమట్టుకు అంతరించి పోయినాయి. ఇప్పుడు మనకు మిగిలిన గ్రంథాలు రెండుమాత్రమే. హాలుడనే శాలివాహనచక్రవర్తి మహాకవుల పద్యాలను యేర్చికూర్చుకొనిన పద్యసంపుటి ఒకటి; రెండవది గుణాఢ్యుడనే మహాకవీశ్వరుడు రచించిన బృహత్కథ. ఇది యేడులక్షల కథల సంపుటి. అందులో ఒకలక్ష కథలుమాత్రం కథాసరిత్సాగరం అనే పేరుతో మనకు మిగిలినవి. ఇది వచనవాఙ్మయము. శాలివాహనుని పద్యముల సంపుటికి, గాథాసప్తశతి అని పేరు. ఇందులో యేడువందలపద్యాలున్నవి. అసంఖ్యాకులయిన కవులు, కవయిత్రుల పేర్లు యీగ్రంథంలో కనబడుటబట్టి, విద్య మహోన్నతంగా అభివృద్ధిపొందినదని వేరే చెప్పనక్కరలేదు. కావ్యకర్తలు అంతమంది వున్నప్పుడు ఎన్నివేలగ్రంథములు రచింపబడినవో, మన మూహించుకోవచ్చును. కాని అపారమయిన వాఙ్మయము రూపుమాసిపోయింది. దీనికి కారణము తరువాతి యుగములలో వచ్చిన మతయుద్ధములు, జాతివైషమ్యము లని నేను తలుస్తాను. ఏది ఎటులయిన, శాతవాహనయుగంనాటి ఆంధ్రులకీర్తి చరిత్రలో ఈనాటికిని నిలబడివుంది.

ఈ వాఙ్మయంమాత్రము చాల చిత్రమయినది. ప్రజలకు సులువుగా బోధపడే ప్రాకృతభాషలో, జానపదులు, బీదలు, సంసార్లు మొదలయిన వారిజీవితాన్ని కవులు లలితంగా వర్ణించినారు. బ్రాహ్మణ (వైదిక) వాఙ్మయానికి సంబంధించిన విషయములేమీ ఇందు కానరావు. రామయాణ మహాభారత

లాది పురాణము లేవీ ఆనాటికవులు చేర్కొనలేదు, సరిగదా పురాణవిషయము ఏదానికినికూడ ఒక్క సూచనహూడ లేదు. దీనినిపట్టి ఆలోచించగా ఉత్తర హిందూస్థానములోని వాఙ్మయము, సంప్రదాయములు దక్కనుదేశమునకు ఇంకా రాలేదేమో అని నిర్ణయించవచ్చును. శాతవాహనకాలంలో వికసించిన కవిత్వతత్వము ఒకప్రత్యేకతను లోకానికిచాటుతున్నది. హిందూదేశములో ఏ యుగములో కాని, ఏ ప్రదేశములోగాని వర్ధిల్లిన వాఙ్మయమును చూచినను అందు ఇటువంటి ప్రత్యేకత (**Individuality**) కానరాదు. ప్రాచీన వాఙ్మయ మేదయినను పురాణపద్ధతుల (**Classical style**) ననుసరించినదే కాని వాస్తవిక కవిత్వానికి తావొసగినది కాదు. మనకుమిగిలిన ఆ స్వల్ప వస్తువునే విమర్శించి చూస్తే ఆంధ్రకవులకు ఉన్న భావనాశక్తి, పరిశీలనజ్ఞానము, నిరంకుశత్వం, అమాయికజీవనముపై ప్రేమ, వివేచన, రసికత్వము. మానసిక తత్వవిచక్షణ, సంపూర్ణముగా తెలుస్తవి. కావ్యాలెంత పాతవో అందలివస్తువు అంతక్రొత్తగా కనపడుతుంది. ఇది తెనుగుప్రజ లార్జించుకొన్న తరుగు లేని కీర్తి.

శాతవాహనచక్రవర్తులు లేక ఆంధ్రచక్రవర్తులు పరిపాలించినకాలము రమారమి ౪౫౦ సంవత్సరములు. ఒకేవంశము ఎడతెంపులేక నాల్గువందల ఏభైసంవత్సరములు రాజ్యం పరిపాలించుట హిందూదేశచరిత్రలోనే కాక ప్రపంచమం దెచ్చటను కానరాదని చారిత్రకులు ఒప్పుకున్నారు. అందులో క్రీ. శ. రెండవశతాబ్ది చరిత్రలో ఎక్కువ ప్రాముఖ్యమును చెందినది. క్రీ. శ. ౧-వ, ౨-వ శతాబ్దులలో సప్తచక్రవర్తులకాలమున వర్ధిల్లిన స్వర్ణయుగానికి, విజ్ఞానమహోదయానికి, వేగు చుక్క పొడిచినట్లు నిలచింది రెండవశతాబ్ది చరిత్రలో. భావిభారతీయవిజ్ఞానసామ్రాజ్యానికి వైజయంతికనెత్తి, శంఖారావంచేసినది ఆంధ్రజాతిఅని చరిత్రలో గుర్తింపబడినప్పుడు ఆంధ్రులమైన మనమందరము గర్వించవలసినవిషయము. ప్రపంచమునంతటికీ ఆదర్శప్రాయమయిన నాగరికత గల దనుకొనిన, రోము, గ్రీకుదేశముల నాగరికతకన్న ఆంధ్రనాగరికత గొప్పదని నా అభిప్రాయము. అదృష్టవశమున గ్రీకు, లాటిను, ప్రజలు తమచరిత్రను భద్రముగా కాపాడుకొనగలిగినారు. ఆ అదృష్టం మనకు లేకపోయింది.

వింధ్యాద్రిశీతనగ పర్యంతము విహారంచేసింది తెనుగుకత్తి. పైగా, ఈజిప్టులనుంచి కొన్కలను తెచ్చి ప్రసమ్మరించినది తెనుగుఓడ. కాళిదాసాది మహాకవులకు కవితావేశం కలిగించినది ఆంధ్రవాణి.*

సప్తకళోపాసకులకు గతి చూపించాడు అమరావతీశిల్పి. ఆసేతు గాంధారపర్యంతము, మహాయానపారశ్యముచేసినవాడు తెనుగుముని నాగార్జునసన్యాసి. నాలంద విశ్వవిద్యాలయనిర్మాతలకు శాస్త్రపరిశోధకక్రియను ప్రదర్శించేందుకు ఆంధ్రదేశము అద్దాలమేడ. క్రమ్ముకొనివచ్చే కీర్తి మేఘాలమీద నిండోలగముతో రసవిమానముల నెక్కి అనివార్యముగా సంచరించుతూన్నది ఆంధ్రులచరిత్ర.

* ప్రాకృతంలో శాలివాహన సప్తశతి చూచిన కుతూహలంతో కాళిదాసు మొదలయిన కవులు ఖండకావ్యాలను రచించారని పండితుల అభిప్రాయము.

చైతన్యము

శ్రీ వడ్డాది సీతారామాంజనేయకవి

ఁడు నను దిద్ది తీర్పఁగలాఁడు లేఁడు,
ఫుమెవఁడు నన్ను నొవ్వంగఁ జేయఁగలఁడో?
ఫుమెవఁడు నన్ను శాంతిఁ జేయఁగలఁడో?
ఁడు నను దిద్ది తీర్పఁగలాఁడు లేఁడు.

కుఁ జోటు నోసంగు యత్నమ్ములోఁడ:
క్కఁగా నోసరిల్లుఁ బ్రపంచ మెల్లఁ;
జ్వాలత్తేజమును నేను వచ్చునంత
ాయ మైపోయితీరును ఛాయ లెల్ల.

మహోదధి! యిదె వచ్చుచుంటి నేను!
యపాయలుగా విడఁబాఱి పొమ్మ;
క శుష్కించి శుష్కించి క్రాఁగిపొమ్మ
ంకిపొ మ్మండిపొ మ్మింక నడసిపొమ్ము.

ద్ర మోయద్రులార! నా బాటలోన
ష్టముగ నిల్వవలదు మీరా; రట్లు నిలిచి
ని మీ ప్రక్కటెమ్ముక లెల్ల నేఁడు
ట్టఁబడు గుండపిండిగాఁ గొట్టఁగఁబడు.

థివిపతులార! సైనికాధీశులార!
మ్మదముఁ గూర్చు నాయాటబొమ్మలార!
దె! మహాప్రళయజ్వాల యిదిగో! తప్ప
నుఁడు; తప్పకొనుండు నాకుఱ్ఱలార!

త్రబోధకులార! ఓ మంత్రులార!
్వన వృథపుచ్చవలదంచుఁ బ్రస్తుతింతు,

ఇదియె నాయాజ్ఞ శిరసావహింపరయ్య,
మీరు మృత్యుంజయఖ్యాతి మించరయ్య.

అలవుఁ డలవుండి ఓగాడ్పులార! నాదు
కుక్కలార! స్వేచ్ఛగ మొఱఁగుండు మీరు,
హోరుమని సాఁగుడు తుపానులార! నాదు
బూరలార! మ్రోఁగుఁడీ స్వేచ్ఛమీఱ మీరు.

నేను స్వారి చేయుదును తుపానుమీఁద
రౌతునై ఝంఝపై విహార మ్మొనర్తు
మెఱపె నాదుతుపాకి యెమ్మెయిని, నాదు
వ్రేటు లెప్పటికిని గుఱి బెసికిపోవు.

వేఁటకాని విధాన నే విక్రమింతు
నట్టె మ్రింగుదుఁ బట్టుకొనట్టుగానె
శైలముల గుండియలను, భూస్థలుల చిత్త
బృందములను, సంద్రమ్ముల డెందములను.

నారథమ్మునకుఁ గట్టినాఁడ నెల్ల
దైవఘటనల నిఁక నెల్ల దేవతలను,
పిడుగను ఫిరంగిమ్రోఁతతో విశ్వ మెల్ల
మాఱుమ్రోగింతు నిదియె పల్మాఱుఁ జాటి.

మాయ విదళింపు విదళింపవోయి మాయ
లెమ్ము మేల్కొమ్ము మేల్కొమ్ము లెమ్ము లెమ్ము
పూర్ణమైన స్వాతంత్ర్యమ్ముఁ బొందుమయ్య
మోదసంప్రదాయిని ముక్తి ముక్తి ముక్తి.

(రామతీర్థస్వామి)

సౌందర్యోపాసనము

శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి

జిజ్ఞాసగల మనసున రాలిన భావబీజములు అవలీలగ మొలకలెత్తును. ఇవి క్రమాభివృద్ధి నంది తరుజములగును; చక్కగ చిగిర్చి, సొగసుగ కుసుమించి, కనువిందొనరించు ఫలములను కనును.

ప్రతిభావంతుని చిత్తమునకు జిజ్ఞాస స్వతస్సిద్ధమైనది. వీనిపై ఈశ్వరుడు ప్రత్యేకమైన చూడ్కిని నిలువంబెట్టును. అదృశ్యుడయ్యు, తానే కృషీకుడై, వీని సమూహాలసన్నివేశమున నిలుపును. కావున వీతని శైశవము చక్కని తొలకరి నందితీరును. లోనినేలపై పచ్చందన మపుడే పొడసూపును. మనసు నలరించు నానాకార వికారములు జిజ్ఞాసువు జీవితమున వెలయును.

జగదీశుని వనమాలియని యూరక వచింతురా? అంతరంగమున బృందావనశోభను సృష్టించి, వినోదించుట వీనిపని. యమునాసరిల్లలామమువలె జాల్వారు మధురమురళీరవము హృదయస్థవనవాటికలో విహరించి, పదపడి ప్రతిభావంతుని పల్కులందు పాయపాయలై ప్రవహించును.

కంసునివోలు కఠినపరిస్థితులు మార్కొనిననేమి? బృందావనసృష్టికి చేటు రాదు.

బడబానలము సముద్రమును దిగమ్రింగిన మ్రింగుగాక మానసవనము నవలోకించి, ప్రణమిల్లి, దూరమునుండి ఎన్నితూరులు లిది తెరలిపోలేదు? కిలికిల లేలీల నెగసిన నేల? దుష్టకష్టము లెత్తఁగన విజృంభించిన నేమి? సృష్టి యొకవంక నందనమును వేరొకవంక బృందావనమును లక్ష్మీకారదలట్లు శోభిలుచుండ దాని సౌందర్యమునకు ముసల మెట్లు దాపురించును? సుధాబంధురమైన సౌందర్య మనంతజీవి కాదా?

అనంతసౌందర్యసృష్టి అమృతజీవితమైన నియమమునుండి యుద్భవించునదే! ఈ నియమ మెట్టిది వర్తనమో యోచింపుడు: ప్రతిభాసమన్వితుని హృదయమున నిది ఏ భవమందో, ఏ మహనీయముహూర్తమందో, ఏ ధ్యానసమయమందో ఏ కఠోరానుభవమందో, ఏ గభీరసమాధియందో ఏ తపోనిష్ఠయందో, ఏ వ్రతదీక్షయందో, (ఆయావేళలందే ఈతడు హృదయస్థకృషీకునకు సన్నిహితుడై యుండును గావున, నీయాముహూర్తములందే యాంతరంగిక ఖనన వ్యవసాయములు నివ్వటిలుచుండును గావున) వీని విత్తనము నాటుకొని యుండును. క్రమగతి నిందు రంగారు వనశోభయందు వ్రజవనితలపోలు భావములు తోచి, ఈతని రచనమున చిత్రమైన రాసక్రీడను ప్రదర్శించును.

లోని వనరములలోనే కైదీర్పై యుండిన, మనుష్యజీవిత మేవిధమున కుసుమవిలసితమై, మధురఫలభరితమై, సౌందర్యసందీపితమై యుండును! ప్రతిభకు స్వాతంత్ర్యము సహజము కావున సౌందర్యము (స్వాతంత్ర్యసౌందర్యములు కవల లగుదు) నైసర్గికమైనది. అనంత ప్రతిభాభాసురుండైన సృష్టికర్త హృదయమందలి కోటికోటిక్రొన్ననలు ప్రకృతిదృశ్యములందు చిట్టితల్లుల లీల చిఱునవ్వులను తళుక్కొత్తించుచుండునుగదా!

భావము బద్ధవంటిది కాదు. అగుచో నది అడగి మడగియేయుండును. పరంజ్యోతినుండి ప్రసరించు ప్రభాకలిత కిరణము భావము! ప్రాణప్రదీప్తమై, మహోజ్జ్వలమైన భావము అష్టదిక్కులను స్పృశించి, అనంతమైన మరీచికళికలను సర్వత్ర వెదజల్లి, అజాండమున అద్భుతమైన దీపావళీ దృశ్యమును ప్రదర్శించును. సృష్టికర్త గుండెలోని సూర్యమండలమువలె, ప్రతిభాశాలిమానసమందిరమున తేజరిల్లు వేయివెలుగుల చిత్రసృష్టి కీదృశ్యము ప్రతిరూపమేసుడీ!

...ప్రాణము బహుభంగుల నాత్మప్రకాశము ...చుకొనును. వెలుగున, చలనమున, కన్నుదోయికి ...వు సేయు ప్రకృతిశృంగారమున, మహిమోపేత ...మున, ఉదాత్తక్రియాకలాపమున వివిధరీతుల నది ...శ మగుచుండును.

ప్రస్తుతము మనదృష్టి నాకర్షించుచున్నది ...రంగికమైన వనలక్ష్మికదా! ఇది ప్రతి ...ంతుని రచనమందును, వీరవతం ...జీవితవిధానమందును (ఊరెడు కాజాలు ఆరెడును, ...ం కాగలుగు ఊరెడును పైదోడులే యగుడు) ...ప్రకాశము గావించుకొనును. దివ్యదృష్టి వంటిన ... విశ్వరూపమున విలోకింపజాలినట్లు అపూర్వ ...ఆధ్యాత్మికమైన వెలుంగును తనకన్నులందు వంటిన ...ద్రష్టవంతుడే వానిరచనములోని బృందావనశోభను, ...జీవితవిధానమందలి నందనసౌందర్యమును అవలో..., కడలేని ఆనందమున కలహంసయై ఊదులాడును.

...న్ను సర్తింపగల మహనీయుం డెవ్వండును తోప ...ను, ఈర్ష్యయును, క్రోధమును, విరాధకబంధు ...నవు తారుకొనినను, రఘురాముని బోలు ఆధ్యా ...మాత్రము తనయందు విరాజిల్లుచుండుటచే నీవన ... అమృతజీవియై వర్ధిల్లుచునే యుండును. ఈవన ...యింటిబిడ్డలు (సుమశోభితకుంజము లనుడు, ఫల ...తకుజము లనుడు) భవపరంపరలనుండి వర్ధమానము ...మున్నవి కదా!

భీషణవాతూలము కాకటిప్రేళ్లతో ...న్నతములైన వృక్షరుహము లగూడ జెకిన ... జెలుకుగాక, అమృతసేచనమున నెంతో కాల ...ండి హృదయస్థ దివ్యమూర్తికై పెరిగి పెంపొందు ...లనుగాని, ధరాజములను గాని సోకనైన సోకం ...డు. "ఘుమఘుమారావ ఘోరజీమూత పటల" ... తనపటాలము గావించుకొని, భీషణ ఝంఝాని ... వనమహీజముల నూటజెలుకగలిగినదిగాని ...యందు నద్దమరేయి జరించు దివ్యడింభకునిగాని, ...ంపర్కమున నాధ్యాత్మికమైన సందేశమ్మున ...న విప్రజాలకునిగాని గట్టిచఅపులతో నొప్పింప ...వదా!

ప్రతిభ జిజ్ఞాసువు తపఃఫలమే యైనను, సుందెలోని తోటకాపరి జగదీశుడే యైనను, ఉద్యానవృద్ధిని పురి కొలుపునిమిత్తములు అవ్వలినుండి విజృంభించును ఉత్కృష్టగ్రంథపఠన మనుడు, ఆచార్యప్రబోధ మనుడు, ఆదర్శదృష్టాంత మనుడు, సన్నిహిత సాంగత్య మనుడు, స్థలసంపర్క మనుడు, భావబంధురసంఘర్ష మనుడు — ఇట్టి నిమిత్తములు. ఇవి నైసర్గిక ప్రతిభను, సహజప్రజ్ఞను లేపును. స్వతస్సిద్ధమైన శక్తి యెందు లేదో, ఏహృదయమున తపః ప్రభావాభావముకతన నమృతజీవినియైన సృష్టిసూత్రము నిహితమై యుండలేదో, దానిని భావగర్భితములైన నిమిత్తము లెన్ని స్పృశించినను, చచ్చినగొడ్డువలె పున పడియే యుండును. దేవదూతలు స్వీయహృత్కం జములందు స్వర్గవిభూతి నిడికొనియే మనుష్యహృద యకవాటమును తట్టెదరు. తపస్సెరుగని హృదయము తన్ను దాను సర్తించుకొనజాలకపోవుటయగాక కట్టె దుటికక్తినిగూడ గుర్తింపలేకుండును. కావున తనక వాటమును బంధించియే యుంచును. కటికరాలప్రోల చంద్రకిరణము లెంత చక్కగా నృత్యము సలిపినను, అవి కరగునా? నవవర్ష జలధరములు ఎంతసేపు ఉతి మిన నేమి, కొండిపుంజాలు నృత్తక్రీడల దేలునా? చంద్రికలందలి సందేశమును గుర్తించి, తన్మయ భావమున గరగజాలునవి సంతత తపఃశక్తిని సుందెలం దిడికొనిన చంద్రకాంతశిలలే! గంభీర మేఘనినద మందలి గంభీరార్థమును గ్రహింపగలుగునవి ఆశ్రమ సంపర్కమువలన, తపోధనుల సఖ్యముకతన, దీక్షాజీవిత మున కలవడి, సంచితప్రతిభకు నిలయములైన హృదయ ములతో నెలయు బర్హిసంఘములే!...దుష్యంతుని ఆగ మనము శకుంతలనే కాదు, ఆమెకు అంగట పింఛమెత్తి యాడు మయూరములనుగూడ నలరించినది. రూపు చూపులందు మునికుమారతను, కణ్వమహర్షింద్రుని అంతేవాసులైన కేకియూకలకును వ్యత్యాసము లున్న నేమి? తపశ్శక్తియం దట్టిభేదము లేనందున నంతరంగ ములందు పారతమ్యములు లేవు. ఆమెవలె నివియును భావోపాసనమున నాతిశేలెనవి. కావుననే సుఖహొంద ర్యమును చక్కగ గుర్తించి, ఇంతింతనరాని ప్రమో దముతో భావమయమైన ఆశ్రమహృదయములోనికి

లోజస్యమునకు స్వాగత మొసగినవి. దేవభామినీమణుల వలె నెమలి నెలంతలు నృత్యము సలుపుచు నాతిథ్యమునకై ఆయితము సలుపుచుండ, శకుంతల చెలిమికలిమి నందిన శకుంతములు కుంజవాటికలనుండి నిండుసంతసమున చెవులపండువు నొనరించుచు స్వాగతగీతికల నాలపించినవి. పండుముత్తైదువులబోలు వృద్ధసాలములు ఫలవిలసితములైన సౌస్తనులను ఇంటియల్లుడు కానున్న రాచకన్నె దెస జాపినవి. పసిపిల్లలవలె వంతలు పూలవల్లరులు శాకవు చూచి కులుకు మందస్మితలీల, మిగుల నలరుచు రాజచంద్రుని ముఖచంద్రునిపై విరులు చల్లినవి. సౌందర్యోపాసనముకతన సౌందర్య సందీప్తములై, సౌందర్యముపై కన్నుంచిరో, సౌందర్యప్రదీప్తాంతరంగములతో ని కెట్లు విలసిల్లినవో యోజింపుడు. భావప్రవృత్తముకతన, పరమాశయోపాసనమువలన నెట్టి సహకార మెట్టిసఖ్యము పెంపొందునో గ్రహించితిరా? ఆహా! ఆశ్రమవాతావరణ మెంత మహత్తరమైనది! ఉదాత్తభావసంసిక్తముకాని వస్తువిద్దియు మునికాడెలిలో నుండదు. మునిపదాంకములను మాపులగొని, ఎన్నెన్ని వృక్షవాటికలు ఎండవెండకు నీర్పకులకు యాత్రాస్థలములు కాలేదు? వీనికతననేకదా మనయరణ్యములు మహితభావశరణ్యములై, ముముక్షువులకై మోడ్పుల నందినవి. ఆశ్రమస్థ ప్రత్యణువును పరికింపుడు. మౌక్తికముతోనొప్పు శుక్తిలీల నొక్కొక్కయణువు చక్కనిభావముతో వెలయును. రమ్యాశ్రమభూములందు జరించి, భాసురభావభాసమానాక్షరముల సందర్శించి గ్రక్కున ముక్కులతో గింజల నేరికొను కుక్కుటములకైవడి చివాలున మనసులనైకొని, ప్రతిభాశాలులైన కవికుమారులు కడుమోదమున తమకావ్యములందు ఖచియించుచుందురు గదా! తపసునెఱుగక, ప్రతిభనుకానక, మాధుర్యము నాగ్రోలక, సౌందర్యమును గుర్తింపక, పశుప్రాయులు దూరదూరముగ తొలగిపోవుచుంట నెన్ని వాఙ్మయములందు చూచుచుందుముగదా!

సుగుణమణిస్థగితచరిత్రులైన ఆచార్యులవని గలరు. అమూల్యభావఖనులైన గ్రంథములును గలవు; మౌనపు వాని కెనయైనట్టి ఉపదేశవృష్టియును గలదు; సప్తఋషిమండలమట్లు కాలాంబరమున తేజరిల్లు మహిత దృష్టాంతములును గలవు; మునివాసములబోలు పూత వాతూలపూరితప్రదేశములును గలవు. స్వర్గవీథులనుండి పాఱిపోవు అభాగులవలె దవ్వుల దొలగిపోవువారును గలరు; మధురగీతికలు వీను లొగ్గనొల్లని పాషండహృదయుల చందమున కఠినచిత్తులై కదలిపోవువారును గలరు. తపసున కవగతులుకాక, మాధ్యమునకు మంగళసూత్రముగట్టి, తమసావృతములై, పంకిలమయములైన చోటులందు వసించు దౌర్భాగ్యులు వీరు. మందారమకరందమాధుర్యమునుండి మదనములకు కదలిపోవు మశకములవలె, లలితరసాలపల్లవఖాదియై సొక్కు టొల్లక కుటజముల జేరు కాకమూకకును వీరు కావలసిన వారు.

సరోవర సౌందర్యమున మునుగిరి నీరు కలహంసలు కొన్ని మాత్రము కలవు. ఆచార్యుల తేజఃపూరిత పూతజీవితములకు నేత్రము లప్పగించువారును అల్పసంఖ్యాకులే సుడీ! కోలారుగనుల బోలు రచనలను వాడిచూడ్కులతో త్రవ్వి, భావస్వర్ణమును తమవశమొనరించుకొనువారును కొలదిమందియే యుందురు. ఉల్లమును చల్లపఱచు ఉపదేశవృష్టికి మనసులొడ్డు వానకోయిలలు మనుష్యులలో నెందఱున్నారు? కాంతులీను దృష్టాంతముల దెస, చంద్రికలు రాల్చు సుందరచరిత్రలదిక్కుగ రివ్వురివ్వున నెగయు చకోరములుమాత్రము వీరిలో నెందఱు కలరు? భవ్యభావభాండాగారములందు ఘటికలై, శాంతినికేతనములందు అంతేవాసులై, గురుకులదీక్ష నెఱపువారును మానవులందు నేకొందఱో కలరు. స్వల్పసంఖ్యాకులైననేమి, ఈతపసులు ఈశ్వరప్రతినిధులై విజ్ఞానవిశ్వము నేలుచుందురు. ఒరులు వీరిని గుర్తింపకపోయిననేమి, వీ రొకరి నొకరు గుఱుతించి, చేతులు కలుపుకొని పవిత్రమైన తమ పాలనమును నెఱపుచుందురు. త్రిమూర్తులేమి చేయుచున్నారు?

నారాయణుని గుర్తించినవాడు నరుడు, నరుని బాగుగ నెఱిగినవాడు నారాయణుడు. ఆంతరంగికమైన బదరికాశ్రమమున కలసిమెలసి యుండువారే అవినాభావసంబంధముగల దివ్యశక్తులవలె కొలువుదురు.

అనురాగ మేం దుండునో ఆలింగన మం దే యుండు లానుక తప మైం దుండునో ఉదాత్త భావగర్భిత సఖ్య మం దే యుండును. ఎందును లేని పొందు ఏకైక గుణములం దుండును. గగననీలిమము౦ దోకమండలమును సృష్టించుకొని, మనలెట్లు రెట్టింత గలుగుచున్నారో ఎఱుగవా?

ఈపొందు భావమునకు, ఆంతరంగిక బాంధవ్యమునకు, తపమునకు, ఆనందోపాసనమునకు, కళా ప్రేమమునకు, తాత్త్వికచింతనమునకును సంబంధించి నది. మలయానిలములకును, మార్తాండునకును గల సంబంధ మెట్టిదో వీనికిని, ఈశ్వరారాధనమునకును గలయికగూడ నట్టిదే! మేధాసంపదచే పడని, హృదయవిభూతిని పడయనివారు కారు కావున, మానః కోన్నతితో సంతృప్తిపడని ఆత్మశక్తికై తపిం పనివారు కారు కావున, జ్ఞానము నంది ఈశ్వరదృష్టి నుండి తొలగినవారు కారు కావున వీరి భావములకును ప్రత్యక్షజీవితములకును నడుమ లోతు గోతులుగాని గభీరజలసంధులుగాని యుండవు. వీరు సత్యవ్రతులు. వీరినిష్ఠ నిత్య సత్యసందీప్తము. సత్యము కేవలము తలపునకే సంబంధించినది కాదు. దీని వేళ్లు గుండె యందలి ఆధ్యాత్మిక వృత్తికలోనే యున్నను, దీనిశాఖోపశాఖలు కర్మ క్షేత్రమున గలవు. సత్య సౌందర్యములు ఆత్మగుణములు. మనసునకు సంబంధించిన గానములు రచనములందును, వచనములందును మాత్రము ప్రకాశించి; అనుష్ఠానమున ప్రవేశింపక పోవచ్చును. ఆత్మగుణముల కీర్తి దొట్ట్యము నాపాదింపజాలను. ఆత్మ ఈశ్వరుడే! ఈతడు దొర! తలచినదానిని, వచించినదానిని నిజజీవితమున జూపని దొంగ ఈత డెట్లు కాజాలును? ఒకవ్యక్తిరచనమును విమర్శింపవలె ననిన ఆతని జీవితమునుగూడ పరికింప వలె నని నే బల్కెదను. రెండింటియందును పొందును జూడమేని ఈతడు దొంగయని చెప్పుటకు మనము సందియ మందరాదు. ఆత్మానుభవసముద్భవరచనమే ఆదర్శరచనము. గంగోత్తరి ఎం దుదయించినదో ఎఱు గక గంగగుణము నుచితరీతి గనజాలము. కైలాసమున గాక నరకమున జనించి, మేలిగొనము నభినయించు ధుని తనహృదయమందలి మలినమును చూపఱుల చూడ్కు లనుండి ఎంతోసేపు మఱుగుచేయజాలదు. కైలాసము వంటి స్వీయజీవితమునుండి, స్వీయానుభవమునుండి జాల్వారు భావజాహ్నవియే ఏరచనమునకైన పుణ్య క్షేత్రము గావించి, పాఠకయాత్రికుల నాకర్షించును.

సౌందర్యమును, సత్యమును అర్ధనారీశ్వరుని బోలునవి. దివ్యమైన ఈకలయికను వేఱుచేయు టెవ్వరి తరమ్ము?

సత్యమునుండి త్రెంచుకొనునది సౌందర్యము కాజాలదు. ప్రత్యక్షమనుష్ఠానమునకు సంబంధించినది సత్యమని వచించితినిక దా! అనుష్ఠానమునుండి దూరస్థ మైన రచయిత తనమాటలం దబద్ధములనే పాటగట్టును. జాతీయములను విలోకించి, అలంకారముల నవలోకించి, రచనాగుణమును నిర్ణయించువారికి బెజ్జివెంగళప్ప యని వచింతును. మోముమీది పైకిపూతను చూచి అభినయమును గాంచి, గుణవిమర్శన మొనరించువా డెట్టివాడు? అభాగినియై, పతితయైన పణ్యాంగన సీతపాత్ర నభినయించుటజూచి "ఈమె సీతమ్మయే!' యనువా డెట్టివిమర్శకుడు? అనుష్ఠానము వేఱు; అభిన యము వేఱు! అనృతము వేఱు; సౌందర్యము వేఱు. తన తెలివితేటలం దబద్ధపు బ్రతుకును మఱుగుపరచి తన రచనలందు సౌందర్యాభినయమును ప్రదర్శించు నాతడు మెఱుపులచే 'వాహవా!' యనిపించుకొన గలడుగాని మతిమంతులచే గాదు.

ఇతడు దొంగ కావున నెన్ని తెఱగుల వంకరపను లకై చేయితేసికొనగలడు. ఒకరిరచనను హరించి తనది యని ఈతడు విఱ్ఱవీగవచ్చును. కాని, ఈ దొంగతి కము వీని మొగముమీద తాండవమాడుచునే యుండును! సందర్భశుద్ధి, వ్యక్తిగతప్రయోజనము, ప్రత్యేకకళలను అపహరణమున కభయమొసగునవి కావు. పందుముత్తైదు వుదాల్చు అడ్డబాస చక్కనిదని ముక్కునకు లగించు కొని, మిడిసిపడువా డెట్లుండును? కనులుకోరగించు గుంద్రని శిఖమీది మల్లెచెండును నిండైన బట్టతలపై నిలుపుకొనువా డెట్టిరూపమును ప్రదర్శించును? పట్టమహిషి దాల్చు వన్నెచీర నొంటజుట్టబెట్టుకొనువా డేతీఱున నుండును? నెమలిపురిని ధరించిన కాకి, కేకివలె నృత్యము సలుపగలదా?

ఒకరి మెక్క నీతడు దొంగిలించి, తన పెరటిలో పాతి కలిసినను, బుద్ధిగలవిమర్శకులు పుట్టుపూర్వోత్తరముల నరసిరేని దాని ప్రయోజనము నిర్ణయింతురు. ఉపాధి ననుసరించి వస్తుగుణ మేర్పడును. వంశమర్యాదనుబట్టి చక్కనిసంబంధము స్థిరపడును. ప్రత్యేకప్రాభవము ననుసరించి పదార్థగుణవిమర్శనము జరుగును. నిలిచిన తావునుబట్టి పరిశీలన మారంభమగును. కల్లుపాకనుండి వినబడు సంకీర్తనమునకు చెవులొగ్గువా రెవరు? ఎంగిలికూడైన మృష్టాన్నమును ముట్టుకొనువా రెవ్వరు? గొబ్బిపేడలోని బంతిపువ్వుల నెవ్వరు తల దాల్తురు? కుక్క ముట్టుకొనిన ఓదనముపై చేయి వేయువా రెవరు? పేడినోసలుమీద పచ్చక్కను కను లప్పగించువా రెవరు? అంటుగిన్నెలోని పాయసమునకై ఎవరు దేవులాడెదరు? పులివిస్తరాకు మీది పులిహోరకై కక్కూరితిపడువా రెవరు? కోతిమార్కు డబ్బాలోని సెంటుకై తపించువా రెవ్వరు? ఉరదగోతిలోని పూలదండను మెడ దాల్చ నెవరు ముక్కుపపెదరు? అబద్ధమునకు అసహ్యము తోబుట్టువు. నటనలోను, దొంగతిక మందును, డబ్బానాయింపులోను, మోలీయందును, అనుచితసంపర్కములోను, అప్రస్తుత సన్నివేశమందును ఇవి కాపురముండును.

పార్వతీ పరమేశ్వరులకును, కైలాసమునకును అవినాభావసంబంధము కలదుకదా! సౌందర్యసత్యములకును, శివమ్మను ధర్మమార్గమునకును కలయికకూడ నిట్టిదే! కావున నివి సాహితీజగతియందును, ప్రత్యక్షప్రపంచమందును పర్యాయపదములై పరగుచున్నవి. సత్యసంఘటనమును సుందరక్రియ యనుచుందురు. సౌందర్యసంశోభితమైన రచనయే సత్యసందీపితమైనదని నా కొనియుంటిని. శివమ్మైన పంథయందు నిలిచినవాడే ఇట్టిరచనను సృష్టింపగలవా డని తెలుపుట చర్వితచర్వణ మగును. మూడు పరమాశయములు త్రివేణి బోలిన వనుడు; దత్తాత్రేయునివంటి వనివను అనుడు. తనరచనమున త్రివేణిని జూపజాలువాడే ఆదర్శరచయిత! ప్రత్యక్షజీవితమున దత్తాత్రేయుడై నిలువగలవాడే ఆదర్శరచయిత!

ఆత్మగుణములను తపసువలన, ఆనందోపాసనను కతన నలవఱచుకొనువారిని పశిత లిపుడు తమదృష్టిలోని కాహ్వానించి, సర్వతోముఖమైన వారి యభివృద్ధిని పరిశీలించితిరేని, వారు దత్తాత్రేయులని గుర్తింపగలరు. ఉత్కృష్టరచనలను సృష్టించి, పవిత్రచరిత్రులైన మనమనీషు లిట్టి దత్తాత్రేయులేకదా!

బాహ్యసౌందర్యమును విశేషముగ నుపాసించినవారు ప్రాచీన గ్రీకు దేశమున ననేకు లుండిరి. భావసౌందర్యము నారాధించినవారు అవనియందు అందందు నుండిరి. ప్రతీచీమనీషులు వీరిని **Mystics** అనుచుందురు. సౌందర్య మెంటరి బ్రదుకు గడుపునది కాదని, సత్యశివమ్ములతో విడివడని కలయిక గలదని తెలిపితిని గదా! కావున "**Mystics**" నకు "దత్తాత్రేయు" లని అర్థము చెప్పెదను. అల్పసంఖ్యాకులని, అంతరంగికబాంధవ్యము గలవా రని పైన తెలుపబడినవారు వీరే! స్థలకాలములకు సంబంధించిన వ్యత్యాసములు వీరి నడుమనున్నను, ఒకే గృహమున వేర్వేఱుగదులందు నిలిచిన కుటుంబస్థుల బోలువారు వీ రని వక్కాణింతును. ప్రపంచసాహిత్య మిట్టివారల యమున కెనరైనది. జిజ్ఞాసువులై అందు ప్రవేశించువారు మహిమోపేతమైన ప్రత్యేకత గల ఈ మహాపురుషులను గుర్తింపగలరు. వీరిలో డిగ్రీలకు చెందిన వ్యత్యాసము లున్నను, పూర్వోక్తమైన వీరిప్రధాన సంబంధమున నేపారపొచ్చెములు నుండవని గ్రహింపగలరు.

యోగనిష్ఠాగరిష్ఠులైన వీరు విశేషకాలము గభీరధ్యానమున మునింగియుందురు. ఇట్లనిన వీరు సాంతముక్తికిమాత్రము దేవులాడువా రని తలపకెల్లరు. ముక్కు మూసికొనువా రందఱును స్వార్థపరులు కారు. భవతారకములైన భావములు గభీరధ్యానమున లభించును. శిథిలము కాని సమాధియందు అద్భుతమైన విశ్వరూపమును వీక్షించి, మునిరచయితలు తమ సృష్టియందు శిల్పకౌశల మచ్చుపడ బ్రకటింతురు. ఉత్కృష్టజీవితము లిట్టి సృష్టిపై నాధారపడి యుండును. కావున వీరు సర్వకాలములందు (అదృశ్యులై యుండియు) పరార్థజీవులై పరగుచుందురు. సంయమీంద్రు

... రామానుజ కబీరాదు లిట్టివా రని తెలిపియుం
...కదా! సూర్యాలోకమును ప్రపంచవాసు లెన్నెన్ని
...లు నిర్వహింపరు? మింటినుండి డిగ్గి పడుచుగట్టి,
... కార్మికులలో నొక్కడు కాలేదని, మనపొలము
...లి కృషీకులలో నొక్కండై యుండలేదని రవిని
...ంచిన దుర్విమర్శనమునకు దలపడవచ్చునా? దూర
...య్యు, కాలపథమున భావకిరణచ్ఛటలను ప్రస
...జేయువారు జగత్కల్యాణకర్తలు కారా?

త్రవ్వగోలలను, పాలనములను చేయువారే కాక
...ములను చేయనివారునుగూడ ఈశ్వరుని కేబినెట్
...ని మంత్రులే! కవిమంత్రులును, కార్మికమంత్రు
... అన్నదమ్ములే!

...బుష్కిరచయితలు మధుమయ ముహూర్తములందు
...రాంబరములందు విహరించు విహంగము లైనను,
...సౌధములందు స్థిరవాసము లేర్పఱచుకొనరు.
...ఖ్యప్రకటనమును పురికొలుపు క్రియాంగములు
...మను అక్కఱగు వేళలందు వీ రగపడుచునే యుం
... కాని వీరి భావోపాసనమును, క్రియా కౌశల
... తక్కడ కిరుతట్టుల నిడి తూచరాదని వచింతును.
...నమైన ఇట్టిప్రజ్ఞను చూపగలవారు గాంధినిబోలు
... ప్రపంచమిపై మిగుల నరుదుగ పుట్టెదరు.

"సర్వం సుందరం శివమ్ము" లను పరమాశయ
...లకును, మనోవాక్కాయములకును గల సంబంధము
...ూర్తులకును, మధురమ్ములకును గల బాంధవ్యము
...లునది. కావున నీ యాశయముల వారా
...ను నీ కేపములందును గాంధులు కాకపోయిన
... కేశలను మేధావులేరైన నిలువబొల్లని పూర
...ను లనుసంకేతమును పఠితలు మఱువరాదు.

మధురవర్తనమునుండి యుదయించిన వీరిరచనలు అమృతముతో పెనుపబడిన పూలమొక్కలవలె జరామరణముల నెఱుగవు. వీనిలో ప్రస్ఫుటించు భావప్రసూనములు భావితాత్త్వికులకును, కవులకును, మతాచార్యులకును, ప్రవక్తలకును, చెప్పనేల సర్వప్రజ లందఱికిని, సౌందర్యోపాసకు లెల్లరకును నిత్యపూజాసామగ్రియై యుండును.

Mystics అనబడు నిట్టి మునిరచయితలలో ప్రతీచీప్రపంచమందలి గాథే, కార్లైల్, ఎమర్సన్ ప్రభృతులు పఠితలకు పరిచితులై యుందురు. భారతీయులలో, ముఖ్యముగ నాంధ్రులలో నిట్టివా రెవరో విపులముగ, సవిమర్శముగ దెలుపుట కిందు చోటు లేదు. తిక్కన పోతనలు మన మునిరచయితలు. నాటి చరిత్ర వీరికి తోడుపడి యుండినయెడల, కవీంద్రులైన ఈ సంయమీంద్రులు విశ్వసాహితీవియత్తలమున నెంత యద్భుతముగ తేజరిల్లెడివారో!

ఆధునిక భారతీయులలో, అంతరంగిక సౌందర్యోపాసకులలో ప్రపంచదృష్టి నాకర్షింపగలిగి, తేజస్వియైనవాడు రవీంద్రుడు. వివేకానంద అరవింద వాస్వానీప్రభృతులు తక్కుంగలవారు. వీరిజీవితములు యజ్ఞవాటికలు పోలునవి. వీనిలోని భావవాతావరణము మిపుల బవిత్రవంతమైనది. వీరిరచనలలో నిది చొచ్చుటవలననే ఆర్ద్రనలరించు కమ్మని నేతివాసన లందుండి వెడలుచుండును.

ఆంధ్రులలో రచయితలకు లోపము లేదు. పద్యము లల్లగలవా రెందఱో కలరు. కాని భావసౌందర్యము నవాహించువారును, సృష్టించువారును అల్పసంఖ్యాకులు. వీరిలో పాఠకులకు కాలక్రమమున పరిచయము కలుగగలదు.

ఉపాలంభన

శ్రీ వట్టికొండ రంగయ్య

రాజరాజ! దుర్యోధనా! రాజ్యకాంక్ష
తుట్టతుద కిట్టి దురవస్థ బెట్టెనయ్య!
ఒక్కడవె జీవితేచ్ఛతో నక్కినావె
కౌరవయశంబు గంగలో గలిపివేసి?

అరిమురిపాటుతో సరసునందున డాగగ నేలనోయి న
శ్వరమగు ప్రాణముల్ వదల జాలక ఈ గతి పందవౌలె? సు
స్థిరమగు కీర్తి నెంచవు! ప్రసిద్ధచరిత్రుల కిట్టి దొప్పునే?
పరు లెవరైన విన్న నగుబాటగుగాదె తలంచి చూడుమా!

ఉద్భవించితి బంగారుటూయెలందు
వియ్య మందితి మణిమయ శయ్యతోడ
చావనుంటివి గతిమాలి చవిటినేల,
విధివిధాన మెవండు తప్పింపగలడు?

మానాభిమానధనుడవు
ప్రాణమునకు ప్రాణమైన రాధాతనయుం
బోనాడి బ్రతుకు ఘనుడవు
ఈ నీచపు కార్య మౌర హేయముగాదే?

చతురంభోధిపరీవృతంబగు జగత్సర్వంసహాచక్ర మ
ప్రతిమప్రౌఢిమ నేలి సర్వ ధరణీరాజన్యకోటీరసం
భృతమాణిక్యమయూఖపుంజ పరిచుంబి శ్రీపదాంభోరుహ
ద్వితయుం డై యశమ్మున్ గడించి తుద కీ తీరైతె దుర్యోధనా!

ఉద్భవించిన దాదిగా నుర్వియందు
మర్త్యు డెపుడైన తప్పక మరణ మొందు;
జ్వరజరాపీడితుం డయి చచ్చుకంటె
అస్త్రశస్త్రాగ్ని కాహుతి యగుటె మేలు!

ఎంతటిసార్వభౌములకు నేని గడింప వశంబుగాదు, నీ
వంతటి 'రాజరా' జను మహాబిరుదంబు వహించి నేడు ర
వ్వంతయు సిగ్గులేక ఇటు వ్యర్థపుజావును దెచ్చికొంటి; నీ
స్వాంతమునందు సుంతయు విచారము గల్గదె కౌరవేశ్వరా!

ఆముష్యాయణరాజపత్ని యటు లంపై యుండగా గొల్వులో
కామాసక్తత గట్టుపుట్ట మొలువంగా జేసి కన్నసన్న నా
రామన్నవ్వుచు బిల్చునాటిపటుశౌర్యస్థైర్య ధైర్యంబులే
వీ? మార్త్యులల డాగెనా మడుగునం దీమాడ్కి రారాజతో౯?

వన్నెయు వాసియుంగలుగు వంశమునం దుదయించి సర్వసం
పన్నుడవై సమస్తనరపాలురు నమ్రత గొల్వ భాగ్యభో
గోన్నతి మించునీకు తను వోముటకై హ్రదమందు డాగగా
జిన్నతనంబు, హైన్యమును, సిగ్గును గాదె కురుప్రభూత్తమా?

తోడునీడైన కర్ణుండు వీడె తనువు,
తాత భీష్ముండు కలన నస్తంగమించె,
భ్రాతృసుతబంధువుల్ మృత్యువాత బడిరి
పందవై వడి జీవించు వాంఛతోడ
త్రప విడిచి డాగదగునయ్య హ్రదమునందు!

రాజరాజ గదా సంగరమున నిన్ను
పేరు ప్రఖ్యాతి గాంచిన శూరుడండ్రు
వైరిభీకరగద చేత పట్టి రమ్ము
శత్రువీరుల గుండియల్ ఝల్లురనగ.

పోర నెదిర్చి గెల్చిన సముజ్జ్వల నిర్మల కీర్తిచంద్రికా
పూరము దిగ్దిగంతముల ప్రాకిపోవ లభించు రాజ్య; మా
పోరున నీల్గిన౯ గలుగు భూరి సుఖప్రద దివ్య కామినీ
చారు భుజోప గూహ ఘనసౌఖ్యము; కోరుము చావొ? రాజ్యమో?

—

ఆంధ్రదేశము - పరిశ్రమలు

శ్రీ. సి. వి. దీక్షితులు.

ఆంధ్రరాష్ట్రసమస్య ఇంకను పరిష్కారము కాలేదు; ఈస్థితిలో కొన్ని జిల్లాలను ప్రత్యేకించి ఆంధ్రదేశమని వ్యవహరించుట అసంగతముగా కన్పట్టవచ్చును. ఈ వ్యాసము నూతన విశాఖపట్టణము, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురము, చిత్తూరు జిల్లాలలోగల పరిశ్రమలను గూర్చియు, పరిశ్రమాభివృద్ధికందుగల యవకాశములను గూర్చియు వ్రాయబడినది. మదరాసు నగరము ఇందు చేర్చబడియుండలేదు; మదరాసు ఆంధ్ర ప్రాంతములలోనిదే యైనను అది రాజధాని నగరమగుటచే దానికొక విశిష్టత యేర్పడినది. అందువలన దానిని ప్రత్యేకించి తదితరప్రాంతములను పరిశీలించిననే తక్క మనకు నిజపరిస్థితులు అవగతము కాజాలవు.

—వ్యా. క.

పరిశ్రమలు రెండువిధములు. పెద్దపెద్ద కర్మాగారములలో యంత్ర సహాయమున సరకులను తయారుచేయున దొకరకము; వీనినే మనము సాధారణముగా పరిశ్రమలని వ్యవహరించుచుందుము. తనఇంట గూర్చుండి అవసర మగుచో కొలదిపాటి ఇతరులసహాయమునుగూడ తీసుకొని చిన్న పనిముట్లతో సరకులను తయారుచేయున దింకొక రకము; వీనిని మనము చేతిపను లనిగాని గృహపరిశ్రమ లనిగాని పిలుచుచుందుము. ఈరెండు రకముల పరిశ్రమలును ముఖ్యమైనవే. యంత్ర పరిశ్రమలు విస్తారముగా అభివృద్ధిపొందిన జపాను, జర్మనీ దేశములలో గూడ గృహ పరిశ్రమలు విస్తారము వ్యాప్తిలో నున్నవని చెప్పవచ్చును. కాబట్టి పారిశ్రామికాభివృద్ధిని గూర్చి మాటలాడు నప్పుడు ఈరెండురకముల పరిశ్రమలను గుర్తుంచుకొనవలెను సౌకర్యము కొరకు పెద్దపరిశ్రమలను యంత్రపరిశ్రమ లనియు, మిగిలినవానిని గృహపరిశ్రమ లనియు వ్యవహరించుకొనవచ్చును. కర్మాగారము లందలి పరిశ్రమలును, గృహపరిశ్రమలును ఒక దానితో నొకటి పోటీచేయక పరస్పరము అంగభూతము లయినయెడల దేశాభ్యుదయమున కెక్కువగా తోడ్పడగలవు.

హిందూదేశమును, యూరపునందలి పారిశ్రామిక దేశములతో పోల్చి చూచి, వ్యవసాయమే హిందూదేశమున ప్రధాన వృత్తియని చెప్పుట పరిపాటయి పోయినది. ఏలనన ఈమధ్య దేశమునందచ్చటచ్చట కొన్ని పెద్దపరిశ్రమలు లేచినను, కర్మాగారములందు పనిచేయువారి సంఖ్య చాల స్వల్పముగా నున్నది. ౧౯౩౭ వ సంవత్సరపు లెక్కలనుబట్టి వేయింట అయిదుగురు మాత్రమే హిందూదేశమున కర్మాగారములలో పని చేయుచున్నారని తెలియగలదు. ఇక ఆంధ్రదేశమును గూర్చి ప్రత్యేకముగా విచారించినచో, తెలుగుజిల్లాలలో గొప్పపరిశ్రమ లేవియు లేవనియే చెప్పవలసియున్నది.

హిందూదేశమందలి కొన్ని రాష్ట్రములలో ఈమధ్య కొన్ని పరిశ్రమలు విశేషముగా అభివృద్ధిగాంచి స్థానికముగనేగాక దేశ మంతటికిని ప్రాముఖ్యము వహించినవి. బొంబాయిలో బట్టలమిల్లులు, సంయుక్త రాష్ట్రములలో పంచదారమిల్లులు, బెంగాలులో జనపనారమిల్లులు, కాగితపు మిల్లులును, బీహారులో ఇనుము ఉక్కు తయారుచేయు టాటా కర్మాగారమును ఈ రకమునకు చెందినవి. అదేరీతిని ప్రత్యేకప్రాముఖ్యతబడసిన పరిశ్రమ ఏదియును ఆంధ్ర దేశమునందు కానరాదు. పైరాష్ట్రములతో పోల్చిచూచితిమేని పరిశ్రమాభివృద్ధిలో ఆంధ్ర దేశము చాల వెనుకబడియున్నదని చెప్పకతప్పదు. ముందీయబోవు వివరములనుబట్టి మనకు విశేషముగా నున్నవి ధాన్యపుమరలు, వేరుసెనగపప్పు మరలు, ప్రత్తిని సాపుచేయుమరలుమాత్రమేనని తెలియగలదు; ఇవన్నియు ముడిసరకును సిద్ధపరుచుట కుపయోగించునవేకాని ముడిసరకునుండి క్రొత్తవస్తువులను తయారు చేయునవేమాత్రమునుకావు. పెద్దపరిశ్రమలకివి కేవలము అంగములు.

ఆంధ్ర దేశమున ఏయేరకపు పారిశ్రామిక సంస్థలున్నవో, అందు దినమున కెంత మంది పనిచేయుచున్నారో ఈప్రక్క పట్టికలో సూచింపబడినది. ఈ వివరము లన్నియు "హిందూదేశమునందలి పెద్దపారిశ్రామిక సంస్థలు"* అను ప్రభుత్వ ప్రచురణమునుండి

౧-వ పట్టిక

తెలుగుజిల్లాలలోని పెద్ద పారిశ్రామికసంస్థలు

పరిశ్రమ	సంస్థల సంఖ్య	దినమునకు సగటున పనిచేయువారి సంఖ్య
నూలు ...	౨	౬౫౫
పట్టు ...	౫	౮౫౦
ఉన్ని[1] ...	౧	౫౮
జనపనార ...	౨	౫౧౪౬
మోటారుమరమ్మతు వగైరా	౨	౭౮
విద్యుచ్ఛక్తి తయారు చేయునవి...	౨	౫౬
ఇనుము పోత ...	౧	౬౭
లోహపుసామగ్రి (కంచు)	౫	౫౧౩
సారాయి ...	౩	౧౧౨
ధాన్యపుమరలు ...	౨౪౦	౧౦౯౦౮
పంచదారమరలు సా 2...	౧	౧౫౫
పం 3...	౬	౧౮౧౬
పొగాకు ...	౫	౩౬౩౯
బీడీలు[4] ...	౪	......
పసుపు ...	౮	౧౨౯
వేరుసెనగపప్పు సా. ...	౩౧	౧౪౮౩
పం. ...	౫౫	౧౪౯౭
పిరువులు ...	౮	౧౩౯
నూనెమరలు ...	౭	౨౬౧
కాగితపుమిల్లులు ...	౧	౧౩౦
అచ్చుపనులు ...	౫	౧౪౫
పెంకు, ఇటికవగైరా ...	౩	౯౦
ప్రత్తినిశుభ్రపరచు యంత్రశాలలు పం...	౧౫౯	౭౪౯౭
గవర్న్మెంటు వర్కు షాపులు	౩	౧౭౬
రైల్వే వర్కు షాపులు ...	౬	౧౦౬౦
ఇతరములు (సుమారు) ...	...	౨౫౬౦

* Large scale Industrial Establishments in India-1937.

1. ఇది ప్రభుత్వమునకు చెందినది; బళ్లారి సెంట్రలుజైలులో నున్నది.
2. సా = సంవత్సరముపొడుగునను పనిచేయునవి.
3. పం = పంటకాలములో పనిచేయునవి.
4. పనివారిసంఖ్య సరిగా తెలియదు.

గైకొనబడినవి. ప్రభుత్వ ప్రచురణము రెండు సంవత్సరముల కొకసారి చేయబడును; ఇప్పు డందుబాటులో నున్నది ౧౯౩౨ వ సంవత్సరపు స్థితిగతులను తెలుపగలదు. ప్రభుత్వ ప్రచురణమునందలి లెక్కలలో దినమున కిరువదిమందికి పైగా పనిచేయు యంత్రశాలలు మాత్రమే చేరియుండును. అంతకు తక్కువ పనివారున్న కర్మాగారములు వీనిలో చేరవు; అట్టివాని సంఖ్యకూడ లెక్కలలో చేర్చుకొనదగినంత విరివిగా నుండవచ్చును, కాని ఆవిషయమై మన కాధారములు లేవు.

పరిశ్రమల విషయమున ఆంధ్ర ప్రాంతము లింత వెనుకబడియుండుటకు కారణ మేమను ప్రశ్న రావచ్చును. ఏప్రదేశమందైనను పరిశ్రమలు విరివిగా అభివృద్ధి గాంచవలె నన్నచో పెట్టుబడికి తగినంత ద్రవ్యమును, కావలసినంత ముడిసరకును అందుబాటులో నుండవలెను. వీనికితోడు యంత్రములను నడుపుటకు కావలసిన చమురు, బొగ్గు, విద్యుచ్ఛక్తి మొదలగు వానిలో నేదియో ఒకటియైనను తగినంత సమీపములో చౌకగా దొరకవలెను. ఇంతేకాక తక్కువకూలికి పనిచేయు పాటకపు వర్ణము సర్వదా సమకూరవలెను. వీ టన్నిటికిపైన తయారైన వస్తువులు త్వరగా అమ్ముడగుటకు వీలైన ప్రదేశములు ఆ చుట్టుప్రక్కలలో నుండు టావశ్యకము. ఈ ఐయిదంటిలో మొదటిమూడును ఒుగుల ముఖ్యమైనవి. తెలుగుజిల్లాలను మన దృష్టితో పరిశీలించితిమేని పరిశ్రమలవిషయమున మన మేల వెనుకబడి యుంటిమో కొంతవరకైనను తెలియగలదు.

తెలుగుజిల్లాలు సుక్షేత్రము లనియు, ద్రవ్యవంతము లనియు ప్రసిద్ధి. పెట్టుబడికి వలయు ద్రవ్యమును ఆంధ్రు లంతగా పైనుండి తెచ్చుకొన నక్కరలే దని చెప్పవచ్చును. ఈ విషయమున ఆంధ్రులకు కావలసినవి సాహసమును పర్యాలోచనయును. ఇక ముడిపదార్థము లన్ననో ఆంధ్ర దేశమున విరివిగా లభించుచున్నవి. ముఖ్యవృత్తి వ్యవసాయమగుటచే ప్రతిసాలునను రకరకములపంటలు పండుచున్నవి. మన ప్రాంతములలో తయారైన సరకు మన ప్రాంతములలోనే చెలామణి యగుటకు కావలసినంత సావకాశ మున్నది. యంత్రసహాయమున తయారైన సరకులలో మనము చాలభాగము విదేశములనుండి కాని, ఇతరప్రాంతములనుండికాని తెప్పించుకొనుచున్నాము. కాని యంత్రములను నడపుటకు వలసిన 'చోదనశక్తి'[1] మాత్రము మన కింకను చౌకగా దొరకుట లేదు. ఆంధ్రదేశమున జలపాతములవలన విద్యుచ్ఛక్తిని తయారుచేయుట కవకాశములు తక్కువ. జయపురప్రాంతములలో కొలాబువద్ద నున్న యవకాశము నిదివరలో మదరాసుప్రభుత్వము వినియోగించుకొనియుండలేదు. ఇప్పుడాప్రాంతములను ఓఢ్రులు చేజిక్కించుకొన్నారు. ఈమధ్య ఆంధ్రదేశమున బెజవాడ, విశాఖపట్టణము మొదలగు చోట్ల రాక్షసిబొగ్గు నుపయోగించి చౌకగా విద్యుచ్ఛక్తిని తయారుచేయు సంస్థలను స్థాపించియున్నారు. వీనినే థర్మల్ స్టేషను (Thermal Stations) లందురు. జలపాతములనుండి వచ్చు విద్యుచ్ఛక్తి యంత చౌకగా వీనివలన ఉత్పత్తియగు విద్యుచ్ఛక్తి యుండదు, కాని

1. Power.

మాత్రము యంత్రపరిశ్రమలకు బాగుగా డ్పడగలవు. తెలుగుజిల్లాలలో ఇంతవర రాక్షసిబొగ్గు కనిపెట్టబడకపోయినను నకు సమీపముననే సింగరేణిలో బొగ్గు లున్నవి; వీనిసామీప్యమును మనము గుగా నుపయోగించుకొనవచ్చును. ఇది క మనజిల్లా లన్నియు వ్యవసాయప్రదే ములగుటచే సంవత్సరమున కేనాలుగు నములో తప్ప పాటకప్రజకు పని క్కువగా నుండును; అందుచేత నరసమగు లికి యంత్రాగారములలో పనిచేయుట దరో అందుబాటులో నుందురు.

ఇన్నియవకాశము లున్నను ఆంధ్రులు శ్రమలలో వెనుకబడియుండుటకు కార ము పెట్టుబడిదారుల లోపమని చెప్పవలసి యున్నది ఈమధ్య కొంచెము సాహస ను జూపి క్రొత్తపరిశ్రమలను లేవదీయుటకు యత్నములు జరుగుచున్నను మొత్తము గాద ఆంధ్రు లింతవర కీవిషయమున తగి ంత యుత్సాహము చూపలేదు. లేవనెత్తిన నిలో కొన్ని విచక్షణయు, దక్షతయు మిచే మునుముందుకు వచ్చినవికావు.[1] ప్రారంభ మున నిట్టిచిక్కు లింకను కొంతకాల ముండ వచ్చును; కాని యత్నించినచో ఆంధ్రులు గాడ ముందడుగిడుట కవకాశము లేక లేదు.

మొదటిపట్టికలో ఈయబడిన వివర ములకు ౧౯౩౭-వ సంవత్సరము నకు పిదప స్థాపింపబడిన బెజవాడదగ్గర నున్న సిమెంటు ఫ్యాక్టరీయును, రాజమండ్రి, నెల్లూరుప్రాంత ములలో స్థాపించబడుచున్న రెండు 'పోర్సె లెయిన్' (Porcelain) ఫ్యాక్టరీలను చేర్చు కొనవలెను. బెజవాడ విశాఖపట్టణములలోని విద్యుచ్ఛక్తి సంస్థలుకూడ నీమధ్యవే.

తెలుగుజిల్లాలలో నేయే పరిశ్రమ లభి వృద్ధిచేయవచ్చు ననువిషయమునకు సమా ధానము పైపట్టికయే చెప్పుచున్నది. అం దీయబడిన ఒక్కొక్క పరిశ్రమనే ఎత్తుకొని వివరములను పరిశీలించినచో మన కున్న అవకాశములు తేటపడగలవు.

నేతపరిశ్రమను ముందు తీసుకొన వచ్చును. ఇందు దూదిబట్టలు, సిల్కుబట్టలు, ఉన్నిబట్టలు, జనపనారసంచులు మొదలగు నవి చేరియున్నవి. ఇందలి రెండవ పట్టికలో జిల్లావారీగా ఎచ్చటెచ్చట ఏయే మిల్లు లున్నవో అం దెందరు పనిచేయుచున్నారో చూపబడినది.

సముద్రతీరపు జిల్లాలలో తప్ప మిగిలిన జిల్లాలలో మనము విస్తారముగా ప్రత్తి పండించుచున్నను, నూలుమిల్లులు మాత్రము తెలుగుజిల్లాలలో చాల తక్కువగా నున్నవి. ఉన్న రెండు మిల్లులునుకూడ చాల చిన్నవి. ఆమధ్య బెజవాడ కెదురుగా కృష్ణకు దక్షిణ మున నొకబట్టలమి ల్లుండెడిది. అది ౧౯౩౭ -వ సంవత్సరపు లెక్కలలో చేరకపోవుటచే పనిచేయుట లేదేమోయని యూహించవలసి వచ్చుచున్నది. మనము నూలుపరిశ్రమనే కాక తత్సంబంధమగు జేబురుమాళ్లు, బని యనులు మొదలగువానినికూడ తయారు చేసుకొనుటకు యత్నించవచ్చును.

1. రాజమండ్రిలో పేపరుమిల్లు ఇప్పటికిని ఇందులకు తార్కాణముగా నున్నది.

౨-వ పట్టిక.

పరిశ్రమ	జిల్లా	స్థలము	మిల్లుల సంఖ్య	రోజునకు పనిచేయువారి సంఖ్య (సగటు)
నూలు ...	తూర్పుగోదావరి	పందలపాక	౨	౬౫౫
పట్టు ...	,,	పెద్దాపురము	౪ } ౫	౩౧౫ } ౪౫౦
	బళ్లారి	...	౧	౧౩౫
ఉన్ని ...	బళ్లారి	జైలు	౧	౫౪
జనపనార ...	విశాఖపట్టణము	నెల్లిమర్ల	౧ } ౨	౧౮౬౬ } ౫౧౭౬
		చిట్టివలస	౧	౩౩౧౦

పట్టుపరిశ్రమ పెద్దాపురములో విస్తారముగా నున్నది. బళ్లారిలోకూడ కొంచెమున్నది. తయారైన పట్టును నేయుటయందే మనకు ప్రవేశ మున్నదిగాని పట్టును పట్టుపురుగులనుండి మనము తయారుచేసుకొనుట లేదు. ఆంధ్రదేశమున ఆముదపుపైరు చాలభూమిలో ప్రతిసంవత్సరమును పెంచబడుచున్నది. ఈ ఆముదపాకులపై జీవించగల ఒక మోటురకము పట్టుపురుగులను మన ప్రాంతములలో ప్రవేశపెట్టినట్లయిన చౌకగా ముతకపట్టును తయారుచేయుటకు వీలుండును. ఈపట్టును తయారుచేయుటకుగాను విశేషమగు వ్యయములేదని తెలియవచ్చుచున్నది. మదరాసు ప్రభుత్వపు ఇండస్ట్రీస్ డిపార్టుమెంటువారు 'ఎరికల్చర్' (Ericulture) అనుపేరున ఈ ముతకపట్టు ఉత్పత్తిని అభివృద్ధిచేయుటకు యత్నించుచున్నారు. ఈపట్టు ఉత్పత్తి గృహపరిశ్రమగా వ్యాపింపజేయవచ్చును. దానితోపాటు పట్టునేత పరిశ్రమకూడ వృద్ధి నొందవచ్చును.

ఉన్ని నేత మన జిల్లాలలో సాధారణముగా గృహపరిశ్రమగానే యున్నది గాని యంత్రాగారముల దశకు రాలేదు. ఒక్క బళ్లారిసెంట్రలు జైలులో మాత్రము కంబళ్ల నేత కొక ఫ్యాక్టరీ యున్నది. ఇది ప్రభుత్వ సంస్థ, వ్యాపారసంస్థ కాదు కాన దానిని లెక్కకు గైకొన నక్కరలేదు.

నేతపరిశ్రమలోని నాల్గు విభాగములలో ఒక్కజనపనారపరిశ్రమలో మాత్రము అయిదువేలమంది తెలుగుదేశమున పనిచేయుచున్నారు. మిగిలినవానితో పోల్చిచూచిన నిది పెద్దపరిశ్రమయే యని చెప్పవలెను. పూర్వము ఏలూరులో నొక జనపనారమిల్లుండెడిది; కాని ఇటీవల కొంత కాలమునుండి యిది పనిచేయుటలేదు.

ఆహారపదార్థములు, మద్యము, పొగాకు వీనిని ప్రభుత్వపు లెక్కలలో నొక్క తర

గతిగా ఏర్పరచియున్నారు. మనము వీనిలో నొక్కొక్కదానినే గైకొని పరిస్థితులను పరిశీలింపవచ్చును.

ఆహారపదార్థములకు సంబంధించినంత వరకు ఆంధ్రదేశమున నొక్క ధాన్యపు మరలే కన్పట్టుచున్నవి. ఈ ధాన్యపుమరలలో పనిచేయుచున్నంత జనము మన జిల్లాలలో మరే పరిశ్రమయందును పని చేయుటలేదు.

మొత్తము తెలుగుజిల్లా లన్నిటిలోను కలసి ౨౭౧ ధాన్యపుమర లున్నవి. ఇందు ప్రతిదినమును సగటున ౧౦,౯౦౦ మంది పనిచేయుచున్నారు. ఈసంఖ్యలలో దినమునకు ఇరువదిమందికి పైగా పనిచేయు పెద్ద మిల్లులు మాత్రమే చేరియున్నవి. వీనిలో చేరని చిన్నమిల్లు లనేకము లున్నవనుట నిస్సందేహము. అట్టివానిలో నొక్కొక పది, పదునైదు వందల జనమైనను పని చేయుచుందురు. ఇది పైచూపునకు పెద్ద పరిశ్రమవలె గన్పట్టునేగాని నిజమున కిది ముడిసరకును సిద్ధపరచుటకు మాత్రమే యుపయోగించుచున్నది. మదరాసు రాజధానిలో మొత్తముమీద నున్న ౩౮౩ ధాన్యపు మరలలోను నూటికి డెబ్బదిపాళ్లు, అనగా ౨౭౦ తెలుగుజిల్లాలలోనే యున్నవి. అందునను ఈ మిల్లులు డెల్టాజిల్లాలలోనే విస్తారముగా నున్నవి. దంపుడుబియ్యము ఉపయోగించుట మేలని ప్రచారము జరుగుచున్న ఈరోజులలో ఈధాన్యపుమర లింతకంటె వృద్ధినొందుట కవకాశములు తక్కువ యని చెప్పవచ్చును.

తెలుగుజిల్లాలలో నిదివరకు పంచదార చేయు మరలు తక్కువగా నుండెడివిగాని ఈమధ్య, సామర్లకోటలో నున్న మరకుతో డింకొక ఆరుమరలు బయలుదేరినవి. కాని వీనిలో నొక్క సామర్లకోటలోని మర మాత్రమే సాలుపొడుగునను పనిచేయుచున్నది. మిగిలిన వన్నియు చెరుకుపండు కాలమునమాత్రమే పనిచేయుచుండును.

జిల్లా	మరలసంఖ్య	పనివాండ్రు
విశాఖపట్టణము	౩	౫౬౨
కృష్ణ	౧	౮౦౨
బళ్లారి	౧	౮౩
తూర్పుగోదావరి		
సామర్లకోట	౧	౧౫౫
కిర్లంపూడి	౧	౬౭

ఈ పరిశ్రమ ఇంకను అభివృద్ధిచెందుట కవకాశము లున్నవి. డెల్టాజిల్లాలలో ప్రస్తుతము వరి విశేషముగా పైరుచేయుచున్నారు. ధాన్యపుధర మందగించిన ఈ రోజులలో క్రమముగా వరి తగ్గించి చెరుకుపైరు అభివృద్ధిచేసినచో రైతురాబడి హెచ్చుటకును, పంచదారపరిశ్రమ ఇంకను వ్యాప్తిచెందుటకును అవకాశము లుండును.

ఇక పొగాకువిషయ మెత్తుకొనినచో, అందును మనము తగిన యభివృద్ధిని పొందలేదు. గుంటూరుజిల్లాలో 'వర్జీనియా' యనబడు ఉత్తమతరగతిపొగాకు పైరుచేయుచున్నారు. ఇతరజిల్లాలలోకూడ మంచిరకము పొగాకు పండింపబడుచున్నది. కాని దీనిలో చాలభాగము విదేశముల కెగుమతి యగుటయు, బీడి సిగరెట్లు, చుట్టలు మొదలగు మారురూపములతో ఎక్కువవెలకు హిందూదేశమునకు దిగుమతి యగుటయు తటస్థించు

చున్నది. పొగాకునకు సంబంధించిన యంత్ర శాలలు మన జిల్లాలలో అయిదుమాత్ర మున్నవి.

జిల్లా	సంఖ్య	పనివాండ్రు
గుంటూరు	౪	౩౪౭౭
కృష్ణ	౧	౧౫౧

గుంటూరు జిల్లాలోనున్న నాలుగుయంత్రశాలలును ముడిపొగాకును శుభ్రముగా తయారు చేయుటకే వినియోగించుచున్నవి. ఒక్క-కృష్ణాజిల్లాలోనున్న చిన్నకర్మాగారము మాత్రము సిగరెట్లను చేయ యత్నించుచున్నది. దక్షిణమున తిరుచునాపల్లిలో చుట్టలను విరివిగా తయారుచేయు యంత్రశాలలున్నవిగాని, ఆంధ్ర దేశమున మంచిపొగాకు పండుచున్నను, దానితో చుట్టలు, సిగరెట్లు మొదలగునవి తయారు చేయుటకు సరియైన యత్నములు జరుగలేదు. కావున ఈ విషయమునగూడ మంచియభివృద్ధికవకాశమున్నది. ఇవిగాక బీడీలనుగూడ తయారు చేయుటకు మనము యత్నించవచ్చును. మద్రాసునందు బీడీలను తయారుచేయు కర్మాగారములు విశేషముగా నున్నవి. మన జిల్లాలలో చిత్తూరునందయిదును, కర్నూలులో రెండును బీడీలను తయారుచేయు సంస్థలున్నవి; ఇందెందరు పని చేయుచున్నారో వివరములు సరిగా తెలియుటలేదు.

పొగాకువలెనే మనము విస్తారముగా విదేశముల కెగుమతి చేయుచున్న మరియొకపదార్థము వేరుసెనగపప్పు. ప్రతిజిల్లాలోకూడ వేరుసెనగ కొంచెమో గొప్పయో పైరుచేయబడుచున్నది. కాని ఇంతవరకును ఇదికూడ ముడిసరకును తయారు చేయుస్థితిని దాటి పైకి పోలేదు. వేరుసెనగనూనె తీసి దానినుండి సబ్బులు, దుంపనేయి మొదలగు పదార్థములను తయారుచేయుటకు మారు మనము విస్తారము పప్పు పప్పగానే ఎగుమతి చేయుచున్నాము. ఈ పరిశ్రమలో పంటకాలమున దినమునకు సుమారు ౩౫౦౦ జనము పప్పు ఒలుచు మిల్లులలో పనిచేయుచున్నారు. ఈ మిల్లులలో కొన్ని సంవత్సర మంతయును పనిచేయును, కొన్ని పంట కాలములో మాత్రమే పనిచేయుచుండును. ఇందు మొదటి రకము మిల్లులందు దినమునకు సుమారు ౧౬౦౦ పనివాండ్రును, రెండవరకము వానియందు సుమారు ౧౮౧౦ పనివాండ్రును పని చేయుచున్నారు. ప్రతిజిల్లాలోను ఎన్నెన్ని మిల్లు లున్నవో ఈ దిగువ చూపించబడినది.

3-వ పట్టిక.

జిల్లా	సాలుపొడుగునను పనిచేయు మిల్లులు	పంటకాలములో పనిచేయు మిల్లులు
విశాఖపట్టణము	౪	౯
పశ్చిమ గోదావరి...	౨	...
కృష్ణ ...	౩	౫
గుంటూరు ...	౪	౨౩
అనంతపురం	౨	౨
కర్నూలు ...	౮	౯
చిత్తూరు ...	౨	...
బళ్లారి ...	౨	౧
కడప ...	౨	౪
మొత్తము...	౩౧	౫౫

వేరుసెనగపప్పును మన దేశములోనే కొంతవరకు ఉపయోగించుటకు యత్నించినచో, వేరుసెనగ నూనెమిల్లులును, అట్టి నూనెను దుంపనేయిగా మార్చు మిల్లులును స్థాపించబడుటకు మంచి యవకాశములు

లభించును. నబ్బుపరిశ్రమకుకూడ ఇది కొంత వరకు తోడ్పడగలదు.

ఇంతవరకు ఆహారపదార్థములు, బట్టలు మొదలగువానిని గూర్చి చెప్పితిని. ఇక కాగితపుపరిశ్రమ, అచ్చుపనులనుగూర్చి కొంచెము పరిశీలింతము. కాగితములు తయారుచేయుటకుగాను ఆంధ్రదేశమునకంతకును తూర్పుగోదావరిజిల్లాలో నొక్కయంత్రశాల యున్నది. ౧౯౩౭-వ సంవత్సరము నందందు దినమునకు నూటముప్పదిమంది పనిచేయుచుండిరి గాని ఈసంస్థ ప్రారంభము నుండియు అరిష్టములకు లోనగుచునే యున్నది. గత ౧౧ మాసములనుండియు ఈ మిల్లు తిరుగుట మానివేసినది.

ఇక ముద్రణాలయము లన్ననో, ఆంధ్రదేశమున చిన్నప్రెస్సు లనేకము లున్నవి గాని పెద్దప్రెస్సులు తక్కువగా నున్నవి. ఒక్క మదరాసునగరమున ౫౦ పెద్దప్రెస్సు లుండగా ఆంధ్రదేశమున కంతకును అయిదు మాత్రమే పేర్కొనదగిన ప్రెస్సు లున్నవి. వానిలో మొత్తముమీద రోజునకు ౧౭౫ మందికంటె ఎక్కువపనివాండ్రు లేరు.

జిల్లా.	ప్రెస్సుల సంఖ్య.	దినమునకు పనివారు.
తూర్పుగోదావరి	౧	౨౭
పశ్చిమగోదావరి	౧	౪౨
గుంటూరు	౧	౩౮
కృష్ణ	౨	౬౮

దీనికి కారణములు రెండై యుండ వచ్చును. మేలురకము అచ్చుపని యంతయు మనము మదరాసులోగాని, ఇతరప్రదేశము లలో గాని చేయించుకొనుచుండ వలెను; లేదా ఆంధ్రదేశమున పుస్తకముల వ్యాప్తి తక్కువగానైన నుండవలెను. జనసామాన్య మందరును విద్యావంతులు కావలెనను ఈ కాలమున కాగితపు పరిశ్రమయు, ముద్రణా యంత్రములును అభివృద్ధిచెందుటకు మంచి యవకాశ మున్నది. ముద్రణాయంత్రములను గూర్చి చెప్పునప్పుడు ఇంకొక విషయము కూడ తలపెట్టవలసియున్నది. ఆంధ్రదేశమున పెద్ద ప్రెస్సులు లేకపోవుటచేతనే గాబోలు అక్షరములను పోతపోయు కర్మాగారములు లేకున్నవి. (వీనిని Foundries అందురు) పేరు నకు మాత్రి. మొకచిన్న ఫౌండ్రీ కృష్ణా జిల్లాలో నున్నది. అచ్చు యంత్రముల తోబాటు, ఫౌండ్రీలుకూడ అభివృద్ధి నంద వలసియున్నది.

మనజిల్లాలలో పెంకులను, ఇటుకలను తయారుచేయు కర్మాగారములుకూడ లేవ నియే చెప్పవలెను. గ్రామములలో పూర్వపు రకపు ఇటుకలును, పెంకును తయారగు చున్నవిగాని, మనము 'మంగళూరు పెంకు' అనియు 'బంగాళాపెంకు' అనియు వ్యవ హరించు ప్రత్యేకపు రకపు పెంకులను తయారుచేయు సంస్థలు పేరునకు మాత్రము పశ్చిమగోదావరిలో నొకటియు, తూర్పు గోదావరిలో రెండును ఉన్నవి. ఇవికూడ చాల చిన్నవి. ఈమూడింటియందును కలసి దినమునకు ౯౦ మంది కెక్కువ పనిచేయుట లేదు. ఇట్టి సంస్థలనుకూడ మన మభివృద్ధి చేసుకొనుట కవకాశము లున్నవి.

వేరుసెనగ ఒలుచు మిల్లులవలెనే, ముడిసరకును తయారుచేయు ఇంకొక రకము మిల్లులు మనజిల్లాలలో విస్తారముగానున్నవి. వీనినిగూర్చి, నూలుబట్టలసంగతి మొత్తుకొని

నప్పుడే చెప్పియుండవలసినది. మనము పండించు ప్రత్తిలో చాల స్వల్పభాగము మాత్రమే మనజిల్లాలోని మిల్లు లుపయోగించుచున్నవి. మిగిలిన దంతయు ఇతర ప్రాంతముల కెగుమతియగుచున్నది. ఇందుకుగాను చాలజిల్లాలలో ప్రత్తిని సాఫుచేసి బేళ్లు కట్టుపట్టికర్మాగారము (Cotton Ginning and Pressing Factories) లున్నవి. ఇవి సాధారణముగా పంటకాలమునందే పనిచేయును. ఇట్టి మిల్లులసంఖ్య ౧౫౯. వీనిలో పని పనిచేయుకాలమున దినమునకు సుమారు ౨౮౦౦౦ మంది పనివాండ్రు పనిచేయుచుందురు. ధాన్యపు మరలను, జనపనారమరలను మినహాయించి నట్లయిన ఇంతజనము మరే పరిశ్రమయందును పని చేయుచుండుటలేదు. ఏయే జిల్లాయందీ ప్రత్తిమర లెన్నియున్నవో ఈక్రింద గాంచ నగును.

జిల్లా	సంఖ్య
తూర్పుగోదావరి	౩
కర్నూలు	౩౦
బళ్లారి	౬౩
అనంతపురం	౨౬
కృష్ణ	౧౦
గుంటూరు	౧౫
కడప	౯

డెల్టాజిల్లాలోకంటె, ఇతరజిల్లాలలోనే ఈ ప్రత్తిమర లెక్కువగా నున్నవి. కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురం, గుంటూరు జిల్లాలలో ప్రత్తి విశేషముగా పండును. ఈ ప్రత్తి నంతను బాగుచేసి ఎగుమతి చేయుటకంటె ఈ జిల్లాలన్నిటికిని అందుబాటులో నుండు ప్రదేశమున బట్టల మిల్లులను స్థాపించుట ఎక్కువ ఉపయోగకరముగానుండును

పైన చెప్పిన పరిశ్రమలు కాక మనకు సరిగా లెక్క లందుబాటులో లేనిపరిశ్రమలింకను కొన్ని కలవు. వీనిలో ముఖ్యమైన వాని నీ క్రింద పొందుపరచుచున్నాను.

ఆంధ్రదేశమున ఖనిజసంపత్తి ఎట్లున్న దనువిషయ మిదివర కెవ్వరును పరీక్షించి యుండలేదు. అయినను కొన్ని కొన్ని స్థలములయందు మేంగనీసు (Manganese), అభ్రకము (Mica), బేరైటీసు (Barytes), రాచ్చిప్పరాయి (Steatite), ఇనుపరాయి (Iron-ore-Hematite) మొదలగునవి దొరకు నుండుటచే వానిని కొలదిగనో గొప్పగనో త్రవ్వి తీయుచున్నారు. కాని ఈ ఖనిజ పరిశ్రమలలో చాలభాగము తగినంత జాగ్రత్తతో శాస్త్రపద్ధతులపై నడపబడుట లేదు. త్రవ్వితీయబడు ఖనిజములైనను విదేశముల కెగుమతిచేయుటకే యుపయోగపడు చున్నవిగాని వానిని దేశములో నుపయోగించుటకు యత్నములు జరుగుటలేదు.

మేంగనీసు మేలైనరకము ఉక్కు తయారుచేయుట కుపయోగించును. ప్రస్తుతము విశాఖపట్టణముజిల్లాలోను, బళ్లారిజిల్లాలోను దీనిని త్రవ్వి తీయుచున్నారు. కర్నూలులోకూడ నిది కొంత లభించుచున్నది. సాలునకు సుమారు నాలుగయిదులక్షల రూపాయల విలువగల మేంగనీసు మన మెగుమతి చేయుచున్నాము

మైకా (అభ్రకము) నెల్లూరుజిల్లాలో విస్తారముగా లభించుచున్నది. ఇదికూడ విదేశముల కెగుమతి యగుచున్నది కాని, మన దేశమునం దుపయోగపడుటలేదు. ఎలక్ట్రిక్ సామానులు తయారుచేయుటలోను,

గోడరంగులు (Paints) తయారుచేయుటకును ఇది మిక్కిలి యుపయోగపడును.

బేరైటీసు (Barytes) అనున దొక రకపు సుద్దమట్టి. దీనిని కాగితములు, బట్టలు మొదలగువానిలో సందులు కన్పించకుండుటకు పిండిక్రిందను, గోడరంగులలో రంగును విస్తరింపజేయు మూలపదార్థముక్రిందను ఉపయోగించుచుందురు. ఇది అనంతపురం జిల్లాలో విస్తారముగా లభించుచున్నది. దానిని మనము సరిగా నుపయోగించుకొనుట లేదు. గోడరంగులపరిశ్రమను స్థాపించినచో దాని ప్రయోజనమును బడయుటకు వీలుండును.

సౌందర్యపోషకపదార్థములలో (Toilet Preparations) ఉపయోగించు స్టియటైటు అనబడు మెత్తనిరాయి కర్నూలుజిల్లాలో ఎక్కువగా దొరకుచున్నది. మనదేశమున నిది రాచ్చిప్పలు తయారు చేయుటకును, చిన్నచిన్న చెక్కడపు పనులకును ఎక్కువగా ఉపయోగపడుచున్నది. టాయిలెట్ సామానులలో నిది ప్రధానపదార్థము. అందులకై అమఖ్యస్టియటైటు విస్తారముగా అమెరికాకు ఎగుమతి యగుచుండెడిది.

"ఆస్బెస్టాస్" అనబడు ఒకరకము పదార్థము చాల వేడికోర్చి నిప్పులో వైచినను చెక్కుచెదరక అట్లే నిలిచియుండగలదు. ఇది కడప కర్నూలుజిల్లాలలో కొంతకాలము క్రిందట త్రవ్వి తీయబడుచుండెడిది గాని ప్రస్తుత మాపని నిలిచిపోయినది. ఈవిషయమున సరియగు శ్రద్ధవహించినచో, ఆస్బెస్టాస్ సిమెంటు సామానులను చేయు నూతనపరిశ్రమ నొకదానిని స్థాపించుకొనవచ్చును. ఆస్బెస్టాసు బళ్లారిజిల్లాలోకూడ దొరకవచ్చును; కాని ఇది ప్రస్తుతము కడపజిల్లాలోనే విశేషముగా కన్పించుచున్నది. ఆమధ్య పరిశోధననిమిత్తము ఈఆస్బెస్టాస్ జర్మనీకి పంపగా, అచ్చటి పరిశోధకులు అనుకూలమగు ప్రత్యుత్తర మిచ్చినారట. ఆస్బెస్టాస్ దొరకు ప్రాంతములలో నొక సిమెంటు ఫ్యాక్టరీ స్థాపింపబడినట్లయిన మనకు వలయు ఆస్బెస్టాస్-సిమెంటు సామగ్రులు చేసుకొనుటేగాక ఇతర ప్రదేశములకుగూడ సరకు నంపవచ్చును.

పైన చెప్పినవిగాక 'హెమటైట్' అనబడు ఒకరకము ఇనుపరాయి కడప, కర్నూలు, బళ్లారిజిల్లాలలో దొరకును. ఇదివరలో ఈరాయి త్రవ్వితీసిన ప్రదేశము లచ్చటకానిపించుచున్నవి. ఈ విషయమును శోధించి తగినంత ఇనుపరాయి దొరకునను నమ్మకము చిక్కుచో ఆ ప్రాంతములయందు ఇనుము తయారు చేయుటకు యత్నించవచ్చును.

తెలుగుజిల్లాలలో దొరుకునని చెప్పదగిన ఖనిజములలో కొన్నిటినిమాత్రము పైన పేర్కొనియున్నాను. అనంతపురంజిల్లాలో వజ్రకరూరునందు ఇప్పటికిని వజ్రములు దొరకుచుండుననుట ప్రసిద్ధము. కడప కర్నూలు, బళ్లారి, కృష్ణా జిల్లాలోకూడ వజ్రము లుండవచ్చును. అనంతపురము జిల్లాలో ఒకప్పుడు బంగారమును త్రవ్వితీయుటకు ప్రయత్నించిరిగాని యది సఫలము కాలేదు. ఇట్టివే శోధించదగిన ఖనిజము లింకను గలవు. గోదావరి, విశాఖపట్టణము జిల్లాలలో పెన్సిళ్లుచేయుట కుపయోగించు గ్రాఫైట్ (Graphite) అనబడు ఒక ఉత్తమ రకపు బొగ్గు దొరకవచ్చును. నెల్లూరులో

కొన్ని ప్రదేశములయందు రాగిగను లుండ వచ్చును. ప్రభుత్వము అనుకూలదృష్టితో వీని నన్నిటిని శాస్త్రజ్ఞులచే పరిశోధింపించి, వీలైనప్పు డెల్ల పరిశ్రమలు స్థాపింపబడుటకు తగిన సహాయము చేయుచుండవలెను.

ఇంతవరకును పెద్ద పరిశ్రమలను గూర్చియే చెప్పియుంటిని. వీటియంత విస్తారముగా లేకపోయినను ప్రాముఖ్యమునందు వీని కేమాత్రమును తీసిపోని చిన్నపరిశ్రమ లనేకము లున్నవి. ఇవి సాధారణముగా గృహపరిశ్రమలుగానే నడచుచున్నవి. వీనిలో ముఖ్యమైనవానినిగా- నూలువడుకుట, చేమగ్గములపైన నేత, కంబళ్లు, తివాసులు, ఇత్తడి రాగిపాత్రసామానులు, గాజులు, దంతపుపని, బొమ్మలు ఆటవస్తువులు మొదలగునవి తయారుచేయుట - వీనిని పేర్కొనవచ్చును. ఇందు కొన్ని చాల కాలమునుండియు కులవృత్తులుగానే వచ్చుచున్నవి. కాని యంత్రములతో సరకులను తయారుచేయుట వృద్ధి సందినకొలదియు, ఈ చిన్న చిన్నపరిశ్రమలలో కొన్ని వానితో పోటీ చేయలేకయు, కొన్ని కాలపరిస్థితుల కనుగుణముగా మార్పు చెందకయు క్షయించిపోవుచున్నవి. ఇట్టి పరిశ్రమలు నిలబడవలెనని పనివాండ్రు కొంతవరకైనను పూర్వపు పద్ధతులను వదలి క్రొత్తమార్గములను త్రొక్కుచేగాక, తాము చేయు సరకుల కెప్పటికప్పుడు క్రొత్తమార్పులను తెచ్చుచుండవలెను.

వడుకునూలు, ఖద్దరు ఉద్యమము వచ్చినప్పటినుండియు వృద్ధిగాంచుచున్నది. మిల్లులలోకంటె చేతిమగ్గములమీద క్రొత్త క్రొత్త రకముల బట్టలను తయారుచేయుటకు వీలుండుటచే చేమగ్గములనేతకూడ ఎట్లో నెగ్గుకొని వచ్చుచున్నది. చేమగ్గముల మీద నేసిన కొన్నిరకపు సరకులకు హిందూదేశమున నేగాక విదేశములలో సహితము వ్యాప్తిగలదు.

మన తివాసులు ఇంగ్లాండులో చాల ప్రసిద్ధి గాంచినవి. ఏలూరులో నేయబడిన తివాసులకు లండనులో మంచి చెలామణి గలదు. మనప్రాంతములందు తయారుచేయబడు బొమ్మలు మొదలగు ఆటవస్తువులకు కూడ విదేశములలో ప్రవేశమున్నది. కాని ఈ విదేశపు మార్కెట్లను మనము నిలుపుకొనవలె నన్నచో ఎప్పటికప్పుడు క్రొత్త రకముల సరకు తయారుచేయుచుండవలెను. ఒకేరకము తివాసీగాని, ఒకేరకము బొమ్మనుగాని మాటిమాటికిని మనము కొననిచ్చగించము; విదేశీయులును అట్లే. కాబట్టి ఇట్టి పరిశ్రమలలో ప్రమేయముగలవారు తమవర్తక మభివృద్ధి గావించుకొనుటకుగాను ఒకసారి తయారుచేసినట్టి సరకును తిరిగి తయారుచేయక, క్రొత్తరంగులను వాడియు, క్రొత్త నమూనాలను సృష్టించుకొనియు, సరకు నెప్పుడును నూతనముగానే కన్పట్టునట్లు చేయవలెను.

ఇవిగాకనూతనముగా తెలుగుజిల్లాలలో ప్రారంభించుట కనువయిన చిన్నపరిశ్రమలెన్నియో ఉన్నవి. మామిడిపండ్లు, అరటిపండ్లు, బత్తాయిపండ్లు, అనాసపండ్లు మొదలగునవి ఆయా ఋతువులలో మనకు విస్తారముగా పండుచున్నవి; కాని మనము వానిని జాగ్రత్తపెట్టుటకు తగిన ప్రయత్నములు చేయుటలేదు. శాస్త్రపద్ధతిని ఈ ఫలములను పదిలపరచి డబ్బాలలో పెట్టినచో వీనిని

విదేశములకుగూడ ఎగుమతిచేయవచ్చును. ఈమధ్యనే బెజవాడలో ఇట్టిసంస్థ యొకటి బయలు దేరినది. ఇటువంటివాని కెన్నిటికో మనజిల్లాలలో తావు గలదు.

పైన వ్రాసినదానినిబట్టి ఆంధ్రదేశమున పరిశ్రమ లభివృద్ధినొందుట కెంత యవకాశ మున్నదియు స్పష్టమగును. బట్టలు, పట్టు, పంచదార మొదలగు పరిశ్రమలను వృద్ధి చేసుకొనవచ్చును. ఇప్పుడు విదేశముల కెగుమతియగు పొగాకును, వేరుసెనగపప్పును ఇచ్చటనే ఉపయోగించి, సిగరెట్లు, దుంప నెయ్యి మొదలగు పదార్థములను జేయుటకు పారిశ్రామికసంస్థలను స్థాపింపవచ్చును. ఇవిగాక ఖనిజముల ఉత్పత్తి నెక్కువచేసి వానితో నిచ్చటనే యవసరమగు క్రొత్తసరకులను తయారు చేసుకొనవచ్చును. పండ్లను నిలవ చేయుటయును, సబ్బు తయారుచేయుటయును గృహపరిశ్రమగా వ్యాప్తి నొందించవచ్చును. వీని కన్నిటికిని కావలసినవి ఉత్సాహము, పర్యాలోచనయు మాత్రమే. దక్షతతో మనవారు నూతన పారిశ్రామికోద్యమములను నిర్వహించుకొనినచో తెలుగుజిల్లాల సౌభాగ్యము పెంపొందగలదు.

మార్గములో

శ్రీ. ఎస్. ఎస్. రంగస్వామి

విశాలమైన పర్వతపు ఒడియందు పచ్చపచ్చని పొలములతో కూడిన ఒక చిన్న గ్రామము వుండెను. దాని జనసంఖ్య సుమారు నాలుగువందలు. అందు అన్ని జాతుల మనుష్యులును వుండిరి. గ్రామము చివర భాగమున కుమ్మరివాండ్రు, అటుతరువాత సాలెవాండ్రు నివసించు చుండిరి. సాలెవాండ్ర బస్తీకొనయందు సుభియా ఇల్లు కలదు. నేటికి సుభియాపతి చనిపోయి పది సంవత్సరములు గడచినవి. అప్పటినుంచి ఆ దీనురాలు నూలువడుకుట, పిండి విసరుట మొదలుగాగల పనులతో జీవనము గడుపుచుండినది. సుభియాకు పదునాల్గు వత్సరముల కూతురు కలదు. ఆపిల్లయే సుభియాకు సహాయముగా నుండెను. ఆ పిల్లకారణమున సుభియా తన వైధవ్యజీవనమును సుఖముగా, శాంతముగా, సరళముగా గడపుచుండినది. పిల్ల పేరు 'కేసరి' కాని ప్రేమచే 'కేసో' అని పిలువబడుచుండినది. సుభియా యొక్క జీవనమే కేసో. ధన-ధాన్యము, సుఖ-వైభవము, మరి ఇక ఏమైనా కానీ అంతా కేసరి. సుభియా ఆమెను కుమారునిగానే పోషించెను. ఒకనాడు కేసరి జబ్బు పడినది. సుభియా అర్ధరాత్రి మందుకొరకు గంగారాముని ఇంటికి వెడలినది. చలి మిక్కుటముగ నుండినది. వర్షముకూడ కురియుచుండినది. వెలుపలి కెవ్వరు గాని పో సాహసించని యా యర్ధరాత్రి వైద్యుని వద్దకు పోయి సుభియా "నా కేసరికి మందు నొసగుడు. లేనిచో అదిమృతి నొందగలదు" అని విన్నవించుకొనినది. అనగా సుభియా కేసరిని తన ప్రాణముతో సమానముగా ప్రేమించుచుండినది.

కేసరి భోళా స్వభావము కలది. చిరునవ్వుల తోడి బాలిక. మాటమాటకు నవ్వి జవాబు చెప్పును. తల్లి పలుమారు మాన్పించినది, కాని అది ఆ బాలిక స్వభావము. ఇప్పుడును అదే విధముగా బాలురతో కలసి ఆడజొచ్చెను. తల్లి చెప్పి చెప్పి ఫలము లేక పోయినది. గ్రామములోని గొఱ్ఱెలను మేపుట ఆమె పని. ఇంటికి వచ్చినతోడనే పిడకలు తట్టును.

ఇప్పుడు కేసరియందు యౌవనకాంతి కాన్పించ మొదలిడినది. గోధుమవర్ణము శరీరమందు మిక్కుటముగా ప్రకాశింప దొడగినది. కన్నులయందు అత్యంత సుందరత్వము కనుపడుచుండెను. వానియందు నిషా కలిగించునట్టి మనోహరత్వము కలదు. ఆ బాలిక సమీపమందలి లోయలో గొఱ్ఱెలను మేపును. గ్రామ సంబంధమైన గానము కావించును. మరియు గొఱ్ఱెలతో మాట్లాడును. అవి తప్ప ఆమెకు మరియే మిత్రుడును లేడు.

లోయకు ఆవల మనోహరమైన ఒక గొప్ప కొలను వున్నది. దాని సమీపమున మామిడిచెట్లు కలవు. నీటియందు కమలములు వికసించియుండెను. కేసరి కమలములను కోసి మాలలు కట్టి అనురక్తనేత్రములతో గొఱ్ఱెపిల్లలను కాంచి, వాటి మెడలో వేయును. ఇప్పుడా బాలికకు ప్రకృతిదృశ్యములయందు ఆనందము కలుగుచుండెను. ఆమెహృదయము కవిహృదయ మాయెను. ఏ విధముగా కవి ప్రకృతిదృశ్యములయందు అద్భుతమైన శోభను చిదకునో, అట్లే ఆమె ఏకాంతమనస్సు ప్రకృతిసౌందర్యమును కాంచి మోహించినది.

ప్రాచీదిశనుంచి ప్రభాతపు స్వర్ణ కిరణజాలము మెమ్మది మెమ్మదిగా ఆకాశమందు వ్యాపించుచుండినది. పక్షులు గూండ్లనుండి ఆహారముకొరకు పోవుచుండినవి. కేసరిమాత్రము ఎట్లు ఊరకుండగలదు? ఆమె కూడ గొఱ్ఱెలను తోలుకొనెను. ఈ సమయమున దారిలో ఆ గ్రామపు సేటుకొమారుడు చతురసేనుడు కలిసికొనెను. చతురసేనుడు సమీపములోని సర్దారా మిడిల్

స్కూలులో చదువు బాలుడు. కేసరి నవ్వి పిలిచెను—
"ఓహో! చతురా!"

చతుర సేనుడు తిరిగిచూచెను. సుఖియా కేసరి.

"ఏమి?" అనెను.

"అలస్యముగా బడికి ఏల పోవుచున్నావు?"

చతుర సేనుడు నిలిచెను. కేసరి వానిని సమీపించినది. అట్లే నవ్వుతూ ప్రశ్నించినది— "ఏల ఇంత ప్రొద్దుపోయినది?" చతుర సేనుడు డస్సత్తికతో పలికెను— "తల్లి జబ్బుగానున్నది. అందుచే వేళ మించినది. నేడు తప్పక దెబ్బలు పడును!"

"అయితే ఎందుకు పోయెదవు? ఇంటికి మరలుము."

వ్యగ్రతను తెలియబఱచుచూ చతుర సేనుడు ఇట్లు పలికెను:—

"కేసరీ! ఇంటియందును దెబ్బలే!"

కేసరి ఇప్పుడుకూడా నవ్వ మొదలిడినది. చతుర సేనుడు ఆ ముఖచంద్రమును చకోరమువలె అట్టే చూచుచుండెను. కేసరి సమస్యను పూర్తిచేసిన విజయిత్రీరునివలె ఇట్లు చెప్పెను—"అటయితే, నాతోకూడ గోజ్జెలను మేపుదువుగాని రా."

చతుర సేనునకు ఈమాట బాగా నచ్చినది. తనకు ఈమార్గమే ఉత్తమము అని అతడు యోచనచేసెను, ఎందుకనగా "రేపు పాఠశాలలో మాతల్లికి జబ్బు అని తప్పించుకొందును. ఇంటికి సరియైన సమయమునకు మరలి పోవుదును" అని కేసరిబుద్ధిని పొగడ మొదలిడెను. అతనిస్థితి ఆకలితోకూడిన బిచ్చగానివలె నుండెను. పగలంతా అడిగి, అడిగి పైసా దొరకక, చీకటి పడి, నిరాశ చెందినట్టి సమయమున హఠాత్తుగా ఎవడో ఒకడు రూపాయ ఇవ్వగా వాడు అతనికి ఎంత కృతజ్ఞత తెలియపరచునోగదా! అట్టిదశ చతుర సేనునకు కలిగెను. అతడు కేసరియొక్క ఆ సలహాకు ఋణగ్రస్తుడాయెను. ప్రసన్నుడై చిరునవ్వుతో "సలహా బాగాయున్న" దనెను. లోయ సమీపించినది. కేసరి మొదట గోజ్జెలను నీళ్లు త్రాగించెను. తర్వాత, మామిడిచెట్టుయొక్క చల్లని నీడయందు, పచ్చపచ్చని గడ్డిపోచలను తివాసీగా పఱచి దానిపై చతుర సేనుని కూర్చుండ చేసి తానునూ కూర్చొని, మాటిమాటికిని "నీరు త్రాగెదవా?" అని అడుగ మొదలిడినది. చతుర సేనుడు తల వూడించెను. అతిథి ఇంటికి వచ్చినప్పుడు అతనిని సత్కరించుటయందు గృహస్థుని స్థితివోలె కేసరియొక్క దశ అగపడెను. ఆమె అతని మనస్సును ఆనందపరచుటకు పాడెను. చతుర సేనుడు మానము వహించి ఆసుమధుర గానమందు లీనమయ్యెను. అతడు ఆమె ముఖకమలము చూచి జొచ్చెను. ఇంతకుపూర్వము కూడ కేసరిని చూచెను, గాని నేడు దానిశోభ, సౌందర్యము అపూర్వము. ఈదినమున దానియందు విలక్షణమైన ఆకర్షణ కలదు.

గాలియొక్క కదలికచే కేసరిపై చెంగు తొలగినది. చంచలమైన సమీరము, తుమ్మెదలవోలు ఆమె ముంగురులతో క్రీడించుచుండెను. సరస్సునందు కమలములు నవ్వదొడగెను. చతుర సేనుడు నిట్టూర్పు పుచ్చి—

"కేసరీ! అటు చూడుము, కమలములు ఎంత సుందరముగా నున్నవో" అనెను.

"అవును, నేను ప్రతిదినము వీటితో ఆడుకొందును. త్రుంచెదనుకూడా. నీకు కావలెనా?"

అని పలికి కేసరి కమలములను త్రుంచి చతుర సేనునకు ఒసగినది. చతుర సేనుడు కమలములను హృదయమందు చేర్చెను. కేసరి గోజ్జెలను తోసుచేసెను. చతుర సేనునకు ఇంటికి పోవుసమయమైనది. అందుచే అతడు గ్రామమునకు మరలెను.

౨

లాలా పూరణమల్లుడు ఇక్కడి జనులలో ధనవంతుడు, గౌరవవంతుడైన ఒకవ్యక్తి. గ్రామమందు అతనికి పలుకుబడి ఎక్కువ. అందరూ అతనికిఋణగ్రస్తులు. ఎవరికిని తల ఎత్తుటకు ధైర్యము లేదు. తండ్రి కేవలము నాల్గువందల రూపాయలు వదలిపోయెను. దానిని తన తెలివి తేటలచే పదివేల రూపాయల లెక్కగా చేసెను. పరమాత్ముడు కేవలము వర్తకునే ధనముకూడ

చెప్పుటకు సృష్టించినాడని లోకోక్తి — మనము రాత్రిందివములు ఒకటిగా చేయుదుము, అబద్ధమాడుదుము, ఎన్నెన్నియో చేయరాని పనులు చేయుదుము కాని డబ్బుకూడుట అగుపడదు. లాలాకు చతురసేనుడు ఒక్కడే సంతానము. అతడు కొమారుని ఎక్కువగా ప్రేమించుచుండెను. చతురసేనుడు చెప్పినదే ఆలస్యము, అతడు వీనికోరిక నెరవేర్చును. అతనికి ఇప్పుడు ౧౮ వత్సరముల వయస్సు. కాని అతని చేత ఒకగలాసు నీళ్లనుకూడ తెప్పించడు. అతడు కోరినచో పని చేసిపెట్టును. లాలాకు అమితగర్వము. తన కొమారుడు తెలివిగాను చదువగలడని పదిమందిలో కూర్చొని తన పుత్రుని పొగడుచుండును. "ఒక రోజు 'దీనూ' సోదరుడు 'చుంగీ' మున్షీ వద్దకు తెలివిగాను తీసుకొనిపోగా అతడు చదువలేకపోయెను, కాని చతురునకు ఇవ్వగానే వెంటనే చదివెను. ఒకడు ఒకరోజున జనులలో కూర్చొని 'నాకు తారీకు సంవత్సరము తెలిపిన ఆదినము ఏవారమో చెప్పగలను' అనెను. నేను వానిని పరీక్షించవలెనని నా లెక్క పుస్తకములో నుండి ఒక తారీకు, సంవత్సరము, నెల, చెప్పితిని కాని వారమేమిటో అతడు చెప్పలేదు. సోదరా! నిజము చెప్పుచున్నాను. మా చతురుడు నాలుగు అయిదు నిమిషములలో వారము చెప్పినాడు." ఈవిధముగా చతురసేనుని పొగడ్త అనే కంతెన కట్టబడుచుండెను. చతురుడునూ తాను చతురుడనియే అభిప్రాయపడెను, కాని గర్వపడుటలేదు. ఎవరైననూ చదవడమునకు పిలిచిన నిరాకరించువాడు కాదు. చతురసేనుడు తన క్లాసులో పేరు వహించియుండెను. శ్రద్ధతో చదువును. చదువు తప్పించి దినమంతయూ ఆడుబాలురతో చేరువాడుకాదు.

ఆ దినమున చతురసేనుడు ఇంటికి మరలెను. అతనిముఖము వాడి యుండెను. చదువుటకు లక్ష ప్రయత్నములు చేసెను, కాని మనస్సు దానియందు లేదు. అతని హృదయమునందు భావనలు నదిలోని తరంగములవలె, లేచుచూ పడుచూ విలీనమై పోవుచుండెను, ఇంతకుముందు ఎన్నడూ లేనట్టి భయంకరమైన ఆందోళన హృదయమందు కలుగ జొచ్చెను. చెవి సుమధుర గానముతో నిండినది. మెదడులో ఆలోచన సాగుచుండెను. మనస్సులో ఇట్లు విచారింపదొడగెను.—"అది నీచజాతి......సాలెవానికూతురు, నేనో వైశ్యుడను. అ దెక్కడ నే నెక్కడ!" మరియొక ఆలోచన—అది నా మాస్తరు మనిషియేకదా!" మరల—"కాని ధర్మము..."? మరియొక భావన : "ఆ నాడు హెడ్మాస్టరు—"ఏది ఎవనికి ఉత్తమముగా తోచునో, అదియే వాని ధర్మము" అని చెప్పలేదా?

నేడు అతని కండ్లముందర కేసరి రూపరాశి ప్రత్యక్షమాయెను. ఆ కమలమువంటిముఖము, ఆ తప వంతమైన పలుకులు ఆ మధురమైన నవ్వు అతని ఎదుట తోచెను. ఈదినమున అతని చెవులయందు మోహము గొలుపునట్టి సంగీతము మ్రోగుచుండెను. ఆ రాగము హరిణములకు ముగ్ధత్వము కలిగించును. నయన ఫలకములు చలనచిత్రములు, సినిమాచిత్రములవలె ప్రదర్శింపబడుచుండినవి. అతనికి నేడు ప్రపంచము సౌందర్యమయముగా తోచెను. అంతయూ, స్వర్ణచిత్రములు గాను, రూపరాశిగాను అగపడెను. ఆరూపరాశి మధుకరములను మోహింపజేయునట్టిది. అతడట్లే గంభీర భావముతో కూర్చొనెను.

లేత పద్మదళములతో ప్రభాకరుని కిరణజాలము క్రీడించుచుండినది. సంధ్యాసుందరి చేతిలో నక్షత్ర దీపము నుంచుకొని ఆవైపున వుండు తిమిరపటలము నై పుపోదొడగినది. చెట్లయందు పక్షుల కలకలారావములు వినబడుచుండినవి. రాధ వచ్చి-"ఏమియోచించుచున్నావు, నాయనా?" అని యడుగ "ఏమియు లేదు"—అని చతురసేనుడు నిలబడెను.

రెండవదినమున చతురసేనుని మనస్సు చదువునందు లగ్నము కాలేదు. అతడు సంజ్ఞాహీనుడై మౌనము దాల్చెను. నేడు అతనికి ఏదీ బోధపడలేదు. ఇండ్లకు పోవుసమయమైనది. కాని చతురసేనుడు మౌనముగా కూర్చొనియే యుండెను. ఒక బాలుడు అతనిభుజముపై చేయి వైచి చతురా! చాల నీరసముగా వున్నావేమని అడిగెను. నవ్వయత్నించుచూ చతురూ నిలువబడెను. స్కూలునుండి బయలుదేరెను. గాలిలానే లోయకలదు. కేసరివైపుకు పోయెను.

హృదయము కంపించుచుండెను. అడుగు లుంచుట
ర్భరముగా తోచెను. కాని, ఏదియో ఒకపిలుపు
తనిని తీసుకొనిపోవుచుండెను. అత డిట్లు తలపోసెను-
ఆమె ఏమనుకొనునో? నావెంట ఇట్లేల తిరుగు
న్నా డని తలచునేమో? ఏమయిన చెప్పునేమో
దరించిన, ఏమగునో కదా?

లోయ వచ్చెను. కేసరి మాల కట్టుచుండెను.
మెదృష్టి క్రిందివైపు వుండెను. చతుర సేనుడు నిలవ
డి పోయెను. అతడు అనేక నిమిషములవరకు ఆరూపా
మృతము గ్రోలజొచ్చెను. మాలకట్టిన తర్వాత పసుపు
ను చూడగోరి కేసరి ముఖము పైకెత్తినది. ఎదుట
తురసేనుడు వుండెను. ముసిముసి నవ్వులతో

"రా, చతురా!"

"ఎండజా స్తిగా వున్నది."

"కూర్చొనుము"

"నేను పోవుచున్నాను రొట్టె తినవలెను" అని
న్నాడు కాని చతురా కూర్చొనవలెననియే కోరు
చుండెను. అతడు ఆరూపమాధుర్యమును పానము
చేయ తలచుచుండెను. ఆ అజ్ఞాతహృదయమువల్ల
తిగిన పిపాసను తృప్తిపొందింపవలె నని కోరెను.
కాని సిగ్గు అతనిని కూర్చొన నివ్వలేదు. అతడు
వ్వుచూ పోవుటకు ప్రయత్నించెను.

"చతురా!" ఆమెకండ్లు ప్రశ్నింప తొడగినవి.

"ఆ."

"ఈ హారము..."

"హారమా!" "ధరించుము."

చతురా హారమును తీసికొనెను. ఇంటిదారి
ట్టెను. ఉదాసీనుడుగా నుండెను. వాని దశ హృదయ
ముగా జూదమాడునట్టి స్థలమునకు వెళ్లి ఓడివచ్చిన
వాడరిస్థితివలె ఆయెను. చతురుడును తనది యావత్తు
చట ఓడిపోవుచుండెను. మనస్సేమో లోయవైపు,
అతడుమాత్రము ఇంటికి పోవుచుండెను.

ఒకనాటిరాత్రి కేసరికి నిద్ర పట్టలేదు. ఆమె
విశాలమైన ఆకాశమును చూడ దొడగినది. హృదయము...
కాని ఏదియో చదువుటకు ప్రయత్నించుచుండిన
ట్లుండినది. వెన్నెల వికసించుచుండినది. అతీర్ణకుటీర
ములోని పైకప్పునుంచి, భయపడుచూ, భయపడుచూ,
ప్రవేశించుచున్నట్లుగా వెన్నెల అగుపడినది. కొంచెము
సేపటికి నిద్రపట్టినది. ఆమెనిద్రలో కలువరింపసాగినది.

"చతురా"!

"ఏమి కేసా",!

"లేదు, ఏమీ లేదు"!

"ఏదో చెప్పుము"

"నేను ...

నేను......"

కేసరిముఖము ఎఱ్ఱదనము దాల్చెను. నోటినుంచి
మాట రాలేదు. సిగ్గును దాల్చినది. కాలిగోటితో
భూమిని గీర మొదలిడినది. చతురా మందస్మితముతో
పలికెను - "ఏమి పలుకగోరెదవు? చెప్పరాదా."

"ఇదిగో, నేను నిన్ను ప్రేమించుచున్నాను"

"నేనునూ నిన్ను ప్రేమించుచున్నాను. కేసా?"

కేసరి సంకోచముతో నిలువబడినది. "చెప్పుము
కేసరీ!" "అవునా......" అదియేలోయ. ఆసరస్సే.
అట్లే కమలములు నవ్వుచుండినవి. తాతులు కూదు
చుండినవి. మామిడికొమ్మపై నెమలి కూయుచుండెను.
సరస్సుఒడ్డున ఒకపడవ కలదు. చతురా చేయి పట్టు
కొని "రమ్ము, కేసా, కూర్చుందము." అనెను. సరె
యని ఇద్దరూపోయి పడవపై కూర్చుండిరి. కేసరి
ముఖమున చిరునవ్వు పొడమెను. చతురా పడవను
నడిపెను. కేసరియొక్క కోమలమైనవేళ్లు సరస్సులోని
శుభ్రమైన జలమందు క్రీడనము కావించుచుండినవి.
పడవ నడిమిభాగమునకు వచ్చెను. కేసరి నవ్వుచూ
పలికెను—

"చతురా"

"చెప్పుము, కేసా!"

"ఇక నడపకుము. పడవను వదలు; దానికే
పోనిమ్ము"—

పడవ నిర్మల జలమందు స్వేచ్ఛగా పోవు
చుండెను. కేసా పలికెను.—

"చతురా!"

"ఏమి?"

"అదిగో చూడుము, ఎంత అందముగా నున్నది?" ఒక కమలమును చూపి కేసరి పలికెను. కమలము మలయపవనము యొక్క త్రోపుడుచే మరొక కమలమును నెట్టుటకు ప్రయత్నించుచుండెను. "కోయుదునా?" అని చతురా దానివైపు వంగెను. నావ మరొకవైపు నెట్టబడెను. నావ తలక్రిందైనది. చతురా, కేసరి ఇద్దరు మునుగుచుండిరి. కేసరి గట్టిగా అరచెను. స్వప్నభంగమాయెను. "ఆహా...హా"- తల్లి మేల్కొనెను.

"ఏమది అమ్మాయి?"

సందేహపడుచూ కేసరి జవాబిచ్చెను—

'అమ్మ చెడ్డకల'

చతురసేనుని ప్రేమ దీపముతో సమానముగా నుండెను. దీపము స్వయముగా నుండును. కాని నిట్టూర్పు విడవదు. మౌనముగా శాంతముగా చమురు వుండు వంతవరకును వెలుగును. అట్లే అతడును విరహబాధ పడుచుండెను. అతడు రోజురోజు క్రొత్తక్రొత్త యోచనలతో పోవును. కేసరిని సమీపించినతోడనే మరచిపోవును. ఒకనాడు చతురసేనుడు మిగులసాహసముతో పోయెను. నేను ఈ ప్రకారము నావేదనను వినిపించెదను. ఆ బాలికహృదయము కరిగిపోగలదు. అని అతడు యోచనచేసెను — లోయ సమీపించినది. అతడు మౌనముగా పాదప్రాంతమున కూర్చొనెను.

కేసరి రాతిబండపై కూర్చొని, సరోవరమందలి నిర్మలజలమందు కాళ్ళను వ్రేలాడవేసి ఇటు నటు కదల్చుచుండెను. మౌనము వహించి క్రిందివైపు చూచుచుండినది. పై ముసుగు తొలగినదికూడ ఆమెకు తెలియలేదు. ఆమెనవ్వు ఏసినము అంతరాళమందో లీనమైనది. ఇప్పుడు ఆముఖమందు కేవలము ఉదాసీనత అగుపడుచుండెను. హృదయములో ఏదియో బాధగా నున్నట్లు తోచెను. తుమ్మెద హృదయమందును పతంగము యొక్క హృదయమందును దీపము విషయమున నెట్టి బాధ కలుగునో అట్టిదియే నేడు కేసరిని కష్టపెట్టుచుండెను.

చతురసేనుడు ధైర్యము వహించి అడుగుల చప్పుడు సేయక పోమొదలిడెను. కేసరివెనుక నిలువబడెను. కాని కేసరి ఇప్పటికినూ నిశ్చలభావముతో కూర్చొనియుండినది. చతురసేనుని హృదయము కొట్టుకొనుచుండెను. అతనిముఖము ఎఱ్ఱబారెను. కన్నులను మూయకోరెను. కాని అజ్ఞాతభయముచే అట్లు చేయజాలకపోయెను. భుజముపై చేతిని వుంచెను. కేసరి అదరిపడెను. నవ్వుచూ దృష్టిని క్రిందికి త్రిప్పినది. చెవివరకు ముఖము ఎఱ్ఱదనము దాల్చెను. చతురసేనుడు సాహసముతో— "నేను నిన్ను ప్రేమించుచున్నాను." అనెను. "......" కేసరి వాలుకన్నులలో జవాబు అగపడెను. అతడు ఆమెసమీపమున జరిగికూర్చొనెను. రెండు శరీరములు ఏకమయ్యెను. హృదయమందు మధురకంపనము ఆరంభించెను. ఆ స్పర్శమందు ఉన్మాదము కలదు. చతురసేనుడు కేసరిని బాహుపాశమందు చేర్చుకొనుచూ — "నేడు సంతోషకరమైన దినము!" అనెను.

వాస్తవముగా అది ఆనందమైన దినము. మధురమైన కలయిక. ఇద్దరి హృదయములయందు ప్రేమభావనలు కలవు. నయనములందు క్రొత్త అనురాగముండెను. సరోవరము, మలయపవనముచే అలలుకూడినదాయెను. తామరపువ్వులు నవ్వ మొదలిడెను. తీగలు వ్రేలాడజొచ్చెను. మావిమొగ్గపై కోయిల 'కుహూకుహూ' అని కూయుచుండెను. సూర్యునికిరణములు మామిడి చిగురులనుండా వచ్చుచుండినవి. ఇద్దరి ముఖములయందు ఉల్లాసము కలదు. మోహమును గొల్పునట్టి కనురెప్పలను ఆడించుచూ కేసరి — "నిజము, నేడు ఆనందకరమైన దినము!" అనెను.

3

ఆరునెలల తర్వాత — కేసరి, చతురుడు కలిసిమెలిసి ఒకటిఅయిరి. వారిశరీరములువేరు, కాని ప్రాణమొకటే. స్కూలునుంచి మరలునపుడు చతురూ కేసరి ప్రక్కన కూర్చొనును. కేసరి నవ్వును, చతురుడునూ నవ్వ మొదలిడును. కేసరి పొదరింట్లలో దాగును. చతురు వెదకి పట్టుకొనుటకు ప్రయత్నించును. పట్టుపడగానే ఇద్దరును నవ్వుదురు. ఇవియే వారి సంతోషకరమైన దినములు, ఒకరోజు ఇట్లే వారు ఆడుకొను

చుండిరి. దీనా కార్యవశమున ప్రక్కనున్న పరగణాకు పోవుచుండెను. వారి ఆటను చూచి నిశ్చేష్టుడయ్యెను. వారు చేతులు కలుపుకొని నవ్వుచుండిరి. దీనిని చూచి దీనా మండిపడెను. కాని సాహుజీకొమారుడు, మరియొకడు అయినచో ఖూనీచేసియుండును. ఎట్లో ఒకట్లు కోపమును దిగమ్రింగి వెడలిపోయెను. ఇంటికి వచ్చి కూర్చొని తనభార్య రాధతో

"హా, రాధా! కలియుగము వచ్చినది, కలియుగము!"

"ఏమయినది?"

"ఏమీ లేదు"

"అయిన ఇట్లేల నిట్టూర్పు విడిచెదవు?"

"ఏమని చెప్పుదును, ఘోరమైన కలియుగము వచ్చినది!"

"చెప్పరాదా?"

"ఏమని చెప్పుదును?"

"చెప్పవద్దు, ఎక్కువమాటలు మాత్రము ఎట్లు చెప్పగలవు."

వానికి చెప్పుటకు ఇష్టము లేదు. "కాని నీతో చెప్పెదను. మాటను రహస్యముగా వుంచవలెసుమా!"

"అవును, అవును"

"సాహుజీకి కొడుకు వుండలే"

"ఆ, ఆ"

"సుఖియా కూతురు"

"అయితే?"

"నీవు పట్టిపల్లెటూరు మనిషివి".

రాధ ఈ విషయమును పెంచి ఒక స్నేహితురాలితో చెప్పినది. అది మరియొకరితో ఒట్టుపెట్టించుకొని రహస్యమును వెలిబుచ్చెను. అట్లే ఒకతె మరియొకరితో చెప్ప మొదలిడినది — "నీకు తెలియదా?" "ఏమది?". "అదే, సుఖియా కూతురు సమాచారము." "తెలియదు." అది వృత్తాంతమంతా చెప్పెను. ఈవిషయము సుఖియా చెవిలో పడినది. ఆమెకు చైతన్యము తప్పినట్లాయెను. నేటికి ఆమెకు ౫౦ సం॥ వయస్సు. కాని ఈగకూడ ఆమె ముక్కుపై వ్రాలినది కాదు. ఈ దినమున ఆమెకు కొడుకు, కూతురు యొక్క తారతమ్యము తెలిసినది. "అయ్యో! రాముడు నన్ను తీసికొని పోరాదా. ఇటువంటి కూతురు కలుగుటకంటె సంతానహీనముగా వుండుటే మంచిదే. ఆహా! నా గౌరవము మట్టిలో కలిసిపోయినది. నేనేమి చేయుదును!" అని దుఃఖించెను.

అక్కడ సాహుజీ చెవిలో ఈమాట పడగనే తలను రెండుచేతులతోను పట్టుకొనెను. చతురుని కోపించి ధర్మమును ఏల పాడుచేసితివని అడిగెను. కాని పాపము చతురూ ఏమి చెప్పగలడు. అక్కడ కేసరి స్థితియూ ఇట్లే ఆయెను.

ఒకదినము, ఎట్లో ఇద్దరు ప్రేయులును కలిసికొనిరి. చతురూ కేసరితో "రమ్ము కేసో, ఎక్కడికైనను పారిపోవుదము" అనెను.

"జనులు ఏమనుకొనెదరు?"

"లోకులతో అయినది, పోయినది ఏమికలదు?"

"లేదు, లేదు చతురూ!"

"అయితే కేసో! నా ప్రాణ ముండదు"

"చతురూ! మా అమ్మ ఏమిచేయగలదు? నేను పోయినచో మా తల్లికి దుఃఖము కలుగును. ముసలిది. నేనే ఆధారము. చతురూ! చతురూ! అట్లు కాదు, నేను రాలేను."

"అయితే... నేను జీవించుట...

"లేదు చతురూ"

చతురూ దీర్ఘనిశ్వాసము వదలెను. కేసరి సంకటమందు పడినది—ఏమిచేయ వలయును?

అదిరో సరస్సు. లోయకూడ అదిరో. నేడునూ కమలములు మందహాసము చేయుచున్నవి. వెన్నెలలేత చిగురులపై ప్రసరించుచున్నది. చతురూ, కేసో ఇద్దరు సరస్సులో ప్రవేశించిరి. నీళ్లు ముఖమువరకు వచ్చెను. ఒకరి నొకరు బాహుపాశమందు కట్టుకొనిరి. అట్లే పోయి మునకవేసిరి. —హిందీనుండి.

శిలాక్షరాలు

శ్రీ. క. రా చంద్రశేఖరం

ఎడా

మోసం మెరుగక వ్రేలనిచ్చిన
  రావణులైనా భరియిస్తాం.

అసూయకోసం శిరస్సు నొడ్డిన
  శిశుపాలుణ్నీ వహియిస్తాం.

దేవపదానికి పాషండించిన
  హిరణ్యకశిపు నొప్పినంటాం.

ఆకలిచిచ్చుకి హారించిపోయిన
  బకాసురుణ్నీ వహించుతాం
చిచ్చుకంటిలో భగ్గున మండిన
  త్రిపురములైనా నివసిస్తాం,
గళము దహించే మునికపాలములు
  గానుగ నాడిన వాతాపిన్
కర్మభూమిలో శిల్పం దున్ని
  పొగాకు నాటిన తురుష్కులన్
    మృత్యుకవాటం
      యమపాశం
    వనహుతాశనం
      శనివక్రం
    జంఝావాతం
      ధారాపాతం
    ఏవైనా సరె
      భరించుతాం.

అడుగు అడుగునా
  ఝుడిపించే యీ
కఠోరవిశ్వం పోవాల.

పెడా

రాముపదంలో అతుక్కుపోయిన
  హనుమంతుళ్లను కావాలనం
విశ్వప్రేమకి కరుళ్లు కట్టిన
  రాధాకృష్ణులె నడగం మేం
స్థాణం నిలువున విష్ణుని జేసిన
  ప్రహ్లాదుణ్ణే వాంఛించం
కురుక్షేత్రమున జెండా త్రిప్పిన
  వృకోదరుణ్ణే భజియించం
నమచమకాలకు అట్టహాసించే
  మహేశ్వరుళ్లే ఉండాలనం
వింధ్యశిలల్ని సీటికుప్పనీ
  పరిమితి నుంచిన అగస్త్యుని
పతంగవర్త్మకి గుండెలు చూపిన
  కర్మవీరులను యాచించం.
    జితేంద్రియత్వం
  ఇంద్రపదం
    సకాలవర్షం
  కర్కాటలగ్నం
    ఏవైనా సరె మోహపడం
  అడుగు అడుగునా
    ఝుళిపించే యీ
  కఠోరవిశ్వం పోవాల.

'అఖిలభారత కళావిజ్ఞానపరిషత్తు'కు

సూచనలు:

౧

ప్రమాది కార్తికమాసపు 'భారతి' లో శ్రీ వసుప్రాప్తు విశ్వేశ్వరరావుగారు 'అఖిలభారతకళావిజ్ఞాన పరిషత్తు' ను గురించి వ్రాసిన వ్యాసం చూచాను. అటువంటి విజ్ఞానపరిషత్తు చాలా అవశ్యకమే అని నా అభిప్రాయమున్నూ. కాని దానిలో యింకో శాఖ కూడా వుండాలని నా అభిప్రాయం. అది యేదంటే:— రచయితలు రచించే అముద్రితాలైన రచనలను పరిశీలించుటకుగాను ఒక సంఘము ఈ పరిషత్తుకు అనుబంధముగా యేర్పడాలి. రచయితలు వాళ్ళవాళ్ళ రచనలను పత్రికలకు పంపుటకు ముందుగానే ఆ సంఘానికి పంపుకోవడమూ, వాళ్లు వాట్లను పరిశీలించి బాగుంటే "యిది పత్రికాప్రకటనకు తగినది" బాగా లేకపోతే "యిది పత్రికాప్రకటనకు తగనిది" అని నిర్ణయించి తగినది కాకపోతే దానిలో వుండే లోపాలను సూచించుచూ, ఆ నిర్ణయాన్ని వ్యాసకర్తకు పత్రికలకూ తెలుపుతూ వుండాలి. ఆ సంఘంయొక్క నిర్ణయాన్ని 'భారతి' మున్నగు పత్రికలు ఆదరించుచుండాలి. ఆ నిర్ణయాన్ని పత్రికలు అతిక్రమించకూడదన్న మాట.

అట్లా లేకపోవడంచేత ఇప్పుడు వచ్చుచున్న యిబ్బంది ఏమిటంటే:—

యిప్పుడు నూతనంగా రచనలు సాగించే వ్యాసకారులు, కథకులూ తమ రచనలను వ్రాసి ఉత్సాహంతో ఏపత్రికకో పంపడం, వాళ్లు కొన్ని ప్రకటించకపోవడం, వాటిని ప్రకటించకపోవటానికి కారణాన్ని చింతిస్తూ, ఎంతో ఆతుర్దాపడుతూ, కొంత కాలం నిరీక్షించి, రచనను త్రిప్పిపంపమని పత్రికవాళ్లకు తపాలాబిళ్లలు పంపుతుంటూ ఉత్తరం వ్రాయడం, పత్రికలవాళ్లు "వీళ్లపాపం! ఎంతవ్యయప్రయాసలకులోనై పంపమని వ్రాసినారో" అని కొంతైనా దయతో విచారించక, రచనను త్రిప్పిపంపకపోగా ప్రత్యుత్తరమైనా వ్రాయకపోవడం, దాంతో వీళ్లు నిరుత్సాహపడి మళ్లీ రచనలను ప్రారంభించకపోవడం జరుగుతున్నది. పత్రికలవాళ్లు "యీ కారణంచేత ప్రకటించలేదు. మీరచనల్లో ఈలోపాలు ముందు సర్దుకోవాలి" అని వ్రాయనైనా వ్రాస్తే బాగుండును. అట్లా ప్రత్యుత్తరమైనా యివ్వకపోవడంచేత యీ పత్రికలవాళ్లు, ముందుముందు పెద్దరచయితలు కాబోయే నూతనరచయితలను అణచివేస్తున్నారన్నమాట. యిటువంటిశాఖ దానిలో నెలకొల్పితేనే గాని యీపై చెప్పిన పద్ధతి అంతరించి, నూతనరచయితలు లోపాలను దిద్ది వ్రాసిన రచనలు బయటికి వచ్చి పత్రికాప్రపంచంలోనూ, రచనావీథిలోను నూతనవికాస మేర్పడదు. అట్లు నవనవోన్మేష మేర్పడితే వారు చెప్పిన కళావిజ్ఞానపరిషత్తుయొక్క ఆశయం సమగ్రంగా ఫలిస్తుందని నేను సూచిస్తున్నాను.

శ్రీ రాయప్రోలు సుబ్బారావు.

* * * *

౨

భారతి కార్తికసంచికలో అఖిలభారత కళావిజ్ఞాన పరిషత్తు, దాని అవశ్యకత యను శీర్షిక క్రింద వ్రాసినవ్యాసమును చూచితిని. నాదేశము, నాభాష, నాజాతి, నాకళ యను జాతీయభావములు రేకెత్తుచున్న యీసమయమున సకల ప్రపంచమునకును భారతదేశ విజ్ఞానపు ఔన్నత్యమును చాటుటకు యిట్టిసంస్థ యెంతేయు తగియుండును. రవీంద్రుని వంటి మహాకవులు తమతమ భాషలలో చూపుచున్న

నవీనాదర్శములను భారతీయు లెల్లరును గ్రహింప వీలగునట్టి యిట్టి పరిషత్తును ఎవరును అనావశ్యక మని భావింపరు. పూర్వము ఢిల్లీ చక్రవర్తులును, మహారాజులును తమతమ యాస్థానములలో సమస్త భాషాకోవిదులను ఉంచుకొని తన్మూలమున శాస్త్రపరిశోధనలు, కవితాప్రసంగములు కావించుచు, ఒకరి విజ్ఞానము నింకొకరు గ్రహించుచు, లోకమునకు వెదజల్లెడి వారు. పరిపాలనామూలమున యిప్పు డట్టి గోష్ఠి అంతరించినది. దానిని తిరిగి తమ స్వశక్తిపై ప్రజలే నిర్మాణము గావించుకొనవలసియున్నది. అందుకు శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, బెజవాడ గోపాలరెడ్డి, టి. సూర్యనారాయణమూర్తి, కె. యమ్. మున్షి, శ్రీమతి లీలావతీమున్షి, బుద్ధదేవబోసు, డా. కాళిదాస్ నాగు మొదలగు దేశీయ నాయకులును, సాహితీపరులును ముఖ్యముగా పూనుకొనవలెను.

దీనిని అఖిలభారత కళా విజ్ఞాన పరిషత్తనిగాని, అఖిలభారత సారస్వతపరిషత్తనిగాని పేరిడి మొదట కవిత్వకళను ఆదర్శముగా నిడుకొని అందుల యభిరుచిగలవారలను సభ్యులనుగా చేర్చి సంవత్సరమున కొకపర్యాయము రాష్ట్రవారీగా సభలను జరుపుచుండవలెను. ఆశుకవిని, కావ్యదర్శిని, కావ్య నిర్వాహకవర్గమును యే సంవత్సరమున కా సంవత్సరమే యెన్నుకొనుచుండవలెను. కావ్యనిర్వాహకవర్గము నందు ఆయాభాష కొక్కొక్క సభ్యు డుండుట ముఖ్యము. భారతరాజకీయ కేంద్ర స్థలమగు ఢిల్లీ యందే కేంద్రాలయ ముంచుట చాలమంచిది. కేంద్ర సభవారు శాస్త్రములను, శ్రవ్యప్రబంధములను, దృశ్యప్రబంధములను గద్య గ్రంథములను, ఖండకావ్యములను వేర్వేరుగా విభాగించి అందుత్తమమైన గ్రంథ రచయితలకు యోగ్యతాపత్రముల మూలమునను, బిరుదుల మూలమునను ప్రోత్సాహ మొసంగుచుండవలెను. ద్రవ్యరూపమునను, బంగారు పతకములమూలమునను బహూకరించుట ఆరంభమున మిగుల కష్టము. పరిషత్తు రూపొందినపిదప సభ్యుల చందారూపమునను మహారాజుల దాతృత్వమూలమునను ధనసంగ్రహణము సులభమగును. సంఘాభివృద్ధియై చాలినంతధన ముండినపుడు ధనరూపమైన సమ్మానములను గావింపవచ్చును. అంతవరకును గ్రంథకర్తలు కేవల కళోపాసనకై యే తమ గ్రంథములను రచింతురు గాక! సంఘాభివృద్ధి యైనకొలదియు దేశభాషాలిపిజ్ఞానము, గాయకత్వము, చిత్రలేఖనము మొదలగు కళలను పరిషత్తు క్రింద చేర్చుకొనుచుండవలెను. శాస్త్రముల గురించి వేరే పరిషత్తు నిర్మింపబడువరకు యీకళా విజ్ఞానపరిషత్తునందే యుండవలెను. సుమారు నూరు భాషలు గల మన హిందూదేశములో హిందీ రాష్ట్రభాష కాబోవుచున్నందున కేంద్రమందు చర్చలు సుకరమే యగును. హిందీభాష పూర్తిగ దేశమందు వ్యాపించు వరకును అనువాదకులు అవసరమైయుందురు. కేంద్ర సంఘమువారిపని సులభపరచుకొనుటకై రాష్ట్రసంఘములను, జిల్లా సంఘములను నిర్మింపవచ్చును. ఈసంఘములు ఆయా ప్రదేశములందుగల కళోపాసకులయు, గ్రంథములయు (**Bibliography**) తయారుచేసి కేంద్రాలయమునకు పంపుచుండవలెను.

ఇంకను యిందుగురించి యూనివర్సిటీలు, కాలేజీలు, ఆర్టుగేలరీలు మొదలగువాని యభిప్రాయములు సహితము కనుగొనవలెను. పరిషత్తు రూపమును దాల్చి సక్రమముగా నడచుచున్నపుడే శ్రీ డా. పి. గుహ ఠాకుర్దా గారియు, శ్రీ దేవగుప్తాపు విశ్వేశ్వరరావు గారియు స్వర్ణస్వప్నములు నిజములు కాగలవు.

మత్స్యవంశ్య శ్రీగోపాల భూపతి దేవవర్మ.

పుస్తకసమీక్ష

శ్రీమదాంధ్ర వాల్మీకిరామాయణము

మందర వ్యాఖ్యాన సహితము. ఆరణ్యకాండము ౧౦-౧౧ సంపుటాలు — గ్రంథకర్త: శ్రీ వావిలికొలను సుబ్బారావుగారు, ప్రకాశకులు శ్రీకోదండరామ సేవకసమాజము, నడిగడ్డ పాలెము, చుండూరుపోస్టు, తెనాలితాలూకా.

వెల సంపుటం ౧కి రు ౧-౦-౦.

శ్రీ వాసుదాసుగారు వాల్మీకిరామాయణానికి యథామూలంగా, నిర్వచనంగా ఆంధ్ర వాల్మీకి రామాయణము వ్రాసి ఆంధ్రదేశానికి కీర్తి తెచ్చారు సరే, దానికి స్వయం వ్యాఖ్యానం గూడా వ్రాసి మహోపకారంచేసినవారైనారు. ఇందులో మూలానుసారం పద్యాలూ, ప్రతిపదార్థమూ, తాత్పర్యమూ ఉన్నాయి. పద్యాలలో కొన్నింటియందు సులభపదాలకు అనవసరమని వదలిపెట్టినా కఠినపదాలను తప్పకుండా వివరిస్తూపోయినారు. రామాయణం పఠించే వారికి ఈ వ్యాఖ్యానం ఎంతో తోడుపడుతుంది. నిర్వచనపద్యగ్రంథమైనప్పుడు ఎంత సులభంగా వ్రాయదలచినప్పటికీ శాస్త్రవిషయం వచ్చినచోట కఠినశబ్దాలను ఉపయోగించక తప్పదు. పాఠకులకందరికీ అవి అర్థం గావు. చదువగలిగిన సామాన్యజనులకు సైతమూ రామాయణకథా అందులోని సమస్తసంగతులూ, మర్మాలూ, సులభంగా బోధపడేలాగు గ్రంథకర్తయే వ్యాఖ్యానం వ్రాయడం మిక్కిలి శ్రేయస్కరం. ఎందుకంటే గ్రంథకర్తభావం గ్రహించజాలక కాలాంతరమున రాబోవు పాఠకులు శబ్దముల విషయం తర్కించుకొనుచూ ఎవరి ఉద్దేశాలకు సరిపోయే అర్థమును వారు లాక్కొని తగవుపెట్టుకొనుచుండడం అందరికీ విశదమే. తమ గ్రంథవిషయంలో అట్టితంటాలు లేకుండా చేసినందుకు శ్రీ వాసుదాసుగారు అభినందనీయులు. వ్యాఖ్యానంతోపాటు దీనిని పఠించటంచేత కేవలం రామాయణకథను తెలుసుకోవడమే కాదు, సనాతన ఆర్ష గ్రంథములలోని విషయములను పెక్కింటిని అవగాహనం చేసికోవచ్చు పాఠకులు. కేవలం అర్థతాత్పర్యాలనేకాక సందర్భానుసారం అవసరం కలిగిన చోటనెల్లా అనేకవిషయాలను—సాంఘికములూ మొదలైనవాటిని గురించి తర్కవితర్కపూర్వకంగా చర్చించి సిద్ధాంతములను చేస్తూపోయినందున పఠించు వారికి కవి సందేహాలను ఎంతమాత్రం కలుగనివ్వవు. ఎట్లాగంటే రామచంద్రశబరుల ఉపాఖ్యానంలో భగవంతుడామె ఎంగిలి తిన్నాడనేపట్టున జిజ్ఞాసులకు కలిగే వివిధ సందేహాలనూ తీర్చేటందులకుగాను పది పన్నెండు పేజీలకుపైగా వాదవివాదరూపమైన రచనను సాగించి తుదినిర్ణయం తేల్చారు. ఇట్లే అనేక సందర్భాలలో వున్నాయి. ఆంధ్రములో మంచి పాండిత్యం సంపాదించాలన్నా, ఆర్ష గ్రంథాలను గురించి తెలుసుకోవాలన్నా ఈరామాయణం చదివితే చాలు, నూరుగ్రంథాలు చదివినంతలాభం కలుగుతుంది. సనాతనమతమతాంతరాలనుగూర్చి ఉపన్యాసము లియ్యగోరేవారికిది మిగుల సహాయకారిగ్రంథం.

కీరసందేశము

[గ్రంథకర్త: శ్రీ సన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారు. ౮౮. జీరా, గోలకులు, సికింద్రాబాదు. వెల రు ౧-౦-౦.]

ఇది ఆంధ్రకావ్యమాలాసంఘంవారి ద్వితీయ పుష్పం. ముఖపత్రంమీద "కీరసందేశము" అని మాత్రమే వున్నా ఇందులో "ద్వంద్వయుద్ధము" అనే మరో రచనకూడా ఉంది.

కీరసందేశం — వైకుంఠంలో శ్రీలక్ష్మివద్ద చెలికత్తెగా వున్న 'విద్యుల్లత' అనేపేరుగల వనిత చాపల్యంచేత యజమానురాలి రంగురంగుల చీరను అపహరిస్తుంది. అందులకు లక్ష్మికినిసి రంగురంగుల చిలుకవు కమ్మని విద్యుల్లతను శపిస్తుంది. చెలికత్తె అంతట పశ్చాత్తాపం కలిగి లక్ష్మిని అనుగ్రహించ మని వేడుకొంటుంది. అంత భక్తపరాధీనురాలైన దేవి ద్వాపర

యుగంలో భూలోకంలో తాను రుక్మిణిగా పుట్టినప్పుడు తన ప్రణయగాథనూ, విరహవేదనమా శ్రీకృష్ణునకు వర్ణించి చెప్పి అతనిని తనయెడల అనురాగవంతునిగా చేసినచో శాపాంతమై పూర్వరూపం వస్తుందని వర మిస్తుంది. తదనుసారం విద్యుల్లత భూలోకంలో చిలుకగా పుట్టి తన దౌత్యమును దీర్చుకొని శాపాంతం పొందిన కథ రసవంతమైన, మనోహరమైన శైలిలో వర్ణింపబడింది.

ద్వంద్వయుద్ధం – ఇది మహాకరుణాత్మకమైన, దుఃఖ, విషాదజనకమైన తండ్రికొడుకులకథ. అజ్ఞానవశంగా తండ్రి కొడుకునే ద్వంద్వయుద్ధంలో పొడిచి చంపుతాడు. ఆసన్నమరణసమయంలో తండ్రి కొడుకును గుర్తించి మహాఘోరంగా విలపిస్తాడు. చివరకెట్లాగో తనతండ్రిని ఎదకి కనుగొన్నానకదా యనే సంతోషంతో కొడుకు ప్రాణాలను వదలుతాడు. తండ్రి రుస్తుం. పారసీక వీరుడు. కొడుకుపేరు సొహరాబ్. ప్రతికక్షులయిన తార్తారుసైన్యంలోని వీరుడు. అందువల్ల ఇద్దరకూ ద్వంద్వయుద్ధం కల్గింది. కథకు తగినలాగు రచనగూడా మంచిశైలిలో వుంది.

నవీన సంఘసంస్కరణము

కర్త. శ్రీ చిట్టా రామకృష్ణరావుగారు, బి.ఏ. బి.ఇడి., యల్. యమ్. హైస్కూలు, గుత్తి, అనంతపురం జిల్లా. వెల ఎనిమిదణాలు.

ఆధునిక ప్రపంచములో రాజకీయ పరివర్తన యెంత యవసరమో, సంఘ సంస్కరణములు కూడ అంతే యవసరము. రాజకీయ స్వాతంత్ర్యము వచ్చిన తరువాత నొక్క కలముపోటుతో తుర్కీ దేశములో కెమాల్ పాషావలె సంఘసంస్కారములను సాధింపవచ్చును. కాని కాలానుగుణముగా మానసిక పరిణామముచే వచ్చిన సంస్కారములవలె శాసన మూలమున వచ్చినవి ప్రజాబాహుళ్యములో పాతుకొని పోజాలవు. కాలభేదమును బట్టి నిత్యావసరములను బట్టి కొన్ని

మార్పులు తమంతట తామే కలుగుచున్నవి. పురాతన ప్రౌఢావివాహములు మారి మధ్యయుగములో బాల్యవివాహములు బయలుదేరినవి. మరల కొందరు తమంతట తామే ప్రౌఢావివాహములు జరుపుచున్న కాలములో శారదాచట్టము వచ్చి వాని నిషిద్ధపరచినది. కాని దీనికి వ్యతిరేకముగా విధవావివాహ శాసనము వచ్చి చాలాయేండ్లు గడచినను నీసంస్కారము చాల మందముగా నడచుచున్నది. దీనికి కారణ మింకను మానసికపరిణామము కలుగకపోవుటయే.

చిరకాలమునుండి సంఘములో నాటుకొని పోయిన దురాచారములను శాసనముచే నొక్కదినము పడద్రోసి పెట్టజాలము. శాసనము సఫల మగుటకు తగిన కాలవాతావరణము ముందుగా నేర్పడియుండవలెను. ఆ వాతావరణ మేర్పడుటకు విద్యావంతులకు పుస్తకమూలమునను, ఇతరుల కుపన్యాసమూలమునను ప్రచారము చేయవలెను. వీరిలో మొదటివారి కీపుస్తకము బాగుగా నుపయోగపడగలదు. ఇందులో శ్రీధరరావను నతడు రైలులో ప్రయాణము చేయుచు త్రోవలో కలిసినవారితో సాంఘికసమస్యల నన్నింటిని చర్చించును. హరిజనబహిష్కారము, ఖిలిటకి దౌర్జన్యము, వేశ్యల చెడునడవడి, విద్యార్థుల ప్రవర్తన కన్నులకు గట్టినట్లున్నవి.

జాతీయనాయకు లను పేరుతో సంచరించువారిలో మోసగాం డ్రున్నా రనుట యొక వాడుక. దేవతలలోనే మోసము లున్నవని తెలిసినప్పుడు మానవసంఘములలో లోటుపాట్లను చూచి యాశ్చర్యపడ కూడ దని గ్రంథకర్త యభిప్రాయము. జను లందరును యథాశక్తి దేశసేవ చేయవలెను. లేదా అథమపక్షము

నమును కట్టుకొన్నవారికి ధనసహాయమైన చేయవలెను. కేటిమాలలు పూర్వము గ్రామ రక్షణకొరకు నియమింపబడి గ్రామము వెలుపలను చుట్టును కాపుర ముండునట్లేర్పరచిన 'మాలీ' లని నిర్వచింపబడినది. హరిజనులయొక్క స్థితిగతిని చూచి అసహ్యించుకొనక విద్యావంతులు వారి నుద్ధరించుటకు ప్రయత్నించవలెను. ఏలనన 'మనబోటివారి సహాయము అటువంటి పామరులకు కావలయును కాని విద్యావంతుల కక్కరలేదు' గదా! హిందూదేశములోని మతప్రచారకులు, గురువులు స్వీయకర్తవ్యమును మరచిపోయి అన్యమతద్వేషమును, మూఢవిశ్వాసములను ప్రతిష్ఠాల్పుటయందు నిమగ్నులైయున్నారు. ఈ పుస్తకములో స్వీయకర్తవ్యమును గురించి స్వాములవారు చెప్పిన వాక్యములను గమనింపుడు. "మాలో చాలమంది లక్ష్యము చేయరుగాని లేకపోతే మేము సంఘోద్ధరణకొరకు చేయవలసినపని చాలా ఉంది. ఏదో మతమునకు చెందిన గురువులు ఆయా మతస్థులకు సక్రమముగా మతమును బోధించి పరమతసహనము, పవిత్రజీవనము, మొదలగువన్నీ నేర్పి, తగిన సంస్కారముల చేయవలసి యున్నారు...." ఈ మాటలలోని సత్యమును మత స్వాములవార్లలో నెందరు గ్రహించియున్నారు?

పుస్తకములో నక్కడక్కడ సందర్భోచితముగా పద్యములు వ్రాయబడినవి. వీటిని కంఠస్థముగ చేసికొనినయెడల ఉపన్యాసవేదికలందు బాగుగా నుపయోగపడగలవు. అభిప్రాయము లన్నియు సంభాషణరూపమున వెల్లడింపబడుటచేత అక్షరజ్ఞానమాత్ర మున్నవారైనను సులభముగా గ్రహింపగలరు. పుస్తకము వెలయు స్వల్పముగా నున్నది. సంస్కారబుద్ధిగల ధనవంతు లెవరైన నీపుస్తకమును మరల ముద్రింపించి ఉచితముగా పల్లెటూళ్ళలో బంచిపెట్టిన ఆంధ్రదేశాభ్యుదయమునకు మహోపకార మొనర్చినవా రగుదురు. శ్రీరామకృష్ణరావుగా రిటువంటి పుస్తకములను ఎక్కువగా రచించి ఆంధ్రదేశములో సంఘసంస్కారమునకు తోడ్పడుదురని నమ్ముచున్నాము.

వెంపటి. శ్రీనివాసమూర్తి.

శ్రాద్ధమా?

కర్త. శ్రీ చివుకుల అప్పయ్యశాస్త్రిగారు, సికింద్రాబాదు, వెల అరణాలు.

'శ్రాద్ధము లెందుకు పెట్టవలె' నను విషయమును గురించి ఈ పుస్తకము వ్రాయబడినది. గ్రంథకర్త యుద్దేశ్యము ప్రస్తుతము ఆధునికులలో నేర్పడిన శ్రాద్ధాచరణ ప్రతికూలాభిప్రాయములను తొలగించుటయే. దేశములో నెక్కువమంది శ్రాద్ధముల నెందుకు పెట్టవలెను? పెట్టకున్న నేమి? అను విషయములు చర్చించకయే శ్రాద్ధవిధి నాచరించుచున్నారు. వారికీ పుస్తకము మార్గదర్శకముగా నుండగలదు.

పితరులెవరు, ఎక్కడ నున్నారు, వారికి పిండాన్నము చేరుచున్నదా? మొదలగు ప్రశ్నలన్నిటికిని వేదములనుండి యాధారములు చూపబడినవి. శ్రాద్ధ సమయమునందు బ్రాహ్మణులు చదువు మంత్రములవలన వారినుండి విద్యుచ్ఛక్తి బయలుదేరి పిండముల మీదికి వ్యాపించి, శ్రాద్ధకర్తయొక్క మానసికశక్తివలన పరమేశ్వరునిదగ్గరకు బోవునవియు, అప్పుడు పరమేశ్వరుడు పితరు లేయోనియం దున్నారో తెలిసికొని వారికి తగిన యాహారముగా మార్చి పంపునవియు శాస్త్రిగారి సిద్ధాంతము. ఈ వాదమునకు వేదములోనుండి యాధారమేదియు జూపబడలేదు. ఇది లౌకికశాస్త్ర ప్రకారము సయుక్తికముగా నున్నదిగాని పూర్వ మీ యభిప్రాయముతో శ్రాద్ధముల నాచరించి రనుటకు వీలులేదు. ఇట్లే తర్కప్రకరణములో ప్రశ్నలన్నిటికిని సయుక్తికముగా సమాధానము లీయబడినవి.

శ్రాద్ధము 'మృతపితరులకా' లేక ఆర్యసామాజికు లనునట్లు 'జీవించియుండు పితరులకా' అను విషయమునకే పుస్తకములో నెక్కువభాగము వినియోగింపబడినది. శ్రాద్ధము మృతపితరులకేనని శాస్త్రిగారు సోదాహరణముగా నిరూపించి యున్నారు. ఆర్యసమాజమతస్థులు శ్రాద్ధప్రతికూలముగా వేయు ప్రశ్నలన్నింటిని శాస్త్రిగారు సయుక్తికముగా ఖండించినారు. కాని ప్రస్తుతము వేదాదులయందు విశ్వాసము తగ్గినట్లే శ్రాద్ధాదిక్రియలందు శ్రద్ధయు సడలినది. ఎక్కువమంది సాంఘిక బంధముల నతిక్రమింప ధైర్య

...చాలక పూర్వాచారముల ననుసరించు చున్నారు ... వాటియందలి భక్తిచేతకాదు. శ్రద్ధారహితను ... ఈ యాచారములు కొన్నినాళ్ళకు కాలగర్భ ... మాయము కాగలవు. అట్లు నశింపకుండ జేయుట ... పుస్తక మొక ప్రయత్నము. ఈ ప్రయత్న మెంత ... సఫల మగునో కాలమే నిర్ణయింపగలదు.

వెం. శ్రీ.

ఆంధ్రమేఘం

గ్రంథకర్త: శ్రీ భీమరాజు సత్యనారాయణ ...గారు. ప్రకాశకుడు: శ్రీ పూండ్ల వెంకట సుబ్బయ్యగారు. 5/141 స్టోరుహౌసుపేట, ...నెల్లూరు.

కవిసార్వభౌమ కాళిదాసుని మేఘదూత కిది ...భాషానువాదం, పద్యాత్మకం. రచనా, శైలీమాధుర్యం ...వున్నాయి. ఇదివరకే కొందరు కవులు యథా ...తంగానూ, స్వేచ్ఛగానూ మేఘదూతను ఆంధ్రం ...కి దించేవున్నారు. కాని కాళిదాసుని రచనలు ...యు మధుభాండాల వంటివి. మూడుకాలాలకూ ...మైనవి. కావుననే ఎంతమంది త్రాగినా, త్రాగుతూ ...ా, ఇంకముందు త్రాగబోయినా కొరతపడవు, ...తగ్గవు, త్రాగినకొద్దీ ఇంకా త్రాగాలనే వుంటుంది. ...మధు భాండాలనుండి క్రొత్తగా నింపి ఇచ్చిన ...కలశం వంటి దీ ఆంధ్రమేఘం — ఆంధ్రరసిక ...లు లందరూ ఆస్వాదించి ఆనందించండి.

గ్రంథ స్వీకారం

—◇—

...వారి చరిత్రము — ప్రథమభాగము, గ్రంథకర్త: శ్రీ కొత్త భావయ్యచౌదరిగారు. సంగం జాగర్లమూడి పోస్టు, గుంటూరుజిల్లా. వెల రు ౨-౦-౦.

ఎలక్ట్రిసిటీ - విచిత్ర ప్రక్రియలు — రచయిత: శ్రీ గాడేపల్లి సూర్యనారాయణ శర్మగారు, వైజ్ఞానిక గ్రంథమండలి ౨-వ పుష్పం - ప్రకాశకులు: వెంకట్రామ అండు కో, ఏలూరు. వెల రు. ౧-౦-౦.

సత్యాగ్రహి లేక హరిశ్చంద్ర్ - (హిందీ)—లేఖకుడు: శ్రీ వ్రజనందనశర్మగారు. ప్రకాశకులు: దక్షిణభారత హిందీప్రచారసభా, త్యాగరాయనగర్ మద్రాస్. వెల రు ౦-౧౨-౦.

రైతుబిడ్డ — గ్రంథకర్త: శ్రీ పన్నీటి రామారావుగారు. కృష్ణా స్వదేశీ ముద్రాక్షరశాలలో ముద్రితము. గుంటూరుజిల్లా, వినుకొండపోస్టు, గ్రంథకర్తకు వ్రాసిన పుస్తకములు దొరకును. వెల రు ౦-౮-౦.

ఆంధ్రరాష్ట్రము — ౧-వభాగము, ప్రకటనకర్త: శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావుగారు, అంగలూరు. వెల రు ౦-౨-౦.

త్రిదోషములు — గ్రంథకర్త: శ్రీ భాగవతుల రామమూర్తిగారు. ప్రకృతి కార్యాలయ ట్రస్టు, బెజవాడ, వెల రు ౦-౬-౦.

సూర్యకిరణ చికిత్స — రచయిత: శ్రీ పండిత జ్వాలాప్రసాద్‌ఝా - అనువాదకుడు: డా. పుచ్చా వెంకట్రామయ్యగారు, ప్రకృతికార్యాలయట్రస్టు - బెజవాడ. వెల రు. ౦-౬-౦.

ఆర్యసమాజము — గ్రంథకర్తలు: పండిత గోపదేవ్, పండిత మదనమోహన విద్యాధరులు - కన్యకాముద్రాక్షరశాలలో ముద్రితము - బెజవాడ. వెల రు. ౦-౬-౦.

విరహి — రచయిత: శ్రీ వెంకటపాటి కృష్ణమూర్తిగారు, నవ్యసాహిత్యపరిషత్తు, గుంటూరు. సాహిత్యసేవాశ్రమం - పవర్‌పేట, ఏలూరు అని వ్రాసిన గ్రంథములు దొరకును.

వెల రు. ౦-౮-౦.

Printed and Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., Madras. Editor:— S. Sambhu Prasad.

...సము ద్వితీయ సంపుటములు

ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము

ప్రథమ సంపుటమునందు డిమ్మీ ౪-వ ఆకృతియందు ...ం పుటలు గలవు. ఇందు 'అ' నుండి "అధ్వర్య" ...కును గల విషయము గలదు. త్రివర్ణ పటములు ౮. ...ర పటములు ౧౨౫, వివిధ విషయములు ౪౦౦ కలవు.

రెండవ సంపుటమునందు డిమ్మీ ౪-వ ఆకృతియందు ... లకు మించిన పుటలు కలవు. "అన్" మొదలుకొని "అశ్విని" వరకు గల విషయము గలదు.

సంపుటము చక్కని స్వదేశీ చర్మముతోడను బంగారు రేఖల తోడను సంపుటీకృతము. ప్రతి సంపుటమున ౬౦౦ పుట లుండును. ప్రతి సంపుటము వెల రూ. ౧౦-౦-౦. ప్రవేశరుసుము రూ. ౧-౦-౦. మొత్తము రూ. ౧౧-౦-౦. పోస్టుద్వారా: రూ. ౧-౮-౦ రైలుద్వారా దగ్గఱిచోట్లకు ఖర్చులు రూ. ౧౨.

☞ పోస్టు రైలు ఖర్చులు ప్రత్యేకము. చందాదారులు అడ్వాన్సు రూ. ౫ లు పంప ప్రార్థితులు.

మూడవ సంపుటము ముద్రణమున నున్నది. అందు ఆంధ్రదేశ చరిత్రము, వాఙ్మయము, భాష మొదలయిన విషయములకు సంబంధించిన అనేకవ్యాసములు కలవు.

ఆంధ్రవిజ్ఞానసర్వస్వ కార్యాలయము,

నెం. 7, తంబుచెట్టివీధి, మదరాసు.